
తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com | WWW.VAARTHA.COM | ఖమ్మం | fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-2-2019 సోమవారం సంపుటి : 25 సంచిక : 4 పేజీలు :16 వెల : 6.50



సిబిఐ అధికారులను అదుపులోకి తీసుకున్న

బెంగాల్ పోలీసులు

సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్న సిబిఐ



ఆదివారం కోల్‌కతాలో సిబిఐ కమిషనర్‌ను అరెస్టు చేసేందుకు వచ్చిన బెంగాల్ పోలీసులు

కమిషనర్‌ను అరెస్టు చేసేందుకు వచ్చిన పోలీసులు

సిబిఐ అధికారులతో మమత వాగ్వాదం

కోల్‌కతా, ఫిబ్రవరి 3: నగరపోలీస్ కమిషనర్‌ను అదుపులోనికి తీసుకుని ప్రశ్నించాలని నిర్ణయించిన సిబిఐ అధికారులను స్థానిక పోలీసులను అదుపులోనికితీసుకున్న సంఘటన బిజెపిన టిఎంసిలమధ్య రాజకీయ దుమారాన్ని రేపింది. కోల్‌కత్తా కమిషనర్‌రాజీవ్ కుమార్‌ను ఒక చిట్‌ఫండ్ కుంభకోణానికి సంబంధించి ప్రశ్నించేందుకు సుమారు 40మందికిపైగా సిబిఐ అధికారులు అక్కడికిచేరుకోవడంతో స్థానిక పోలీసులు తీవ్రంగాప్రతిఘటించారు. కమిషనర్ నివాసం ఎదుట ఉన్న 15 మంది సిబిఐ అధికారులను స్థానిక పోలీసులు అదుపులోనికి తీసుకుని వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై సిబిఐ అధికారులు తీవ్ర నిరసన ప్రకటించారు. ఈ వ్యవహారంపై కకేంద్ర హోంశాఖకు సిబిఐ ఫిర్యాదుచేసింది. వీటన్నింటికంటే టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ సిబిఐ అధికారులు చుట్టుముట్టారన్న సమాచారం తెలుసుకున్నవెంటనే నేరుగా కమిషనర్ నివాసానికే వెళ్లి సిబిఐ అధికారులతో వాగ్యుద్ధానికి దిగారు. మోడీ, అమిత్‌షాలు బెంగాల్‌పై రాజకీయ తిరుగుబాటుకు దిగుతున్నారని ఆరోపించారు. గతనెల 19వ తేదీ భారీ ర్యాలీ నిర్వహించడంతో వణుకుపుట్టినమోడీ, అమిత్‌షాలు రాష్ట్రంపై కక్షకట్టారని వెల్లడించారు. అంతేకాకుండా ఎన్‌ఎస్‌ఎ అజిత్‌దోవల్ సిబిఐ ≫2



ఆదివారం యాదాద్రిలో ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సిఎం కెసిఆర్

కుంభమేళాలా యాదాద్రి

ఉద్ఘటన

ప్రారంభోత్సవానికి 133 దేశాల

నుంచి 6 వేలకు పైగా రుత్వికులు

11 వందల ఎకరాల్లో నిర్మాణం.. ఇదో అద్భుతమైన దేవాలయం

భువనగిరి, కొలనుపాక జైన దేవాలయాలతో టూరిస్టు హబ్

యాదాద్రి క్షేత్రాన్ని సందర్శించి పనులు పరిశీలించిన సిఎం కెసిఆర్

నల్లగొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: అద్భుత ఆద్యాత్మిక, పర్యాటక క్షేత్రంగా రూపు దిద్దుకుంటున్న యాదాద్రిని ఆదివారం ముఖ్యమంత్రి కెసిఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొన్ని పత్రికలు మూడు, నాలుగు నెలల్లో యాదాద్రి ఆలయ ప్రారంభోత్సవం జరుగుతుందని రాస్తున్నారు. అది తప్పు అని అన్నారు. ఈ ఆలయ ఉద్ఘటన, ప్రారంభోత్సవం అనేది ఆషామాషి వ్యవహారం కాదు. ప్రపంచంలో ఉన్న గొప్ప గొప్ప స్వాములు, వైష్ణవ తత్వం అవలంభించేవాళ్ళు, పీఠాధిపతులు, బద్రినాధ్‌నుంచి వేల మంది రుత్వికులు, ఒక వెయ్యి ఎనిమిది సహస్ర హోమాలతో ప్రారంభించనున్నాం. జీయర్ స్వామి ఆశిస్సులు 133దేశాల్లో ఉన్న వైష్ణవ ఆచారాలు విశ్వవ్యాప్తం చేసే వారితో ఆరున్నర వేల మంది రుత్వికులు పారాయణాలు చదువుతూ వారికి తోడుగా మరో మూడు వేల మంది అర్చకుల వేద గోషతో, హోమాలతో కుంభమేళ్యాను తలపించేలా మహోద్భుతంగా యాదాద్రి ఆలయ ఉద్ఘటనను ఉత్సవంలా నిర్వహిస్తామని సిఎం కెసిఆర్ చెప్పారు. ఆ సమయంలో 15లక్షల మంది భక్తులు తరలి వస్తారని వివరించారు. 11వందల ఎకరాల్లో ఉన్నటువంటి టెంపుల్ ≫2



విషప్రయోగంతో

జయరాం హత్య

విచారణ ముమ్మరం.. వీడుతున్న మిస్టరీ

పోలీసుల అదుపులో నిందితులు...?

హత్య హైదరాబాద్‌లో జరగడంతో కేసు ఇక్కడికి బదిలీ...?

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎన్‌ఆర్‌ఐ చిగురుపాటి జయరాం హత్యపై మిస్టరీ వీడుతోంది. జయరాంను విష ప్రయోగంతో హత్య చేసినట్లు ఇంతకు ముందే నిర్ధారణకు వచ్చిన పోలీసులకు నమ్మలేని నిజాలు తెలిశాయి. జయరాంను కుక్కలను చంపేందుకు వాడే ప్రమాదకరమైన విషాన్ని ఇంజక్షన్ ద్వారా ఎక్కించి పది నిమిషాల వ్యవధిలోనే హైదరాబాద్‌లోనే చంపేశారని పోలీసులకు ఆధారాలు లభించాయి. జయరాంతో వ్యాపార తగాదాలు వున్న రాకేష్ రెడ్డి అనే వ్యక్తి ఈ దారుణానికి ఒడిగట్టాడని పోలీసులు సాక్షలు సేకరించారు. ఈ కేసులో రాకేష్ రెడ్డితో పాటు మరి కొందరు నిందితులను ఎపి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. జయరం హత్య హైదరాబాద్‌లోనే జరిగిందని ప్రాథమికంగా నిర్ధారణ అవడంతో ఈ కేసును ఎపిలోని నందిగామ పోలీసు స్టేషన్ నుంచి హైదరాబాద్‌కు బదిలీ అయ్యే వీలుంది. మరోవైపు పోలీసుల అదుపులో వున్న జయరాం మేనకోడలు సంచలన వ్యాఖ్యలు చేసింది. జయరాంతో తనకు వివాహేతర సంబంధం వుందని ఆమె పోలీసులకు వాంగ్మూలం ఇచ్చింది. కాగా జయరాం కుటుంబ సభ్యులు అమెరికా నుంచి రావడంతో ఆయన అంత్యక్రియలు ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో జరిగాయి.

ఐదు రోజులుగా తెలుగు రాష్ట్రాల పోలీసులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్న ఎన్‌ఆర్‌ఐ జయరాం హత్య కేసు దాదాపు ఓ కొలిక్కి వచ్చింది. అమెరికాలో వుంటూ ఇండియాలో అనేక వ్యాపారాలు నిర్వహించే జయరాం గత నెల 30వ తేదీన ఎపిలోని కృష్ణా జిల్లా నందిగామ వద్ద కారులో అనుమానా స్పదంగా చని పోవడం తెలిసిందే. మొదట దీనిని రోడ్డు ప్రమాదంగానే పోలీసులు భావించి ఆ మేరకు విచారణ చేబట్టగా జయరాం మృతదేహం నుంచి రక్తం కారుతుండడం, శరీరం నీలం రంగులో మారడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. దీనిపై నిగ్గు తేల్చేందుకు పది ప్రత్యేక బృందాలను రంగంలో దించగా ఇందులో నాలుగు బృందాలు హైదరాబాద్‌కు వచ్చాయి. ఈ నాలుగు బృందాల విచారణలో అనేక సంచలన అంశాలు వెలుగులోకి వచ్చాయి. జూబ్లీహిల్స్‌లో వుండే జయరాం బంజారాహిల్స్‌లోని దస్‌ఫల్లా హోటల్‌కు గత నెల 29వ తేదీన వచ్చాడని, ఆయన కోసం ఓ యాంకర్ కూడా వచ్చిందని, ఇంకో వ్యక్తి కూడా వచ్చాడని తేలింది. దీనిపై ఆరా తీసిన పోలీసులకు సిసిటివిలలోని ఫుటేజీల్లో అనేక ఆధారాలు లభించాయి. ఇదే సమయంలో జయరాం మరణం తరువాత ఆయన ఇంట్లోకి శిఖా చౌదరితో పాటు మరో వ్యక్తి వచ్చి ఇంట్లోని బీరువాలను బద్దలు కొట్టేందుకు యత్నించినట్లు తేలింది. దీంతో శిఖా చౌదరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అసలు గుట్టు రట్టయ్యింది. తన మామయ్య జయరాంకు రాకేష్ రెడ్డి అనే వ్యక్తి నాలుగున్నర కోట్ల రూపాయలు అప్పు గా ఇచ్చాడని, ఈ అప్పును మామయ్య తిరిగి చెల్లించలేదని, ఈ విషయంలో తమ మధ్య తరచూ గొడవలు జరిగేవని శిఖా చౌదరి ≫2



రైతులకు 17రూపాయలా?

అంబానీకి 30 కోట్లా?

రైతన్నకు ప్రధాని మోడీ చేసిందేంటి?

పాట్నాలో ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ

పాట్నా, ఫిబ్రవరి 3: ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అనిల్ అంబానికి 30వేల కోట్లు ప్రయోజనం చేస్తే బడ్జెట్‌లో రైతులకు మాత్రం రోజుకు కేవలం 17 రూపాయలు మాత్రమే లబ్దిచేకూర్చారని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీపేర్కొన్నారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన జన ఆంకాంక్ష ర్యాలీలో పాల్గొని ప్రసంగించిన రాహుల్ ప్రధాని మోడీపైనే విమర్శలు ఎక్కుపెట్టారు. పారిశ్రామికవేత్తలకు కోట్లాది రుణాలను మాఫీచేసే నరేంద్ర మోడీ రైతులకు మాత్రం ≫2

కిరీటాల మాయంపై ముమ్మర దర్యాప్తు

2లో

పట్టాలు తప్పిన

సీమాంచల్

ఏడుగురు మృతి... పలువురికి గాయాలు

బీహార్‌లోని షహదాయి బుజుర్గ్ ప్రాంతంలో ఘటన

మృతుల కుటుంబాలకు రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియో: రైల్వే మంత్రి పీయూష్ గోయల్



బీహార్ షహదాయి బుజుర్గ్ ప్రాంతంలో ఆదివారం వేకువజామున జరిగిన సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో సహాయక చర్యల్లో సిబ్బంది

పాట్నా: బీహార్ రాష్ట్రంలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. వైశాలి జిల్లాలో సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. ఈఘటనలో 9రైలు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో ఏడుగురు మృతిచెందారు. మరికొంతమందికి గాయాలయ్యాయి. జోగ్బాణి-ఆనంద్ విహార్ టెర్మినల్ సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన తొమ్మిది బోగీలు పట్టాలు తప్పాయి. ఈ సంఘటన బీహార్ షహదాయి బుజుర్గ్ ప్రాంతంలో ఆదివారం వేకువజామున చోటు చేసుకుంది. ఈఘటనలో పలువురికి గాయాలు కాగా, ఏడుగురు మృతిచెందారు.పదుల సంఖ్యలో గాయాలయ్యాయి. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. సోన్పూర్ డివిజన్ నుంచి వచ్చిన సమాచారం మేరకు ప్రమాదానికి గురైన రైలు ఆదివారం వేకువజామున 3.52గం.లకు మోహ్నార్ దాటిన అనంతరం గం.3.58ని.లకు షహదాయి బుజుర్గ్ ప్రాంతంలో ప్రమాదం జరిగింది. మూడు స్లీపర్ కోచ్‌లు (ఎస్8, ఎస్9, ఎస్10)లు,ఒక జనరల్ కోచ్, ఒక ఎసి (బి3)కోచ్ సహా మొత్తం 9 బోగీలు పట్టాలు తప్పాయి. 3బోగీలు ఒకదానిపై ఒకటి పడిపోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది. సమాచారం తెలుసుకున్న రైల్వే సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాధితుల సహాయార్థం రైల్వేశాఖ హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసింది. విషయం తెలియగానే అధికారులు వైద్యులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. సోన్పూర్, బౌరానీ ప్రాంతాల నుంచి ≫2

కివీస్ గడ్డపై టీమిండియా

నయా చరిత్ర

4-1తో వన్డే సిరీస్ కైవసం

చివరి వన్డేలో భారత్ ఘన విజయం

పాండ్యా ఆల్‌రౌండ్ షో...

ఆటలో



విజయానందంలో టీమిండియా ఆటగాళ్లు



సెల్‌ఫోన్‌కే విద్యుత్

సమాచారం

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: విద్యుత్ కనెక్షన్‌కు సంబంధించిన సమస్త సమాచారం సెల్ ఫోన్‌కు వచ్చేలా కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రతీ విద్యుత్ కనెక్షన్ కస్టమర్‌కు ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా ≫2

దిక్కులేని సంక్షేమం!

హాస్టళ్లకు విడుదల కాని నిధులు

అనాథలుగా తయారవుతున్న హాస్టళ్లు?

వసతి, సౌకర్యాల్లో కోత.. భారంగా నిర్వహణ

అద్దె భవనాలలో సతమతం

కాగితాలకే పరిమితమవుతున్న నిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు దిక్కు లేని అనాథలుగా తయారవుతున్నాయి. హాస్టళ్లకు నిధులను విడుదల చేయకపోవడంతో వాటి నిర్వహణ భారమవుతోంది. గత ఏడు నెలలుగా నిధులు విడుదల చేయకపోవడంతో వాటిని మూసివేసే పరిస్థితి ఏర పడింది. హాస్టళ్ల నిర్వహణ నిమిత్తం నిధులు కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిర్వహణ ఖర్చుల కోసం పెడుతున్న బిల్లులను ఖజానా శాఖ పాస్ చేయడం లేదు. దీంతో నెలల తరబడి బిల్లులు రాక విద్యార్థులకు ఇవ్వాల్సి కాస్మొటిక్ చార్జీలు, కరెంటు బిల్లులు, మెస్ చార్జీలు, పాలు, పండ్లు, గుడ్లు, కిరాణా సరుకులు, కూరగాయాల్లో కోత పడుతున్నాయి. కొని హాస్టళ్ల ప్రైవేటు అద్దె భవనాల్లో ఉండడంతో అద్దె అందక వాటి యజమానులు వేధిస్తున్నారు. ఖాళీ చేయాలని వత్తిడి తెస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం 2,251 హాస్టళ్లు ఉండగా వీటిలో 2,56,948 మంది విద్యార్థులు ఉంటున్నారు. వీటిలో 942 ఎస్సీ హాస్టళ్లలో 56,628 మంది విద్యార్థులు, 573 ఎస్టీ హాస్టళ్లలో 1,33,537 మంది విద్యార్థులు, 736 బిసి హాస్టళ్లలో 66,783 మంది విద్యార్థులు ఉన్నారు. ఎస్సీ హాస్టళ్లలో 7వ ≫2



కిరీటాల మాయంపై ముమ్మర దర్యాప్తు



తిరుపతి, ఫిబ్రవరి 3: కలియుగదైవం తిరుమల శ్రీనివాసుడి అన్నయ్యగా పేరొందిన గోవిందరాజస్వామి ఆలయంలో స్వర్ణ కిరీటాల మాయంపై పోలీసులు, విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. ఆలయ సూపరిండెంట్ ప్రకాశ్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన తిరుపతి తూర్పు పోలీసులు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల సమన్వయంతో దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం ఉదయం ఉపాలయంలోకి భక్తులను అనుమతించకుండా నిలిపివేసి తనిఖీలు చేపట్టారు. సిసి కెమెరాల్లో నమోదైన దృశ్యాలను పరిశీలించారు. ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్న దృశ్యాలను అధికారులు గుర్తించారు. ఈనేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ అధికారులు ఆలయంలోని హుండీలను సైతం తనిఖీ చేశారు. మాయమైన 3 స్వర్ణ కిరీటాల బరువు 1351గ్రాములుగా అధికారులు నిర్ధారించారు. శ్రీనివాసుడికి అలంకరించే స్వర్ణ కిరీటం బరువు 528గ్రాములు కాగా, లక్ష్మీదేవి స్వర్ణ కిరీటం 408గ్రాములు, 415గ్రాముల భూదేవి బంగారు కిరీటం మాయమైనట్లు అధికారులు ప్రకటించారు. తిరుపతి అర్బన్ ఎస్పి అన్బురాజన్, టిటిడి సివిఎస్ఓ గోపీనాథ్ జెట్టీ నేతృత్వంలోని పోలీస్, విజిలెన్స్ బృందాలు ఆలయ అర్చకులను, సిబ్బందిని ప్రశ్నించారు. అధికారులు ఆరు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

విషప్రయోగంతో జయరాం హత్య

≫ పోలీసులకు వాంగ్మూలం ఇ చ్చింది. మొదట్లో రాకేష్ రెడ్డికి సరిగ్గా వడ్డీ చెల్లించిన మామయ్య జయరాం మూడు నెలలుగా కట్టడం లేదని, దీంతో రాకేష్ రెడ్డికి కోపం వచ్చి పలుమార్లు ఘర్షణ పడ్డాడని శిఖా చౌదరి చెప్పింది. తన మామయ్య జయరాం పైకి కనిపించేంత మంచి వాడు కాదని, చాలా మంది మహిళలతో ఆయనకు వివాహేతర సం బంధం వుందని, ఆఖరుకు తనను కూడా ఆయన వదలలేదని, తప్పనిసరి పరిస్థితుల్లో మామయ్యతో శారీరక సంబంధం పెట్టుకున్నానని శిఖా చౌదరి పోలీసుల కు వాంగ్మూలం ఇచ్చింది. అయితే ఇది తన వ్యక్తిగత అంశమని ఆమె చెప్పింది. తనకు రెండుసార్లు వివాహం జరిగిందని, రెండు సార్లు విడాకులు తీసుకున్నాన ని, చివరగా రాకేష్ రెడ్డితో పరిచయం కాగా అతనితో డేటింగ్ చేశానని ఆమె పోలీసులకు తెలిపింది. రాకేష్ రెడ్డిని పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్న సమయం లో తన మామయ్య జయరాం చేసిన చేష్టల కారణంగా ఇది నిలిచి పోయిందని శిఖా చౌదరి పోలీసులకు వెల్లడించింది. శిఖా చౌదరి ఇచ్చిన వాంగ్మూలం మేరకు హైదరాబాద్‌లో వున్న ఎపి పోలీసులు ఇక్కడే రహస్యంగా తలదాచుకున్న రాకేష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా జయరాంను తానే హత్య చేసినట్లు అతను అంగీకరించాడని తెలిసింది. తనకు ఇవ్వాల్సిన నాలుగున్నర కోట్ల రూపాయలు ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకు జయరాం ప్రయత్నించాడని, దీనిపై నిలదీస్తే మాఫియాతో చంపేస్తానని హెచ్చరించాడని రాకేష్ రెడ్డి పోలీసులకు వెల్లడించాడని సమాచారం. ఇక చేసేదిలేక తానే పక్కా పథకంతో జయరాంను కుక్కలను చంపేందుకు వాడే ప్రమాదకరమైన విషపు ఇంజక్షన్‌తో అంతమొందించానని రాకేష్ రెడ్డి నేరాన్ని అంగీకరించాడని సమాచారం. కాగా ఇక్కడి ఘటనలు తనకు ఏమీ తెలియవని, తన భర్తను చంపిన వారిని కఠినంగా శిక్షించాలని జయ రాం సతీమణి పద్మశ్రీ పోలీసులను కోరింది. ఇదే సమయంలో తన కుటుంబానికి రక్షణ కావాలని ఆమె పోలీసులను వేడుకుంది. ఈ కేసులో కబాలి నిర్మాత కె పి చౌదరిని కూడా పోలీసులు విచారించి ఆయన వాంగ్మూలం తీసుకున్నారు. కాగా ఈ కేసులో ఎపి పోలీసుల అదుపులో వున్న నిందితులు వెల్లడించిన వివరాలను కూడా హైదరాబాద్ పోలీసులకు అందినట్లు సమాచారం. దీనిపై సోమవారం నాడు ఎపి పోలీసులు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించి ఆనక కేసును హైదరాబాద్‌కు బదిలీ చేసే అవకాశాలున్నాయి. మరోవైపు జయరాం కుటుం బసభ్యులు అమెరికా నుంచి హైదరాబాద్ రావడంతో ఆదివారం ఉదయం ఆయన భౌతికకాయానికి జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలో జరిగాయి.

పట్టాలు తప్పిన సీమాంచల్

≫ వైద్యులు ప్రమాదస్థలికి వచ్చారు. సహాయక చర్యలు చేపట్టారు. రైలు ప్రమాదంపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు.

రైల్వే శాఖ ముమ్మరంగా సహాయక చర్యలు...

ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రైలు ప్రమాదానికి సంబంధించి రైల్వేశాఖ అప్రమత్తమైంది. బాధితులకు సహాయార్థం హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసింది. ఎన్‌టిఆర్ఎస్ దళాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గాయపడ్డవారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నన్నారు. రైలు ప్రమాదం విషయం తెలియగానే సహాయక బృందాలు వేగంగా స్పందించాయి. ఘటనాస్థలికి చేరుకుని బోగీల్లో చిక్కుకున్నవారిని రక్షించే ప్రయత్నం చేశారు. గాయపడ్డవారిని సమీప ఆస్పత్రులకు తరలించారు. బాధితులకు సహాయంగా రైల్వేశాఖ హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసింది.

ట్విట్టర్ వేదికగా స్పందించిన పీయూష్ గోయల్...

ప్రమాదానికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. జోగ్బనీ–ఢిల్లీ ఆనంద్ విహార్ టర్మినల్ మధ్య నడిచే సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ రైలు...షహదాయ్ బుజుర్గ్ దగ్గర ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. 9బోగీలు పట్టాలు తప్పినట్లు ప్రకటించారు. సహాచకచర్యలు కొనసాగుతున్నట్లు ట్వీట్ చేశారు. ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియో ఇస్తామని తెలిపారు. తీవ్రంగా గాయపడ్డవారికి రూ.లక్ష, స్వల్పంగా గాయపడ్డవారికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. కాగా జోగ్బని నుంచి ఢిల్లీ వెళుతున్న సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ వైశాలి జిల్లాలోని షహదాయ్ బుజుర్గ్ దగ్గర పట్టాలు తప్పింది. తెల్లవారుజామున 3.50 నుంచి 3.58 మధ్య ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. పాట్నాకు 30కిలోమీటర్ల దూరంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. సీమాంచల్ రైలు ప్రమాదంపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.



ఆదివారం యాదాద్రిలో ఆలయ పనులను పరిశీలిస్తున్న సిఎం కెసిఆర్



ప్రధాన అర్చకులు లక్ష్మీనర్సింహాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు సిఎంకు ఆశీర్వచనం చేస్తున్న దృశ్యం

వారం - వర్జ్యం

28-1-2019 సోమవారం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, పుష్యమాసం, కృష్ణపక్షం, కార్తి పూర్వాషాఢ

అష్టమి మ. 2.29

స్వాతి మ. 2.29

వ. రా. 8.16-9.55వ

రా. ఉ. 7.30-9.00

యమ ఉ. 10.30-12.00

వార్తాఫలం

మేషం: కొత్త వస్త్రములు. బంధుమిత్రులతో గడుపుతారు. ఆర్థిక లాభములు అధికం.

వృషభం: వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో ఒత్తిడి పెరుగును. ప్రయాణాలు హెచ్చగును.

మిథునం: ఈ రోజంతా అధిక శాతం సుఖ సంతోషాలతో గడుపుచూ లాభాలు పొందుతారు.

కర్కాటకం: కొత్త వస్త్రములు. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు అధికం.

సింహం: ఒత్తిడి వ్యాపారాల్లో ఉద్యోగాల్లో పనులు కలిసివస్తాయి మనోల్లాసం కలదు.

కన్య: కొత్త వస్త్రములు. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు.

తుల: గతంలో ఆగిపోయిన కార్యక్రమాలు పూర్తి అవుతాయి. శ్రద్ధగా పనులు చేయండి.

వృశ్చికం: కొత్త వస్త్రములు. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు.

ధనుస్సు: గతంలో ఆగిపోయిన కార్యక్రమాలు పూర్తి అవుతాయి. శ్రద్ధగా పనులు చేయండి.

మకరం: కొత్త వస్త్రములు. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఆర్థిక లాభాలు.

కుంభం: గతంలో ఆగిపోయిన కార్యక్రమాలు పూర్తి అవుతాయి. శ్రద్ధగా పనులు చేయండి.

మీనం: విద్యా పాండిత్య పాటవాల ప్రదర్శనల యందు నైపుణ్యత చూపుతారు. ధన ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

యాదాద్రి ఉద్ఘటన

≫ సిటిలో క్వార్టర్లు నిర్మించనున్నట్లు వివరించారు. వీటిల్లో కూడా రూ.2కోట్లు, రూ.కోటితో నిర్మించేవి కూడా ఉన్నాయన్నారు. ఇప్పటికే వీటి నిర్మాణానికి 250మంది దాతలు ముందుకు వచ్చారని ముఖ్యమంత్రి చెప్పారు. భువనగిరి కోట, కొలనుపాక, జైన దేవాలయంతో కలిపి యాదాద్రిని టూరిస్టు హబ్‌గా ఏర్పాటు చేస్తాం. ఈ క్షేత్రం చుట్టూ ఆరు లైన్ల రింగురోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఉదయం బేగంపేట నుంచి హెలికాప్టర్ ద్వారా బయలు దేరిన కెసిఆర్ యాదాద్రికి చేరుకున్నారు. తొలుత యాదాద్రి చుట్టూ ఏరియల్ సర్వే నిర్వహించారు. ప్రధాన ఆలయమున్న గుట్టపైన, టెంపుల్ సిటిగా అభివృద్ధి చేస్తున్న గుట్టపైన జరుగుతున్న నిర్మాణాలను హెలి క్యాప్టర్ ద్వారా పరిశీలించారు. తర్వాత బాలాలయంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకొని ముఖ్యమంత్రి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనర్సింహాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు సిఎంకు ఆశీర్వ చనం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రధాన దేవాలయ పునర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రధాన ఆలయం, మండలం, గర్భగుడి, బాహ్య ప్రాకారాలు, అంతర్ ప్రాకారాలు, మాడ విధులు, రథశాల, వ్రత మండపం, ధ్వజ స్తంభం, ప్రసాదంకౌంటర్లు, శివాలయ పనులను పరిశీలించి అధికారులకు, శిల్పులకు పలు సూచనలుచేశారు. ప్రధాన ఆలయమున్న ప్రాంతంలోని 173ఎకరాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి వెంట మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపిలు సంతోష్‌కుమార్, బూర నర్సయ్యగౌడ్, బడుగుల లింగయ్య, ఎమ్మెల్యేలు గొంగిడి సునిత, పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్, జనార్దన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కృష్ణారెడ్డి, కర్నె ప్రభాకర్, మాజీ మంత్రి ఉమామాధవరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కిషన్‌రావు, కలెక్టర్ అనితారామచంద్రన్, రాచకొండ సిపి మహేష్‌భగవత్, ఆలయ ఈవో గీతా పాల్గొన్నారు. యాదాద్రిలో అన్నదాన సత్రం నిర్మాణం కోసం రాజువెగెస్నా ఫౌండేషన్ రూ.10కోట్ల విరాళాన్ని ఆదివారం ముఖ్యమంత్రి కెసిఆర్‌కి అందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు అనంతకోటి రాజు, కార్యదర్శి ఆనందరరాజుల ఆధ్వర్యంలో ఆదివారం యాదాద్రి వచ్చిన ముఖ్యమంత్రిని కలిసి విరాళం అందించారు. అన్నదాన సత్ర నిర్మాణానికి ఇంతకంటే ఎక్కువ ఖర్చైన భరిస్తామని వారు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. యాదాద్రిలో సత్రాలు, అతిథిగృహాలు నిర్మించడానికి అనేక మంది దాతలు ముందుకు వస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పటికే 43మంది దాతలు తలా రూ.2కోట్ల విరాళం ఇవ్వడానికి ముందుకు వచ్చారని వారికి ధన్యవాదాలు తెలిపారు.

దిక్కులేని సంక్షేమం!

≫ తరగతి వరకూ చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి ఆహార ఛార్జీల రేటును నెలకు 950 రూపాయలు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు నెలకు 1,100 రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తోంది. అలాగే హాస్టళ్లలో అలంకరణ సామాగ్రి నిమిత్తం 10వ తరగతి వరకూ బాలురకు 50 రూపాయలు, బాలికలకు 7వ తరగతి వరకూ 55 రూపాయలు, 8, 9, 10 తగతుల వారికి 75 రూపాయల వంతున చెల్లిస్తోంది. హెయిర్ కటింగ్ ఛార్జీల కింద 12 రూపాయలను చెల్లించడం జరుగుతోంది. ఇంటర్ నుండి పిజి చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు 1,500 రూపాయలు మంజూరు చేస్తోంది. అంతేకాకుండా హాస్టళ్ల నిర్వహణకు కావాల్సిన బల్బులు, చీపుర్లు, ఫినాయిల్, స్టేషనరీ వస్తువులు, డిటర్జెంట్లు, క్రిమి కీటక నాసకాలు, సెప్టిక్ టాంక్ క్లీనింగ్, కిచెన్ గార్డెన్ నిర్వహణ, సామాగ్రి కొనుగోలు, మరమ్మత్తుల నిమిత్తం ప్రతీ హాస్టలుకు 1,000 రూపాయలు చప్పున ప్రతీ నెలా ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది హాస్టళ్ల నిర్వహణకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులను నాలుగు విడతలుగా విడుదల చేస్తుంది. ఆ బడ్జెట్ అవసరాన్ని బట్టి ఆయా హాస్టళ్ల వార్డెన్లకు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు విడుదల చేస్తారు. కేటాయింపుల విషయానికి వస్తే బిసి సంక్షేమ శాఖకు 2018-19 సంవత్సరంలో 5,918.83 కోట్ల రూపాయలను, ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 16,452.79 కోట్ల రూపాయలు, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 9,693.11 కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై 8 మాసాలు దాటినా మొదటి విడతకు సంబంధించి అగస్టు నెల వరకూ బడ్జెట్‌ను విడుదల చేశారు. ఆయా హాస్టళ్ల సంక్షేమ అధికారులు కూడా ఆ మొత్తాలను పంపిణీ చేశారు. కానీ రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన బడ్జెట్ విడుదల చేసినట్లు చూపించినా, అది కాగితాలకే పరిమితం అయ్యిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విడుదలైన బడ్జెట్ ఆధారంగానే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో అన్ని బిల్లులను తయారు చేసి నవంబర్‌లో ట్రెజరీ కార్యాలయాలకు బిల్లులను పంపించారు. కానీ ట్రెజరీలో బడ్జెట్ ఫ్రీజింగ్ మొదలు కావడంతో నవంబర్ నెల నుండి ఇప్పటి వరకూ ఒక్క బిల్లు కూడా పాస్ కాలేదని, ఈవిధంగా నల్లగొండ తదితర జిల్లాల్లోని పలు హాస్టళ్లకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వార్డెన్లు అంటున్నారు. నల్లగొండ జిల్లాను పరిగణలోకి తీసుకుంటే ఈ జిల్లాల్లో 46 ప్రీ మెట్రిక్ మాస్టళ్లు, 15 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో మొత్తం 7,097 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ప్రీమెట్రిక్‌కు సంబంధించి 5,10,935 రూపాయలు కాస్మొటిక్ చార్జీల కింద బడ్జెట్ విడుదలైంది. అదే విధంగా డైట్ చార్జీల కింద 81.38 లక్షల రూపాయలు విడుదల కాగా, ఈ రెండింటి బిల్లులు ట్రెజరీకి చేరినా ఇప్పటి వరకూ ఒక్క రూపాయి కూడా మంజూరు కాకపోవడంతో హాస్టళ్ల విద్యార్థుల పరిస్థితి దయనీయంగా తయారైంది. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 32 పీమెట్రిక్ హాస్టళ్లు, 12 పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లు ఉండగా వీటిలో 5,457 మంది విద్యార్థులు ఉన్నారు. వీరి కోసం ప్రభుత్వం 3.10 కోట్ల రూపాయలను విడుదల చేసింది. అందులో 1.80 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ప్రస్తుతం నవంబర్ నెల నుండి ఫ్రీజింగ్ కొనసాగుతుండడంతో రెండో విడత పెట్టుకున్న బిల్లులు కూడా పాస్ కాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్లకు పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతులకు 17రూపాయలా? అంబానీకి 30 కోట్లా?

≫ మొండిచేయి చూపించారన్నారు. ఎఐసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా రాహుల్ బీహార్ పర్యటనకు వచ్చారు. అంతేకాకుండా గాంధీమైదాన్‌లో మూడుదశాబ్దాలతర్వాత సభను నిర్వహించింది. ఉపాధి కల్పనపరంగా కూడా మోడీ కల్లబొల్లి హామీలిచ్చారని, ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పారని, ఏఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా అని ప్రశ్నించారు. ఎంపిఛత్తీస్‌ఘర్,రాజస్థాన్‌లలో తాము మామీ ఇచ్చిన విధంగా రైతు రుణమాఫీని పదిరోజుల్లోనే చేపట్టామని పేర్కొన్నారు. పాట్నా యూనివర్సిటీకి మీరేంచేసారని,యువతకు ఉద్యోగాలిచ్చారా అని ప్రశ్నించారు.



ఆదివారం జమ్ములోని విజయ్‌పూర్‌సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

శరణార్థుల కోసమే పౌరసత్వ చట్టానికి సవరణలు: మోడీ

శ్రీనగర్,ఫిబ్రవరి 3: పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లనుంచి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం కల్పించేందుకే భారత పౌరసత్వ బిల్లుకు సవరణలు తెచ్చామని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. పౌరసత్వం చట్టం సవరణలు తీసుకురావడంద్వారా ఈమూడుదేశాల శరణార్థులకు భారత్‌లో పౌరసత్వం కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మోడీ శ్రీనగర్ పర్యటన సందర్భంగా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలుచేసిన అనంతరంమాట్లాడుతూ 1947నాటి పరిస్థితులకు అనుగుణంగా భారత్ వేరుపడిందని, అయితే ఆనాటినుంచి దేశంలో వేధింపులు ఎదుర్కొంటున్నవారిని పరిరక్షించాల్సిన బాధ్యత మనపైనే ఉందని అందుకోసమే వారికి భారతపౌరసత్వం కల్పించేందుకు బిల్లును తెచ్చామనిమోడీ జమ్ములోని విజయ్‌పూర్ సభలో పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో కొన్ని పూర్తయిన ప్రాజెక్టులనుప్రారంభించిన మోడీ మరికొన్నింటికి శంకుస్థాపనలుచేసారు. వీటిని పూర్తయిన తర్వాత మళ్లీప్రారంభోత్సవానికి తానే వస్తానని ప్రధాని స్పష్టంచేసారు. లేహ్‌ప్రాంతంలో కొత్త ఎయిర్‌పోర్టు టెర్మినల్‌కు ఆదివారం శంకుస్థాపన చేసారు. బిలాస్‌పూర్ మనాలి,లేహ్ రైల్వేలైను పూర్తయితేఢిల్లీనుంచి లేహ్‌ప్రాంతానికి దూరం తగ్గిపోతుందని అన్నారు.

విద్యుత్ సమాచారం

≫ అనుసంధానం చేయాలని కేంద్ర విద్యుత్ శాఖ అన్ని రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లను ఆదేశించింది. తెలంగాణ రాష్ట్రంలోని రెండు డిస్కంల పరిధిలో మొత్తం 1.17 కోట్ల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో కోటి కనెక్షన్లను సెల్‌ఫోన్ నంబర్లను అనుసంధానం చేశారు. మిగిలిన 17 లక్షల మంది వినియోగదారుల నంబర్లను సైతం అనుసంధానించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బ ందికి రెండు డిస్కంలు ఆదేశాలు ఇచ్చాయి. దీనికి వినియోగదారుడు చేయాల్సిందిల్లా విద్యుత్ సంస్థ వెబ్ సైట్‌లోకి వెళ్లి వారి ఫోన్ నంబరును అనుసంధానం చేసుకోవాలి. ఫోన్ నంబరు మార్చాలంటే ప్రస్తుత కరెంటు బిల్లుపై కొత్త ఫోన్ నంబరును రాసి ఫొటో తీసి విద్యుత్ సంస్థ ఈ మెయిల్ పంపించాలి. ఇది హౌస్ లేదా బిజినెస్ పర్పస్ అంటే షాప్స్‌లో అద్దెకు ఉండేవారు వారి ఫోన్ నంబర్‌నే సబ్ మీటరుకు అనుసంధానం చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటి యజమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమ ఇంట్లో అద్దెకు ఉండేవారు ఎప్పుడు ఖాళీ చేసి వెళతారో తెలియని పక్షంలో వారి నంబర్స్‌ను ఎలా అనుసంధానిస్తారని యజమానులు గొడవ, వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సమస్యలతో కొన్ని నంబర్లు అనుసంధానం కావడం లేదని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. విద్యుత్‌ఉందా లేదా లేకపోతే ఎంతసమయం కరెంట్‌ఉండదు వివరాలన్నీ ఈ యాప్‌లో తెలుసుకోవచ్చు.

అదుపులోకి తీసుకున్న బెంగాల్ పోలీసులు

≫ అధికారులకు మార్గనిర్దేశనంచేస్తున్నారని ప్రధాని మోడీ ఉత్తర్వులో దోవల్ మోడీ మనిషిగా అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సంఘటన సిబిఐ కొత్త డైరెక్టర్ రిషికుమార్‌శుక్లాకు సవాల్‌గానే నిలిచిందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇదిలా ఉంటే సుమారు 15మంది అధికారులను నాటకీయ పరిణామాలమధ్య స్థానిక పోలీస్ అధికారులు తమ అదుపులోనికి తీసుకుని సమీపపోలీస్ స్టేషన్‌కు తరలించారు. రోజ్‌వ్యాలీ, శారదా చిట్‌ఫండ్ కుంభకోణాలపరంగా ఐపిఎస్ అధికారి రాజీవ్‌కుమార్‌ను ప్రశ్నించేందుకు ఆదివారం ఆయన నివాసానికి తరలివచ్చారు. కోల్‌కత్తాపోలీసులు వెనువెంటనే అక్కడికిచేరుకుని సిబిఐ అధికారులను బైటికి పంపించివేసారు. అంతేకాకుండా వారిలో కొందరిని షేక్స్ పియర్ సరనాయ్ స్టేషన్‌కు తరలించారు. వీరిలో కొందరు సీనియర్ అధికారులుసైతం ఉన్నారు. బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లౌదాన్‌స్ట్రీట్ లో ఉన్న కుమార్‌నివాసానికి వెనువెంటనే చేరుకుని కేంద్రంపైనా, మోడీ అమిత్‌షాలపై తీవ్ర ఆగ్రహావేశాలువ్యక్తంచేసారు. రాజకీయంగా కుట్రలుచేసి అరెస్టులుచేసి బిజెపి భయకంపితులనుచేస్తోందని, రాష్ట్ర అధికారులు,టిఎంసి నేతలను భయాందోళనలకు గురిచేసి తమవైపునకు తిప్పుకుంటున్నదని పేర్కొన్నారు. అయితే పోలీసుల అదుపులో ఉన్న సిబిఐ అధికారులు తమను హింసించారని, కమిషనర్ నివాసంనుంచి బైటికి తోసివేసారని ఆరోపించారు. తాము ఇదేవిషయమైహోం మంత్రిత్వశాఖకు ఫిర్యాదులుచేస్తామన్నారు. బెనర్జీ వెనువెంటనే పోలీస్ చీఫ్‌తోను, శాంతిభద్రతల అదనపు డైరెక్టర్‌జనరల్ అనూజ్‌శర్మతో సమావేశం అయి చర్చలుజరిపారు. నవంబరులోనే పశ్చిమబెంగాల్‌ప్రభుత్వం సిబిఐకు అనుమతిని రాకరిస్తూ జనరల్‌కన్సెంట్‌నుప్రకటించింది. 1989లోనే ఈ జనరల్‌కన్సెంట్ అప్పటి వామపక్ష ప్రభుత్వం సిబిఐకి వ్యతిరేకంగా తెచ్చింది. దీనిప్రకారం కేంద్ర ఏజెన్సీ రాష్ట్రప్రభుత్వం అనుమతులులేకుండా ఎలాంటి దర్యాప్తులుచేసేందుకు వీలులేదు. టిఎంసి సీనియర్ నాయకుడు ఒకరు మాట్లాడుతూ ఈ వ్యవహారం మొత్తంరాజకీయ కక్షతో కూడుకున్నదేనని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఘోరపరాజయం తప్పదని అన్నారు. అంతకుముందు సిబిఐ పదేపదే కమిషనర్‌ను విచారణకు సహకరించాలనికోరింది. అదేసమయంలో డిజిపి సిబిఐ అధికారులకు లేఖరాసి ఆయన్ను ప్రశ్నించాల్సిన అంశాలజాబితాను అందచేయాలని కోరింది. దానిప్రకారమే రాష్ట్రం స్పందిస్తుందన్నారు. 1989 బ్యాచ్‌ఐపిఎస్ అధికారిఅయిన కుమార్ కోల్‌కత్తా కమిషనర్‌గా సురజిత్‌కర్ పురకాయస్త స్థానంలో వచ్చారు. అంతకుముందు కమిషన్ రాష్ట్రప్రభుత్వాన్ని ఎన్నికలసంఘం సొంతజిల్లాల్లో ఉన్నవారిని బదిలీచేయాలని,మూడేళ్లకు పైబడిన వారిని కూడా బదిలీచేయాలనిఆదేశించింది. ఎన్నికల ప్రక్రియలో వీరిజోక్యం నివారించేందుకు చర్యలు చేపట్టడంతో బదిలీల్లో కుమార్ కోల్‌కత్తాకమిషనర్‌గా వచ్చారు. సిబిఐ వ్యవహారంపై మమతా తీవ్రంగా పరిగణించి చిట్‌ఫండ్‌కుంభకోనానికి సంబంధించి తాము ఇప్పటికే అందరినీ అరెస్టులుచేసామని, మొత్తం యజమానులు అందరినీ అరెస్టుచేసామన్నారు.ఆదివారం రాత్రే మధ్యకోల్‌కత్తాలో ధర్నానిర్వహిస్తామని అన్నారు. మొత్తం 15 మంది అధికారులను పోలీస్ జీపుల్లోనికి ఎక్కించి సమీపంలోనిపోలీస్‌స్టేషన్‌కు తరలించడాన్ని సిబిఐ అధికారులు అవమానంగా భావించి హోంశాఖకు ఫిర్యాదులుచేసారు.

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:190 DrawDate on:03/02/19

SINGAM SERIES
1st Prize Rs.50.000/- 765057
2nd Prize Rs.7.000/- 72554
3rd Prize Rs.3.500/-
03972 08917 19454 38243 40249
47583 53043 65467 95245 99528
4th Prize Rs.200/-
0071 1679 2240 2718 4152 4586 4893
6659 7775 8770
5th Prize Rs.100/-
0651 1752 1830 2069 3512 4794 5016
5341 7253 9677
6th Prize Rs.50/-
0165 1621 2937 4213 5702 7180 8659
0202 1686 2988 4225 5718 7256 8673
0207 1751 3128 4245 5725 7351 9105
0237 1839 3211 4267 5810 7402 9197
0239 2109 3246 4374 6010 7657 9218
0397 2120 3615 4475 6116 7925 9226
0847 2131 3726 4541 6255 8076 9252
0919 2331 3735 4608 6262 8083 9268
1025 2438 3738 4682 6417 8090 9514
1198 2492 3886 5158 6506 8124 9755
1236 2514 4018 5163 6695 8277
1336 2590 4098 5299 6749 8328
1399 2736 4134 5438 6865 8491
1504 2795 4176 5618 6916 8533
1583 2892 4201 5701 7127 8612

KUIL SERIES
1st Prize Rs.50.000/- 913792
2nd Prize Rs.7.000/- 11871
3rd Prize Rs.3.500/-
01042 02169 25024 25453 59808
62864 65059 66103 78565 84154
4th Prize Rs.200/-
0691 0738 0940 1550 3176 6839 7460
7609 8579 9249
5th Prize Rs.100/-
1302 3974 4181 5396 6864 7176 7514
8092 9193 9905
6th Prize Rs.50/-
0066 2010 3565 5616 6622 8172 9346
0077 2157 3628 5636 6701 8196 9450
0098 2260 3673 5679 6714 8214 9476
0149 2410 3677 5734 7021 8257 9584
0215 2431 3908 5785 7060 8296 9612
0444 2515 4165 5955 7069 8388 9617
0809 2809 4218 6155 7260 8390 9649
1172 2886 4249 6238 7376 8437 9731
1200 2948 4707 6280 7433 8595 9804
1354 2955 4892 6501 7617 8604 9980
1518 3251 5160 6511 7705 8742
1551 3309 5195 6593 7777 9075
1734 3399 5217 6601 7989 9080
1761 3470 5222 6602 8072 9093
1856 3530 5387 6604 8097 9224

ROSA DEER SILVER SUNDAY
Draw No:190 DrawDate on:03/02/19

ROSA SERIES
1st Prize Rs.50.000/- 163684
2nd Prize Rs.7.000/- 60426
3rd Prize Rs.3.500/-
16820 24382 39040 40710 54780
64732 80468 81465 96115 98165
4th Prize Rs.200/-
0062 1718 1850 1944 4168 4278 4581
6339 8171 9287
5th Prize Rs.100/-
0875 0884 0941 2254 3796 4734 5002
6084 6827 9785
6th Prize Rs.50/-
0119 1357 2706 3671 5663 8111 9184
0183 1395 2738 3754 5765 8248 9194
0211 1404 2777 3848 6069 8369 9243
0370 1630 3144 3887 6159 8435 9372
0392 1786 3172 4311 6264 8475 9422
0411 2032 3201 4478 6366 8492 9474
0527 2043 3206 4534 6514 8590 9508
0530 2164 3260 4738 6572 8598 9616
0601 2186 3349 4797 6884 8729 9663
1084 2225 3589 4844 6952 8820 9979
1103 2323 3616 5151 7183 8863
1133 2344 3618 5196 7296 8872
1151 2362 3621 5251 7703 8936
1209 2399 3648 5456 7907 9046
1244 2423 3662 5611 8063 9065

DEER SERIES
1st Prize Rs.50.000/- 556955
2nd Prize Rs.7.000/- 47902
3rd Prize Rs.3.500/-
09830 35701 37757 44021 45131
46380 50729 92746 95163 99307
4th Prize Rs.200/-
0727 1807 1878 2418 3417 4869 6324
8400 9064 9235
5th Prize Rs.100/-
0188 0192 1299 1709 2358 2363 2387
4852 7277 9316
6th Prize Rs.50/-
0043 2000 3581 5619 6870 8096 9231
0084 2086 3694 5699 6917 8114 9296
0305 2230 3695 5808 7022 8178 9323
0310 2375 3821 5882 7292 8376 9531
0476 2456 3867 5949 7298 8473 9549
0660 2560 3987 6201 7359 8476 9594
0709 2680 4035 6376 7475 8514 9602
0973 2698 4039 6389 7481 8561 9763
1089 2768 4377 6477 7581 8596 9809
1095 2781 4479 6564 7731 8648 9869
1255 3022 4524 6573 7742 8751
1259 3220 4595 6592 7813 8826
1360 3398 4604 6663 7850 8913
1644 3424 4822 6678 7882 9181
1854 3457 5436 6694 8021 9227

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:190 DrawDate on:03/02/19

THANGAM SERIES
1st Prize Rs.50.000/- 986628
2nd Prize Rs.7.000/- 98193
3rd Prize Rs.3.500/-
05746 20220 29833 35375 44438
52732 77179 78586 87295 97066
4th Prize Rs.200/-
0024 0571 1126 1184 2051 5338 8542
8733 9472 9733
5th Prize Rs.100/-
0187 0224 0833 3971 5690 6533 6792
7074 7890 9836
6th Prize Rs.50/-
0151 1248 2527 4437 5726 6981 8879
0314 1428 2624 4469 5763 7068 8961
0477 1455 2628 4590 5768 7299 9053
0516 1458 2808 4846 5800 7329 9177
0523 1556 2850 4904 5925 7373 9196
0561 1628 2861 5105 6033 7799 9300
0585 1652 3074 5145 6192 7856 9306
0586 1690 3129 5211 6213 7962 9706
0829 1700 3259 5226 6309 8065 9736
0852 1947 3350 5253 6313 8391 9955
0956 2185 4006 5533 6365 8448
0977 2262 4049 5571 6616 8465
0978 2359 4104 5587 6625 8568
1029 2416 4206 5589 6657 8614
1087 2428 4207 5594 6898 8874

NALLANERAM SERIES
1st Prize Rs.50.000/- 152116
2nd Prize Rs.7.000/- 27136
3rd Prize Rs.3.500/-
03765 14577 24217 28929 30114
32911 39840 43596 55315 61870
4th Prize Rs.200/-
1803 1990 3308 3826 3834 4470 4926
5833 8955 9035
5th Prize Rs.100/-
0689 4422 4845 5439 5543 5860 5946
6915 7380 8470
6th Prize Rs.50/-
0016 2231 3574 4911 6476 8044 9358
0177 2297 3598 5001 6581 8137 9509
0262 2364 3631 5032 6700 8142 9595
0490 2373 3680 5650 6746 8247 9620
0654 2463 3860 5684 6806 8275 9657
0742 2664 3938 5705 6984 8285 9721
0805 2689 3941 5716 7052 8307 9744
1047 2786 3969 5901 7085 8441 9895
1308 2921 4097 6034 7207 8618 9932
1681 2966 4140 6126 7281 8823 9949
1721 3011 4233 6151 7304 8911
1876 3034 4473 6157 7334 8967
2097 3279 4598 6274 7476 9086
2126 3427 4728 6302 7615 9215
2182 3488 4760 6338 7946 9257

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:190 DrawDate on:03/02/19

KUMARAN SERIES
1st Prize Rs.50.000/- 831668
2nd Prize Rs.7.000/- 53386
3rd Prize Rs.3.500/-
07529 11182 18162 20972 46836
48876 53667 55062 74934 81672
4th Prize Rs.200/-
2370 2679 2904 3817 4042 4238 6355
7468 7653 9270
5th Prize Rs.100/-
0722 1627 1875 4529 5134 5867 5957
6421 7338 8479
6th Prize Rs.50/-
0009 1145 3049 4694 6260 8316 9334
0035 1157 3063 4914 6297 8407 9423
0169 1222 3182 4969 6387 8535 9522
0171 1264 3540 4999 6409 8664 9655
0208 1323 3661 5091 6419 8700 9709
0235 1502 3869 5339 6440 8704 9710
0244 1671 3973 5462 6482 8753 9758
0307 1733 4000 5633 7265 8757 9760
0361 1776 4270 5671 7301 8931 9825
0415 2146 4337 5895 7305 8968 9950
0495 2453 4442 6048 7512 8981
0645 2493 4491 6124 7588 9017
0700 2712 4616 6172 7839 9317
0867 2825 4630 6211 8103 9318
0918 2873 4639 6217 8261 9325

VISHNU SERIES
1st Prize Rs.50.000/- 617257
2nd Prize Rs.7.000/- 37697
3rd Prize Rs.3.500/-
03542 03956 11972 26448 50593
54255 76440 83707 84412 95671
4th Prize Rs.200/-
0432 1490 3141 4610 5219 5520 6139
6535 7107 8425
5th Prize Rs.100/-
1495 2145 2213 2250 3825 4373 6384
6508 7231 9281
6th Prize Rs.50/-
0189 2174 4150 5481 6351 7917 9369
0221 2180 4266 5490 6652 7963 9373
0380 2432 4279 5507 6693 8119 9529
0466 2434 4451 5593 6753 8234 9582
0592 2529 4487 5655 6880 8265 9722
0896 2649 4532 5740 7024 8294 9724
0990 2661 4615 5753 7158 8436 9787
1022 2716 4693 5871 7213 8534 9903
1149 2946 4753 5968 7300 8564 9939
1610 3002 4759 5972 7309 8599 9944
1699 3184 4783 5981 7442 8890
1716 3567 5067 6016 7499 8903
1804 3896 5148 6087 7563 9073
1890 4046 5312 6185 7667 9114
1905 4048 5477 6233 7851 9208

SWARNALAXMI RUBY SUNDAY
Draw No:190 DrawDate on:03/02/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50.000/- 896441
2nd Prize Rs.7.000/- 12075
3rd Prize Rs.3.500/-
02822 09759 18181 18291 28828
37197 43885 83099 94170 98483
4th Prize Rs.200/-
0724 2444 2729 2974 4211 6041 6718
7398 9656 9985
5th Prize Rs.100/-
0780 1959 2469 3517 3749 6015 6226
8485 9156 9570
6th Prize Rs.50/-
0319 1311 3003 4547 6282 7797 9043
0451 1409 3038 4747 6385 7933 9094
0482 1553 3388 4888 6427 7984 9337
0501 1701 3500 4954 6544 7997 9434
0529 1840 3832 5048 6763 8122 9520
0553 1882 3893 5063 6766 8281 9688
0634 2054 3964 5149 6796 8304 9702
0814 2071 4004 5468 6886 8335 9971
0868 2125 4005 5772 7111 8347 9988
0889 2152 4057 5777 7112 8469 9996
0994 2273 4194 5876 7314 8494
1051 2332 4236 5910 7363 8628
1064 2339 4237 5911 7450 8754
1107 2836 4486 6022 7543 8938
1202 2869 4536 6063 7568 8989

వీసా స్కాంలో విద్యార్థుల నిర్బంధంపై భారత్ నిరసన

వాషింగ్టన్, ఫిబ్రవరి 3: వీసా కుంభకోణంలో దాదాపు 129మంది విద్యార్థులను అమెరికా ప్రభుత్వం నిర్బంధించడంపై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. తన నిరసనతో కూడిన విజ్ఞప్తిని అమెరికా దౌత్య కార్యాలయానికి పంపింది. 'పే అండ్ స్టే' స్కాంలో ఇరుకున్న వారిని రక్షించడమే తమకిపుడు అత్యధిక ప్రాధాన్యాంశమని విదేశాంగ శాఖామంత్రి సుష్మాస్వరాజ్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం ప్రకటించింది. 'నిర్బంధంలో ఉన్న విద్యార్థుల బాగోగులతో పాటు వారితో భారతీయ దౌత్యాధికారులు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరినట్టు 'విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఆ నకిలీ యూనివర్సిటీ ఉన్నది అమెరికా గడ్డపైనేనని, దరఖాస్తు చేసి మోసపోయినవారు భారతీయ విద్యార్థులు. వారిని మోసం చేసింది రిక్రూటర్లు. ఆ మోసగాళ్లతో సమానంగా విద్యార్థులను చూడొద్దని విదేశాంగ శాఖ పేర్కొంది. మోసానికి పాల్పడ్డ వారిని పరిగణించినట్లుయితే వీరిపై చర్యలు తీసుకోరాదని, ఆ విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని భారత్ కోరింది. వారి అంగీకారం లేకుండా వారిని బలవంతంగా స్వదేశానికి తిరిగి పంపించొద్దని అమెరికా ప్రభుత్వాన్ని కోరినట్లు ఆ ప్రకటన వెల్లడించింది. భారత విదేశాంగ శాఖ అధికారులు అక్కడ విద్యార్థులను సంప్రదించే పనిలో ఉన్నారని, ఇప్పటికే 30 మంది తమ సాయం కోరారని విదేశాంగ శాఖ తెలిపింది. అమెరికాలో ఉన్న భారతీయ సంఘాలు కూడా లాయర్లను ఏర్పాటు చేస్తున్నాయని, వివరాలు ఎప్పటికప్పుడు భారత ప్రభుత్వంతో పంచుకోవాలని అమెరికా చెప్పినట్లు విదేశాంగశాఖ తెలిపింది. డిటెన్షన్ కేంద్రాలను దౌత్యాధికారులు సందర్శిస్తున్నారని, న్యాయ సహకారం కోరిన వారికి సహకారం అందించడానికి అక్కడి భారతీయులను సమీకరిస్తున్నామని విదేశాంగశాఖ వివరించింది. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా మిగిలిన వ్యవహారాలు పక్కనపెట్టి డీన్యాక్టివేట్ చేయట్లేదని ఎంబసీ ఆదేశించామని తెలిపింది. నిర్బంధం లోని విద్యార్థులకు సంబంధించిన వివరాలు, సందేహాల కోసం వాషింగ్టన్ డిసిలోని రాయబార కార్యాలయంలో 24 గంటల హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. వివరాల కోసం టెలిఫోన్ నంబర్లు +12023221190, +120234 02590, ఈమెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించింది.



భారత రాయబారి హర్షవర్ధన్

అన్నివిధాల సాయం చేస్తాం: భారత రాయబారి హర్షవర్ధన్: అమెరికాలో విద్యార్థి

వీసాల కేసులో విద్యార్థులకు సాయం
అమెరికాలోని భారత రాయబారి వెల్లడి

వీసా దుర్వినియోగం కేసులో ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్టు చేసిన విద్యార్థులకు అన్ని విధాలుగా సాయమందిస్తున్నట్లు అమెరికాలోని భారత రాయబారి హర్షవర్ధన్ తెలిపారు. వేర్వేరు ప్రాంతాల్లో అరెస్టయిన విద్యార్థులను కలిసేందుకు అధికారులను పంపినట్లు చెప్పారు. సోమవారం నాటికి వారందరిని కలిసి న్యాయసహాయం అందిస్తామని తెలిపారు. దీనికి తొలి ప్రాధాన్యం ఇస్తామని విద్యార్థులకు సాయం అందించేందుకు కృషిచేస్తున్నట్లు అమెరికాలోని భారత రాయబారి హర్షవర్ధన్ పేర్కొన్నారు.

సహాయం కోసం చర్యలు చేపట్టిన ఆటా: డెట్రాయిట్, బాటిల్ క్రీక్‌లోని డిటెన్షన్ కేంద్రాల్లో ఉన్న విద్యార్థుల తరుపున వాదించేందుకు ఆటా చర్యలు చేపట్టింది. విద్యార్థుల తరుపున వాదించేందుకు విశాల్ ఇమిగ్రేషన్ అటార్నీలను ఏర్పాటు చేసింది. అటార్నీలతో పాటు డిటెన్షన్ సెంటర్లలో ఆటా ప్రతినిధులు ఆదివారం కూడా పర్యటించారు. విద్యార్థుల కుటుంబ సభ్యుల ఫోన్ల ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారు.



ఆదివారం అమరావతిలో హైకోర్టు తాత్కాలిక భవనాల ప్రారంభం సందర్భంగా ప్రసంగిస్తున్న జస్టిస్ ఎన్ వి రమణ

నేడు సిఈసిని కలవనున్న వైఎస్ జగన్

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సోమవారం కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలవనున్నారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా నుంచి అక్రమంగా ఓట్ల తొలగింపు, ఇతర అవకతవకలతో పాటు పలు అంశాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేయనున్నారు. పార్టీకి చెందిన మాజీ ఎంపీలు, ముఖ్యనేతలతో ఆదివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి బయలుదేరి ఢిల్లీకి చేరుకున్నారు. సోమవారం ఉదయం 11.30 గంటలకు సిఈసిని కలుస్తారు. ఓటర్ల జాబితాలో పెద్దఎత్తున చోటు చేసుకున్న అవకతవకలు, అక్రమంగా పేర్ల తొలగింపు అంశాలతోపాటు రాష్ట్ర డిజిపి వ్యవహార శైలిపై ఫిర్యాదు చేయనున్నారు.

245 కోట్ల వ్యయంతో తిరుపతి'కి కృష్ణాజలాలు?

- మల్లెమడుగుకు 4 టిఎంసిల సోమశిల నీరు
- స్వర్ణముఖి లింక్‌కెనాల్ ద్వారా నీరు
- ఎత్తిపోతల పథకం పనుల టెండర్లకు శ్రీకారం

రాజంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కలియుగదైవం నడయాడిన పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతికూడా భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఓ బృహత్తర కార్యక్రమం చేపట్టింది. మొదట గాలేరు- నగరి రెండోదశ పనుల ద్వారా ఓ జలాశయానికి నీటిని నింపి చేయాలని భావించినా అంతకంటే త్వరగా సోమశిల జలాలను ఎత్తిపోయడమే సులభంగా భావించి ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. అంతేగాకుండా ఎన్నికల ముందే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసేలా జాగ్రత్తలు తీసుకొంది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 245 కోట్ల వ్యయంతో ఈ పనులను చేపడుతున్నారు. సోమవారం నుంచి ఈ ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించి గుత్తేదారులకు ఈ-ప్రొక్యుర్‌మెంట్ ద్వారా దరఖాస్తులను కూడా అందుబాటులోకి ఉంచాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈనెల 19లోగా టెండరు ప్రక్రియ పూర్తి చేసేలా గడువు విధించారు. నెలాఖరులోగా గుత్తేదారులు కూడా ఖరారు చేసే యోచనలో జలవనరులశాఖ ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే సోమశిల స్వర్ణముకి లింక్‌కెనాల్ చివరన ఉండే ఏర్పేడుమండలం మేర్లపాక చెరువు, రేణిగుంట మండలం మల్లెమడుగు జలాశయానికి కలిపి ఎత్తిపోతల ద్వారా 4 టిఎంసిల నీరును నింపాలని నిర్ణయం తీసుకొన్నారు. అటు తాగునీటికి, ఇటు సాగునీటికి ఈ నీటిని వినియోగించేలా చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

కనకదుర్గ ఆలయంలో టిక్కెట్ల అమ్మకాల్లో అవినీతి

విజయవాడ, ఫిబ్రవరి 3: విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఆలయ దర్శన టిక్కెట్ల విక్రయాల్లో అవినీతి బాగోతం వెలుగుచూసింది. ఒకే టిక్కెట్ నెంబర్‌తో అనేక దర్శన టిక్కెట్లు విక్రయిస్తూ ఆలయ ఆదాయానికి గండి కొట్టారు. ఆలయంల అధికరద్దీ రోజుల్లోనూ తక్కువ ఆదాయం రావడంతో ఈవోకి అనుమానం వచ్చింది. దీంతో, టిక్కెట్ల విక్రయాలపై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడంతో ఈ అవినీతి బాగోతం బయిటపడింది. ఎప్పటి నుంచి ఈ అవినీతి తతంగం జరుగుతోందనే విషయమై సంబంధిత అధికారులు దృష్టి పెట్టారు. లక్షలాది రూపాయల ఆలయ ఆదాయానికి గండిపడి ఉంటుందని అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

నెల్లూరులో కదం తొక్కిన బేడ, బుడగ జంగాలు

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త : వీరశైవ, లింగాయత, జంగమ, బేడ కులస్థులు ఆదివారం నెల్లూరులో కదం తొక్కారు. జిల్లావ్యాప్తంగా తరలివచ్చిన బేడ, బుడమ, జంగాల కులస్థులు డాక్టర్ టి.వసంతలక్ష్మి నేతృత్వంలో విఆర్‌సి గ్రౌండ్స్‌లో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై ప్రణాళికలు రూపొందించుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా డాక్టర్ వసంతలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో వీరశైవ, లింగాయత, జంగమ, బేడ కులస్థులు దుర్భరజీవితం గడుపుతున్నారన్నారు. అర్థికంగా, విద్యాపరంగా, అరోగ్యపరంగా, సంక్షేమపరంగా, రిజర్వేషన్ల పరంగా వెనుకబడివున్నారని పేర్కొన్న అమె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వారికి అందాల్సిన ఫలాల కోసం పోరాటం చేయాల్సిన అవసరం వుందన్నారు. కాగా ఈ సమావేశంలో బేడ, బుడగ, జంగమ కులాల రాష్ట్ర జేఏసీ చైర్మన్‌గా డాక్టర్ వసంతలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కేన్సర్ క్యాంపు గిన్నిస్ రికార్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 3: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మహబుబాబాద్‌లో నిర్వహించిన మెగా స్క్రీనింగ్ క్యాంప్ గిన్నీస్ రికార్డును సాధించింది. 10వేల మందికి పైగా జనం ఈ శిబిరంలో పాల్గొని...వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్య తెలంగాణ సాదించాలన్న సిఎం కెసిఆర్ సంకల్పానికి మద్దతుగా ఈ మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేపట్టామని నిర్వాహకులు తెలిపారు. గిరిజనులు ఎక్కువగా ఉండి వెనుకబడిన మహబూబాబాద్ జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం అమలుపరుస్తున్న కంటి వెలుగు స్ఫూర్తితో ప్రభుత్వ ఉద్యోగంలో ఎక్కడో ఉండి తమ గిరిజన ప్రజలకు, ఈ ప్రాంతానికి ఏదో ఒక మేలు చేయాలనే తలంపుతో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌కి శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి రాం కిషన్ నాయక్. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్‌లోని బాలాజీ గార్డెన్స్‌లో ఆదివారం గ్రేసు ఫౌండేసన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. దాదాపుగా వెయ్యిమంది వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంపులో దాదాపుగా 10వేలకు పైగా ప్రజలు ఈ క్యాంపులో పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎంఎల్‌ఏ బాణోత్ శంకర్ నాయక్, డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ రాం కిషన్ నాయక్, నూకల నరేష్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు డాక్టర్ చిన్న బాబు, డాక్టర్ కళింగ, గిన్నిస్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు. ఒకేసారి ఇంత మందికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినందుకు ఈవేదిక గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లో ఇంతకుముందున్న రికార్డులను అధిగమించి ప్రథమ స్థానంలో నిలిచిందని గిన్నిస్ సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం అన్ని సౌకర్యాలు సంస్థ ప్రతినిధులు ఏర్పాటు చేశారు.

ప్రజలకు అర్థమయ్యే భాషలో చట్టాలు
శ్రీకారం చుట్టిన తెలంగాణ సిఎం కెసిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 3: సిఎం కెసిఆర్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆంగ్లంలో ఉన్న చట్టాలు, పాలనా నిబంధనలను, ఇతరత్రా వాటిని తెలుగులోకి తేవాలని నిర్ణయించారు. రాష్ట్రంలో అమలులో ఉన్న చట్టాలు, మాన్యువల్స్, నిబంధనావళి వంటివి ప్రజలకు అర్థమయ్యే భాషలో తెలుగులో అందుబాటులోకి తీసుకురావాలని సిఎం ఆదేశించారు. దీంతో కవి, గాయకుడు దేశపతి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అయాచితం శ్రీధర్ ఆధ్వర్యంలోని బృందం కార్యాచరణకు పూనుకుంది. ఇంగ్లీష్ నుంచి తెలుగులోకి అనువదించిన మొదటి నిబంధనావళిని సిద్ధం చేసింది. అసలు ఈ ఆలోచన, గతేడాది జరిగిన ప్రపంచ తెలుగు మహా సభలల్లోనే వచ్చింది. సిఎం కెసిఆర్ ఈ బాధ్యతలను దేశపతి శ్రీనివాస్, ఆయాచితం శ్రీధర్‌కు అప్పగించారు. దీంతో వారి నేతృత్వంలోనే బృందం మొదటగా ప్రభుత్వ పరిపాలనా నిబంధనావళి, సచివాలయ నిబంధనలను తెలుగులోకి అనువదించింది. ప్రతిని సిద్ధం చేసి సిఎం కెసిఆర్ పరిశీలనకోసం సమర్పించారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు... ఆయా శాఖల వెబ్‌సైట్‌లోనూ పొందుపరిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రథమ తెనుగీకరణ ప్రతిని సిద్ధం చేసిన బృంధం ఆతర్వాత తర్జుమా చేయాల్సిన చట్టంపై అప్పుడే కసరత్తు ప్రారంభించింది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా అమల్లోకి తీసుకొచ్చిన నూతన పంచాయితీరాజ్ చట్టాన్ని తెనుగీకరించే ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

నేడు ఎపిలో బిజెపి చీఫ్ అమిత్‌షా పర్యటన

- చంద్రబాబే టార్గెట్‌గా పర్యటన
- విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అమిత్‌షా సభలు
- 10న ప్రధాని మోడీ గుంటూరులో, 16న విశాఖలో పర్యటనలు

విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వాల మధ్య మిత్రభేధం అనంతరం ఇరుపార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో రాజకీయవైరం కొనసాగుతోంది. రాష్ట్రంలో బిజెపి నేతలను తిరగనీయం. ప్రధాని మోడీ, అమిత్‌షా పర్యటనలలో నిరసనలు తెలపాలంటూ సిఎం చేసిన ప్రకటనల నేపథ్యంలో సోమవారం బిజెపి జాతీయ పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా ఆంధ్రప్రదేశ్ పర్యటన ఖరారైంది. ఉదయం ఆయన విశాఖపట్నం చేరుకుని అక్కడినుండి విజయనగరం జిల్లాలో జరిగే మూడు జిల్లాల శక్తికేంద్ర ప్రముఖులు, పార్టీ నేతలతో విజయనగరంలో ఆయన మాట్లాడనున్నారు. అనంతరం శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ చేపట్టే బస్సు యాత్ర కార్యక్రమాన్ని అమిత్‌షా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాల సందర్భంగా అమిత్‌షాతో రాష్ట్ర బిజెపి నాయకత్వం సభలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా గత నెలలో ఖరారైన ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన వాయిదా పడగా ఈనెలలో 10న గుంటూరు, 16 తేదీల్లో విశాఖ పర్యటన ఖరారైంది. బిజెపి ఛీఫ్ అమిత్‌షా, ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలో ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగనున్న నేపథ్యంలో వారిని వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం పార్టీ ఏవిధంగా స్పందిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్‌సమావేశాల్లో బిజెపి శాసనసభ పక్ష నాయకుడు విష్ణుకుమార్‌రాజు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిధుల కేటాయింపు, సాయంపై ప్రసంగిస్తుండగా ఆయన్ను అడ్డుకుని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై రక్తం పొంగుతోందని, రాష్ట్రంలో మిమ్మల్ని తిరగనీయమంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా గత నెల 5వ తేదీన రాష్ట్రంలో ప్రధాని పర్యటన ఖరారుకాగా, ప్రత్యేక హోదా విభజన హామీల విషయంలో రాష్ట్రానికి మొండిచేయి చూపిస్తున్న మోదీకి నిరసన తెలపాలని ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగింది. అనివార్య కారణలతో ప్రధాని పర్యటన వాయిదా పపడడం జరిగింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఒకనాడు నాలుగేళ్ళుగా మిత్రులుగా వున్న బిజెపి, తెలుగుదేశం పార్టీలు ప్రత్యేక హోదా, ఏపికి విభజన హామీల విషయంలో రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేసిందంటూ ఇరుపార్టీలు కత్తులు దూసుకుంటున్నాయి. ప్రధాని మోడీని జాతీయ స్థాయిలో ఎదుర్కొంనేందుకు చిరకాల ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీతో జతకట్టి కేంద్రంలో బిజెపియేతర పక్షాలను కూడ గడుతున్న చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో బిజెపిని తుడిచిపెట్టేందుకు రాజకీయ పావులు కదుపుతున్నారు. ఈపరిస్థితుల్లో బిజెపి పార్టీ ఛీఫ్ అమిత్‌షా సోమవారం రాష్ట్రంలో పర్యటించనున్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అమిత్‌షా పాల్గొనేలా కార్యక్రమాలను రాష్ట్ర బిజెపినేతలు ఏర్పాటు చేశారు. అమిత్‌షా పర్యటనలో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు టార్గెట్‌గా రాష్ట్రానికి కేంద్రం చేసిన సహాయం, నిధుల కేటాయింపు అంశాలను ప్రధానంగా ప్రస్తావించే అవకాశ ముంది. ప్రత్యేక హోదా, విభజనచట్టం అమలు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు యుటర్న్ తీసుకున్నారనే అంశాన్ని ప్రధానంగా అమిత్‌షా ప్రచారం చేసే అవకాశాలున్నాయంటున్నారు. కేంద్రం రాష్ట్రానికి ఏమీ చేయలేదని ముఖ్యమంత్రి ఆపార్టీ నాయకులు చేసే ప్రచారాన్ని తిప్పికొట్టేవిధంగా కేంద్రం రాష్ట్రానికి చేసిన ఆర్థిక సహాయం, ప్రభుత్వ సంస్థల ఏర్పాటు అంశాలను, ప్రత్యేక హోదా విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుసరించిన విధానాలను అమిత్‌షా తన పర్యటనలో ఎండగట్టనున్నారని తెలుస్తోంది. రాష్ట్ర బిజెపిఅధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ చేపట్టే బస్సు యాత్రను శ్రీకాకుళంజిల్లా పలాస కాశీబుగ్గనుండి అమిత్‌షా ప్రారంభించనున్నారు. దీనికోసం చండీఘడ్‌నుండి ప్రత్యేక వాహన రథాన్ని తెప్పించారు. ఇప్పటికే బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు సారధ్యంలో ఎన్నికల కమిటీని నియమించారు. ఏదిఏమైనప్పటికి రాష్ట్రంలో అమిత్‌షా, ప్రధాని మోడీ పర్యటన అనంతరం రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మాజీ ప్రభుత్వ ఉద్యోగులకు పింఛన్లు ఇవ్వాలి

చిలకలగూడ(హైదరాబాద్), ఫిబ్రవరి 3, పభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఓట్లకోసం అన్ని వర్గాల ప్రజల్ని ఆకర్షిస్తుంటే పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం సుప్రీం కోర్టు తీర్పుననుసరించి ఫింఛన్లు విడుదల చేయడంలో తీవ్రజాప్యం చేస్తోందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇపిఎఫ్ ఖాతాలో ఉన్న అన్‌క్లైముడు మొత్తాలను వెంటనే మాజీ ఉద్యోగులకు అందించాలని, వృద్ధాప్యంలో వైద్య అవసరాలు పెరగడంతో అనేక మంది వృద్ధులు జీవచ్ఛవాల్లా బతుకు వెళ్లదీస్తున్నామని పదవీ విరమణ ఉద్యోగులు వాపోతున్నారు. గతంలో వేలాది మంది మాజీ ఉద్యోగులు బర్కత్‌పురా ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం వద్ద రోజులు తరబడి ధర్నాలు, రాస్తారోకోలు చేసినా వ్యర్థమేనని పాడిపరిశ్రమ మాజీ ఉద్యోగులు వాపోతున్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంయుక్త పాల సరఫరా పథకంలో ఉపాధిని పొందిన తాము కొంతకాలం తరువాత జిపిఎఫ్ నుండి ఇపిఎఫ్‌కు మళ్లితే పాడిపరి శ్రమను మూసివేసినా ఇతర రంగాలలో ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వం పేర్కొనడంతో తామంతా జిపిఎఫ్ నుండి ఇపిఎఫ్‌కి ఆప్షన్ ఇచ్చి తీవ్రంగా నష్టపోతున్నామని మాజీ ఉద్యోగులు ఆరోపించారు. జిపిఎఫ్‌లో ఉన్న ఉద్యోగులకు నెలకు రూ.20 వేల నుండి రూ. 40వేల దాకా పెన్షన్ అందుతుండగా ఇపిఎఫ్ హోల్డర్లమైన తాము నెలకు రూ. 12,000ల నుండి 20,000ల లోపు మాత్రమే పెన్షన్ అందుకుంటున్నామని, ఈ వ్యత్యాసం నక్కకు నాగలోకానికి ఉన్నంతగా ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని ఆచరిస్తామని, న్యాయమూర్తుల వ్యాఖ్యలకు ఎంతో విలువ ఇస్తామని పదేపదే ప్రకటించుకొనే ప్రధాని నరేంద్రమోడీ మాజీ ఉద్యోగులు, కార్మికుల ఆర్థిక సమస్యలను గుర్తించి ఎన్నికల ప్రక్రియ ముగిసేలోపే కనీస ఫింఛన్ రూ.7,500 లు విడుదల చేసి సరళీకృత ఆర్థిక విధానాల అమలులో ఆదర్శంగా నిలవాలని బాధితులు కోరుతున్నారు. రాష్ట్ర పాడి పరిశ్రమ ఉద్యోగులు, ఆర్టీసీ, ఐడిపిఎల్, ఆర్ఎఫ్‌సి, హెచ్ఎంటి తదితర అనేక కంపెనీలకు చెందిన మాజీ ఉద్యోగులు ఇపిఎఫ్ హోల్డర్లుగానే ఉన్నారు.

హెచ్‌ఆర్‌పిసిఐ సంఘం సాంస్కృతిక సారథిగా ఆదిత్య



హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఆర్‌పిసిఐ) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సాంస్కృతిక ఛైర్మన్‌గా ప్రయోగాత్మక చిత్రాల దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్యను నియమిం చారు. ఈమేరకు హెచ్‌ఆర్‌పిసిఐ జాతీయ అధ్యక్షుడు తాళ్లూరి ప్రసన్నకుమార్‌కు నియామక పత్రాన్ని అందచేశారు. దీన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ వైఎంసిఏ హాలులో జరిగిన తెలంగాణ రాష్ట్ర హెచ్‌ఆర్‌పిసిఐ సమావేశంలో ఆదిత్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనపై ఆదిత్య నిరంతరం స్పందిస్తుంటారన్నారు. అంతేకాకుండా ఆదిత్య తన సినిమాలు, లఘు చిత్రాల ద్వారా హక్కుల సాధనకై మంచి సందేశాలను ఇస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులను పొందిన నేపథ్యంలో ఆయనకు హెచ్‌ఆర్‌పిసిఐ సాంస్కృతిక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. దీన్ని ఉద్దేశించి తనను సాంస్కృతిక విభాగానికి ఛైర్మన్‌గా నియమించడం పట్ల కృతజ్ఞతలు చెబుతూ తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మానవ హక్కులపై మరింత అవగాన కల్పించేందుకు మరిన్ని సందేశాత్మక చిత్రాలను రూపొందిస్తానన్నారు. సమాజానికి, మానవ హక్కులకు సంబంధించి రూపొందించే లఘు చిత్రాలను గ్రామ గ్రామాన ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఈ సన్మాన కార్యక్రమంలో ఆదిత్యకు పదవిని కట్టబెట్టడం పట్ల ఆయన్ను ప్రసంసిస్తూ, అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఎపిఎన్‌జిఓ రాష్ట్ర కార్యదర్శి ఎవివిఎస్‌వివి నరసింహం మృతి

విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి: ఏపిఎన్‌జిఓ రాష్ట్ర కార్యదర్శి ఎవివిఎస్‌వివి నరసింహం విజయవాడ అప్సర థియేటర్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతిపట్ల ఏపిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తమ ప్రగాడ సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గొల్లపూడి వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న నరసింహం ఈనెల 31న ఒంగోలులో జరిగిన ఎన్‌జిఓ సభలో పాల్గొని తిరుగు ప్రయాణంలో వస్తుండగా విజయవాడలో గాయపడ్డారు. ఆయనతో పాటు ప్రయాణిస్తున్న రాష్ట్ర కోశాధికారరి వీరేం ద్రబాబు, ఉపాధ్యక్షులు డివి రమణ, కార్యదర్శులు నరసింహా, వసంతరావులు గాయపడ్డారు. వారిని వెంటనే విజయవాడ ఆంధ్ర హాస ్పటల్‌కు తరలించగా అక్కడ మిగిలినవారు ప్రమాదంనుండి బయటపడ్డారు కానీ నరసింహం మృతి చెందారు. ఆయనకు ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈనెల 4న విజయవాడలో ఏపిఎన్‌జిఓ హోంలో సాయంత్రం 6 గంటలకు సంతాప సభను నిర్వహిస్తామని వారు తెలిపారు.

అంతరాష్ట్ర బెట్టింగ్ బుకీలకు చెక్

- వేర్వేరు చోట్ల ఏడుగురు అరెస్ట్
- రూ.15 లక్షల విలువైన సామాగ్రి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ



క్రికెట్ బెట్టింగ్‌కు ఉపయోగించిన లైన్‌బాక్స్‌ను మీడియాకు చూపిస్తున్న జిల్లా యస్పీ విశాల్ గున్నీ, పోలీసు సిబ్బంది

కాకినాడ క్రైం, ఫిబ్రవరి3, ప్రభాతవార్త : తూర్పు గోదావరి జిల్లాలో కాకినాడ, రాజమండ్రిలను ప్రధాన కేంద్రాలుగా చేసుకుని అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్న ఏడుగురు బుకీలను వేర్వేరు చోట్ల పోలీసులు అరెస్ట్ చేసారు. బెట్టింగ్‌కు ఉపయోగించే రూ. సుమారు 15లక్షలు విలువైన నగదు, సామాగ్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఆదివారంజిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా యస్పీ విశాల్ గున్నీ వివరాలు వెల్లడించారు. కాకినాడ యాళ్ల వారి వీధి, సూర్య నారాయణపురంకు చెందిన చీకల ఈశ్వరరావు, కాకినాడరూరల్ మండలం ఇంద్రపాలెం చీడిగ గ్రామానికి చెందిన ఆత్మూరి శివ నాగవెంకటేశ్వర గుప్తా, పశ్చిమగోదావరి జిల్లా ఉంగుటూరు మండలం, నారాయణపురంకు చెందిన దండు గోపాలకృష్ణంరాజు, తెలంగాణా రాష్ట్రం సికింద్రాబాద్‌కు చెందిన కుప ప్రవీణ్ కుమార్, భీమవరం మండలం చిన అప్పారావు తోటకు చెందిన మేకల కళ్యాణ్, డిఎన్ఆర్ కాలేజ్ రోడ్ కు చెందిన అడపాల జగదీష్ ప్రసాద్, పశ్చిమగోదావరి జిల్లా, నారాయణ పురం గ్రామం, వైయస్సార్ కాలనీకు చెందిన కలిదిండి శివధర్మ తేజలు ముఠాగా ఏర్పడి కాకినాడలో రెండుచోట్ల, రాజమండ్రిలో ఒక చోట ఇల్లులు అద్దెకు తీసుకుని అంతరాష్ట్రంగా క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహి స్తున్నా రని జిల్లా యస్పీ విశాల్‌గున్నీ తెలిపారు. తమకు వచ్చిన సమాచా రంతో ఇంచార్జ్ సిసిఎస్ డియస్పీ ఎ.పల్లపురాజు, కాకినాడ డియస్పీ రవివర్మ ఆధ్వర్యంలో త్రిటౌన్ ఇనస్పెక్టర్ పి శ్రీనివాసరావు సిబ్బందితో వ్యూహం రచించామన్నారు. కాకినాడ సూర్యనారాయణపురం యాళ్ల వారి వీధిలో చీకట ఈశ్వరరావు నివాసం ఉంటున్న ఇంట్లో డబ్బులు పెట్టి క్రికెట్ బెట్టింగ్ ఆడుతుండగా అతనితో పాటు సహాయకుడిగా ఉన్న ఆత్మూరి శివ నాగ వెంకటేశ్వర గుప్తాలను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుండి 20సెల్ ఫోన్‌లతో ఉన్న లైన్ బాక్స్, ల్యాప్‌టాప్, ప్రింటర్, సోని ఎల్ఈడి టివి, బెట్టింగ్‌లో ఉపయోగించిన రూ. లక్షా 71 వేల నగదు స్వాధీన పర్చుకున్నామన్నారు. పట్టుబడిన ఈశ్వరరావు ఇచ్చిన సమాచారంతో కాకినాడ రెవెన్యూ కోలనీ, సాయిబాబా గుడి వీధిలో ఒక ఇంట్లో జరుగుతున్న మరో బెట్టింగ్ చేస్తున్న దండు గోపాలకృష్ణరాజు అనే గోపాల్‌ను ను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 20 సెల్ ఫోన్‌లతో ఉన్న లైన్ బాక్స్, క్యాష్ కౌంటింగ్ మిషన్, బెట్టింగ్‌లో ఉపయోగించే రూ.9లక్షల 55 వేల 900 నగదు స్వాధీన పర్చుకున్నామన్నారు. అదుపులోకి తీసుకున్న గోపాల్ ఇచ్చిన వాంగ్మూలంలో రాజమండ్రి బెస్ట్ ప్రెస్ ఎదురుగా ఉన్న ఓ అపార్టుమెంట్‌లో ఫ్లాట్ నంబర్ 504లో గత 3 సంవత్సరాలుగా బెట్టింగ్ నడుపు తున్నట్టు తెలిసిందన్నారు. అక్కడకుకూడా వెళ్లి బెట్టింగ్‌కు పాల్పడు తున్న కుప ప్రవీణ్‌కుమార్, మేకల కళ్యాణ్, అడపాల జగదీష్ ప్రసాద్, కలిదిండి శివ ధర్మతేజలను అరెస్ట్‌చేసి వారి నుండి బెట్టింగ్‌లకు ఉపయోగిస్తున్న సోలాపూర్ రాజస్తాన్‌ల లైన్ల నుండి వచ్చే 4 లైన్ బాక్స్‌లు, 124 సెల్‌ఫోన్‌లు, ఒక ప్రింటర్, ఒక ల్యాప్ టాప్, ఎల్‌సిడి టివిలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సర్కిల్ ఇనస్పెక్టర్ పి శ్రీనివాసరావును, మెడ్ కానిస్టేబుల్స్ గోవిందరావు, శ్రీనివాసరావు, మూర్తి, పోలీసు కానిస్టేబుల్స్ శ్రీరాం, వర్మ, బాబు తదితర సిబ్బందిని జిల్లా యస్పీ విశాల్ గున్నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డియస్పీలు ఎ పల్లపురాజు, రవివర్మ పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో 24/7 విద్యుత్తు సరఫరా

- సుస్థిర సంక్షేమ పథకంగా రూపొందిస్తాం
- ఎపి విద్యుత్ రంగం బలోపేతానికి చర్యలు
- భవిష్యత్‌లోనూ కరెంట్ చార్జీల పెరగవు
- టెలికాన్ఫరెన్సులో సిఎం చంద్రబాబు

విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్తు రంగాన్ని మరింత బలోపేతం చేయాలి ్సన అవసరముందని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజలసంక్షేమం కోసం శాశ్వతంగా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో విద్యుత్తును 24/77 సరఫరా చేయాలన్నారు. ఇంధన రంగంలో వస్తున్న సరికొత్త ఆవిష్కరణలు, నవీన సాంకేతికలను అన్వేషించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పవరింగ్ ఆంధ్రప్రదేశ్ ఎనర్జీ ఇన్నోవేషన్ 2019 పేరిట విజయవాడలో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో ఇవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపయోగకరంగా వుంటాయని సిఎం తెలిపారు. అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ డాల్‌బర్గ్, భారత పరిశ్రమల శాఖ (సిఐఐ), ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్, టిఇఆర్ఐల సహకారంతో ఈనెల 5,6 తేదీల్లో విజయవాడలో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇలాంటి సదస్సును నిర్వహించడం ఇదే తొలిసారని ఇంధన రంగంలో ఏపి లక్ష్యాలను సాధించడంలో ఇది తోడ్పడుతుందని చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం చేయనున్నారు. ఇంధన రంగంలో నవకల్పనలు, అధునాతన టెక్నాలజీ, అంతర్జాతీయ ఉత్తమ విధానాలను గుర్తించి రాష్ట్ర విద్యుత్తు రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్సులో సిఎం తెలిపారు. మనం ఇప్పటికే 24/7 విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.

ఇక అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోడంలో దృష్టిపెట్టాలనా ్నరు. రాష్ట్రాభివృద్ధికి విద్యుత్ వెన్నెముకలాంటిదన్నారు. గడచిన నాలుగేళ్ళల్లో 98శాతం ప్రజలకు విద్యుత్తు చార్జిలు పెంచకపోవడం చరిత్రాత్మకమన్నారు. మరే రాష్ట్రం ఇంత ధైర్యమైన నిర్ణయం తీసుకోలేదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 100 యూనిట్ల ఉచితవిద్యుత్తు అందిస్తున్నామని దానిని ఎంబిసిలకు అమలు చేయనున్నామన్నారు. ఇక వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చేందుకు రు.6030 కోట్ల సబ్సిడీని భరిస్తునా ్నమన్నారు. ఏపికి సంబంధించిన ఐదు అంశాలే ప్రాథమ్యంగా ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేసినట్లు ఇంధన, ఐఅండ్ఐ, ఏపిసిఆర్‌డిఏ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ సిఎంకు తెలిపారు. 2023 కల్లా రాష్ట్ర రహదారులపై 10లక్షల ఎలక్ట్రికల్ వాహనాలను పరుగులు పెట్టించడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామన్నారు. హరిత ఇంధన సామర్థ్యాన్ని 2021-22 కల్లా 18 వేల మెగావాట్లకు చేర్చడంపై దృష్టి సారించామన్నారు. దీనివల్ల ఏటా 252 లక్షల మెట్రిక్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చన్నారు. హరిత ఇంధన కారిడార్ల ప్రాజెక్టులో భాగంగా రు.1816 కోట్ల అంచనా వ్యయంతో 3వేల మెగావాట్ల సౌరవిద్యుత్తును, 1000 మెగావాట్ల పవన విద్యుత్తును తరలించే సామర్థ్యంతో పునరుత్పాదక ఇంధన తరలింపు పథకాన్ని రూపొందిస్తున్నట్లు ఐటి శాఖ ముఖ్య కార్యదర్శిఏపి ట్రాన్స్‌కో సిఎండి విజయానంద్ తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ, సిఎం ప్రత్యేక సిఎస్ సతీష్‌చంద్ర, ప్రత్యేక సిఎస్ జి సాయిప్రసాద్, విద్యుత్‌శాఖ సలహాదారు కె రంగనాథం, ట్రాన్స్‌కో జెఎండిలు దినేష్ పరుచూరి, ఉమాపతి, డిస్కంల సిఎండిలు ఎంఎం నాయక్, హెచ్‌వై దొర, నెడ్‌క్యాప్ ఎండి కమలాకరబాబు, ఎపిఎస్పీడిసిఎల్ ఎండి ఆదిశేషు పాల్గొన్నారు.

వార్త

మంచితనమే
హుందాతనానికి నిదర్శనం.
-టెన్నిసన్

వణికిస్తున్న 'చలిపులి'

సంక్రాంతి వెళ్లి పక్షంరోజులుగడచినా దేశంలో చలిపులి మాత్రం తగ్గిన దాఖలాలులేవు. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికంటే ఐదు డిగ్రీలవరకూ తక్కువ నమోదవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలు దట్టమైన అటవీ ప్రాంతాల్లో అయితే మరింతచలివణికిస్తోంది. కేవలం తెలుగురాష్ట్రాల్లోనే కాకుండా ఉత్తరాది రాష్ట్రాల్లో సైతం ఎక్కువ చలిగాలులు వీస్తున్నాయి. సాయంత్రం నాలుగు గంటలనుంచే ప్రారంభం అవుతున్న చలిగాలులు చీకటిపడితేచాలు మరింత ఉధృతం అవుతున్నాయి. ఢిల్లీ, సిమ్లా, గురుగ్రామ్, నోయిడా, దేశ రాజధాని పరిసరాలు, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లో అయితే మైనస్ డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదవుతోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరకోస్తా జిల్లాలు చలితో కంపించిపోతున్నాయి. ఒడిశా మీదుగా వచ్చే అతిశీతల గాలులకు అదనంగా స్థానిక పరిస్థితుల కారణంగా రాత్రిపూట మూడునుంచి ఐదు డిగ్రీలు తక్కువస్థాయిలోనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక శివారుప్రాంతాలు అటవీప్రాంతాల్లో అయితేమరింత దారుణంగా ఉంది. విశాఖ జిల్లా ఏజెన్సీలో అత్యంత తక్కువ ఉష్ణోగ్రత నమోదయింది. ఏజెన్సీ ప్రాంతంలో గతంలో ఎన్నడూలేని విధంగా భారీగా మంచు కురుస్తోంది. శీతాకాలం ముగిసే తరుణంలో కూడా ఇలాంటి శీతల వాతావరణంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నారు. అదే సందర్భంలో హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్‌లలో మంచువర్షమే కురుస్తోంది. మైనస్‌డిగ్రీల ఉష్ణోగ్రతలతో బయటికి రాలేనిపరిస్థితులు నెలకొన్నాయి. సరిహద్దువెంబడి గస్తీనిర్వహిస్తున్న సైనికుల పరిస్థితి అయితే చెప్పనలవి కాదు. సిమ్లా, చంబా, పాలంపూర్, మనాలి ప్రాంతాల్లో వర్షపాతం రెండుమిల్లీమీటర్ల నుంచి 31.6 మిల్లీమీటర్లుగా ఉంది. వీటికితోడు విపరీతమైన మంచుకురుస్తుండటం తట్టుకోలేని విధంగా చలిగాలులు ప్రజలను వణికిస్తుండటంతోజనజీవనం అతలాకుతలం అయింది. ఉష్ణోగ్రతలు పర్యాటక ప్రాంతాల్లో మైనస్ డిగ్రీలకు చేరుకుంటున్నాయి. డల్‌హౌసీ ప్రాంతంలో మైనస్ 2.5 డిగ్రీలు, మనాలిలో అయితే ఒకడిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతలున్నాయి. ఘాట్‌రోడ్లు మొత్తం మంచు చరియలతో నిండిపోయి రవాణాకుసైతం తీవ్ర ఆటంకాలు కలిగించాయి. ఇక దేశరాజధాని ఢిల్లీలో అయితే వాహన రాకపోకలపై ఆంక్షలుసైతం విధించక తప్పలేదు. ఉదయం పదిగంటలు దాటినా మంచుఛాయలు వీడకపోవడంతో కార్లు, టూవీలర్లుసైతం కదలలేనిపరిస్థితి నెలకొన్నది. వారాంతంలో వినోదం కోసం వచ్చే పర్యాటకులసంఖ్య మంచు, చలిగాలులకు పూర్తిగా తగ్గిపోయింది. ఇక కాశ్మీర్‌లోని లేహ్,కార్గిల్, పహల్గాం, గుల్‌మార్గ్, శ్రీనగర్ ప్రాంతాల్లో అయితే మైనస్ 15.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జమ్ముప్రాంతంలోని జమ్ము, కాట్రా, బటోటే, బన్నిహాల్, హాదేర్‌వాలు ఎక్కువశాతం చలిగాలులతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈసారి శీతాకాలం మొత్తం అమెరికా, ఇతర శీతలదేశాల స్థితినితలపించింది. అమెరికాలోని రోడ్లపై మంచును తొలగించే తరహాలోనే ఉత్తరాది రాష్ట్రాల్లో రోడ్లపై కమ్మినమంచును డ్రెడ్జర్ల సాయంతో తొలగించుకోవాల్సిన పరిస్థితి తొలిసారి కనిపించింది. గత ఏడాది నవంబరునుంచే ఈ ప్రాంతాల్లో చలిగాలులు ఉధృతంగా వీచాయి. 200 మీటర్లవరకూ రోడ్లు పరిసరాలు సైతం కనిపించనంతగా మంచు దుప్పటి కమ్మేసింది. వాయవ్యభారత్‌లోసైతం భారీఎత్తున మంచుతుపాను తరహాలోనే గాలులు వీచాయి. హిమాలయ ప్రాంతంలో అయితే ఇక పరిస్థితి చెప్పనలవికాకుండా ఉంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు పశ్చిమ ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున చలిగాలులు విజృంభించాయి. వీటికారణంగానే అటు పండ్లతోటలకు అపార నష్టం వాటిల్లిందనే చెప్పాలి. మామిడిపూత రాలిపోయి ఉద్యానవన పంటలకు నష్టం కలిగించింది. బంగాళాఖాతంలో ఒకవిధమైన అల్పపీడన వ్యవస్థ నెలకొని తీవ్రస్థాయికి చేరి భారీ అల్పపీడన ద్రోణిగా మారడంతో ఈసారి శీతాకాలంలో చలిగాలులు మరింత విజృంభించాయని వాతావరణశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఫలితంగానే ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణ,ఛత్తీస్‌ఘర్, బీహార్, పశ్చిమబెంగాల్, తమిళనాడులోని కొన్ని జిల్లాలు, ఉత్తరప్రదేశ్‌లోని తూర్పుప్రాంతాలతోపాటు ఈశాన్యరాష్ట్రాల్లో సైతం చలిగాలులు విజృంభించాయి. చలిగాలులు విజృంభించడానికి కారణం సముద్రజలాల్లో నెలకొంటున్న ప్రకంపనలు అల్పపీడన ప్రభావమేనని వాతావరణశాస్త్రజ్ఞులు చెపుతున్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం మంచు దుప్పటిలో కూరుకుపోయిందనే చెప్పాలి. గడచిన పదేళ్లలో ఎన్నడూలేని మంచువాతావరణం,చలిగాలులు తెలంగాణ వాసులనుపీడించాయి. కొన్నిప్రాంతాల్లో కనీస ఉష్ణోగ్రతలు 6.6 డిగ్రీలకు చేరుకున్నాయంటే వాతావరణ పరిస్థితులు ఎంత తక్కువస్థాయికి చేరాయో అర్థం అవుతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనే ఈ పరిస్థితులు నెలకొంటే ఇక అటవీప్రాంతాలు జిల్లాల్లోపరిస్థితి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి వాతావరణపరిస్థితుల్లో విపరీతమైన మార్పులుచోటుచేసుకున్నాయి.ఇతర ప్రాంతాల్లోకూడాపరిస్థితి ఇందుకు భిన్నంగాఏమీలేదు. కనిష్టఉష్ణోగ్రతలు 2.7డిగ్రీలుగా నమోదయ్యాయి. అదిలాబాద్‌జిల్లాలోని ఆర్లి గ్రామం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. ఈసారి శీతాకాలంలో అదిలాబాద్, ఆసిఫాబాద్,నిర్మల్, మంచిర్యాల్, పదపల్లి, మెదక్, వరంగల్, కరీంనగర్ వంటి జిల్లాల్లోసైతం భారీస్థాయిలో ఉష్ణోగ్రతలు పడి పోయాయి. ఫలితంగా ఉద్యానవన పంటలపై ఈప్రభావం ఎక్కువచూపించింది. ఇతర పంటల పరిస్థితి ఎలాఉన్నా శీతలగాలులుతాకిడి ఉద్యానవనరైతులనే ఎక్కువ నష్టపరిచిందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

> ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.5 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భారత మధ్యతరగతికి ప్రయోజనం చేకూరుస్తుంది.



అరుణ్‌జైట్లీ
కేంద్ర మంత్రి

> ఇది ఎన్నికల ప్రచార ప్రసంగంతో కూడిన పూర్తిస్థాయి బడ్జెట్. దీంతో ప్రభుత్వం చాలాకాలంగా వస్తున్న సంప్రదాయాలను తుంగలో తొక్కింది. ఈ బడ్జెట్‌తో భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వం బలహీనపడుతుంది.



పి.చిదంబరం
కేంద్ర మాజీ మంత్రి

ప్రజావాక్కు

ఏది చూసినా లోపభూయిష్టమే

ఇంట్లో నీళ్ల వాడకపోయినా వాటర్ మిషన్ రీడింగ్ చూపిస్తుంది. మైండ్ బ్లాకయిపోయేంత బిల్లు వస్తుంది. కరెంటు మిషన్ కూడా ఇంతే వాడకం లేకపోయినా నెల తిరిగే సరికి వచ్చే బిల్లు చూసి వినియోగదారుడికి చెమటలు పట్టవలసిందే. బ్యాంకు ఎటియం మిషన్లు సరేసరి. అవెప్పుడు సరిగ్గా పని చేయవు. అందులో డబ్బులుండనే ఉండవు. ఉన్నా బయటకి రావు.ఇన్ని మిషన్లలో లోపాలు ఉండగా లేంది ఇ.వి.యమ్‌ల లో లోపాలు ఎందుకు ఉండవు. అసలు లోపాలు లేనిది ఎక్కడ?లోకమంతా లోపభూయిష్టంగా తప్పులతడకగా తయారైంది. ఎవర్ని నమ్మేటట్లుగా రోజుల లేనేలేవు. బాల్ టాంపరింగ్ చేసి క్రికెట్ మ్యాచ్‌లను గెలవాలని చూసే ఆటగాళ్లు ఉన్నట్టే ఇ.వి.ఎమ్‌లను టాంపరింగ్ చేసి ఎన్నికలలో గెలవాలని చూసే రాజకీయ నాయకులు కూడా ఉండవచ్చు కదా!

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

అసలు బడ్జెట్‌కి వడ్డింపు లెక్కువ..

ఏటేటా ఎన్నికలొస్తేనే మంచిదేమోననిపిస్తుంది ఈసారి బడ్జెట్ చూశాక.విధానాలు, ప్రణాళికలు, నిధులు అంటూ వచ్చే పూర్తి బడ్జెట్ కన్నా, ఎన్నికల ముందొచ్చే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కే మెరుపులెక్కువ.ఎన్డీయే హయాంలోని నాలుగేళ్ల పూర్తి బడ్జెట్లు ఇచ్చిన అభయం కన్నా, నాలుగు నెలల ఖర్చులను ఉద్దేశిస్తూ వచ్చిన తాత్కాలిక బడ్జెట్ ఎక్కువ ఆశలు రేపుతోంది. ముఖ్యంగా వేతనజీవులు 2014 నుండి ఎదురు చూస్తూ వచ్చిన పన్ను మినహాయింపులు ఈసారి రెట్టింపు చేశా రు. పన్ను మినహాయింపు పరిమితిని ఐదు లక్షల రూపాయ లకు పెంచడం మంచి నిర్ణయం. పెరుగుతున్న జీవన వ్యయం నేపథ్యంలో అవసరం.అసంఘటిత కార్మికులకు పింఛను సదు పాయం కల్పించడం మరో మంచి నిర్ణయం.

-డా.డి.వి.శంకరరావు, పార్వతీపురం

నిరుద్యోగులను ఆదుకోండి

ఔట్‌సోర్సింగ్ నియమకాల్లో ఎంప్లాయ్‌మెంట్ సీనియారిటీ నిరుద్యోగులను నియమించాలి. వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను, ఔట్‌సోర్సింగ్ కింద భర్తీచేస్తున్నారు. అందువల్ల ఎంప్లాయ్‌మెంట్ సీనియారిటీ ఉన్న నిరుద్యోగులనునియమించాలి. అన్ని ఖాళీలను వీరితోనే భర్తీ చేసి. నిరుద్యోగ యువతను ఆదుకోవాలి.

- అంగిళ్లరాము, అనంతపురం

గిన్నిస్ రికార్డులో పోలవరం ప్రాజెక్టు

రాజకీయ చరిత్రను తిరగరాస్తూ, అందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ గోదావరిపై నిర్మాణమవుతున్న పోలవరం ప్రాజెక్టు 24 గంటల వ్యవధిలో 32వేల క్యూబిక్‌మీటర్ల కాంక్రీట్ పని పూర్తి చేసుకుని గిన్నిస్ రికార్డును స్వంతం చేసుకోవడం అద్భుతమైన విషయం. మూడు దశాబ్దాల పాటు ఎవరూ ఈ రికార్డును బ్రేక్ చేయలేని ఎత్తుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎదగడం ఒక అపూర్వమైన ఘటం. ఇంత తక్కువ సమయంలో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాకపోయినా, ఆంధ్ర రాష్ట్రంఅప్పుల ఊబిలో కూరుకొని పోయివున్నా, అచంచలమైన ఆత్మవిశ్వాసంతో ప్రాజెక్టును స్వంతంగా చేపట్టి పనులు పూర్తి చేయడం రాష్ట్ర ప్రభుత్వం సమర్థతకు నిదర్శనం. పోలవరంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

విద్యావ్యాపారం

తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ విద్యాసంస్థల పరిస్థితి రోజు రోజుకూ దిగజారిపోతుంటే ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం దినదినాభివృద్ధి చెందుతోంది.విద్యాసంవత్సరం పూర్తికాకుండానే వచ్చే సంవత్సరం కోసం అడ్మిషన్ల ప్రక్రియ జోరందుకుంది. ఫీజులు, ఇతర సుంకాలను దాదాపుగా 25 శాతం పెంచుతున్నారన్న వార్తలు మధ్యతరగతి వర్గంలో గుబులు రేకెత్తిస్తోంది. ఇప్పటికే పెరిగిన ఫీజుల భారం మోయలేమని,వాటిని నియంత్రించాలని తల్లిదండ్రులు చేస్తున్న విజ్ఞప్తులుబుట్టదాఖలవుతున్నాయి.విద్యాచట్టంలోఉన్న లొసుగులను ఆధారంగా చేసుకొని విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీ చేస్తున్నాయి. విద్యావ్యాపారం పట్టణాల నుండి గ్రామాలకు విస్తరించింది.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

అన్నివర్గాలను సంతృప్తిపరచిన బడ్జెట్

కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాలకు లబ్ధిచేకూర్చే విధంగా ఉంది. ముఖ్యంగా వేతన జీవులకు ఊరటనిచ్చేలా వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితి రూ.ఐదు లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.ఇంటిఅద్దె ఆదాయంపై టి.డి.యస్ రూ. 2.4 లక్షలకు పెంపు ప్రయోజనం. రక్షణ శాఖ కు తొలిసారిగా రూ.లక్షల కోట్లకుపైగా కేటాయించడమేకాక రిటైర్డ్ సైనికులకు చాలాకాలంగా కోరుతున్న విధంగా పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నామని ప్రకటించడం, సైనికులకుమేలుకలిగేలావేతనాలుపెంచడం ఆహ్వానించదగినది.

-కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, జయశంకర్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

తాత్కాలిక బడ్జెట్టా..ఎన్నికల బడ్జెట్టా?

అందరికీ ప్రయోజనం కలిగించే అంశాలు బడ్జెట్‌లో ఉండాలి. సరిగ్గా దీనినే అనుసరించారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన బడ్జెట్‌ను పీయూష్ గోయల్ ద్వారా ప్రవేశపెట్టారు. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను వెల్లడిస్తూనే, వరుసగా వరాల జల్లును కురిపించారు. ఎన్డీయే హయాంలో ఈ స్థాయిలో నజరానాలెప్పుడూ అందించలేదనే చెప్పాలి. ఊహించినట్టుగానే ఎన్నికలవేళ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో నరేంద్రమోడీ సర్కారు పలు ప్రజాకార్షక పథకాలకు పెద్దపీట వేసింది. అన్నివర్గాల ఓటర్లను ఆకట్టుకునేవిధంగా సంచలనాత్మక రీతిలో మధ్యంతర బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టింది.ఓటర్ల మనోభావాలను సంతృప్తిపరిచేలా బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఎన్నికల వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఓటర్లపై వరాల జల్లు కురిపించారు.



పులవర్తి ప్రభు

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలిచి, మరోసారి కేంద్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోంది. త్వరలో స్వాత్రిక ఎన్నికలు. మళ్లీ ప్రజలందరినీ ఆకట్టుకోవాలంటే.. అందరికీ ప్రయోజనం కలిగించే అంశాలు బడ్జెట్‌లో ఉండాలి. సరిగ్గా దీనినే అనుసరించారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన బడ్జెట్‌ను పీయూష్ గోయల్ ద్వారా ప్రవేశపెట్టారు. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను వెల్లడిస్తూనే, వరుసగా వరాల జల్లును కురిపించారు. ఎన్డీయే హయాంలో ఈ స్థాయిలో నజరానాలెప్పుడూ అందించలేదనే చెప్పాలి. ఊహించినట్టుగానే ఎన్నికలవేళ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో నరేంద్రమోడీ సర్కారు పలు ప్రజాకార్షక పథకాలకు పెద్దపీట వేసింది. అన్నివర్గాల ఓటర్లను ఆకట్టుకునే విధంగా సంచలనాత్మక రీతిలో మధ్యంతర బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టింది. ఓటర్ల మనోభావాలను సంతృప్తిపరిచేలా బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఎన్నికల వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఓటర్లపై వరాల జల్లు కురిపించారు. ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులు, రైతులు, అసంఘటిత రంగ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు ఇలా అన్ని వర్గాలను ఆకర్షించేవిధంగా గోయల్ తన బడ్జెట్‌లో తాయిలాలు కురిపించారు. వేతన జీవులకు మోడీ సర్కారు భారీ ఊరటనిచ్చింది. ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని ఏకంగా రెట్టింపు చేస్తూ మధ్యతరగతి ఉద్యోగులపై వరాల జల్లు కురిపించింది. ఇప్పటివరకు వార్షికాదాయం రెండున్నర లక్షలు దాటితే ఉద్యోగులు పన్ను కట్టాల్సి ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని ఏకంగా ఐదు లక్షలకు పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక, గృహరుణాలు, ఇంటి అద్దెలు, ఇన్సూరెన్స్‌లు కలిపి ఆరున్నర లక్షల ఆదాయం వరకు ఎలాంటి పన్ను ఉండబోదని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉన్న మూడు కోట్ల మంది మధ్యతరగతి ఉద్యోగులు లబ్ధిపొందుతున్నారు. స్టాండర్డ్ డిడక్షన్ 50వేలకు పెంచినట్టు ప్రకటించిన గోయల్ పొదుపు ఖాతాలపై వచ్చే వడ్డీ 10వేల నుంచి 40వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. నెలకు 50వేల జీతం వరకు టిడిఎస్ వర్తించబోదని, సొంతిల్లు అద్దెకు ఇస్తే వచ్చే ఆదాయంపై రెండున్నర లక్షల వరకు పన్ను ఉండదని స్పష్టం చేశారు. ఇవన్నీ మధ్యతరగతి ఓటర్లను



సంతృప్తిపరిచే నిర్ణయాలే కావడం గమనార్హం. వ్యవసాయరంగంలో తీవ్ర సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు మోడీ సర్కారు ముందుకొచ్చింది. ఎన్నికల నేపథ్యంలో అన్నదాతలను తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ఒక కొత్త పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం ద్వారా చిన్నసన్నకారు రైతులకు ఏడాదికి ఆరువేల నగదు సాయం నేరుగా అందచేస్తామని, ఐదెకరాల కంటే తక్కువ భూమి ఉన్న రైతుల ఖాతాలకు ఈ నగదును మళ్లిస్తామని గోయల్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునేందుకు తాయిలాలు ప్రకటించింది. వేతన జీవులకు పన్ను మినహాయింపు పరిమితిని రెట్టింపు చేసింది. ఆదాయపు పన్ను పరిమితి పెంపును ఐదు లక్షల వరకు పెంచింది. ప్రస్తుతం పన్ను మినహాయింపు పరిమితి రూ. 2.5 లక్షలుగా ఉన్న విషయం తెలిసిందే. పన్ను మినహాయింపు పరిమితి రెట్టిపు వల్ల ఉద్యోగులకు రూ. 12,500 వరకు భారం తగ్గుతుంది. సెక్షన్ 80సి కింద రూ.1.5 లక్షల ఇన్వెస్ట్‌మెంట్లు, రూ.5 లక్షల పన్ను మినహాయింపు కలుపుకుంటే మొత్తంగా రూ. 6.5 లక్షల వరకు ఎలాంటి పన్నులేదు. దీనివల్ల మూడు కోట్ల ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. 60ఏళ్ల వయసుపైనున్న వారు (80ఏళ్లలోపు) రూ. 3 లక్షల వరకు మినహాయింపు ఉంది. 80ఏళ్లు, ఆపైన వయసు ఉన్నవారు రూ. 5 లక్షల వరకు పన్నుమినహాయింపు ఉంది. 2017 బడ్జెట్‌లో అప్పటి ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ రూ. 2,50,001 లక్షల నుంచి రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారి పన్ను శ్లాబ్‌పై రేటును 10 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. దీనివల్ల పన్ను చెల్లింపుదారుడికి ప్రతి ఏడాది రూ. 12,500 ఆదా అయింది. వాస్తవానికి 1984 తర్వాత ఒకే పార్టీ సంపూర్ణ ఆధిక్యంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు 2014లోనే సాధ్యమైందని, తమ పనితీరును చూసి మళ్లీ బిజెపి ప్రభుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్‌పై ప్రజల్లో విశ్వాసం లేదు అని పార్టీ బిజెపి నేత అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో తమపనితీరు తెలియకుండానే మోడీని నమ్మి 282 సీట్లను కట్టబెట్టారని, ప్రస్తుతం ప్రధాని చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తున్నారని అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. అందుకే ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ తన అబద్ధపు వాగ్దానాలతోరికార్డు నెలకొల్పితే, గతం కంటే ఎక్కువ సీట్లలో గెలుపొంది సరికొత్త రికార్డు సృష్టించనున్నామని ఉద్ఘాటించింది. ఇందులో భాగంగా లోక్‌సభ ఎన్నికల్లో 400కి ఎంపి సీట్లలో విజయాన్ని టార్గెట్‌గా నిర్ణయించుకుంది. ●

అడవులను రక్షించుకోవడం మన బాధ్యత

మేకిరి దామోదర్

ఆదిమానవుడు అడవిలో జీవించి, అడవినే పూజిస్తే, ఆధునిక మానవుడు నాగరికుడై కూడా దురాశతో దుర్మార్గంగా అడవిని విధ్వంసం చేస్తున్నాడు. ఇది సబ్బండ జీవరాశులను ధ్వంసం చేయడమేనని గుర్తెరిగి అడవుల రక్షణ, పర్యావరణ స్పృహతో అడవులను రక్షించుకుంటేనే భావితరాలకు మంచి భవిష్యత్తును అందించిన వారు కాగలరు మొక్కలు నాటితే, ఆ మొక్కలు వటవృక్షాలవుతాయి. అలాగే ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన అడవులు ఆక్రమణదారుల, స్మగ్లర్ల, స్వార్థపరుల బారినుండి అడవి సంపద బయటకు పోవడం వల్ల నిర్లక్ష్యం, అశ్రద్ధలవల్ల అడవిలో అగ్ని ప్రమాదాల మూలంగా 90% పైగా మానవ స్వార్థ తప్పిదాల వల్ల అడవులు కాలి కనుమరుగౌతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అడవుల పెంపకం పర్యావరణ పరిరక్షణ, పచ్చదన పెంపునకు నిధుల కొరత లేకుండా (గ్రీన్ ఫండ్) హరితనిధిని ఏర్పాటు చేస్తామనడం, అవసరమైతే గ్రీన్‌సెస్ వసూలు చేస్తెనా అడవులను రక్షించుకుంటూ మొక్కల పెంపకంపై దృష్టి సారించడం అభినందనీయం. అంతేకాకుండా రాష్ట్రప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ స్మగ్లర్లపై పి.డి యాక్ట్‌ను నమోదు చేస్తామంటూ ఇందులో తరతమ భేదం లేకుండా శిక్షిస్తామనడం క్షేత్రస్థాయిలో అమలుకు దారితీస్తే, వారి చిత్తశుద్ధికి గీటురాయిగా మారబోతుంది.

అడవిలో అగ్ని ప్రమాదాలు జరిగి ఏడాదిలో సుమారు47,478 ఎకరాల(19,124 హెక్టార్లు) అడవి దహనం జరుగుతుంది. తెలంగాణలోని మొత్తం అటవీ విస్తీర్ణంలో ఇది.0-7 శాతం ఎస్.ఎస్.పి.పి మోడీస్ ఉపగ్రహాలకు చిక్కిన గణాంకాలు మాత్రమే దీని పరిధిలోనికి రాని ప్రమాదాలను లెక్కలో తీసుకుంటే రెట్టింపుగావచ్చు. గత కొన్నేళ్లుగా అడవిలో అగ్నిప్రమాదాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు ఇటు అటవీశాఖ అధికారులను,అటు పర్యావరణ ప్రేమికులను కలవరపరుస్తున్నాయి.కారణాలు పరిశీలిస్తే వాహనాల్లో అడవి ప్రాంతాల్లోని రహదారులపై వెళ్లేవారు, గొర్రెల కాపరులు బిడి, సిగరేట్ తాగి పడేయడం, వంటలు చేసుకొని మంటలను సరిగా ఆర్పకుండా వెళ్లిపోవడం, ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన అడవిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మానవ తప్పిదం, స్మగ్లర్ల స్వార్థ ధనార్జనల వలన తీవ్రనష్టం జరుగుతుంది. ఈ ప్రమాదాలు గోదావరి, కృష్ణానది తీర అటవీప్రాంతాల్లో అడవుల్లో రహదారుల వెంబడి వంటలు చేసుకున్న చోట్ల, ఇప్పపువ్వు, బిడి, ఆకు తేనె సేకరించే పశువుల కాపరులు తిరిగేచోట జరుగుతుంది. ఆకులురాలే కాలంలో క్కువగా జరగడంతోపాటు అడవిలో ఏ కొంచెం నిర్లక్ష్యంగా వ్యవహరించినా నిప్పు పడేసినా ఎకరాలకు ఎకరాల అడవి కాలిపోతుంది. ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్, మే నెలలో జరుగుతాయి. ఈ ప్రమాదాలు ఎక్కవగా జరిగే అడివిలోని 1106 కంపార్టుమెంట్లలోనే తరచు ప్రమాదాలు జరుగుతున్నట్లు అటవిశాఖ గుర్తించింది. భూభాగంలో 33 శాతం పచ్చదనం ఉన్నప్పుడే అక్కడ పర్యావరణం సమతౌల్యంగా ఉంటుందని పర్యావరణ శాస్త్రవేత్తలంటున్నారు. కాని మన తెలంగాణ రాష్ట్రా భూభాగంలో 24 శాతం అటవిభూమి ఉందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వాస్తవానికి పచ్చదనం 12 శాతం కూడా లేదనే ఈ పరిణామాలు విషాదకరం. ఇలాగే అడవులు అన్యాక్రాంతమైతే, స్మగ్లర్ల, కబ్జాదారులు, స్వార్థ మానవ తప్పిదాలకు అధికారుల నిర్లక్ష్యం తోడైతే భవిష్యత్తుతరాలు పర్యావరణ సమస్యలతో విపరీత కాలుష్యముప్పులో పడకతప్పదు. మహానగరాలు, నగరాలు, పట్టణాలు కాలుష్యమయమౌతున్నందున్న చెట్లను పెంచాలి. రాష్ట్రంలోని బీడు భూములు మొత్తం హరితమయం కావాలనే ప్రభుత్వ దీక్షకు సహాయ సహకారాలు అందించాలి. అడవులను నరికే కలప స్మగ్లర్లను కట్టడి చేస్తూ అడవులకు వెళ్ళేదారుల్లో పెద్ద సంఖ్యలోచెక్ పోస్టులు పెట్టాలి. సాయుధ పోలీసు పహారా పెంచాలి. అటవీశాఖ అధికార్ల, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలి. జిల్లా కలెక్టర్, ఎస్.పి. డిఎఫ్.ఓలు సంయుక్తంగా అడవి సంరక్షణ కార్యాచరణకు పూనుకోవాలి. కొత్త చట్టాలకు తోడు ఉన్న చట్టాల కొరడా ఝళిపించి కఠినంగా వ్యవహరించాలి. అధికారులు, పాలకులు చిత్తశుద్ధితో తరతమభేదం లేకుండా సహకరిస్తూ రాజకీయ జోక్యాన్ని అరికట్టాలి. అడవుల పరిరక్షణ, చెట్ల పెంపకం, సామాజిక అడవుల పెంపకం చేపట్టాలి. మరోవైపు అడవిలో అగ్నిప్రమాదాలు జరిగే కంపార్ట్‌మెంట్లు 1,106 అడవికి దగ్గరున్న నివాస ప్రాంతాలు1,279, అడవీ విస్తీర్ణం, 26 లక్షల హెక్టార్లు, అటవి బీట్లు 3115, కంపార్ట్‌మెంట్లు 9,790(92014-15,724,2915-16,926,2016-19,316,2017-17,847,2018-20610 మొత్తంగా 90 423 కాగా ఐదేళ్లుగా అగ్ని ప్రమాదాల రేటు పెరుగుతున్నట్లుగా తెలుస్తుంది. దీని నివారణకు ప్రజలను చైతన్య పరచాలా. 90శాతానికిపైగా మానవ తప్పిదాల వల్ల జరిగే ఈ ప్రమాదాలను అరికట్టాలి. రాబోవు ముప్పును దృష్టి యందుంచుకొని ప్రజలు అడవి రక్షణకు మొక్కలు పెంచడం, పోషించడం బాధ్యతగా భావించాలి. అడవిని కాపాడాలి, అడవిని పునరుద్ధరించాలి అనే నినాదంతో ప్రజలు ప్రభుత్వాలు ముందుకు వెళ్లాల్సి ఉంది. అడవి భూమంతా పచ్చటి చెట్లతో కళకళలాడాలి. అడవి భూమిపై సాగుహక్కులు గలవారికి ఆదాయం పెంచేలా మొక్కల పెంపకం చేపట్టేలా చైతన్యపరచాలి. అడవిలో అగ్ని కారుచిచ్చులా మారి అడవి దహనం జరగకుండా జాగ్రత్తపడాలి. గోదావరి, కృష్ణానది తీర అటవీ ప్రాంతాన్ని రహదారుల్లో ఇప్పవువ్వు బీడి ఆకు,తేనె,పశువుల (కాప్టరు,సేకరణ)దారులు తిరిగే చోట ఫైర్ లైన్లు ఏర్పాటు చేయాలి. అటవీ సమీప గ్రామీణ ప్రజలకు చట్టాలు వివరిస్తూ, వన సందర్శకులకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలి. పాలకులతో పాటు ప్రజలు అడవి సంరక్షణకు పూనుకోవాలి. వన సంరక్షణే మన సంరక్షణగా భావితరాల మంచి భవిష్యత్తుకు, పర్యావరణ పరిరక్షణకు మనమే బాధ్యులమని గుర్తెరిగి వ్యవహరించాలి. అడవుల రక్షణ రక్షించకపోవడం వలన ఓజోన్ పొర దెబ్బతినడం, అనావృష్టి, వరదలు ఇలాంటి అనేక విపరీత పరిణామాలకు దారితీస్తుంది. కావున పాలకులు, పాలితిలు ఇది అనివార్యమే కాదు, అవశ్యమని గమనించి ప్రాణవాయువును అందిస్తున్న అడవులను రక్షించి, దేశానికి దిశదశ నిర్దేశం చేయాలి. శ్వాసను సైతం లోకాలకోసం, విషవాయువులను పీల్చి ప్రాణవాయువును పంచే వృక్షాలను పెంచుదాం అనే సోయి మనలో రావాలి. ముందు తరాలకు రాబోయే పెనుముప్పు నుండి తప్పించకపోతే? ఈనాటి మనమే బాధ్యులం అవుతాం. భావితరాల వాళ్లు మనల్ని తిట్టి పోయడం ఖాయం సుమా.. ఒక గుడి కడితే హిందువులే వెళతారు. ఒక మసీద్ కడితే మహ్మదీయులే వెళతారు,ఒక చర్చి కడితే క్రైస్తవులే వెళతారు.అదే ఒక మొక్కనాటితే,ఆ మొక్క వృక్ష(వన) మై దాని (వలన) నీడన (కుల,మత ,జాతి) బేధాలులేకుండా సకల జీవ జాతులతో పాటు మనుషులందరి ప్రాణవాయువుతోపాటు అనేక విధాలుగా ఉపయోగపడుతుందని గమనించండి. ●

వార్తల్లోని వ్యక్తి



ఎట్టకేలకు ప్రియాంక!

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

ఎట్టకేలకు ప్రియాంక రాజకీయ రంగ అరంగేట్రం! ఇదివరకు అడపాతడపా ఆమె తల్లి సోనియా గాంధీ, అన్న రాహుల్ గాంధీల ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోలేదు. అయితే, ఇప్పుడు ఆమె ఏకంగా అఖిల భారత కాంగ్రెసుకు ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు!

తన తల్లి సోనియాగాంధీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పుడే ప్రియాంక ప్రసంగాలు తల్లి ఉపన్యాసాల కంటె ఎక్కువగా శ్రోతలను ఆకర్షించాయి!సోనియాపై 'విదేశీ అస్త్రాన్ని' సంధించడం పనికిమాలిన పని (బక్వాస్) అని ఆమె అనడం అంత చిన్న వయస్సు లో శ్రోతలను ఆకర్షించింది.

1998 నాటి లోక్‌సభ ఎన్నికలలో ప్రియాంక తన తల్లితోపాటు లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోయినా, ఆమెతోపాటు కొన్ని సభలకు వెళ్లి, వేదికలపై కనిపించడం, ప్రజలకు అభివాదం చేయడం వరకే పరిమితమైనా, అదే ఆమెకు ఎంతో 'గ్లామర్' తెచ్చిపెట్టింది! ఆ గ్లామర్‌ను ఓట్లుగా చేసుకోవాలని నాయకత్వదక్షత లోపించిన కాంగ్రెసు ఎంత ప్రయత్నించినా, ప్రియాంక అంగీకరించలేదు!

'వార్తల్లోని వ్యక్తి

కాగా, ప్రియాంక రాజకీయ అరంగేట్రం ఇప్పుడే జరిగినట్టు అనిపించినా, నిజానికి 1991 మే నెలలో తండ్రి రాజీవ్ గాంధీ మరణంతోనే ఆమె వార్తల్లోని వ్యక్తి అయింది. ఆ శోకసమయంలో ఆమె ప్రదర్శించిన సహనం, తండ్రి అంత్యక్రియల ఏర్పాట్లను పురమాయించడంలో ఆమె చూపించిన చొరవ యావద్భారత దృష్టిని ఆకర్షించాయి. ఆమెది నాయనమ్మ ఇందిరాగాంధీ పోలికే కావడం, తనకంటె పెద్దవాడైన రాహుల్‌లో తనలోని చలాకీతనం, ఆకర్షణశక్తి కనిపించకపోవడం ఆమెకు ప్రత్యేక ఆకర్షణఅయినాయి! ఆ తరువాత ఆమె రాజకీయరంగ ప్రవేశం చేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ కాంగ్రెసు కమిటీ రెండు,మూడుసార్లు తీర్మానించింది. అప్పటిలో ఆమెను యు.పి.లోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయించాలని యు.పి, బీహార్, మధ్యప్రదేశ్‌లలోని కాంగ్రెసు శ్రేణులు ఎంతగానో ప్రయత్నించాయి. అందుకు అవసరమైన కనీస వయస్సు 25 సంవత్సరాలు లేకపోవడం వారికి ఆశాభంగం కలిగించింది.

ప్రియాంక పెళ్లి సోనియాకు సమస్య

అప్పటి నుంచి ఆమెకు 25 సంవత్సరాలు ఎప్పుడు వస్తాయా? అనివారు వుగ్గబట్టుకు కూర్చున్నారు. ఈలోగా ప్రియాంక ప్రేమ వివాహం సోనియాకు ఒక సమస్య అయింది! మొరాదాబాద్ వ్యాపార కుటుంబానికి చెందిన రాబర్ట్ వధేరాను కుమార్తె ప్రేమించడం సోనియాకు ఇష్టం లేదు! అతడు తమ తాహతకు బొత్తిగా చాలడని సోనియాగాంధీ అభిప్రాయం.

సరిగా అదే కారణాన ఫిరోజ్‌గాంధీతో ఇందిర వివాహం పండిట్ నెహ్రూకు యిష్టం లేదని అప్పటిలో ప్రతీతి. మహాత్మాగాంధీ జోక్యం కల్పించుకుని ఫిరోజ్‌ను తన దత్తతతో 'ఫిరోజ్‌గాంధీ'ని చేసిన తరువాతనే నెహ్రూ ఆ వివాహానికి అంగీకరించారని ప్రతీతి.

ఇందిరాగాంధీ లేఖ

అయితే, అప్పటిలో నేను ఈ విషయమై ఇందిరాగాంధీకి లేఖ రాయగా, అది కేవలం ప్రతీతి మాత్రమేనని నాకు ఆమె లేఖ రాశారు! గాంధీ, నెహ్రూ కుటుంబంలో నెహ్రూది తప్ప, అందరివీ ప్రేమవివాహాలే! మరి, ప్రియాంక వధేరా విషయంలో గట్టిపట్టుండే సరికి సోనియా అంగీకరించక తప్పలేదు!

ఎంత కాదన్నా, లేదన్నా ప్రియాంకకు రాజకీయాల పట్ల ఎనలేని ఆసక్తి! ఔను, మరి! ఆ కుటుంబమే రాజకీయ కుటుంబం! మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్‌నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, ఈయన కుమార్తె ప్రియాంక. ఆమె రాజకీయరంగ ప్రవేశానికి భర్త, అత్తమామలు అంగీకరించరనుకున్నారు. కాని, కళ్లెం ప్రియాంక చేతుల్లోనే కనిపించింది.

తల్లి అడ్డంకి

అయితే, ప్రియాంక రాజకీయ ప్రవేశానికి సోనియా గాంధీ అడ్డుపుల్ల వేస్తున్నారని ఆ మధ్య వదంతులు బయలుదేరాయి. ఇందుకు కారణం విచిత్రమైనదే! పేరు చివర 'గాంధీ' వుంటే, అది జనాకర్షకమని, పెళ్లి అయిన తరువాత ప్రియాంక 'గాంధీ' ప్రియాంక 'వధేరా' కావడం వల్ల ఆమె నెహ్రూ గాంధీ రాజకీయాలకు అనర్హులని సోనియాగాంధీ మనోగతమట! అందువల్లనే, ఆమెను రాజకీయరంగానికి దూరంగా ఉంచారని ప్రతీతి.

కాని, వచ్చే ఎన్నికల దృష్ట్యా మోడీ-షా ద్వయాన్ని ఎదుర్కొనడానికి ఒక్క రాహుల్ చాలడని, అందువల్ల నానమ్మలా కనిపించే ప్రియాంక కూడా అవసరమని సోనియా-రాహుల్ ద్వయం భావించినట్లు కనిపిస్తున్నది. అందువల్లనే ప్రియాంక రాజకీయ రంగప్రవేశం. ప్రియాంక ప్రవేశంతో కాంగ్రెసు బలవత్తరం కాగలదని, కాంగ్రెసు శ్రేణులలో అది ఉత్తేజ ఉత్సాహాలను నింపగలదని భావిస్తున్నారు. ప్రియాంక గాంధీ వధేరా వయస్సు 47 సంవత్సరాలు. ●



ఇబ్బందులు ఏవైనా ముందుకే పయనం

సమాజంలో స్త్రీలు నిర్వహించే పాత్రలు ఎక్కువయ్యాయి. కానీ కుటుంబపరంగా, సమాజపరంగా స్త్రీలకి ఈ బాధ్యతలు నిర్వహించడానికి కావలసిన భద్రత, సౌకర్యాలు అవకాశాలు తక్కువ. సమాజంలో సగం అయిన స్త్రీలు ఇంకా రెండవతరగతి పౌరులుగానే గుర్తించబడుతున్నారు. చలం చెప్పినట్లు స్త్రీకి మెదడుంది. అది ఆలోచిస్తుంది. దానికి జ్ఞానం కావాలి. స్త్రీకి హృదయం ఉంది. అది స్పందిస్తుంది. దానికి అనుభవం కావాలి. స్త్రీకి శరీరం ఉంది. దానికి వ్యాయామం కావాలి. మానవ సమాజానికి నాయకత్వం వహించి దశాదిశా నిర్దేశం చేసేది మహిళలే. ఉమ్మడి సమాజం నుండి సమాజ ఆస్తి హక్కును విడగొట్టిన తర్వాత స్త్రీ బానిసగా మారింది. నేటి స్త్రీలు అనేక రంగాలలో చాలా తక్కువ శాతంలోనే ఉన్నారు. అట్టడుగున ఉన్న స్త్రీలను చూస్తే, స్త్రీలు ఇంకా అభివృద్ధి చెందలేని పరిస్థితి ఉంది. స్త్రీల మీద అనేక విధాలుగా హింస నేడు కొనసాగుతుంది. హింసకు కారణం ఆర్థిక పరాధీనత్వం. ఈ నేపథ్యంలో ఆర్థిక సంబంధాలకు వ్యతిరేకంగా దోపిడీ సంబంధాలకు వ్యతిరేకంగా మహిళలు ప్రతి ఒక్కరూ ఆలోచించే పరిస్థితి రావాలి.

నేటి సమాజంలో దాదాపు సగభాగంగా మహిళలున్నారు. అన్నిరకాల దోపిడీ, పీడనలకు, అణచివేతలకు, అత్యాచారాలకు, వరకట్న వేధింపులకు, ఆత్మహత్యలకు గురవుచున్నారు. మహిళలను, విలాస వస్తువులుగా చూపించి అశ్లీలసినిమాలు, సాహిత్యాలు, టి.వి. సీరియల్స్, సైబర్‌కేఫ్‌లు, వెబ్‌సైట్లు, పబ్‌లు విశృంఖలంగా వ్యాప్తి చెందుతూ మానవసంబంధాలను నైతిక విలువను దిగజార్చి వేస్తున్నాయి. దేశవ్యాపితంగా మహిళల్తో, పసిపిల్లల్తో కూడా నీచమైన వ్యాపారం చేసే సెక్స్ రాకెటింగ్, సెక్స్ టూరిజం పెరిగిపోయింది. స్త్రీలోని శక్తిసామర్థ్యాలు, తెలివితేటలు, దృఢసంకల్పం, కార్యనిర్వహణ చాతుర్యం పెరగాలంటే స్త్రీ విద్యావంతురాలు కావాలి. ప్రపంచజ్ఞానం కలుగుతుంది. తన్ను, తన కుటుంబాన్ని పరిసరాల్ని తీర్చిదిద్దుతుంది. చదువుకోవడం వల్ల వచ్చిన ఉద్యోగాల వలన ఆర్థిక స్వావలంబనతో స్త్రీలు స్వతంత్రంగా జీవించగలరు. స్త్రీల పరిస్థితి బాగుపడితే దేశాభ్యుదయం సాధ్యమౌతుంది.

స్త్రీలు అన్నింటిలో ముందుండి పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి. ప్రపంచీకరణ గ్రామీణ స్త్రీలపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. సరైన విద్య ఆర్థికవనరులు లేకపోవడం వల్ల ఎక్కువ శాతం మహిళలు వ్యవసాయ తత్సంబంధమైన పనులల్లో నిమగ్నం కావడం తప్ప వేరే ఉపాధి మార్గాలను ఎంచుకోవడం లేదు. పురుషులు వ్యవసాయేతర పనుల్లోకి తరలిపోతున్న కొద్దిసేద్యపు బాధ్యతలు స్త్రీలపై పడుతుంది. ఉద్యోగావకాశాలు ఎక్కువ అయ్యాయిగానీ, ఇంటాబయట పని రెట్టింపు అయ్యింది. స్త్రీలు వారికున్న హక్కులు అధికారాలు, అవకాశాలను ఉపయోగించుకొనేలా మహిళల్లో చైతన్యాన్ని పెంపొందించాలి. స్త్రీ తనను మనుగడ కోసం ఇంటా బయటా, పనిచేసే చోటా అడుగడుగునా పోరాడవలసి వస్తున్నది. కుటుంబ, సామాజిక వివక్షతలకు గురవుతూ పనిచేసే చోట కూడా కనీస అవసరాలు లేని స్థితిలో ఉద్యోగబాధ్యతలను నిర్వహిస్తున్నది. కుటుంబం నుంచి, సమాజం నుంచి ఎదురయ్యే ఒత్తిళ్లను తట్టుకొని మహిళలు విజయపథంలో పురోగమించాలి. జాతీయాదాయంలో ఇరవై తొమ్మిది శాతం పొదుపు ఉందంటే స్త్రీలే కారణం. అవకాశంలో సగం రావాలంటే అధికారంలో సగం రావాల్సిందే.

మహిళల స్థితిగతులు మెరుగుపడాలి. సామాజికంగా దోపిడి, పీడనాల నుండి విముక్తి కావాలి. సమానత్వం సాధించాలి. ప్రతి మహిళ తన కుటుంబంలోని సభ్యులను జాగృత పరచాలి. మహిళలు స్వేచ్ఛకోసం, సమానత్వం కోసం నిత్యం పోరాటాలు చేయాలి. ఆర్థికంగా రాజకీయంగా, సామాజికంగా మహిళలు నిలదొక్కుకొన్ననాడే నిజమైన సాధికారిత చిక్కినట్లు. స్త్రీలు స్వశక్తితో పనిచేయాలి. సమాజంలోని రుగ్మతలను పోగొట్టి మంచి దారిలో నడిపించేందుకు స్త్రీలు ఉద్యమాలు చేపట్టాలి.

మహిళల జీవనపరిస్థితులు మెరుగుపడి పురుషునితో సమానంగా ఉండాలంటే పురుషుల మనస్తత్వం పూర్తిగా మారాలి. స్త్రీల పట్ల గౌరవాభిమానం, ప్రేమానురాగాలు పెంపొందాలి. ఆర్థిక స్వాతంత్ర్య కల్పించాలి. వారికి తగిన రాజకీయ ప్రతిపత్తి, ప్రాతినిధ్యం సమకూర్చాలి. స్త్రీలపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి రాజకీయ అధికారం అత్యంత అవసరం. స్త్రీలు సహితం ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలి. స్త్రీలపై అకత్యాలు పెరిగిపోతున్నా తన అంతరాత్మను వ్యక్తిత్వమును, శక్తిసామర్థ్యాలు చంపుకొని జీవచ్ఛవంగా ఊపిరిపీల్చుచున్న స్త్రీలనెందరినో మనం చూస్తున్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో స్త్రీలు అన్నిరంగాలలో ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఉన్న

> సమాజంలో అన్ని రంగాలలోని అన్నిస్థాయిలలోని మహిళలను జాగృతపరచే కార్యక్రమాల అమలు. దీనికి పూనుకోవలసింది ముందుగా చైతన్యవంతులైన మహిళలే. నేలచూస్తూ నడవద్దు. నింగికి నిచ్చెనలు వేయాలి. వేలు పట్టుకు నడవద్దు. వేల విజయాలకు నాంది పలకాలి. మహిళ నిరంతరం యోధురాలు. కార్యసాధకురాలు. నిత్యం చైతన్యం కావాలి సత్యశోధకురాలు.

నేపథ్యంలో చట్టసభల్లో స్త్రీలకు రిజర్వేషన్లు అత్యంత అవశ్యం. చట్టసభలో స్త్రీలకు మూడవవంతు రిజర్వేషన్లు కల్పించే 81వరాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగింది. రాజకీయ పార్టీలు సంకుచిత, స్వార్థ ప్రయోజనాలు విడనాడి విధాన నిర్ణయ కల్పనలో మహిళలకు భాగస్వామ్యాలను చేసే మహిళల శక్తిసామర్థ్యాలను గరిష్టస్థాయి వరకు వినియోగములోకి తెచ్చే మహిళా రిజర్వేషన్ల బిల్లును తక్షణం ఆమోదించాలి. 1996లో ప్రవేశపెట్టిన బిల్లు ఇంతవరకు ఆమోదం పొందలేకపోయింది.

మహిళలు పుట్టుకలోను, పెంపకంలోనూ, చదువులోనూ, ఉద్యోగాలలోనూ వివక్ష ఎదుర్కొంటున్నారు. మహిళా ఉనికికి ప్రమాదం ఏర్పడిన పరిస్థితిలో ప్రస్తుతం అమలౌతున్న గ్లోబలైజేషన్ ఆర్థికవిధానాలు మహిళల పరిస్థితిని మరింత దుర్భరం చేస్తున్నాయి. ప్రైవేటీకరణ, ధరలపెరుగుదల, విద్యావైద్య సౌకర్యాలు క్షీణించడం తదితర విషయాలు మహిళలను ఎంతో సంక్షోభంలోకి నెట్టివేయబడింది. ఐటి, కాల్‌సెంటర్లు మొదలగు కొన్ని ఉద్యోగాలు గొప్ప అవకాశాలుగా భావిస్తున్నాం. వారు అనుభవిస్తున్న మానసిక వేదన వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు తక్కువేమి కాదు. సమాజంలో మహిళల స్థితిగతులను మెరుగుదల కోసం ఉద్యమాలలో భాగస్వాములు కావాలి. మహిళల హక్కుల సాధనకు, మహిళా రిజర్వేషన్ కోసం, అత్యాచారాల నిరోధానికి మహిళలందరూ ఐక్యమై కృషిచేయాలి. మహిళలు తమ జీవితాలకు సంబంధించిన విషయాలలో నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ కలిగి ఉండాలి. సమాజ అభివృద్ధికి భాగస్వామ్యం కలిగి ఉండాలి. నైపుణ్యాలను, అవకాశాలను మెరుగుపరచుకోవాలి. మహిళా సాధికారత అంటే స్వయం నిర్ణయాధికారం, సామాజిక ఆర్థిక రాజకీయ రంగంలో తమకు గల బాధ్యతలు, హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి. వాటిని సాధించడానికి పురోగమించడం సాధికారంలో అధికారం కీలక అంశం. దయ. ఓర్పు, శాంతి వంటి గుణాలు కలిగి సున్నిత స్వభావులైన స్త్రీలు నవసమాజ నిర్మాతలుగా వెలగాలి. పెళ్లి ఒకటే ధ్యేయంగా ఆడపిల్లలను పెంచటం అనే దృక్పథం పోవాలి. ఆడపిల్ల పుట్టీపుట్టగానే ఒక మంచి కూతురులా, ఆధారానిచ్చే భార్యగా, తల్లిగా ఇంటి దగ్గర ఉండే కాపలా కాచే బొమ్మలా తలుస్తాం. ❐



గర్భిణులలో యూరినరీ ఇన్ఫెక్షన్-2

గతవారం గర్భిణులలో వచ్చే యూరినరీ ఇన్ఫెక్షన్ గురించి కొన్ని వివరాలను తెలుసుకున్నాం. దీనిపై మరిని వివరాలను ఈవారం కూడా తెలుసుకుందాం.

వ్యాధిలక్షణాలు

♣ చాలా రోజులు వ్యాధిగస్తమై కదలలేక పడకలో ఉన్నవారిలో ఉదా: పక్షవాతం రోగులు.
♣ వ్యాధి నిరోధక శక్తి తక్కువగా వున్న వారిలో, దయాబెటిస్, ఆటో ఇమ్యూన్ డిసీజెస్‌తో బాధపడేవారిలో ఎక్కువ
♣ కాథటర్‌ని ఉపయోగించే వారిలో,న్యూరాలాజికల్ ప్రాబ్లమ్స్ తో బాధపడేవారిలో, ఆపరేషన్స్ అయినపుడు, అపరిశుభ్రత వల్ల వస్తుంది. తరుచు ప్రయాణాల చేసే ట్రావెలర్స్‌లో వస్తుంది.
♣ కేన్సర్, మల్టీపుల్ స్క్లీరోసిస్, ఆక్సిగెంట్స్, వెన్నెముక లోపాలున్న, అనేక మెడికల్ ప్రాబ్లమ్స్ వున్న దీర్ఘకాలిక రోగుల్లో ఎక్కువగా వస్తుంది.

కాంప్లికేషన్స్: రికరెంట్ ఇన్ఫెక్షన్స్, కిడ్నీడామేజ్, నెఫ్రైటిస్, ప్రెగ్నెన్సీ వాళ్ళల్లో నెలలు నిండకుండా కాన్పుకావడం, బరువు తక్కువగా వున్న పిల్లలు పుట్టడం, సెప్సిస్, స్ట్రిక్చర్, కిడ్నీ ఫెయిల్యూర్, మొదలైన కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

వ్యాధి నిర్ధారణ: రీనల్ ఫంక్షన్ టెస్ట్స్, రక్త మూత్రపరీక్ష, కల్చర్ ఎక్స్‌రే, సి.టి, ఎమ్ ఆర్ ఐ స్కాన్, స్టిస్టోస్కోపీ ద్వారా యూరిన్ ఇన్ఫెక్షన్ గుర్తించవచ్చు.

ముందు జాగ్రత్తలు-చికిత్స:

♣ నీళ్ళు ఎక్కువగా, తరుచుగా తాగాలి
♣ వేడి నీళ్ళు కాపడం వల్ల నొప్పి కొంత వరకు తగ్గుతుంది.
♣ కాఫీ, ఆల్కహాల్, మసాలాలు వేడి వస్తువులు తినరాదు.
♣ మూత్ర విసర్జన తరుచు చేయడం, జననేంద్రియాల పరిశుభ్రత పాటించాలి.
♣ మల విసర్జన తర్వాత ముందు నుంచి వెనక్కి కడుక్కోవాలి.
♣ సెక్సువల్ ఆక్టివిటీ తర్వాత, 1/2 గంట తర్వాత మూత్రవిసర్జన చేసి శుభ్ర పరుచుకోవడం మంచిది.
♣ గర్భ నిరోధక సాధనాలు పడకపోతే మానివేయాలి.
♣ బహిష్టు సమయంలో పరిశు భ్రమైన క్లాత్ లేదా శానిటరీ



పాడ్స్‌ని క్లీన్‌గా తరుచుగా మారా ్చలి.
♣ జననేంద్రియ భాగాల్లో పర్‌ఫ్యూమ్ ్స, డియోడరెంట్స్ వాడరాదు.
♣ వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత అవసరం
♣ చెమట పట్టని, పీల్చే కాటన్ దుస్తుల్ని ధరించాలి.
♣ తరుచు ఇన్ఫెక్షన్స్‌తో బాధపడే స్త్రీలలో (20-30%) సెక్సువల్ కాంటాక్ట్ తర్వాత సింగిల్ డోస్ ఆంటిబయాటిక్స్‌ని ఆరు నెలల పాటు వైద్య పర్యవేక్షణలో వాడాలి.
♣ మెనోపాజల్ స్త్రీలలో వెజైనల్ ఈస్ట్రోజెన్ థెరపీ వాడాల్సి వుంటుంది.
♣ అన్‌కాంప్లికేటెడ్ కేసుల్లో 2-3 రోజులు మందులు వాడితే, కాంప్లికేటెడ్ కేసుల్లో 7-14 రోజులు మందులు వాడాల్సి వుంటుంది.
♣ కారణాన్ని బట్టి వ్యాధికి తగిన చికిత్స తీసుకోవాల్సి వుంటుంది.
♣ మజ్జిగ, బార్లీ, నిమ్మరసం,ఆరెంజ్ వంటి పండ్ల రసాలు తీసుకోవడం మంచిది. ❐



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

వాస్తవ జీవితంలో..



మనకు ఎదురయ్యే సంఘటనలు, మనం ఊహించుకునే ఆలోచనలు మొదలైనవన్నీ మనపై ప్రభావం చూపుతాయి. వాస్తవాలను గుర్తించి దానికి అనుగుణంగా ప్రవర్తించడం, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని మన లక్ష్యాలను నిర్ణయించుకోవడం అవసరం. వాస్తవాలను అంచనావేయడంలో పొరపాటు జరిగితే లక్ష్య సాధనలో వైఫల్యాన్ని చవి చూడాల్సి వస్తుంది.

ఒక కార్యాన్ని సాధించాలనుకునే వారు వాస్తవాలను వదిలి, కలలతో, ఊహాలోకంలో విహరిస్తూ తమ కార్యసాధనకు అంతరాయం కలిగించుకోరు. ఊహాలోకంలో విహరిస్తూ, భవిష్యత్తును కూడా ఊహలకే పరిమితం చేసుకునేవారు ఆ సమయంలో తాత్కాలికంగా ఆనందంగా గడుపగలుగతారేమో కాని, వాస్తవ జీవితంలో మాత్రం అందుకు భిన్నంగా జీవిస్తారు. ఈ రకమైన వ్యక్తిత్వం కలిగిన వారికి సమయం వృధాకావడమే తప్ప మరేవిధమైన ఉపయోగమూ ఉండదు. మరొక రకపు వ్యక్తిత్వమున్న వారు కూడా మనకు కనిపిస్తుంటారు. వీరు పూర్తిగా అవాస్తవిక భావాలతో జీవిస్తుంటారు.

అపనమ్మకం, అవిశ్వాసం వంటి లక్షణాలు కలగడానికి కారణం అజ్ఞానం, అవగాహనారాహిత్యం. తాము చేసే పనిపై అవగాహన లేకపోతే సరైన పద్ధతిలో లక్ష్యసాధన దిశగా ప్రయాణించలేరు. ఏం చేయాలో, ఎలా చేయాలో అర్థంకాని స్థితిలో కొట్టుమిట్టాడుతారు. పలితంగా ఇటువంటి వారికి తమపై తమకే నమ్మకం తగ్గుతుంది. తాము ఎందుకూ కొరగానివారమనే అభిప్రాయంతో వారిలో ఆత్మ విశ్వాసం సన్నగిల్లుతుంది.

ఆత్మవిశ్వాసం లేకపోతే ధైర్యం తగ్గిపోతుంది. ఏ పనినైనా చేయగలమో లేదోననే భయం వెన్నాడుతుంటుంది. ఒకవేళ ఏదైనా పని ఆరంభించినా, తగిన ఫలితం రాదేమో అనే సందేహం కలుగుతుంది. దీని కారణంగా అసహనమేర్పడుతుంది. నిలకడగా పని చేయలేరు. మనల్ని మనం విశ్వసించలేని స్థితి కలుగుతుంది. ఇదే ఆత్మన్యూనతాభావానికి దారి తీస్తుంది.

ఆత్మన్యూనతాభావానికి గురైన వ్యక్తులు తమను తాము విశ్వసించుకోలేరు. వారిపైన వారికే సరైన అవగాహన ఉండదు. దేనినీ సానుకూల దృక్పథంతో చూడలేరు. వీరికి ప్రతి అంశమూ వ్యతిరేకంగానే కనిపిస్తాయి. వీరిలో ప్రబలిపోయే ఈ నెగటివ్ ధోరణి కారణంగా ప్రతి పనిలోనూ ప్రతికూల ఫలితాలే కనిపిస్తాయి. ఆత్మన్యూనత కలిగిన వ్యక్తులు ఏ పనినీ చేయలేరు. అసలు చేయాలని అనుకోరు కూడా. దీనికి ప్రధాన కారణం ఆ పని తాము చేయలేమేమోననే భావన. ఒకవేళ చేసినా సత్ఫలితాలు రావేమోననే భయం. తాము చేయాలనుకున్న పనిని మొదలెట్టినా, సరైన అవగాహన లేనందువల్ల ఆ పని సక్రమంగా చేయలేకపోతారు. దీనితో సత్ఫలితాలు లభించవు. దీనితో తాము చేతగానివాళ్లమనే అభిప్రాయం వారిలో మరింతగా స్థిరపడుతుంది.

ఆత్మన్యూనత కలిగిన వ్యక్తులు తమకు ఎదురయ్యే ఏ సమస్యనూ పరిష్కరించుకోలేని స్థితిలో ఉంటారు. ప్రతి చిన్న సమస్యనూ భూతద్దంలో చూస్తూ ఆందోళన చెందుతారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించలేరు. ప్రతి విషయంలోనూ వారిలోని నెగటివ్ ఆలోచనా దృక్పథమే ముందుకు వస్తుంది. తాము వైఫల్యం చెందినప్పుడు విచారించడమే కాకుండా, ఎదుటి వారు విజయం సాధించినప్పుడు కూడా తమనే నిందించుకుంటారు. ఏదేని లక్ష్యాన్ని సాధించాలనుకునే వ్యక్తులు ముందుగా తమను తాము ఆత్మ పరిశీలన చేసుకోవాలి. తమ శక్తి సామర్థ్యాలను బేరీజు వేసుకోవాలి. అవసరానుగుణంగా వాటికి మరింత పదును పెట్టుకోవాలి. ఆత్మన్యూనతతో బాధపడేవారు ఆత్మన్యూనతనుంచి బైటపడటానికి ఏం చేయాలో తెలుసుకోవాలి. ఎదుటి వారి విజయాలకు కారణమేమిటి? తాము ఎక్కడ పొరపాటు చేస్తున్నామనే అంశాన్ని గ్రహించగలగాలి. చిన్న చిన్న లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించగలగాలి. అపజయాలు విజయానికి సోపానాలని గుర్తించి, గతంలో చేసిన పొరపాట్లను విడనాడి, విజయం వైపుగా పయనించాలి. ❐

వెలుగు అందాల్ని ఆస్వాదించండి



ఇంట్లో కరెంట్ పోయినపుడు దీపం వెలిగించే ప్రయత్నం చేయకుండా అలా చీకట్లోనే కూర్చోవాలనుకోవడం సమంజసం కాదు. అంతేకాదు కరెంట్ వచ్చేదాకా నిరీక్షించడం సబబు కాదు. చీకటిలో మీరు వెలిగించే కొవ్వొత్తి కాంతి ఆ గదంతా, ఆ పరిసరాలలోను ప్రసరిస్తుంది. అదేవిధంగా మనసు బావుండ నపుడు కొంతమంది ప్రత్యేకంగా వెలుగుతున్న లైట్‌ను ఆపివేసి చీకటిలో కూర్చుంటారు. దీనివలన గదిలో చీకటి అలుముకుంటుంది. కానీ మీ మనసులో ఆవరించుకున్న దిగులుపోతుందా? ఆలోచించండి. అందువలన చీకటిలో కూర్చోవాలనుకోవడం మీ మానసిక ఆరోగ్యానికి అంతగా మంచిది కాదని తెలుసుకోండి. ఎన్నో దుష్టవిషయాలకు, దురాలోచనలకు చీకటిని ఆశ్రయిస్తారు కానీ మంచి-చెడు విచక్షణ తెలిసిన మీ వంటి వారికి చీకటి ఆసరా కాదని, కాకూడదని గ్రహించండి. చీకటి పనులు, చీకటి వ్యవహారాలు అంటూ చీకటి మీద చిక్కటి అపవాదు ఉందన్న విషయం మీకు తెలియదు. అందువలన అలాంటి చీకటి మీకు వద్దు. చీకటిలో ఉండే, ఉండాలనుకునే మీ ఆలోచనలకు గుడ్‌బై చెప్పండి.

వెలుగులోకి రండి. వెలుగులోని అందాన్ని, ఆనందాన్ని ఆస్వాదించండి. వెలుగులోని కాంతి కిరణాల్ని గుర్తించండి. చీకటికి వెలుగుకి ఉన్న తేడా ఏమిటో తెలుసుకోండి. వెలుగులో ఉన్నపుడు మీ ముఖంలో ఉండే సంతోషాన్ని గుర్తించండి. మనసుకి కలిగే ఓ గొప్ప రిలీఫ్ తెలుసుకోండి. వెలుగులో మీ ముఖకవళికలు, మీ హావభావాలు, మీ వ్యక్తిత్వం, మీ ఔన్నత్యం అన్ని రెట్టింపవుతాయి. మీ ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలు ఏమిటో మీకు తెలుస్తాయి. మీ వితరణ దృష్టి మారుతుంది. మీ భాష్యం, లాస్యం ఎంతో స్వచ్ఛంగా, నిర్మలంగా ఉంటాయి. మీకై మీరు సంతరించుకున్న మీ ప్రత్యేక వ్యక్తిత్వం వల్ల మీ చుట్టూ ఉన్నవారికి మార్గదర్శకులు కాగలుగుతారు. అందరూ అభిమానించే వ్యక్తిగా ఎదుగుతారు. ఏ పనినైనా చురుగ్గా, చలాకీగా ఒంటిచేత్తో చేసుకుపోతూ, మీ తోటివారికి కూడా మీ చేతనైన సాయం చేయగలుగుతారు. ఎవరైనా చీకటిలో కూర్చొని బాధపడుతూ ఉంటే వారిని అందులోంచి బయటికి లాగే ప్రయత్నం చేసే వారు అలాంటి పరిస్థితిలో ఉన్న మరొకరిని వెలికి తీసుకువచ్చే ధైర్యాన్ని మీరందచేస్తారు. మీలో అంత శక్తిసామర్థ్యాలున్నాయి. సో వెలుగే మీ ఊపిరి. అందులో ఉన్న కాంతే మీ జీవితాన్ని కొత్తపుంతలు తొక్కిస్తుంది. ❑

విష్ణు సహస్రనామ స్తోత్రం

'విష్ణుం' శ్రీ విష్ణు సహస్ర నామములో రెండవది. 'విష్ణు' అనగా సర్వవ్యాపకుడు. సర్వవ్యాపకుడైన ఆ పరమాత్మకు నమస్కారం. ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు "ఎక్కడరా నీ శ్రీహరి?". దానికి ప్రహ్లాదుడు ఈ విధంగా సమాధానం చెబుతాడు. బమ్మెరపోతన కందపద్యంలో ఇలా వ్రాశాడు. "ఇక్కడున్నాడు అక్కడ లేడు అని సందేహం వద్దు ఆ శ్రీహరి ఎక్కడెక్కడ చూచినను అచ్చటనే కనబడతాడు. అతడు సర్వం తానైనవాడు. విశ్వవ్యాపకుడు. జ్ఞానం భక్తి అనే కండ్లతో చూస్తే చాలు".

ఒక గురువుగారు తన శిష్యుడితో ఇలా అంటాడు. ఈ సీసాను మంచినీళ్లతో కడిగి తీసుకొనిరా "శిష్యుడు వెంటనే ఆ సీసాను బాగా కడిగి తీసుకుని వచ్చాడు. గురువు ఈ సీసాలో ఏముంది? శిష్యుడు "ఇది ఖాళీ సీసా". గురువు తిరిగి శిష్యుడిని ఇలా ఆజ్ఞాపించాడు. "ఈ సీసా నిలువుగా తలక్రిందులుగా ఈ నీళ్ల బకెట్‌లో ముంచు". శిష్యుడు అలాగే చేశాడు అయితే ఇంకా సీసా పూర్తిగా నీళ్లతో నిండలేదు. అది గ్రహించి గురువుగారు "సీసాను కొద్దిగా వంచి చూడు" అన్నాడు. సీసాను శిష్యుడు వంచాడు. అందులో ఉన్నగాలి బుడగల రూపములో బైటికి వెళ్లింది. అప్పుడు సీసా పూర్తిగా నిండింది. అయితే అంతకు ముందు సీసా ఖాళీగా లేదు. అందులో గాలి ఉంది. అది మనకు కనబడలేదు. ఎలాగైతే గాలి సీసాలో బయట ఉందో అలానే శ్రీహరి విశ్వమంతా వ్యాపించియున్నాడు. ఈ విషయంను విద్యార్థికి బోధించాడు.

ఓ ఉర్దూ కవి విష్ణు వ్యాపకత్వం గురించి ఒక షేర్ వ్రాసినాడు. రెండు పాదములు కల కవితను షేర్ అంటారు.

"జాహిద్ షరాబ్ పీనేదో మస్జిద్‌మే బైఠ్‌కర్, యా వహా జగా బనే కీ జహా ఖుదా న హో"॥

ఓ పుణ్యమూర్తి, మస్జిద్‌లో కూర్చొని నన్ను సారా త్రాగనీ. లేదా దేవుడు. ఎక్కడ లేడో ఆ స్థలం నాకు చూపించు. ఇది చాలా కఠినంగా చెప్పినట్లు ఉంది. కాని శ్రీహరి సర్వవ్యాపకం గురించి చాలా చక్కగా తెలుపబడినది. వామనుడు బలిచక్రవర్తిని మూడు అడుగుల నేల అడిగినాడు. తన శరీరమును పెంచాడు. మొదటి అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని కొలిచి మూడవ అడుగుకి చోటు చూపించమన్నాడు. విస్తుపోవటం బలి వంతు అయింది. వామనుని దేవాలయం కంచిలో ఉంది. ఈ పై దృశ్యం మనకు కనబడుతుంది. అదేవిశ్వ వ్యాపకత్వం. ఈ ప్రపంచంలో ఏదైతే చలిస్తుందో ఏదైతే చలించదో అన్నియు కూడా ఆ పరమాత్మచే ఆవరింపబడి ఉంటుంది. ప్రాణం ఉన్న వస్తువులోను ప్రాణం లేని వస్తువు యందు కూడా అతడు ఉన్నాడు. ఈ జగత్తు అతనిచే సృష్టించబడింది. అతనితోనే గతియందున్నది. ప్రళయంలో అతనినే చేరుతుంది. అందుకే అతనిని వేయినామాలతో పూజిస్తున్నాం. తులసీదాస్ తన కవితలో ఇలా రాసుకొన్నాడు. చెట్లన్నింటిని కలాలుగా మార్చి సముద్రాలను సిరాగా మార్చి వ్రాసిన ఆ పరమాత్మను మనం వర్ణించలేం.

స్వామి సుందర చైతన్యానందగారు "విష్ణు సహస్రనామ స్తోతం" అను పుస్తకమును వ్రాసినారు. అందుబాటు చేసుకుని చదువుకుంటే చాలా విషయములు తెలుస్తాయి అందులో ముందు మాట వ్రాసిన స్వామి రంగనాథానందగారు వ్రాసిన మాటలు యథాతథంగా "జాతి, మత, కుల, లింగ వివక్షత లేకుండా భగవద్భక్తి, మానవప్రేమ, మానవసేవ, పెంపొందించుటకు ఈ విష్ణు సహస్రనామ స్తోత్రం సాయపడుతుందని ఆశిస్తున్నాయి.

నాగశౌర్య కొత్త చిత్రం

దర్శకుడిగా భారీ చిత్రాలను తెరకెక్కిస్తున్న డైరెక్టర సుకుమార్ తన నిర్మా ణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో తన దర్శకత్వ శాఖలో పనిచేస్తున్న యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ ఇతర ప్రముఖ నిర్మాణ సంస్థలతో కలిసి సినిమాలను రూపొందిస్తున్న విషయం విదితమే.. తాజాగా సుకమార్ రైటింగ్స్ బ్యానర్‌పై సుకుమార్, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ శరత్ మరార్ కలయికలో ఓ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు.. ఈచిత్రంలో నాగశౌర్యహీరోగా నటిస్తున్నారు. సుకుమార్ దర్శకత్వ శాఖలో పనిచేస్తున్న కాశీ విశాల్ ఈసినిఆకు దర్శకత్వం వహిస్తున్నారు..పూర్తి వివరాలు త్వరలోనే ప్రకటించనున్నారు.



'యమ్ 6' అలరిస్తుంది'



విశ్వనాధ్ ఫిలిం ఫ్యాక్టరీ , శ్రీలక్ష్మి వెంకటాద్రి క్రియేషన్స్ బ్యానర్లపై విశ్వనాథ్ తన్నీరు నిర్మించిన సస్పెన్స్ థ్రిల్లర్ యమ్6.. ఈచిత్రం ఫిబ్రవరి 8న విడుదలకాబోతోంది.. నిర్మాత మాట్లాడుతూ, నటుడిగా అవ్వాలనే కోరికతో ఇండస్ట్రీకి వచ్చానని, మొదట్లో కొన్నిటివి సీరియల్స్‌లో నటించటంతోపాటు కొన్నిసీరియల్స్ నిర్మించటం జరిగిందన్నారు.. అలాగే కొన్ని చిత్రాలకు దర్శకత్వశాఖలో పనిచేశానని తెలిపారు. ప్రస్తుతం నిర్మాతగా నూతన నటీనటులు, ధ్రువ, అశ్విని , నూతన దర్శకుడిని సినీరంగానికి పరిచయం చేస్తూ యమ్6 సినిమాను నిర్మించినట్టు తెలిపారు. ఈనెల 8న విడుదల చేస్తున్నామన్నారు. ఇదొక హారర్,థ్రిల్లర్ అన్నారు. క్వాలిటీలో ఎక్కడా రాజీపడకుండా నిర్మించామన్నారు. దర్శకుడు జైరాం వర్మ చెప్పిన ఇంట్రెస్టింగ్ పాయింట్ నచ్చి ఈసినిమా నిర్మించినట్టు తెలిపారు.. కథే హీరో అని అందరికీ నచ్చే కథాంశాలతో ఈసినిమా సాగుతుందన్నారు.. అనుకోకుండా వచ్చే మలుపులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయన్నారు. దర్శకుడు ఈసినిమాకు చక్కగా తెరకెక్కించారన్నారు.. నటీనటులు కొత్తవారైనప్పటికీ అందరూ చాలా బాగా నటించారని తెలిపారు.. తన స్వీయ దర్శకత్వంలో ఓ సినిమా ప్లాన్ చేస్తున్నామని, ఆ వివరాలను త్వరలో తెలియజేస్తానన్నారు..

విజయ్ దేవరకొండతో కేథరిన్






యంగ్ హీరో విజయ్ దేవరకొండ, ఫీల్ గుడ్ డైరెక్టర్ క్రాంతి మాధవ్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈచిత్రం దసరా సందర్భంగా ప్రారంభంకాగా ప్రస్తుతం షూటింగ్‌దశలో ఉంది.. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈసినిమా లో రాశిఖన్నా, ఐశ్వర్య రాజేష్, ఇజబెల్లా కథానాయికలుగా నటిస్తుండగా, మరో హీరోయిన్‌గా కేథరిన్ తెరిస్సా ఎంపికైంది.. గోపీసుందర్ సంగీతం అంది స్తుండగా, జేకే సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత కెఎస్ రామారావు సమర్పణలో క్రియేటివ్ కమర్షియల్స్ బ్యానర్ పతాకంపై కెఏ వల్లభ ఈసినిమాను నిర్మిస్తున్నారు.

న్యూ మూవీ లుక్

'పద్మశ్రీ' చింతకింది మల్లేశం బయోపిక్

అగ్గిపెట్టెలో పట్టేంత చిన్న చీరలను నేచి ప్రపంచాన్ని అబ్బురపర్చిన వ్యక్తి మల్లేశం.



సచిన్ జోషి, నర్గీస్ ఫక్రీ కాంబినేషన్‌లో రాగిణి ఎంఎంస్ ఫేం భూషణ్ పటేల్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం అమావాస .. మోనా జస్బీర్‌సింగ్, ఆలీ అస్గర్ లగా, నవ్‌నీత్ కౌర్ తిల్లాన్, వివన్ బతేనా ముఖ్యపాత్రలు పోషించారు.. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా సచిన్ జోషి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..



ఇది క్లాసిక్, హారర్ చిత్రం: సచిన్ జోషి

ఓ డిఫరెంట్ ఫిల్మ్ చేయాలని వెయిట్ చేస్తున్న క్రమంలో మా డైరెకట్ర్ భూషణ్‌గారు చెప్పిన ఈ అమావాస్ స్టోరీ బాగా నచ్చి ఈసినిమా చేశాను.. నా గత సినిమాలకు ఈసినిమా చాలా భిన ంనగా ఉంటుంది.. ఇది పూర్తిగా హారర్ నేపథ్యంలో సాగుతుంది.. సినిమాలోని కొన్ని హారర్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయి.. అలాగే డైరెక్టర్ భూషణ్ పటేల్ స్క్రీన్‌ప్లే కూడ చాలా బాగుంటుంది.. సింగిల్ వర్డ్‌లో చెపా ్పలంటే ..అమావాస్ ఒక క్లాసిక్, హారర్ చిత్రం. రెగ్యులర్‌గా వచ్చే హారర్ సినిమాలా ఉండదు..ఈసినిమా మెయిన్‌గా కన్పించే విఎఫ్ఎక్స్ చాలా కొత్తగా, వైవిధ్యంగా ఉంటాయి.. అన్నిటికి మించి అమావాస్ లో ఆకట్టుకునే గొప్ప స్టోరీ ఉంది.. సినిమాకు స్టోరీ హైలైట్‌గా నిలుస్తుంది.. అదేవిధంగా ఇంటర్నల్ సినిమాలో ఒక యూనిక్ స్క్రీన్‌ప్లే ఉంటుంది.. హిందీ, తెలుగు భాషల్లో విడుదలకాబోతోంది.. రెండు భాషల్లోనూ షూట్ చేశాము. .కాకపోతే తెలుగులో క్లోజ్ షాట్స్ వరకుసెపరేట్ గాతీయటం జరిగింది.. రెండు భాషల్లోనూ హిట్ అవుతుందనే నమ్మకం ఉంది.. ఇందులో నర్గీస్ ఫక్రీ చాలా బాగా చేసింది.. తను మంచి హార్డ్ వర్కర్.. ప్రతిసీన్ చేసేముందు.. ఆ సీన్‌లోని పోల్‌ను పట్టుకుని యాక్ట్ చేయటానికి ట్రై చేసింది. దర్శకుడు గురించి చెప్పాలంటే ఆయన హారర్ ఫిల్మ్‌స్పెషలిస్టు.. పైగా ఈసారి కథనే కొత్తగా రాశారు.. ఇక ఆయన ఇప్పటి వరకు తీసిన నాలుగు సినిమాలు హారర్ సినిమాలే..ఒక హారర్ సినిమాకు ఏమి కావాలో ఆయనకు బాగా తెలుసు.. ఈ జోనర్ అంటే ఆయనకు బాగా ఇష్టం.. ఆయన చూసి నాక్కూడా ఈ జోనర్‌పై ఇష్టం పెరిగింది.. ఇపుడు ప్రతి హారర్ ఫిల్మ్ చూస్తున్నాను..తదుపరి చిత్రాలు గురించి చెప్పాలంటే.. ఒకటి రెండు స్టోరీస్ విన్నాను.. చాలా బాగున్నాయి.. అయితే నెక్ట్స సినిమా ఏం చేయ్యాలో ఇంకా నిర్ణయించ ఎకోలేదు..మా అమావాస్ రిలీజ్ అయిన తర్వాత.. ఏజోనర్‌లో ఎలాంటి సినిమా చేయ్యాలో ఆలోచిస్తాను.



వారానికి 12 గంటలు జిమ్‌లోనే

పంజాబీ బ్యూటీ రకుల్‌ప్రీత్‌సింగ్.. హార్డ్ వర్క్ గురించి అందరికీ తెలిసిందే..టాలీవుడ్‌లో డజనుకు పైగా అగ్రహీరోయిన్లు ఉన్నా రకుల్ చూపించినంత స్పీడ్ ఇతరులు చూపించకలేపోయారంటే అతిశయోక్తి కాదు.. దీపం ఉండానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందాన ఫిట్నెస్ జిమ్ముల వ్యాపారంలో దిగి తనే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఎనలేనిపాపులారిటీని సొంతం చేసుకుందీ బ్యూటీ. తెలుగు రాష్ట్రాలు సహా పలు చోట్ల జిమ్ములు ప్రారంభించారామె.. దీంతో ఆమె చాలా శ్రమటోడుస్తుందనే చెప్పాలి.. ఒకవైపు సినీ కెరీర్, మరోవైపు జిమ్ వ్యాపారాన్ని పరుగులు పెట్టించే క్రమం.. ఇంకేముందు అందుకు తగ్గట్టు ఆమె కేవలం జిమ్‌లోనే వారానికి 12 గంటలు పైగా గడిపేస్తోందట.. ఇలా కఠిన మైన వ్యాయామాలు చేస్తోందట..కెరీర్ పరంగా చూస్తే అమ్మడు చక్కనిప్రణాళికతో దూసుకుపోతోంది.. బాలీవుడ్‌లో అక్కడ యువహీరో సిద్ధార్ధ్ సరసన మార్జవాన్ అనే భార చిత్రంలో నటిస్తోంది.. ఆ సినిమా కోసం తన రూపాన్ని ఇంకీ తీరుగ్గా మార్చుకునేందకు కఠోరంగా శ్రమిస్తోందట.. నిరంతరం జిము ్మల్లోనే టైం గడుపుతూ యోగ సాధనకు సమయాని ్న వెచ్చించి తన రూపాన్ని పూర్తిగా మార్చేస్తోందట..

'నేనే ముఖ్యమంత్రి'

వైష్ణవి ఫిలింస్, ఆలూరి క్రియేషన్స్ పతాకాలపై ఆలూరి నారాయణరావు, ఆలూరిసాంబశివరావు సంయుక్తంగా నిర్మిస్తున ్న చిత్రం నేనే ముఖ్యమంత్రి.. దేవిప్రసాద్, వాయు తనయ్, శశి, సుచిత్ర ప్రధాన పాత్రల్లో మోహన్ రావిపాటి దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 8న విడు దల కాబోతోంది.. ఈసందర్భంగా నారాయణ రావు మాట్లాడారు. ఈచిత్రం ద్వారా సమకాలీన రాజకీయ అంశాలను చర్చించా మనారు.. అన్ని వర్గాలకు నచ్చేవిధంగా అందరినీ ఆలోచింపజేసే విధంగా సన్నివేశాలు, సంభాషణలు ఉంటాయ న్నారు. సంగీతంకు మంచి ప్రాధాన్యత ఉందన్నారు. నిర్మాత ఆలూరి సాంబ శివరావు మాట్లాడుతూ, నేటి సమాజం రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతూ నేనే ముఖ్యమంత్రి చిత్రాన్ని నిర్మించామన్నారు. అనుకున్నదానికంటే సినిమా చాలా బాగా వచ్చిందన్నారు..



గోవాకు వెళ్తున్న అమ్మాయిలు

బ్లాక్ అండ్ వైట్ పిక్చర్స్ పతాకంపై బాలు దర్శకత్వంలో ప్రొడక్షన్ నెం1గా హిమబిందు వెలగపూడి ఓ చిత్రం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.. త్రిథా చౌదరి, ధన్య బాలకృష్ణ, సిద్దీ ఇద్నాని,కోమలి ప్రసాద్ ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈచిత్రం తొలి షెడ్యూల్ ఇటీవలపూర్త యింది.. ఈనెల రెండో వారంలో కీలక సన్నివేశాలు,పాటలు, పోరాట దృశ్యాల చిత్రీకరణకు ఈచిత్ర బృందం గోవా వెళ్లనుంది.. దర్శకుడు బాలు మాట్లాడుతూ, మహానగరంలో



నివసించే నలుగురు అమ్మాయిల కథే ఈచిత్రం అన్నారు. స్వతంత్ర భావాలున్న నలుగురి జీవితాల్లో ఏం జరిగిందనేది ఆసక్తికరంగా ఉంటుందన్నారు. జనవరిలో హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్ పూర్తిచేశామన్నారు. ఈనెల రెండో వారంలో గోవాలో రెండో షెడ్యూల్ మొదలుకానుందని తెలిపారు. మార్చిలో హైదరాబాధ్ లో మూడో షెడ్యూల్ ప్లాన్ చేశామన్నారు. మేనెల్లో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. వినోదాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో కథానుగుణంగా వచ్చే మలుపులు ప్రేక్షకులను ఆకట్టుకంటా యన్నారు..

తల్లిదండ్రులు, పిల్లల ప్రేమానురాగాలు

టీనేజ్‌లో పిల్లలతో తల్లిదండ్రుల అనుబంధం సరిగా లేకపోతే ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందో అని చెప్పిన లఘుచిత్రం 'ద్రి క్రైమ్'..సమకాలీన యాంత్రిక జీవనంలో తల్లిదండ్రులు పిల్లల మధ్య తరిగిపోతున్న రిలేషన్స్, ప్రేమానురాగాల ప్రాముఖ్యతను చాటి చెప్పిందీ చిత్రం.. ప్రముఖ నటుడు , దర్శకుడు , మాటల రచయిత తనికెళ్ల భరణి, సింధు, అంజలి, యంగ్ రామ్ నటించిన ఈ షార్ట్‌ఫిల్మ్‌కు ప్రేక్షకుల నుంచి విశేషంగా స్పందనలు లభించాయి.. ఈచిత్రానికి ప్రశాంత్ వల్లూర్ దర్శకత ్వం వహించగా, రమేష్‌నాయుడు నిరి ్మంచారు.. హైదరాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్‌లో ప్రీమియర్ ఏర్పాటు చేశారు. ఈసం దర్భంగా ప్రముఖ నిర్మాత లగడపాటి శ్రీధర్, నటుడు వంశీ చాగంటి,టిఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.. తనికెళ్ల భరణి మాట్లాడుతూ, ఓ మంచి ఆలోచనకు తెరరూపం కల్పించటానికి కారణమైన ప్రశాంత్ భార్యను అభినందించాలన్నారు. తెలుగు సాహిత్యంలో మహా రచయితగా గుడిపాటి వెంకటాచలం విలువ శిక్షణ అనే పుస్తకం రాశారని, ఆ పుస్తకంలో ముందుమాట రాస్తూ ఇలాంటి పుస్తకం 50 ఏళ్లక్రితం



దొరికి ఉంటే నా పిల్లలను మరింత మంచిగా, విలువలతో పెంచేవాడినని తెలిపారు. ఈ రోజుల్లో ఇలాంటి మంచి సందేశంతో సినిమా రావటం గొప్ప విషయం అన్నారు. కష్టపడి, ఇష్టంగా పనిచేసి నటించామన్నారు. అంజలి, సింధు చక్కగా నటించారని అభినందించారు.. కార్యక్రమంలో నిర్మాత రమేష్‌నాయుడు, దర్శకుడు ప్రశాంత్ వల్లూర్, ప్రముఖ నిర్మాత లగడపాటి శ్రీధర్ తదితరులు మాట్లాడారు.

'చెడ్డీ గ్యాంగ్' టీజర్

కనగాల రమేష్ చౌదరి దర్శకత్వంలో రాజ్ ప్రొడక్షన్స్ ఇంటర్నేషనల్ పతాకంపై విక్కీరాజ్ నిర్మిస్తున్న చిత్రం చెడ్డీ గ్యాంగ్.. శ్రీనివాసరెడ్డి ముఖ్యపాత్రలో నటించగా, అమర్, ప్రదీప్ వర్మ , ఉదయ్, అభి, సిటి , ఖాదర్, లక్ష్మి, శృతి, కావ్య, దేవి, వీణ, జాస్మిన్ ఇతర పాత్రల్లో నటించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం టీజర్‌ను ప్రసాద్‌ల్యాబ్స్‌లో నిర్వహించారు..ముఖ ్యఅతిథిగాశివాజీరాజా మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుందని, ఈసినిమా మంచి విజయంసాధించాలని అన్నారు. ప్రతిసినిమా హిట్ అవ్వాలనే కోరుకోవటంలోనే మన పాజిటివ్ థింకింగ్ ఉంటుందన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు రమేష్ చౌదరి, పద్మాలయ మల్లయ్య, సెన్సార్ సభ్యుడు ఎంఎస్ రెడ్డి, గీత రచయిత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.







సాహితి

వార్త, ఖమ్మం, సోమవారం ఫిబ్రవరి 4 2019

సామాజిక శ్రేయస్సే సాహిత్యం లక్ష్యం

సామాజిక అవసరాలను తీరుస్తూ, సామాజికాభిరుచులకు అనుకూలంగా సామాజిక శ్రేయస్సును కాంక్షిస్తూ సమాజంలో పుట్టి పెరిగేదే సాహిత్యం అంటే...ఇటువంటి సాహిత్యం నన్నయ్య కాలం నాటికి అనగా క్రీ.శ.11వ శతాబ్ధం నాటికి స్థిరపడింది. అప్పటి నుంచి అది క్రమంగా వికాసాన్ని పొందుతూ, చిన్నయదాకా ఒకే మూసలో అవిచ్ఛిన్నంగా, విశృంఖలంగా సాగింది. దాదాపు తొమ్మిది శతాబ్ధాలలో అవిరళంగా, విస్తృతంగా వ్యాపించిన ఈ తెలుగు సాహిత్యమంతా స్వరూపంలో కొద్దిపాటి వైవిధ్యాన్ని పొందినా, స్వభావంలో మాత్రం ఎలాంటి మార్పులకు లోనుకాకుండా కొనసాగుతూ వచ్చింది. నన్నయ్య నుంచి చిన్నయ దాకా సాగిన ఈ కవిత్వాన్నే ప్రాచీన కవిత్వంగా, సంప్రదాయ కవిత్వంగా సాహితీకారులు పిలిచారు.

సంప్రదాయ కవిత్వం..

నన్నయ నుంచి చిన్నయ దాకా పరంపరగా సంక్రమిచిన కవిత్వాన్నే సంప్రదాయ కవిత్వం అంటారు. దీనినే ప్రాచీన కవిత్వం అని కూడా అంటారు. ఇందులో ముఖ్యంగా వీర, శృంగార రసాలకు ప్రాధాన్యత ఇవ్వడం, అష్టాదశ వర్ణనలను కలిగి ఉండటం, ప్రకృష్టమైన రచనలతో సాగడం, వ్యాకరణ బద్ధంగా నడవడం, ఛందో నియమాన్ని పాటించడం, అలంకారాలకు ప్రాధాన్యత ఇవ్వడం, పురాణ, ఇతిహాస, కావ్య, ప్రబంధాల మార్గాలలో నడవడం, ఈలక్షణాలన్నీ సంప్రదాయ కవిత్వ ముఖ్య ఉద్ధేశాలు.

భావ కవిత్వం..

ఇది ఓ లిరిక్ లా ఉంటుంది. దీనికి గీత కవిత్వమని, అభినవ కవిత్వమని, నవ్య కవిత్వమని అనేక మంది అనేక పేర్లను సూచించినా గాడిచర్ల హరిసర్వోత్తమరావు సూచించిన 'భావకవిత్వమనే' పేరుతోనే ఇది స్థిరపడింది. కవి తన హృదయగత భావావేశాన్ని అతి స్పష్టంగా వ్యక్తీకరించడమే దీని ముఖ్య ఉద్ధేశం. ఇందులో ముఖ్యంగా...వస్తువు, భావం, ఊహాతీతంగా వ్రాయడం, కల్పనకు ప్రాధన్యమివ్వడం, ఏక భావాశ్రయంగా నడవడం, అలౌకికతను కలిగి ఉండటం, స్త్రీని తల్లిగా, చెల్లిగా, చెలిగా పూజించడం, అమలిన శృంగారానికి ప్రాధాన్యత ఇవ్వడం ప్రకృతిని ఆరాధించడం, వర్ణించడం మొదలగు లక్షణాలన్నీ భావకవిత్వ ముఖయ అలంకారాలు.

అభ్యుదయ కవిత్వం..

ఆంగ్లంలో 'ప్రోగ్రస్' అనే పదానికి సమానార్థకంగా వాడబడుతున్న అభ్యుదయమనే పదానికి 'మంగళం' 'శుభం'అనే రూఢ్యర్థాలతో పాటు పురోగమనం, ప్రగతి అనే అర్థాలు కూడా ఉన్నాయి. ఇలా అభ్యుదయ కవిత్వం ద్వారా ప్రజలను ఏకతాటిపై నిలబెట్టిన వారు శ్రీశ్రీ. సమకాలిన జీవిత పరిస్థితులకు, రాజకీయ వాతావరణానికి,ఆర్థిక సమస్యలకు, సమాజ సంఘర్షణలకు, నైతిక సందర్భాలకు, ఐహిక, ముష్మిక సిద్ధాంతాలకు వైజ్ఞానిక విశేషాలకు అనుగుణంగా, అనుకూలంగా అవసరమైన అక్షరాలతో విలసిల్లాలని అభ్యుదయ కవిత్వాన్ని మరికొందరు ఆకాంక్షించారు. ఇందులో ముఖ్యంగా సామాన్యునికి ప్రాధాన్యత, సామాజిక చైతన్యం పెంపొందించడం, గతాన్ని నిరసించడం,వాస్తవిక దృక్పథంతో నడవడం...తదితర లక్షణాలు ఈ అభ్యుదయ కవిత్వానికి ఉన్న నియమాలు.

దిగంబర కవిత్వం..

దిక్కునే అంబరంగా కలిగిన కవిత్వాన్ని దిగంబర కవిత్వం అంటారు. సమాజంలో కుళ్లు, రుగ్మత, అలజడి మొదలగు వాటిని ఉన్నది ఉన్నట్లుగా అత్యంత సత్యంతో, సహజమైన ధోరణిలో వ్యక్తీకరించడం దీని ప్రత్యేకత. మనిషి తన అవయవాలన కాపాడుకోవడానికి అంబరాలను ధరిస్తాడు. కానీ రహస్యంగా దాచుకోవాల్సినవి లేనప్పుడు అంబరాలతో కూడా అవసరంలేదనే సిద్ధాంతంపై ఆవిర్భవించినదే ఈ దిగంబర కవిత్వం. 'ఈ ప్రాపంచిక అచ్ఛాదనల్ని చీల్చుకొని కొత్త రకాన్ని ఇంజెక్టు చెయ్యడాన్ని వస్తున్న దిగంబర కవుల గుండెల్లోంచి ధైర్యంగా, స్థైర్యంగా దూసుకొచ్చిన కేకలే దిగంబర కవిత" అని ఈ కవిత్వాన్ని గురించి దిగంబర కవులు స్పష్టం చేశారు. ఇందులో ముఖ్యంగా సమాజంలో జరిగే పరిస్థితులను ఉన్నవి ఉన్నట్లు చిత్రించడం, కళకు కాకుండా విషయానికే ప్రాధాన్యత ఇవ్వడం..వ్యక్తీకరణ అత్యంత సత్యంగా ఉండటం, ఎలాంటి అశ్లీలాన్ని అయినా దాచకుండా చిత్రీకరించడం...విప్లవ పంథాలో నడవడం..పూర్తి స్వేచ్ఛగా వ్రాయడం..అత్యంత సరళంగా ఉండటం...స్పష్టతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం...వాస్తవికతను చూపడం...ఇలాంటి లక్షణాలు ఇందులో ముఖ్యం.

విప్లవ కవిత్వం..

దెబ్బకు దెబ్బ, కత్తికి కత్తి అనే సిద్ధాంతంతో సమాజంలో పెట్రేగిన ధనిక వర్గాలను సమూలంగా పెకిలించాలనే ముఖ్య ఉద్ధేశ్యంతో సమ సమాజ స్థాపన చెయ్యాలనే సదాశయంతో, ముఖాముఖిగా పోరాడాలనే తత్వంతో, అట్టడుగు వర్గాలలో చైతన్యాన్ని రంగరించి వారిని విప్లవ యోధులుగా సిద్ధపరచాలనే ఆవేశంతో బహిర్గమించినదే ఈ విప్లవ కవిత్వం. దీని ముఖ్య ఉద్ధేశాలు మార్క్స్ వాదాన్ని ఆధారంగా గ్రహించడం, తాడితులను, పీడితులను మకుటధారులుగా తయారు చెయ్యడం...వీరోచిత కథనం చెయ్యడం, ఓర్పును, సహనాన్ని అసహ్యించుకోవడం, వర్గ చైతన్యాన్ని ఊపిరిగా గ్రహించడం, అవసరమైనప్పుడు మానవతా విలువలకు కూడా ప్రాధాన్యత ఇవవ్కపోవడం మొదలుగునవి ఈవిప్లవ కవిత్వ ముఖ్య లక్షణాలు.

మినీ కవిత్వం..

నిఘూడమైన భావాన్ని కొద్ది పంక్తులలో పొదిగి, ఒక రసవత్కావ్యఖండికను చదివిన అనుభూతిని కలిగించడం మినీ కవిత లక్షణం.. వ్యర్థ పదం ఒక్కటే లేకుండా చెప్పదలచిన భావం పూర్తి అయ్యాక గీతం పూర్తి అయిందా లేదా చూడక అక్కడే ఆపివెయ్య బడడం దీని తత్వం.. పద్యాలలో, గేయాలలో ఇది వస్తున్నప్పటికీ ముఖ్యంగా వచనంలోనే ఇది విశేష సార్థకతను సంతరించుకుంటుంది. దీని లక్షణాలు సంక్లిప్తతను, క్లుప్తతను, స్పష్టతతను పాటించడం, భావ తీవ్రత కలిగి ఉండటం, అల్పాక్షర, అనల్పాక్షర రచనలు పాటించడం, అనుభవ ప్రధానంగా సృజింపబడటం, అనుభూతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం, రసావేశాన్ని కలిగి ఉండటం, ఆనంద ప్రధానంగా ఉండటం, ముఖ్యంగా అతి తక్కువ సమయంలో పఠించేందుకు వీలుగా ఉండటం...ఈ లక్షణాలు మినీ కవిత్వ అలంకారాలు.

గేయ కవిత్వం..

భావ కవిత్వంలో అంతర్వాహికగా, సూచన ప్రాయంగా గేయ కవిత్వం కనిపిస్తుంది. మాత్రా, ఛందస్సుతో రాగ తాళ యుక్తంగా, గానానుకూలంగా, సంగీత యోగ్యంగా, సంతరింపబడుతున్న కవిత్వమే గేయ కవిత్వం. ఇప్పుడున్న సినిమా కవిత్వం అంతా ఈ గేయ కవిత్వంలోనే మిళితమై ఉంది.


ఆంగ్లంలో 'ప్రోగ్రస్' అనే పదానికి సమానార్థకంగా వాడబడుతున్న అభ్యుదయమనే పదానికి 'మంగళం' 'శుభం'అనే రూఢ్యర్థాలతో పాటు పురోగమనం, ప్రగతి అనే అర్థాలు కూడా ఉన్నాయి. ఇలా అభ్యుదయ కవిత్వం ద్వారా ప్రజలను ఏకతాటిపై నిలబెట్టిన వారు శ్రీశ్రీ. సమకాలిన జీవిత పరిస్థితులకు, రాజకీయ వాతావరణానికి,ఆర్థిక సమస్యలకు, సమాజ సంఘర్షణలకు, నైతిక సందర్భాలకు, ఐహిక, ముష్మిక సిద్ధాంతాలకు వైజ్ఞానిక విశేషాలకు అనుగుణంగా, అనుకూలంగా అవసరమైన అక్షరాలతో విలసిల్లాలని అభ్యుదయ కవిత్వాన్ని మరికొందరు ఆకాంక్షించారు. ఇందులో ముఖ్యంగా సామాన్యునికి ప్రాధాన్యత, సామాజిక చైతన్యం పెంపొందించడం, గతాన్ని నిరసించడం,వాస్తవిక దృక్పథంతో నడవడం.. తదితర లక్షణాలు ఈ అభ్యుదయ కవిత్వానికి ఉన్న నియమాలు.

ఇలా చెప్పుకుంటూ వెళ్తే వచన కవిత్వమని, అశు కవిత్వమని, మధుర కవిత్వమని చాలా ఉన్నాయి. చతుర్విధ కవితలు అనే కేవలం నాలుగు ముఖ్యమైనవి ఉన్నప్పటికీ వాటిలో భిన్నాలుగా ఎన్నో పుట్టుకొచ్చాయి.

- పి.రామకృష్ణయ్య గుప్త

ప్రజల్లో చైతన్యం తెచ్చిన 'ప్రజల మనిషి'

'ప్రజల మనిషి' నవల ఇతివృత్తం 1938కి పూర్వపు తెలంగాణ సాంఘిక చరిత్రే. నిజామాబాద్ జిల్లాలో కామారెడ్డికి దగ్గర దిమ్మగూడెం అనే పల్లెటూరు కేంద్రంగా ఈ నవలను తీర్చిదిద్దారు. తెలంగాణలో దొరల దోపిడీ, వారి దౌర్జన్యాల ఆగడాలు, గ్రంథాలయ జాతీయోద్యమాల ప్రభావం, శ్రీకృష్ణదేవరాయ భాషా నిలయం, స్టేట్ సెంట్రల్ లైబ్రరీల పాత్ర, మతమార్పిడులు, ఆర్య సమాజం, స్టేట్ కాంగ్రెస్ ఉద్యమం, చివరకు ప్రజా



చైతన్యంతో దొరలు తలవంచిన తీరును ఈ నవలలో చిత్రీకరించారు. తెలంగాణలో దొరలకు ప్రతీక రామభూపాలరావు, అనతి గుమాస్తా హైదరలీ, దొర కుడిభుజంలాంటివాడు వెంకటాద్రి వ్యూహాలు ఎత్తుగడలలో దిట్ట, 'ప్రజల మనిషి' నవలలో నాయకుడు కంఠీరవం. అతని తండ్రి రఘునాథాచార్యులు. ఈ కంఠీరవం పాత్ర అచ్చంగా వట్టికోట సంఘర్షణ జీవనయానాన్ని ప్రతిబింబిస్తుంది. కంఠీరవం అనుచరుడు, సహాధ్యాయ కొమరయ్య, అతని తండ్రి గొట్టం కోటయ్య రైతు. తండ్రి రఘునాథాచార్యులు మరణించేటప్పుడు కంఠీరవం చేయిపట్టుకొని నేల విడిచి సాముచేయకు, ఆవేదనను మాత్రం చంపుకోకు. నా కొమరయ్యతో కలిసి ఎదిరిస్తాడు. వీరిద్దరికి నిజాం ప్రభుత్వం శిక్షలు విధిస్తుంది. కొమరయ్య సత్ప్రవర్తన కారణంగా రాత్రి పాఠశాల, భజనమండలి, గ్రంథాలయం ఏర్పాటు చేస్తాడు. ఆర్య సమాజ ప్రచారకుడుగా విజయదేవుడు వీరితో కలుస్తాడు. వీరి కృషితో ప్రజల్లో చైతన్యం వస్తుంది. చెరువు పాట విషయంలో దొరను ఎదిరిస్తారు. ఆదశలో కంఠీరవం జైలు నుంచి విడుదలవుతాడు. బషీరు, వెంకటేశ్వరరావుతో కలిసి దిమ్మగూడెం వస్తాడు. కొమరయ్య భూమిని లాక్కొనడంతో దొరతోపాటు తన వెంకటాచార్యులు కూడా ఉన్నాడని కంఠీరవం తెలుసుకొని ఇద్దరికి శిక్షపడేలా చేస్తాడు. సాంఘిక చైతన్యానికి ప్రోది చేయడమే కంఠీరవం జీవిత గమనం. గమ్యం, కులమతాలకు అతీతంగా ఆలోచించాడు. తాను బ్రాహ్మణుడైనా ఏ దిక్కులేని బషీరును తనతోపాటు ఉంచుకుంటాడు. కాపు ఇంటిలో తింటాడు. కాపు స్త్రీ అన్నమ్మ పాదాలకు నమస్కరిస్తాడు. ప్రజలకోసం జీవితాన్ని త్యాగం చేస్తాడు. ఇదంతా కమ్యూనిస్టు భావజాలంతోనే కంఠీరవం చేయగలుగుతాడు. అతడు కమ్యూనిస్టు యోధుడే. ఈ నవల దాదాపుగా ఆళ్వారు స్వామి ఆత్మకథే.

- సంతపూరి నారాయణరావు

రచనలకు ఆహ్వానం

ప్రాచీన, ఆధునిక సాహిత్యరీతులు, విశ్లేషణలు, పరిశోధనలు, విమర్శలు,కవితలు, సాహితీవేత్తల పరిచయాలు, సమకాలిక అంశాలు, ఇతర సాహితీ వ్యాసాలు 'సాహితి' శీర్షికకు పంపవచ్చు. రచనలు క్లుప్తంగా , వ్యావహారిక భాషలో ఉండాలి. చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.
ఇ మెయిల్: features@vaartha.com

తెలంగాణ ప్రజా సాహిత్య కోట - వట్టికోట

తెలంగాణ ప్రజా సాహిత్యానికి పాదులు వేసి ప్రాణం పోసినవాడు వట్టికోట ఆళ్వారుస్వామి. పిన్నవయసులోనే తండ్రిని కోల్పోయి బాల్యంలోనే బిక్షాటనతో బతుకు కష్టాలను వడపోసి తెలుగునేల గర్వించదగిన రచయితగా ఉన్నత శిఖరాలను అందుకున్న మేథావి. రచయిత, స్నేహశీలి, ఉద్యమకర్త, కమ్యూనిస్టు,నేత, ప్రచుకరణకర్త, పాత్రికేయుడు, ప్రచారకుడు ఆయన భాష సాహిత్యాల దగ్గర్నుంచి పౌరహక్కుల దాకా వట్టికోట అన్ని ఉద్యమాలల్లో పాలుపంచుకున్నారు.1915 నవంబర్1వ తేదిన నల్లగొండ జిల్లా నకిరేకల్ సమీపంలోని శాలిగౌరారం మండలం చెరువుమాధవరంలో నిరుపేద బ్రహ్మణ కుటుంబంలో సింహాద్రమ్మ, రామచంద్రాచార్యులకు జన్మించాడు. స్వయం కృషితో ప్రతిభావంతుడై, ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగులో ప్రజ్ఞ సంపాదించారు.తండ్రి చిన్ననాడే చనిపోవడ ంతో సీతారామారావు అనే ఉపాధ్యాయుడికి వండిపెడుతూ విద్యాభ్యాసం చేశాడు.విజయవాదలో హోటల్ వర్కర్గా జీవితం ప్రారంభించి సమీపంలోని గ్రంథాలయాల ద్వారా విజా ్ఞనాన్ని సంపాదించారు. అదీ ఎక్కువ రోజులు సాగక పొట్ట చేతబట్టుకుని 1933లో హైద్రాబాద్‌లో అడుగుపెట్టారు. అక్కడ గోల్కొండ పత్రికలో చేరడం ఆయన జీవితంలో అనుకోని మలుపు ఆపత్రికలో ప్రూఫ్ రీడర్గా పనిచేస్తునప్పుడే బూర్గుల రామకృష్ణారావు, మాడపాటి హనుమంతరావు,సురవరం ప్రతాప్ రెడ్డి వంటి ఎందరో ఉద్దండులతో పరిచయాలు కలిగిన వివిధ సామాజిక, రాజకీయ అంశాలపై ఇష్టాగోష్టులతో గడపడం సాధ్యమైంది. ప్రూఫ్ రీడర్ ఖంచి పాత్రికేయుడిగా, పత్రికా సంపాదకుడిగా, ప్రచురకర్తగా,కథ, నవలా రచయితగా, గ్రంథాలయోద్యమ నిర్మాతగా తెలుగుబాట, సాంస్కృతికోద్యమాల విస్తృతికి ఊపిరులూదారు. అన్నివాదాలను తన సాహిత్యంలో ఇముడ్చుకొని మానవతా వాది రచయితగా బహిరంగంగా హెచ్చరించిన ప్రథమ వ్యక్తి ఆళ్వార్. స్వామి. సామాజిక ఉద్యమాలలో ఎదిగారు.క్విట్ ఇండియా ఉద్యమం భాగస్వామ్యంతో ప్రజా జీవితంలో ప్రవేశించారు. 1944లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు.ఆంధ్ర మహాసభలో,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు.గ్రంథాలయోద్యమంతో మొదలైన ప్రేరణ ఆళ్వారుస్వామి నిజా ం వ్యతిరేఖోద్యమం దాకా నడిపించింది.ప్రజల్లో కలిసి ఆయన పని చేసిన తీరు నిజాంకు కోపం తెప్పించింది. వంటపనిలో,ప్రూఫ్ రీడింగ్‌లో,హోటల్ సర్వర్గా పనిచేస్తున్నప్పుడే ఆయనను ప్రజల మనిషిగా నిలబడేట్లు చేసినాయి.నిజాంను గడగడలాడించిన ఆంధ్రమహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా,కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా ప్రజాచైతవ్యాన్ని కూడగట్టారు.తెలంగాణ సాహిత్యం కృషిని అభివృద్ధి చేసేందుకు ప్రచారం చేసేందుకు కాలికి బలపం కట్టుకుని ఊరూరా తిరిగారు.ఆరోజుల్లో నిజాం నవాబు అకారణంగా రిక్షాలను నిషేదించడంతో, రిక్షా కార్మికోద్యమాన్ని నిరి ్మంచి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు.జంట నగరాల్లో ఎలాంటి వసతులు లేకుండా నెలకు ఒక్కరోజు సెలవుతో అష్టకష్టాలుపడుతునన గుమస్తాలను సమైక్య పరిచి సంఘానిన స్థాపించడమే కాక వారికోరోజు సెలవును కూడా సాధించిన ఘనత ఆళ్వారు స్వామికే దక్కుతుంది.1942లో జైలుకెళ్లిన వట్టికోట, 1946 నుంచి 1951 వరకు కమ్యూనిస్టు కార్యకర్తగా జైలు జీవితం అనుభవించడం ప్రత్యేకంగా చెప్పుకోతగ్గ అంశం. జైలు అనుభవాన్ని అనేక కథలుగా మలచి, ఒక సంపుటాన్ని ప్రచురించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య హత్యోదంతంపై ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పరిశోధనాత్మక నివేదికను వెలువరించారు. గద్వాల్ దర్బార్‌లో మహారాణి సమక్షంలో ప్రజల ఇక్కట్లను, పాలకుల దురాగతాలను కళ్లకు కట్టేలా వివరించారు. మీజాన్ పత్రిక ద్వారా విసునూరు దేశ్‌ముఖ్‌ను తూర్పార పట్టారు. ప్రతి ఒక్కరిలోనూ ఆత్మీయతానురాగాలతో నవసమాజ నిర్మాణానికై తపించిన విప్లవ వైతాళికుడు వట్టికోట.ఆహ్లాదమైన నవ్వు, చక్కని రూపం, నిరాడంబరత్వం, కలుపుగోలుతనాల కలబోత వట్టికూటి ఆళ్వార్ స్వామి 1961 ఫిబ్రవరి 5న 47సంవత్సరాల వయస్సులో తుదిశ్వాస విడిచారు. ఆళ్వారుస్వామి వెన్నెల్లా వచ్చి, వసంతంలా వ్యాపించి, శిశిరంలా ఆకురాల్చి నిర్గమించారు. కాని తెలంగాణ యాస, భాషను పరిపుష్టం చేసేందుకు ఆయన చేసిన సేవ తరతరాలకు దారిదీపమై నిలుస్తుంది. ఆయన మృతి తెలంగాణకు తీరనిలోటుగా ఉండిపోయింది.

నిజాంను గడగడలాడించిన ఆంధ్రమహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా,కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా ప్రజాచైతవ్యాన్ని కూడగట్టారు.తెలంగాణ సాహిత్యం కృషిని అభివృద్ధి చేసేందుకు ప్రచారం చేసేందుకు కాలికి బలపం కట్టుకుని ఊరూరా తిరిగారు.ఆరోజుల్లో నిజాం నవాబు అకారణంగా రిక్షాలను నిషేదించడంతో, రిక్షా కార్మికోద్యమాన్ని నిర్మి ంచి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు.జంట నగరాల్లో ఎలాంటి వసతులు లేకుండా నెలకు ఒక్కరోజు సెలవుతో అష్టకష్టాలుపడుతునన గుమస్తాలను సమైక్య పరిచి సంఘానిన స్థాపించడమే కాక వారికోరోజు సెలవును కూడా సాధించిన ఘనత ఆళ్వారు స్వామికే దక్కుతుంది.1942లో జైలుకెళ్లిన వట్టికోట, 1946 నుంచి 1951 వరకు కమ్యూనిస్టు కార్యకర్తగా జైలు జీవితం అనుభవించడం ప్రత్యేకంగా చెప్పుకోతగ్గ అంశం. జైలు అనుభవాన్ని అనేక కథలుగా మలచి, ఒక సంపుటాన్ని ప్రచురించారు.

ఆయన జీవిత అనుభవాలే రచనలుగా..

వట్టికోట్ట ఆళ్వారుస్వామి జైలు జీవితం గడిపేటపుడు 'జైలు లోపల' పేరుతో కథల సంపుటి వెలువడింది. 1940-45 మధ్యకాలంలోని రాజకీయ సాంఘిక ప్రజా ఉద్యమాల చిత్రణలో 'గంగు' నవల రచించారు.తెలంగాణ చైతన్యం కోసం 'దేశోద్ధరణ గ్రంథమాల' స్థాపించి కొద్దికాలంలోనే 35 పుస్తకాలు ప్రచురించడం ఆయన కృషికి నిదర్శనం. తెలంగాణ విశేషాలతో కూర్చి 'తెలంగాణ' పేరుతో సంపుటాలు ప్రచురించారు. ఇవేవి ఇప్పుడు అందుబాటులో లేకుండా పోయాయి. కుటుంబంలో స్త్రీ అనుభవించే కష్టాలపై వట్టికోటకు అవగాహన ఉందనడానికి ఆయన రచించిన 'ఆలుకూలి' అన్న కథ అద్దం పడుతుంది. గుమస్తాలతో సంఘం ఏర్పాటుచేసిన కాలంలో 'గుమస్తా' అన ్న ప త్రికను నడిపారు. తెలంగాణ ప్రజా జీవిత నేపథ్యంలో తెలంగాణలో దోపిడీకి గురవుతున్న ప్రజలను చైతన్యపరచడానికి 'ప్రజల మనిషి' అన్న నవల రాశారు. తెలంగాణ పోరాటంపై ఈనవల ప్రభావం ఎనలేనిది.

ఆళ్వారు స్వామి జీవన విధానం..

ఆళ్వారు స్వామి దాశరథికి అత్యంత సన్నిహితుడు. నిర్మల హృదయానికి నిజంగా అతడు ఆళ్వార్ అంటూ అతనిది సార్థకమైన జీవితం అంటూ తన 'అగ్నిదార'ను అంకితం చేశారు. రంగాచార్యకు మార్గదర్శిగా నిలిచాడు. అందుకే ఆయన రచనా వారసత్వాన్ని అందుకొని తెలంగాణ మాండలికానికి పట్టంకడుతూ 'చిల్లర దేవుళ్లు' నవల రాశానని కూడా రంగాచార్య చెపుకొన్నారు. 'జనపదం', 'అంతెందుకు' పుస్తకాలు వట్టికోటకు అంకితమిచ్చారు. ఆళ్వార్ ఒక జీవనవిధానం అంటూ కాళోజీ ప్రశంసించారు. కేతవరం రామకోటి శా స్త్రి తన పిహెచ్‌డి సిద్ధాంత గ్రంథం 'తిక్కన కవితాశిల్పం' ఆళ్వార్ స్వామికి అంకితమిచ్చారు. నేడు ఆళ్వారుస్వామి శతజయంతి ఉత్సవాన్ని తెలుగు రాష్ట్రాలలో అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలి. తద్వారా నేటి యువతలో దేశభక్తి, జాతీయ భావం వెల్లువిరిస్తుంది

- పోతుగంటి వెంకట రమణ

సుస్థిరత



వస్తున్నాడోస్తున్నాడోయ్
రాజకీయ రాబందువు
వస్తున్నాడోయ్..

అంతరంగాన
హాలహలాన్ని దాచేసి
పెదాలపై చిరునవ్వుల
చిందిస్తాడోయ్

ఒంటినిండా స్వార్థాన్నీ
నింపుకొని
కంటిచూపులో కరుణ రసాన్ని
చిలికిస్తాడోయ్

మాయమాటలతో
కోటలెన్నో కట్టేస్తాడోయ్

అరచేతిలో వైకుంఠం
సృష్టిస్తాడోయ్

నమ్మకద్రోహం వాడి 'వేదం'
నయవంచన వాడి 'నైజం'

హామీలవర్షం కురిపించి
ఆశించేది ఒక్క ఓటు
ముక్కనే కాదోయ్

నీ భవితకు సమాధికట్టే
లైసెన్సు ముక్కనోయ్

అందుకే
ఓ ఓటరు!


దాబుసరి మాటకు పొంగకు
మందుకు.. మనీకి లొంగకు

విజ్ఞతతో ఓటును వినియోగించు
సుస్థిరతకు సాయమందించు

- కోడిగూటి తిరుపతి

* * * * * * * * * *

వెలుగుతున్న దీపం వెనుక..



విభజించడం నేర్చుకున్నవారు
భూమిలో ఆకాశాన్ని ఎలా చూడగలరు?
వెలుగుతున్న దీపం వెనుక
కరిగిన జీవితాన్ని దర్శించినవారెందరు?

రాళ్లపై పూసిన మీగడను వేరుచేసి
చీకటి నెత్తిపై సూర్యుడిని వెలిగించాము..
అటొక కాలు ఇటొక కాలు వేయడమంటే
ఉదయాస్తమాలను ఒక్కటి చేయడమే..

తూఆదాహై అని నువ్వు అంటావు
పూరేమే కాలహై అని నేనంటాను
అక్షరాలను ముందుకో, వెనక్కో రాస్తే ఏంటి?
భావం సంపూర్ణం కావడమే కదా కావాల్సింది..

నాలుకలపై వికసించిన ఎంగిలిది ఏ మతమో!
పేడనీళ్లతో అలికినట్లుండే నుదిటిపై
చంద్రున్నో నక్షత్రాన్నో వెలిగిస్తే
ఆకాశం మలినపడిందంటే ఎలా?

ఒక చేతితో ఖీర్ నివేదించేది
మరొక చేతితో నైవేద్యం సమర్పించేది
అన్ని ఒక్కటేనని చాటి చెప్పడానికే
మమ్మల్ని మీలో కలుపుకోండని ఎవరడిగారు?

వెన్నెల గాలిలో ప్రవహించినట్లు
సముద్రం కింద పాలు పొంగినట్లు
చర్మంపై దూది పువ్వులు పూసినట్లు
మీరు మాలో కలిసిపోండి..

బండి చక్రాలను తన్నితే
ఆ స్థానంలో మా కాళ్లను అమర్చుకొని
అందరి దావ మాదేనని తలిచి నడుస్తాము
కష్టాన్ని నమ్ముకున్న వాళ్లకు
హేళనొక దూదిపింజేగా..

- లై

ఆర్‌బిఐ రెపోరేట్లపైనే

ఇన్వెస్టర్ల ఫోకస్



ముంబై, ఫిబ్రవరి 3: ఈ వారం ఇన్వెస్టర్లు రిజర్వ్‌బ్యాంకుపై దృష్టిసారించనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆరో ద్వైమాసిక పరపతి సమీక్షను ఆర్‌బిఐ చేపట్టనుంది. పాలసీ సమావేశాలు మంగళవారం ప్రారంభమై గురువారం ముగియనున్నాయి. పరపతి నిర్ణయాలను గురువారం మధ్యాహ్నం ఆర్‌బిఐ ప్రకటించనుంది. గత పాలసీ సమావేశాల్లో

ఆరో ద్వైమాసిక సమీక్ష ఈ వారంలోనే..!

భాగంగా ఆర్‌బిఐ యథాతథరేట్ల అమలుపై దృష్టిసారించింది. దీంతో ప్రస్తుతం రెపో 6.25శాతంగా అమలవుతుండగా, రివర్స్ రెపో 6.25శాతం వద్ద కొనసాగుతోంది. ఎంఎస్‌ఎఫ్, బ్యాంకు రేటు 6.75శాతంగా ఉంది. ఫలితంగా ఈ వారం దేశీయస్టాక్ మార్కెట్లలో ట్రెండ్‌ను ప్రధానంగా ఆర్‌బిఐ పాలసీ నిర్ణయాలు ప్రభావితం చేసే అవకాశమున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వాణిజ్య వివాదా పరిష్కారం కోసం గతవారం చివర్లో అమెరికా, చైనా మధ్య రెండురోజుల పాటు జరిగిన సమావేశాలు ఆశావహంగా ముగిసినట్లు చైనా ప్రతినిధులు పేర్కొన్నారు. కాగా, వివాద పరిష్కారాలకు అనుకూలంగా చైనీస్ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశంకానున్నట్లు అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ గత గురువారం తెలిపిన విషయం తెలిసిందే. జనవరిలో అమెరికా ఉపాధి గణాంకాలు పుంజుకోవడం, వెనిజులాపై ఆంక్షల కారణంగా వారాంతాన ముడిచమురు ధరలు భారీగా పెరిగాయి. నవంబరు నెలకు వాణిజ్య గణాంకాలను అమెరికా 6న విడుదల చేయనుంది. అక్టోబర్‌లో వాణిజ్యలోటు 55.5బిలియన్ డాలర్లకు చేరింది. గురువారం బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ పాలసీ నిర్ణయాలను ప్రకటించనుంది. గత సమావేశంలో వడ్డీరేటును 0.75శాతం వద్దే కొనసాగించేందుకు నిర్ణయించింది. ఇలాంటి అంతర్జాతీయ అంశాలు కూడా దేశీయంగా సెంటిమెంట్‌ను ప్రభావితం చేయనున్నట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక పనితీరు ప్రకటించాయి. ఈ వారం మరికొన్ని కంపెనీలు కూడా మూడవ త్రైమాసికం ఫలితాలను విడుదల చేయనున్నాయి. ఫలితాలతో పాటు, డాలరుతో మారకంలో రూపాయి కదలికలు, విదేశీయ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పెట్టుబడులు వంటి పలు అంశాలు ట్రెండ్‌కు కీలకంగా నిలవనున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ వారం గెయిల్ ఇండియా, ఒబిసి, శోభా, మారికో, సింఫనీ, టాటా కెమికల్, టాటా గ్లోబల్, టెక్ మహీంద్రా, ట్రెంట్, ట్రైజిన్, అదానీ పోర్ట్స్, ఆస్ట్రాజెనెకా, బాలకృష్ణ, సిజి పవర్, గ్రాఫైట్, బలరామ్ పూర్, చినీ, బేయర్ క్రాప్, కెపాసైట్, కోల్ ఇండియా, ఎక్సైడ్, గోద్రెజ్ ఆగ్రో, గ్రీవ్స్ కాటన్, ఇన్‌సెక్టిసైడ్స్, ఐఒబి, ఐఆర్‌బి, కెఇఐ, లుమాక్స్, ముంజాల్ షోవా, నవనీత్, నోవర్టిస్, ఎన్ఆర్‌బి, శాటిన్, స్పార్క్, ఎస్ఆర్ఎఫ్, టాటా ఇన్వెస్ట్‌మెంట్, టెక్స్‌రైల్, వర్ల్‌పూల్, జెడ్ఎఫ్ స్టీరింగ్, అపోలో టైర్స్, బ్లూస్టార్ బాంబే డయింగ్, సిఇఎస్‌సి, దావత్, డెల్టా తదితర పలు కంపెనీలు త్రైమాసిక ఫలితాలు విడుదల చేయనున్నాయి.

బులియన్ ధరలు

	3 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

స్టాక్ మార్కెట్లకు విత్తమంత్రి ఊతం!

ముంబయి, ఫిబ్రవరి 3: ఆర్థిక మంత్రి పీయూష్‌గోయల్‌కు స్టాక్ మార్కెట్ల ప్రభావం గుర్తెనట్లున్నారు. అందుకే మార్కెట్ డిమాండ్ల కు అనుగుణంగా దీర్ఘకాలిక మూలధన లబ్ధిపన్ను లేదా సెక్యూరిటీల లావాదేవీలపన్నును తగ్గించి



ఇన్వెస్టర్లను సంతృప్తిపరిచారు. తాత్కాలిక బడ్జెట్‌లో ఇన్వెస్టర్లను సంతృప్తిపరిచేందుకు గోయల్ తన ఛార్టెడ్ అకౌంటెన్సీ నైపుణ్యాన్ని చూపించారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ఉన్న అనిశ్చితిని పరిగణనలోకి తీసుకుని గ్రామీణ, మధ్యతరగతి పట్టణ జనాభాకు అనుగుణంగా వినియోగ డిమాండ్‌కు మద్దతుపలికారు. భారత్ ఆర్థిక వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా కసరత్తులుచేసినట్లు కనిపిస్తున్నది. స్టాక్ మార్కెట్లకు గోయల్ ఇచ్చిన ప్రోత్సాహకాలు ఎంతో ఆశాజనకంగా ఉన్నట్లు ఫండ్ మేనేజర్లు చెపుతున్నారు. అయితే డిమాండ్‌కు ఎంతమేర మద్దతిస్తాయన్నది భవిష్యత్తులో చెప్పాల్సిందే. బాండ్ల మార్కెట్లపరంగా అదనపు వ్యయంపై ఇప్పటివరకూ ఆందోళనకరంగా ఉండేది. ఆర్థిక లోటు కట్టడికి ప్రభుత్వ రుణసమీకరణలపై ఎక్కువగా ఆసక్తిచూపించారు. ఏడులక్షల కోట్లకు పైబడి ఉన్న ప్రభుత్వ రుణ సమీకరణ సంఖ్య మార్కెట్ల అంచనాలకంటే ఎక్కువగా ఉంది. ఇక ఆర్థికలోటుకు సంబంధించిన గణాంకాలు కూడా కొంత తగ్గే దిశగానే ఉన్నాయి. ఉదాహరణకు ప్రభుత్వం కంపెనీలపై పన్నులద్వారా 17.5శాతం వృద్ధి ఉంటుందని భావించిన పక్షంలో బడ్జెట్‌లో పన్నురేట్ రెట్టింపు చేయాల్సి ఉంటుంది. ఇక స్టాక్ మార్కెట్లలో జాబితా అయిన కంపెనీల నుంచి రాబడులు పన్ను వసూళ్లు ఈ రెట్టింపు శాతానికి సమీపంలో కూడా లేవు. ఆ దిశగా చూస్తే నిరాశకలిగిస్తోంది. అదేవిధంగా జిఎస్‌టి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మరింత ఊపందుకుంటుందన్న అంచనాలున్నాయి. బడ్జెట్‌లో గతజనవరి వసూళ్లు లక్షకోట్లకు చేరినట్లు ఆర్థిక మంత్రి సూచించారు. 2020నాటికి బడ్జెట్ అంచనాలు ప్రస్తుత ఆర్థికసంవత్సర అంచనాలను ప్రామాణికంగా తీసుకుని వేసారు. అయితే రాబడుల అంచనాలపరంగా కొంత ఆందోళన కలిగించే అంశమేనని నోమురా భారత్ అధిపతి ప్రభావత్ అవస్థి వెల్లడించారు. ఇక అన్నింటికంటే ముఖ్యమైన అంశం ఏమిటంటే మానిటరీ పాలసీ కమిటీ రేట్ల తగ్గింపునకు సానుకూలంగా ఉందని నిపుణులు అంచనాలేస్తున్నారు. బడ్జెట్‌గణాంకాలకు అనుగుణంగా వడ్డీరేట్లను తగ్గించడం లేదా సవరించడం వంటివిచేస్తే ఇక ఇన్వెస్టర్లను కొంతమేర ఆశించన స్థాయిలో పెట్టుబడులకు ప్రోత్సహించవచ్చని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

పరిశ్రమలకు తగిన స్థలాలు

మహారాష్ట్ర ప్రభుత్వం క్రొత్త ప్రతిపాదన

ముంబై,ఫిబ్రవరి 2: విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు, రక్షణరంగంలో పెట్టుబడులను పెంచేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం భారతీయ కంపెనీలతో కలిసి పెట్టుబడిపెట్టే విదేశీ కంపెనీలకు భూమి కేటాయించేందుకు నిర్ణయం



గైకొన్నది. మహారాష్ట్ర ప్రభుత్వానికి ఈ విధమైన ప్రతిపాదనలు, అభ్యర్ధనలు పలు రావడంతో ఈ నిర్ణయం గైకోన్నది. భారతదేశంలో ఇపుడు వ్యాపారం చేయడం చాలా తేలికైన, అనువైన అంశమని పలు కంపెనీలు భావిస్తున్నాయి, ఈ తరుణంలో చురుకుగా వ్యవహారించేందుకు కంపెనీలను ప్రోత్సహించేందుకు మహారాష్ట్రలో పెట్టుబడులు పెట్టేందుకు స్థలాలు కేటాయించే విషయంలో అందరికి ఆమోదయోగ్యమైన ప్రతిపాదనను అంగీకరించాలని భావిస్తున్నామని మహారాష్ట్ర పరిశ్రమల మంత్రి సుభాష్ దేశాయ్ పేర్కొన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పరిశ్రమల మంత్రి దేశాయ్ విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షించేందుకు జర్మనీ వెళ్లి పారిశ్రామిక వేత్తలను కలుసుకున్నారు. "రక్షణరంగంలో పెట్టుబడులు పెట్టేందుకు కొన్ని విదేశీ కంపెనీలు మాకు ధరఖాస్తులు పెట్టుకున్నాయి. వారి వద్ద టెక్నాలజీ వుంది మనకు వనరులు వున్నాయి" త్వరలోనే ఆయా కంపెనీల ప్రతినిధులు మహారాష్ట్ర పర్యటన చేయబొతున్నారు. వారి పరిశ్రమలకు అవసరమైన స్థలాలు కేటాయిస్తాం అని ముఖ్యమంత్రి చెప్పారు. విమానాల తయారీ, సబ్‌మెరైన్ల తయారీ, వాటి విడిబాగాల తయారీ పట్ల పలు కంపెనీలు ఆసక్తిని చూపాయి. నాసిక్ జిల్లాలోని అమరావతి ,ఔరంగాబాద్ జిల్లాలోని స్థలాలు కేటాయించేందుకు నిర్ణయించారు. మహారాష్ట్ర ఎంఐడిసి వద్ద 48వేల ఎరకాలు ఉంది అని దేశాయ్ అన్నారు. గతంలో పరిశ్రమల స్థాపనకు 75 రకాల లైసెన్స్ అనుమతులు తీసుకోవలసి వచ్చాయి. కానీ ఇపుడు ఆ సంఖ్య 25కు తగ్గింది. అదే విధంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి అదనపు సౌకర్యాలు కలుగచేస్తాం అని పరిశ్రమల మంత్రి చెప్పారు.

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	395	Hyderabad
నెక్ రేట్లు (4 - 2 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ4.55		(Retail Price Rs.4.55)
విజయవాడ	395	Vijayawada
గోదావరి	395	Godavari
విశాఖపట్నం	395	Visakha
వరంగల్	397	Warangal
చిత్తూరు	428	Chittoor
చెన్నై	435	Chennai
ముంబయి	450	Mumbai
న్యూఢిల్లీ	412	New Delhi
కోల్‌కతా	426	Kolkata
బెంగళూరు	425	Bangalore
నమక్కల్	425	Namakkal

ఉపాధి కల్పనకు మరో శాంపిల్‌సర్వే తప్పదు!

ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ బిబేక్ దేబ్రాయ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: కొత్త ఉపాధి సృష్టికి ప్రభుత్వం మరోస ర్వే చేయాల్సి ఉందని ఆర్థికవేత్త బిబేక్ దేబ్రాయ్ పేర్కొన్నారు. భారత్‌లో నిరుద్యోగ శాతం 6.1శాతంగా ఉంది. 2017-18 కాలంలోనే మరింతగా పెరుగుతున్నట్లు కార్మికరంగం ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో కొత్త ఉపాధి రంగానికి ఊతం వేయాల్సిన అవసరం ఎంతో ఉందని వెల్లడించారు. ప్రస్తుత గణాంకాలను పరిశీలిస్తే నాలుగు దశాబ్దాల గరిష్టానికి నిరుద్యోగం పెరిగింది. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఛీఫ్ బిబేక్ దేబ్రాయ్ మాట్లాడుతూ కొత్త నేషనల్ శాంపుల్ సర్వే ఉపాధిరంగంపై చేయాల్సిన అవసరం ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు. దేశంలో నిరుద్యోగ వయుతను కట్టడిచేసేందుకు తగినంతగా ఉపాధి సృష్టిజరగాల్సి ఉందని ఆయన వెల్లడించారు. రాష్ట్రాలే ఇందుకు ప్రధాన బాధ్యత వహించాలని, రాష్ట్రాల్లో బిజినెస్ వాతావరణం పెరిగితే ఉద్యోగాలు పెరుగుతాయని అన్నారు. కొత్తగా మరోవిడత ఎన్ఎస్ ఎస్ జరిగితే నిరుద్యోగం స్థాయి, ఉపాధి అవకాశాలున్న రంగాలు వెల్లడిఅవుతాయని అన్నారు. సర్వే ఆధారంగా దేశంలో విస్తృత స్థాయి ఉపాధిని కల్పించవచ్చని అన్నారు. అలాగే నిరుద్యోగ యువతనున తీర్చిదిద్దే అవ కాశం కలుగుతుందన్నారు. క్రమానుగతంగా వచ్చే కార్మికశక్తి సర్వేను ఎన్ఎస్ఎస్ ఇటీవలే ప్రచురించింది. 2017-18 సంవత్సరంలో నిరుద్యోగం 6.1శాతంగా ఉంది. గడచిన 45 ఏళ్లలో ఇదే అత్యంత ఎక్కువ స్థాయి అని దేబ్రాయ్ అంగీకరించారు. ప్రభుత్వం ఇప్పటికీ అధికారికంగా ఈ నివేదికను ప్రచు రించలేదు. డిసెంబరు నెలలో ఈ నివేదికను రూపొందించారు. అదేవిధంగా ఆర్థిక మంత్రి పీయూష్‌గోయల్ తన బడ్జెట్‌ప్రసంగంలో మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థ సవ్యదిశగానే వెళుతోందని, ఉపాధిరంగం కూడా దృష్టిపెరు గుతున్నట్లు వెల్లడించారు. దేబ్రాయ్ లెక్కలప్రకా రంచూస్తే ప్రభుత్వం వద్ద ఎలాంటి నిర్ధారిత గణాంకాలు లేవని, 2012 సంవత్సరం తర్వాత దేశంలో ఉపాధిరంగం వివరాలే లేవని వెల్లడించడం గమనార్హం.



వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	80
డ్రెస్స్‌డ్	(Dressed)	102
విత్ స్కిన్	(with skin)	148
స్కిన్‌లెస్	(Skinless)	168

గ్రామీణ ఆర్థికవ్యవస్థ వృద్ధికి ఊతం

ఓటాన్ అకౌంట్‌పై కార్పొరేట్ రంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ డిమాండ్‌ను పెంచుతుందని, ఆర్థికవృద్ధికి ఊతం ఇచ్చేదిగా ఉందని భారత్ కార్పొరేట్ రంగం వెల్లడించింది. సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ మాట్లాడుతూ డిమాండ్, వృద్ధికి అనుగుణంగా ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇస్తుందని చెపుతున్నారు. సామాన్య, మధ్యతరగతికి వరాలు కురిపించడం, రైతులు, కార్మికులకు కొన్ని రాయితీలు ప్రోత్సాహకాలు, కొత్త పథకాలను ప్రకటించడంతో ఖచ్చితంగా ఆర్థికవృద్ధి ఉంటుందని వెల్లడించారు. పారిశ్రామిక ప్రతినిధులు గౌతమ్ ఆదాని, ఆనంద్ మహీంద్ర, ఐటిసి మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్‌పూరి, వాల్‌మార్ట్ ఇండియా, సిఇఒ కృష్ అయ్యర్ మాట్లాడుతూ రైతులు, అసంఘటిత రంగ కార్మికులు, మధ్యతరగతి ప్రజలసమస్యలను అర్థంచేసుకునే ప్రతిబింబంగా బడ్జెట్ ఉందని చెపుతున్నారు. దివాలా పరిస్థితిని ఎక్కడాకనపడకుండా ఆర్థిక వృద్ధికి దోహదంచేసే చర్యలే ఎక్కువ కనిపించాయన్నారు. భారత్‌లోని మధ్యతరగతి, చిన్నచిన్న వ్యాపారులు, రైతులు ఇతర మధ్యతరగతి ప్రజలకలల సాకారం చేసేదిశగా బడ్జెట్ ఉందని అదానీగ్రూప్‌ఛైర్మన్ గౌతమ్ ఆదాని వెల్లడించారు. మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్‌మహీంద్ర మాట్లాడుతూ ఎన్నికల బడ్జెట్‌గానే ఉంటుందని భావించామని, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మాత్రం ఎంతో మేలుచేసినట్లు కనిపిస్తున్నదన్నారు. మధ్యతరగతి, రైతు విభాగాలకు కొంత ఊతం ఇవ్వడం వల్ల వ్యవసాయ పనిముట్ల యంత్రాంగానికి ఊరటనిచ్చినట్లవుతుంది. వాల్‌మార్ట్ ఇండియా అధ్యక్షుడు సిఇఒ కృష్ అయ్యర్ మాట్లాడుతూ మధ్యతరగతి గ్రామీణ రంగాలపై ఎక్కువ ఫోకస్ పెట్టిందని, రైతు రాబడులను పెంచేదిశగా ఉన్నదని పేర్కొన్నారు. ఐటిసి సంజీవ్‌పూరి కూడా అదే అభిప్రాయం వ్యక్తంచేసారు. తాత్కాలిక బడ్జెట్ ప్రతిపాదనలు భారత ఆర్థికవ్యవస్థను మెరుగుపరుస్తాయని, వృద్ధి అవకాశాలను పెంచాయని పేర్కొన్నారు. వ్యవసాయ, గ్రామీణ ప్రాంతాలకు, అసంఘటితరంగ కార్మికులకు మధ్యతరగతికి మేలుచేస్తాయన్నారు. డాబర్ ఇండియా సిఇఒ సునీల్‌దుగ్గల్ మాట్లాడుతూ 2019 బడ్జెట్ మధ్యతరగతి, రైతులు, అసంఘటిత రంగ 30 కోట్ల మంది కార్మికులకు ఎంతోమేలుచేసిందని వెల్లడించారు. కార్గిల్ ఇండియా అధ్యక్షుడు సైమన్ జార్జి మాట్లాడుతూ గ్రామీణ ఆర్థికవ్యవస్థ వృద్ధికి దోహదం చేస్తుందని, తాత్కాలిక బడ్జెట్‌లో అగ్రిపుష్ ఎక్కువ ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పిఎం కిసాన్ యోజనా డిబిటిద్వారా రైతులకు ఆర్థిక సాయం వంటివి మంచి విధానమని, దీనివల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విర్ల్‌పూల్ ఇండియా ఎండి సునీల్ డిసౌజా మాట్లాడుతూ గృహోపకరణాలపై జిఎస్టఇని తగ్గించి కొంతమేలు చేసిందని, ఇపుడు తాత్కాలిక బడ్జెట్‌తో వినియోగరంగ డిమాండ్‌ను మరింత పెంచుతుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. బాంబార్డియర్ రవాణా ఇండియా ఎండి సుధీర్‌రావు మాట్లాడుతూ బడ్జెట్ ప్రతిపాదనలు ఇన్వెస్ట్‌మెంట్ అవకాశాలను పెంచుతుందని, నిర్వహణ నిష్పత్తి, కొత్త సెమీ హైస్పీడ్ రైళ్లప్రవేశం వంటివి భారతీయ ప్రయాణీకులకు రైలు ప్రయాణాన్ని మరింత చేరువచేసాయని అన్నారు. ఇదొక వ్యూహాత్మకమైన, ప్రగతిశీల బడ్జెట్ అని జెకె ఆర్గనైజేషన్ డైరెక్టర్ హార్ష్‌పాటి సింఘానియా పేర్కొన్నారు. ఎలాంటి అదనపు సుంకాలు పన్నులు లేకుండా కార్పొరేట్ రంగానికి మేలు జరిగిందని, ఎక్కువ రాబడులు సాధించే వర్గాలపై కూడా ఎలాంటి భారం వేయలేదని ఆయన పేర్కొన్నారు.



ఆర్థికలోటు 3.4% కష్టమే!



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పొందుపరిచినట్లుగా ఆర్థికలోటును జిడిపిలో 3.4శాతానికి కట్టడిచేయడం కష్టమేనని అంతర్జాతీయ రేటింగ్ సంస్థలు చెపుతున్నాయి. 3.4శాతం ఆర్థికలోటు లక్ష్యం మార్చి 2020 నాటికి భర్తీచేయగలమనడం అతిశయోక్తి అవుతుందన్నట్లుగా మూడీస్ రేటింగ్స్ అంచనావేస్తోంది. భారత్ రేటింగ్‌ను బిఎఎ2 గ్రేడింగ్ ఇస్తూ స్థిరమైన ఔట్‌లుక్ ఉన్నట్లు చెపుతోంది. మూడీస్ ఇన్వెస్టర్ సూచీని చూస్తే ప్రభుత్వరుణాలు గణనీయంగా పెరిగాయని, జిడిపిశాతంతో పోలిస్తే ఎక్కువగానే ఉంది. ప్రభుత్వ ఆర్థికవృద్ధి అంచనాలు కొంత ఆశాజనకంగానే ఉన్నప్పటికీ కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నక తప్పదని వెల్లడించారు. నిర్మాణాత్మకమైన వ్యయం పెంపుదల వంటివి రాబడులు పెరగడంలో కొంత సంక్లిష్టంగా మారుతుందని ఫాంగ్ అంచనావేసారు. ఆర్థికలోటు 3.4శాతం లక్ష్యం 20-20 నాటికిచూస్తే అంచనాలకు మించినదిగా ఉందని ఆయన పేర్కొంటున్నారు. చిన్న రైతులకు, ఆదాయ మద్దతు, పన్ను రిబేట్లకు తోడు వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్ మేనెలల్లోనే ఉంటాయని అందువల్ల కొన్ని సవాళ్లు తప్పవని తెలుస్తోంది.

మూడీస్ రేటింగ్స్ అంచనాలు

ఉన్నట్లు వెల్లడించింది. సంస్థ డైరెక్టర్ సావరిన్ రిస్క్ గ్రూప్ జినిఫ్యాంగ్ మాట్లాడుతూ ఆర్థిక పునరేకీకరణ జరిగితేనే లోటుభర్తీకి అవకాశం ఉంటుందని అంచనావేసారు. ఎఫ్ఆర్‌బిఎం చట్టాన్ని పరిగణనలోనికి తసీఉకుని చూస్తే ఆర్థికలోటు వచ్చే ఆర్థిక సంవత్సరానికి 3.4శాతంగా ఉంటుందని వెల్లడించింది. అంతకుముందు లక్ష్యం 3.1శాతంగా ఉంటుందని వెల్లడించిన మొత్తం కంటే ఎక్కువగానే తాత్కాలిక బడ్జెట్ 2019-20 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన మొత్తంలో రెండు హెక్టార్లలోపు ఉన్న రైతులకు సాలీనా ఆరువేల రూపాయలు వస్తుంది. 12కోట్ల మంది రైతులకు లబ్దిచేకూరుతుంది. ఇది కూడా ఆర్థికభారమేనని అంచనావేసింది. అయితే ఆర్థికలోటులో 0.1శాతం దిగితే ఆర్థికలోటు ఈ ఆర్థిక సంవత్సరానికి 3.4శాతంగా ఉంటుందని చెపుతున్నారు. సన్నచిన్నకారురైతులకు డిసెంబరునెలనుంచి అమలుకు 20 వేలకోట్లు, 2019-20 సంవత్సరానికి 75 వేలకోట్లు అవసరం అవుతుందని అంచనావేసారు. ఇక ఎఫ్ఆర్‌బిఎం చట్టంప్రకారం జిడిపి రుణ నిష్పత్తి 40శాతానికి తగ్గించాల్సి ఉంటుంది. 2024-25నాటికి 50.1శాతంనుంచి 40శాతానికి తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. 2018-19 బడ్జెట్‌లోప్రభుత్వం తన రుణజిడిపి నిష్పత్తిని 48.8 శాతంకు తగ్గించాలని, 2019-20 సంవత్సరంలో 46.4శాతం, 2020-21సంవత్సరంలో ఆర్థికలోటును 44.6శాతానికి కుదించాలన్న యత్నాలున్నట్లు వెల్లడించింది. ఇక ఆర్థికలోటు జిడిపిలో 3.3శాతంకు తగ్గించాలని, ఆ తర్వాత సంవత్సరాల్లో 3.1శాతం, మూడుశాతంగా వరుసవెంబడిసంవత్సరాల్లో తగ్గించాల్సి ఉంది. అమెరికా కేంద్రంగా ఉన్న రేటింగ్స్ ఏజెన్సీ మూడీస్ 2017లోనే భారత్‌రేటింగ్‌ను బిఎఎ3 నుంచి బిఎఎ2కి మార్చింది. సానుకూలంగా ఉన్న దిశనుంచి స్థిరమైన వృద్ధి ఉన్నట్లు ఈ రేటింగ్ సూచిస్తోంది. దీనివల్ల రుణపరపతి స్థాయిని కొంతమేర స్థిరీకరించేందుకు సాధ్యం అవుతుందని మూడీస్ అంచనావేసింది.

18 నుండి ఆర్థిక సంఘం పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 18వ తేదీ నుండి మూడు రోజుల పాటు 15వ ఆర్థిక సంఘం పర్యటించనుంది. ఈ పర్యటనకు సంబంధించి అక్టోబర్ 30వ తేదీ లోగా కేంద్రప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించనుంది. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతోపాటు, ఆర్థిక శాఖ అధికారులు, వివిధ రాజకీయ పార్టీలతోనూ ఆర్థిక సంఘం భేటీ కానుంది. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, వాటికి నిధుల కేటాయింపు తదితర అంశాలను గూర్చి ఆరా తీయనుంది. ప్రముఖ ఆర్థిక నిపుణుడు ఎన్‌కె సింగ్ నేతృత్వంలోని ఈ బృందం సాగునీటి ప్రాజెక్టుల పనులను సందర్శించనుంది. కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల పథకాలతోపాటు, వివిధ గ్రామాలకు ఈ బృందం పర్యటించనుంది. మొదటి రెండు రోజుల హైదరాబాద్‌లో ఉండే ఆర్థిక సంఘం ముఖ్యమంత్రి కేసీఆర్‌తో భేటీ కానుంది. ఆర్థిక సంఘం రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రం నుండి డిమాండ్లను, ప్రతిపాదనలను స్వీకరించనుంది. వివిధ పార్టీలతోపాటు, పలు సంఘాలతోనూ ఆర్థిక సంఘం సమావేశమవుతుంది. అనంతరం మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పనులను పరిశీలించనుంది. పర్యటన సందర్భంగా వచ్చిన డిమాండ్లు, ప్రతిపాదనలతో కూడిన నివేదికను ఈ ఏడాది అక్టోబర్ 30వ తేదీ లోపుగా అందచేయాల్సి ఉంటుంది. ఏప్రియల్ 2020 నుండి ఈ నివేదికలోని అంశాలను అమలు చేయాల్సి ఉంటుందని సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి.

తగ్గిన భూగర్భ జలాలు

20 జిల్లాల్లో తగ్గిన నీటి మట్టాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో భూగర్భ జలాలు రానురాను పడిపోతున్నాయి. జనవరి నెలాఖరుకు రాష్ట్ర సరాసరి నీటి మట్టం 11.91 మీటర్లుగా రికార్డయ్యింది. గత ఏడాది ఇదే సమయానికి 10.08 మీటర్ల మేర భూగర్భ జల మట్టాలు నమోదయ్యింది. దీంతో ప్రస్తుత జనవరి నెలాఖరుకు, గత ఏడాది ఇదే సమయాని కంటే 1.83 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గుదల చోటు చేసుకుంది. భూగర్భ జల శాఖ రాష్ట్రంలోని 584 మండలాల్లోని 966 పరిశీలక బావుల ద్వారా భూగర్భ జల మట్టాలను విశ్లేషించింది. రాష్ట్రంలోని మొత్తం 31 జిల్లాలకు గాను 2018 జనవరి నెల నుండి 2019 జనవరి నెలతో పోల్చితే భూగర్భ జల మట్టాలు 11 జిల్లాల్లో మాత్రమే 0.11 మీటర్ల మేర పెరుగుదల కనిపించగా, 20 జిల్లాల్లో -7.49 మీటర్ల మేర తగ్గుదల రికార్డు అయ్యింది. అయితే 2018 మే నెల నుండి 2019 జనవరి వరకూ 0.87 మీటర్ల మేర భూగర్భ జల మట్టాల్లో పెరుగుదల చోటు చేసుకుంది. 2018 డిసెంబర్ నుండి 2019 జనవరి వరకూ మాత్రం 0.76 మీటర్ల మేర తరుగుదల కన్పించింది. తగ్గిన జిల్లాలను పరిగణలోకి తీసుకుంటే భూపాలపల్లి జిల్లాలో -0.43 మీటర్లు, హైదరాబాద్‌లో -2.06 మీటర్లు, జనగాంలో -3.37 మీటర్లు, గద్వాల్‌లో -4.94 మీటర్లు, కామారెడ్డిలో -3.20 మీటర్లు, కరీంనగర్‌లో -0.17 మీటర్లు, మహబూబాబాద్‌లో -0.25 మీటర్లు, మహబూబ్‌నగర్‌లో -3.91 మీటర్లు, మెదక్‌లో -5.55 మీటర్లు, మేడ్చల్‌లో -5.26 మీటర్లు, నల్లగొండలో -3.86 మీటర్లు, నిజామాబాద్‌లో -1.80 మీటర్లు, రంగారెడ్డిలో -4.85 మీటర్లు, సంగారెడ్డిలో -7.49 మీటర్లు, సిద్దిపేట్‌లో -4.94 మీటర్లు, సిరిసిల్లాలో -1.36 మీటర్లు, వికారాబాద్‌లో -5.58 మీటర్లు, వరంగల్ రూరల్‌లో -0.57 మీటర్లు, వరంగల్ అర్బన్‌లో -1.87 మీటర్లు, యాదాద్రి జిల్లాలో -3.85 మీటర్ల మేర భూగర్భ జల మట్టాలు తగ్గిపోయాయి.

మద్దతు ధరలపై సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో వివిధ పంటల మద్దతు ధరలకు కొనుగోళ్లు జరుగుతున్న తీరుతెన్నులు, రైతులకు చెల్లింపులపై సమీక్షా సమావేశం జరిగింది. హైదరాబాద్ సచివాలయంలో వ్యవసాయ శాఖ ముఖ్యకార్యద్శి సి పార్థసారథి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. 2018-19 సంవత్సరానికి సిసిఐ ఇప్పటి వరకూ 1329 కోట్ల రూపాయల విలువైన 2.45 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని 93591 మంది రైతుల నుండి కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేసినట్లు మార్కెటింగ్ శాఖ డైరక్టర్ లక్ష్మీబాయి తెలిపారు. వీటి నిమిత్తం ఇప్పటి వరకూ రైతులకు 1271 కోట్ల రూపాయలను చెల్లించినట్లు చెప్పారు. అదేవిధంగా 142 కందుల కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించగా, ఇప్పటి వరకూ 123 కేంద్రాల ద్వారా 0.43 మెట్రిక్ టన్నుల కందులను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. దీని నిమిత్తం ఇంత వరకూ రైతులకు 153 కోట్ల రూపాయలను నాఫెడ్ విడుదల చేసిందన్నారు. ఇంకా 93 కోట్ల రూపాయలను విడుదల చేయాల్సి ఉందని చెప్పారు. వారం రోజుల్లో కందుల కొనుగోలుకు సంబంధించి రైతులకు సొమ్మును విడుదల చేయాల్సిందిగా పార్థసారథి ఆదేశించారు. కాగా మొక్కజొన్న విషయానికి వస్తే ఇంతవరకూ 286 కేంద్రాల ద్వారా 4.16 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను 708 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. వీటికిగాను రైతులకు 706.73 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు మార్క్‌ఫెడ్ ఎండి వివరించారు. అలాగే మూడు కేంద్రాల ద్వారా 578 టన్నుల మినుములను 3.24 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సోయాబీన్ 46 కేంద్రాల ద్వారా 0.15 లక్షల టన్నులను 52.278 కోట్ల రూపాయలతో కొనుగోలు చేయగా, రైతులకు 51.35 కోట్ల రూపాయలను చెల్లించినట్లు మార్క్‌ఫెడ్ ఎండి భాస్కరాచారి పేర్కొన్నారు. 8 కేంద్రాల ద్వారా 0.13 టన్నుల పెసర్లను 93.28 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇక రబీ పంటలైన శనగ, మినుములు కొనుగోళ్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు చెప్పారు. ధాన్యం, పత్తి కొనుగోళ్ల మాదిరిగానే అన్ని వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, పూర్తి పారదర్శకతతో రైతులకు సత్వరమే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి ఆదేశించారు.

9న ఆర్‌బిఐ బోర్డు సమావేశంలో బడ్జెట్ వివరణ

◆ కేంద్ర ఆర్థికమంత్రి పీయూష్ గోయెల్ నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి పీయూష్‌గోయెల్ ఆర్‌బిఐ బోర్డు సమావేశంలో పాల్గొంటారు. ఈనెల 9వ తేదీ జరిగూపే బ్యాంకు బోర్డు సమావేశంలో పాల్గొని ప్రగతిని సమీక్షిస్తారని అంచనా. తాత్కాలిక బడ్జెట్‌కు సంబంధించిన కీలక అంశాలను ఆయన బోరు దసభ్యులు అదికారులతకు వివరిస్తారు. ఆరో మానిటరీపాలసీ సమీక్షకు రెండు రోజుల తర్వాత ఈ సమావేశంజరుగుతుందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే ఆర్‌బిఐ ప్రభుత్వానికి 40వేల కోట్లు డివిడెండ్‌ను పంపిణీచేసింది.

కేంద్రం మరో 28 వేల కోట్లు ఆర్‌బిఐనుంచి ఆశిస్తోంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో తాత్కాలిక డివిడెండ్‌గా రాబట్టాలనిచూస్తోంది. ఆర్‌బిఐ జులై జూన్ ఆర్థికసంవత్సరం కొనసాగిస్తున్నందున ఈ ఆర్థికసంవత్సరంలోనే 40వేల కోట్లు డివిడెండ్‌ను నిర్ణయించింది. అలాగే బడ్జెట్ తర్వాత సాం ప్రదాయంగా నిర్వహించే సమావేశం ఆర్థికలోటు లక్ష్యాల పరంగా తేడాలున్న నేపథ్యంలో జరుగుతోంది.



పన్నురిబేట్ ఐదులక్షల వరకూ మినహాయింపు 12కోట్లమంది రైతులకు ఆర్థికసాయం పిఎంకిసాన్ నిధి అమలు వంటి అంశాలు చోటుచేసుకుంటాయి. రైతులకు రెండు హెక్టార్లకు లోపు ఉన్న వారికి ఏడాదికి ఆరువేల వంతున చెల్లిస్తారు. నేరుగా ఆదాయ మద్దతుతోపాటు రైతులకు తాత్కాలిక బడ్జెట్‌లో రుణాలపై వడ్డీ రాయితీని అమలుచేస్తోంది.

పశుసంవదర్ధకశాఖ, మత్స్యశాఖలపరంగాచూస్తే రైతులకు ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువ ఎదురయ్యాయి. వీరికి మూడుశాతం వడ్డీ రాయితీ కల్పిస్తున్నది. కేంద్రం మూలవనరులనుంచి తగ్గింపును సైతం 40 వేలనుంచి రూ.50వేలకు పెంచింది.

టిడిఎస్ పరిమితులు వడ్డీ రాబడులపైనా బ్యాంకు,పోస్టాఫీసు డిపాజిట్లపై ఉన్న వడ్డీ పరిమితిని పదివేలనుంచి 40వేలకు పెంచింది.

గుడ్ల వాడకంలో తెలంగాణ ప్రథమం

మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : కోడిగుడ్ల వాడకంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ వివరాల ప్రకారం రాష్ట్రంలో కోడిగుడ్ల తలసరి వినియోగం ఏడాదికి 180గా ఉందని తేల్చింది. ఇది జాతీయ పౌష్టికాహార సంస్థ చెప్పిన తలసరి వినియోగానికి సమానం. దేశంలో కోడిగుడ్లను వినియోగించే రాష్ట్రాల్లో కెల్లా తెలంగాణ నెంబర్ 1 స్థానంలో నిలిచింది. ఇక 123 కోడిగుడ్లతో తలసరి వినియోగంలో తమిళనాడు రెండో స్థానంలో ఉంది. మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో అయితే తలసరి వినియోగం 119గా ఉంది. ఆ తర్వాత స్థానాల్లో కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లు వరుసగా ఉన్నాయి. దేశంలో కోడిగుడ్డ వినియోగంలో చివరి స్థానంలో రాజస్థాన్ నిలిచింది. ఈ రాష్ట్రంలో తలసరి వినియోగం 12 కోడిగుడ్లుగా ఉంది. కాగా దేశవ్యాప్తంగా రోజుకు 22 కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి అవుతుండగా, అందులో తెలంగాణ వాటా 3.2 కోట్లుగా ఉంది.

మార్కెట్ల నుంచి రూ.5,300 కోట్లు విత్‌డ్రా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: విదేశీపోర్టుఫోలియో ఇన్వెస్టర్లు మార్కెట్లనుంచి జనవరిలో రూ.5,300 కోట్లు విత్‌డ్రా చేసుకున్నారు. వేచిచూసేధోరణితో ఉన్న ఇన్వెస్టర్లు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా వీటిని విత్‌డ్రా చేసుకునేందుకే నిర్ణయించారు. అంతకుముందు నికరంగా కేపిటల్ మార్కెట్లకు రూ.17వేల కోట్లు నిధులు కుమ్మరించారు. ఈక్విటీ, డెట్ మార్కెట్లు రెండింటిలోనూ ఈ నిధులు వచ్చాయి. నవంబరు, డిసెంబరునెలల్లో 17వేల కోట్లు వచ్చాయి. అక్టోబరునెలలో చూస్తే రూ.38,900 కోట్లు వెనక్కితీసుకున్నారు. డిపాజిటరీ గణాంకాలను పరిశీలిస్తే ఎఫ్‌పిఐలు నికరంగా 5264 కోట్లు ఈక్విటీల నుంచి, 97 కోట్లు డెట్‌రంగంనుంచి విత్‌డ్రాచేసుకున్నారు. దీనితో మొత్తంగాచూస్తే జనవరినెలలో 5361 కోట్లు వెనక్కిపోయాయి. వాస్తవానికి ఈ ఏడాది మార్కెట్లకు విదేశీ నిధుల రాక అంతంతమాత్రంగానే ఉంది. ఎక్కువగా వేచిచూసేధోరణితోనే ఉన్నారని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారు హిమంశు శ్రీవాస్తవ పేర్కొన్నారు. బజాజ్ కేపిటల్ సీనియర్ ఉపాధ్యక్షుడు అలోక్ అగర్వాలా మాట్లాడుతూ ఎఫ్‌పిఐల నిధుల రాక అనిశ్చితంగా ఉండవచ్చని వెల్లడించారు. రానున్న నెలల్లోకూడా ఇదే తీరు కనిపిస్తుందని వెల్లడించారు.

35 సంస్థల్లో వ్యూహాత్మక వాటా విక్రయం

◆ దీపమ్ ఆధ్వర్యంలో శరవేగంగా కసరత్తు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: బడ్జెట్‌లో పొందుపరిచిన పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం చేరుకునేందుకువీలుగా కేంద్ర ప్రభుత్వం దీపమ్ ఆధ్వర్యంలో 35 కేంద్ర ప్రభుత్వరంగ




సంస్థల్లో వ్యూహాత్మక వాటా విక్రయాన్ని ప్రతిపాదిస్తోంది. ఆర్థిక మంత్రిత్వశాఖ విధివిధానాలు రూపొందించి మొత్తం వ్యవధిని సైతం తగ్గించి తక్షణమే వాటా విక్రయాలను చేపట్టాలనినిర్ణయించింది. పవన్ హ్యాన్స్ విక్రయం పరంగాచూస్తే దీపక్ దీర్ఘకాలిక విక్రయ విధానాన్ని కుదిస్తోంది. కంపెనీ ఇక తక్షణమే విక్రయాలకు ఏకకాలంలో సిద్ధం అవుతుంది. దీపమ్ కార్యదర్శి అతను చక్రవర్తి మాట్లాడుతూ జాప్యం నివారించడం, దీర్ఘకాలిక విధివిధానాలను కుదించి లక్ష్యనిర్దేశిత ధరలో విక్రయించడంగా చెపుతున్నారు. నీతి ఆయోగ్ ఇటీవలే దీపమ్‌కు ఐదోజాబితాను అందచేసింది. లాభదాయక సంస్థలు, లాభదాయకత లేని సంస్థల జాబితాలను ఐదో జాబితా అందించింది. మొత్తం సిపిఎస్ఇలు 35 సంస్థల్లో వాటాలను విక్రయించాలనినిర్ణయించింద.ఇ ఐదోవిడతగా కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత వెనువెంటనే చేపడుతుంది. వ్యూహాత్మక వాటా విక్రయానికి ఎంపికచేసిన కంపెనీల్లో ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా అనుబంధ సంస్థ ఎఐఎటిఎస్ఎల్, డ్రెడ్జింగ్ కార్పొరేసన్, బిఇఎంఎల్, స్కూటర్స్ ఇండియా, భారత్‌పంప్స్ కంప్రెసర్స్, భంద్రావతి, సేలమ్ దుర్గాపూర్ సెయిల్ యూనిట్లను విక్రయిస్తుంది. ఇతర సంస్థలపరంగాచూస్తే హిందూస్థాన్ ఫ్లోరోకార్బన్, హిందూస్థాన్ న్యూస్‌ప్రింట్, హెచ్‌ఎల్ఎల్‌లైఫ్‌కేర్, సెంట్రల్ ఎలక్ట్రానిక్స్, బ్రిడ్స్ అండ్ రూఫ్ ఇండియా, నాగర్నార్ స్టీల్ ప్లాంట్ ప్రస్తుతం ఎన్ఎండిసి పరిధిలో ఉన్న యూనిట్, ఐటిడిసిపరిధిలోని సిమెంట్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలున్నాయి. దీపక్ కార్యదర్శి చక్రవర్తి వీటిపై ముందు వ్యూహాత్మక విక్రయానికి కసరత్తులు చేస్తున్నారు. ముందు వీటి విక్రయానికి ఆసక్తి ఉన్న బిడ్లను ఆహ్వానించాలనినిర్ణయించారు. ఆ తర్వాత బిడ్డింగ్ విధానాన్ని కూడా సత్వరమే పూర్తిచేసేందుకునిర్ణయించారు. ఎయిర్ ఇండియా పరంగా చూస్తే ఆర్థికఫలితాలు వచ్చేంతవరకూ వేచి చూస్తున్నారు. ప్రభుత్వం ప్రాథమికంగా 76శాతం వాటాలను కుదించాలని నిర్ణయించింది.జాతీయ సంస్థలో మొత్తంమేనేజ్‌మెంట్ నిర్వహణ ప్రైవేటుసంస్థలచేతుల్లోనికి వెళుతుండటంతో సిబ్బంది అంగీకరించలతేదు. సమ్మెసైరన్‌మోగించడంతో వెనక్కుతగ్గింది. అంతేకాకుండా కొనుగోలుదారు కంపెనీకి ఉన్న రూ.24వేల కోట్ల రుణభారం కూడా భరించాల్సి ఉంటుంది. అలాగే మరో ఎనిమిదివేల కోట్ల అప్పులు కూడా బాధ్యత తీసుకోవాలి. దీనివల్ల ఇన్వెస్టర్లు ముందుకురాలేదు. ఎయిర్ ఇండియాకు రుణభారం 55 వేలకోట్లవరకూ ఉంది. గతఏడాది మంత్రిల బృందంతో ఉన్న ప్యానెల్ రూ.29వేల కోట్లను రుణం తీర్చేందుకు ముందుకువచ్చింది. ఎయిర్ ఇండియా అసెట్‌హోల్డింగ్ కంపెనీద్వారా ఈ మొత్తం బదలీకి సుముఖత వ్యక్తంచేసింది. ఇక పవన్ హ్యాన్స్ పరంగాచూస్తే విక్రయాలు ముందుస్తుదశలో ఉన్నాయి. ప్రభుత్వం, ఒఎన్‌జిసి మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. హెలికాప్టర్ సేవలు కంపెనీ పవన్‌హాన్స్ ప్రభుత్వం, ఒఎన్‌జిసి జాయింట్ వెంచర్‌గా నడుస్తోంది. ప్రభుత్వానికి 51శాతం వాటా ఉంది. ప్రభుత్వరంగంలోని ఒఎన్‌జిసి 49శాతం వాటా ఉంది. పవన్ హ్యాన్స్‌కు 46 హెలికాప్టర్లు ఉన్నాయి.

టాప్ ఐదు సంస్థల్లో

రూ.65వేల కోట్లు పెరిగిన టర్నోవర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: బిఎస్ఇ సెన్సెక్స్‌లోని టాప్ పది బ్లూచిప్ కంపెనీల్లో ఐదు కంపెనీల మార్కెట్ విలువలు 65వేల కోట్లకుపైబడి పెరిగాయి. టిసిఎస్ వీటిలో అగ్రస్థానంలో నిలిచింది.



శుక్రవారంతో ముగిసిన వారంలో టిసిఎస్, రిలయన్స్, హిందూస్థాన్ యూనిలీవర్, ఐటిసి, ఇన్ఫోసిస్ వంటివి లాభాల్లో నడిస్తే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఎస్బిఐ, కోటక్ మహీంద్ర బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకులు నష్టాల్లోనే ముగిసాయి. మార్కెట్ విలువలపరంగా టిసిఎస్ 41,914.5 కోట్లకు పెరిగి 7,62,015.52 కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ విలువలు 11,511.39 కోట్లుపెరిగి 3,30,510.06కోట్లకు చేరింది. హిందూస్థాన్ యూనిలీవర్ 09,362.11కోట్లుపెరిగి రూ.3,88,825.07 కోట్లకు చేరింది. ఐటిసి సంస్థలు 1969.9 కోట్లు పెరిగి 3,43,965.03 కోట్లకు చేరితే రిలయన్స్ విలువలు 668.63 కోట్లుపెరిగి రూ.7,90,621.981 కోట్లకు చేరింది. ఇతరత్రాచూస్తే హెచ్డఇఎఫ్‌సి మార్కెట్ విలువలు 2854.33కోట్లు క్షీణించి 3,37,188.31కోట్లకు చేరింది.

ఐసిఐసిఐ బ్యాంకు విలతువలుసైతం 1657.93 కోట్లు క్షీణించి 2,28,361.75 కోట్లకు చేరింది. కోటక్ మహీంద్రబ్యాంకు 1344.92 కోట్లు క్షీణించి 2,40,006.82 కోట్లకు చేరింది. ఎస్బిఐ 847.84 కోట్లు క్షీణించి 2,53,726.02 కోట్లకు చేరింది. మార్కెట్ విలువలపరంగా హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకుకు 625.71 కోట్లు ఒఈణించి 5,69,029.07 కోట్లకు చేరింది. ర్యాంకులపరంగా రిలయన్స్ అగ్రస్థానంలో నిలిస్తే ఆ తర్వాత వరుసగా టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, హిందూస్థాన్‌యూనిలీవర్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, కోటక్‌మహీంద్రబ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకులు నిలిచాయి.

అస్తవ్యస్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు

◆ ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని పక్కా భవనాలు

◆ కేంద్రాలపై కొరవడిన పర్యవేక్షణ

ప్రభాతవార్త,ప్రతినిధి: వరంగల్ రూరల్ : స్త్రీ, శిశు సంక్షేమానికి ఎంతో వ్యయం వెచ్చిస్తున్నా ఆచరణలో ఆశించిన ప్రగతి సాధించడంలేదు. అంగన్‌వాడీ కేంద్రాలపై పర్యవేక్షణ కొరవడింది. ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని పక్కాభవనాలు, సగానికిపైగా అద్దెభవనాల్లో చాలీచాలని గదుల్లోనే కొనసాగుతు న్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు,బాలింతలు,3నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఒక పూట సంపూర్ణ భోజనం,నెలకు 30 గుడ్లు అందిస్తున్నారు. సఖీ కేంద్రం ద్వారా మహిళలు, బాలికలకు వైద్య సేవలు,పోలీసు సహాయం,కౌన్సిలింగ్,న్యాయ సహాయం, తాత్కాలిక వసతి కల్పిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన బేటి బచావో,బేటి పడావో లాంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. కేంద్రాలకు పక్కా భవనాలు లేవు, ఇరుకు గదుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. స్త్రీ,శిశుసంక్షేమం అంతా కాగితాలకే పరిమితమా?అని గ్రామీణ స్థాయిలో అమలు తీరును గమనిస్తే స్పష్టం అవుతోంది. ఈకేంద్రాలకు సకాలంలో పోషకాహారం అందడంలేదు.

వరంగల్ రూరల్ జిల్లా పరిధి మొత్తం 3 ప్రాజెక్టులు ఉన్నాయి. వీటిలో 918 అంగన్‌వాడీ కేంద్రాలు,684 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. జిల్లాలో 845 మంది అంగన్‌వాడీ సహాయకులు పనిచేస్తున్నారు. జయశంకర్(భూపాలపల్లి) జిల్లాలో మొత్తం 6 ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 1284 అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వీటిలో 1011 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. ఈకేంద్రాల్లో 1182 మంది అంగన్‌వాడీ సహాయకులు పనిచేస్తున్నారు. వరంగల్ అర్బన్ జిల్లాలో 3 ప్రాజెక్టుల కింద 789 అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వీటిలో 568 అంగన్‌వాడీ కార్యకర్తలు, 727 మంది అంగన్‌వాడీ సహాయకులు పనిచేస్తున్నారు. జనగాం జిల్లాలో మొత్తం ఐసీడిఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. 732 అంగన్‌వాడీ కేంద్రాలు, వీటిలో 517కుపైగా కార్యకర్తలు పనిచేస్తున్నారు. దాదాపు 674కుపైగా అంగన్‌వాడీ సహాయకులు విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ కార్యకర్తలకు చెల్లించే గౌరవ వేతనాన్ని రూ.10వేలకు పెంచిన విషయం తెలిసిందే. ఈ వేతనాలు రూ.12వేలకు పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

వరంగల్ రూరల్ జిల్లాలో మొత్తం 908 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 76 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు, నర్సంపేట ప్రాజెక్టు పరిధిలో 73 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయి. మిగతా 157 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దెభవనాల్లోనే నిర్వహిస్తున్నారు. పర్కాల్ ఐసిడిఎస్ పరిధిలో 44 సొంత భవనాలు కాగా,మిగతా 92 అద్దెభవనాల్లోనే వర్దన్నపేట ప్రాజెక్టు పరిధిలో 181 కేంద్రాలు అద్దెభవనాల్లోనే నిర్వహిస్తున్నారు. సుమారు 313 అంగన్‌వాడీ కేంద్రాలు వివిధ ప్రభుత్వ పాఠశాలలు భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఐసిడిఎస్ కింద ఆరోగ్య సేవలు, (ఆరోగ్యలక్ష్మి పథకం)ను అమలు చేస్తున్నారు. గతంలో రూరల్ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెకు రూ.600 చెల్లించగా ఇటీవలే ఈ అద్దెను రూ.వెయ్యి వరకు పెంచినట్లు సమాచారం. గర్భిణీ బాలింతలకు ఒక పూట భోజనంతోపాటు, ఉడికించిన కోడి గుడ్లు,ఇతర పౌష్టికాహారం అందిస్తున్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమాన్ని ఈశాఖ పరిధిలోనే అమలు చేస్తున్నారు. వయోవృద్ధు సంక్షేమానికి ఆశించిన కార్యక్రమాలు నిర్వహించడంలేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న నిధులపై సమగ్ర విచారణ జరిపితే అనేక అవకతవకలు వెలుగు చూస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

కొందరు అధికారుల నిర్లక్ష్యంవల్ల అంగన్‌వాడీ కేంద్రాలకు ఫీడింగ్ సరిగా సరఫరా కావడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల స్థానికేతరులు కార్యకర్తలు కావడంతో సకాలంలో కేంద్రాలకు హాజర కాలేకపోతున్నట్లు పలు మండలాల ప్రజలు వాపోతున్నారు. రూరల్ జిల్లాలో పనిచేసే కొందరు వరంగల్ నగరంలో మకాం ఉంటూ విధులకు హాజరు అవుతున్నారని, ఈవిధానం వల్ల కేంద్రాలపై అజమాయిషీ కొరవడుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును పర్యవేక్షించాల్సిన అధికారులు ఏదో మొక్కుబడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. వరంగల్ ఆర్జేడీ పరిధిలో ఉన్న జిల్లాల్లో అద్దెభవనాలే ఎక్కువగా



వరంగల్ రూరల్ జిల్లా కార్యాలయం

ఉన్నాయి. అస్తవ్యస్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను మెరుగు పర్చాల్సిన అత్యంతావశ్యకం ఎంతైనావుంది. ఉన్నాయి. ఈశాఖలో జరిగే బదిలీలు కూడా పారదర్శికంగా ఉంటంలేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

ఈ నెల నుంచే కిసాన్ సమ్మాన్‌నిధి అమలు



- ప్రతి రైతుకు రూ.6వేలు నేరుగా బ్యాంకు ఖాతాకే
- కేంద్ర ఆర్థికసేవల కార్యదర్శి సుభాష్ చంద్రగార్గ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 : కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన కిసాన్‌సమ్మాన్‌నిధిని ఈ ఫిబ్రవరినెలనుంచేప్రారంభించేందుకు నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలోనే ఈ పథకం ప్రారంభించేందుకు రూ.20వేల కోట్లు కేటాయించడంతో పిబ్రవరినుంచే రైతులకు ఆర్థికసాయం కింద నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమచేయాలనినిర్ణయించింది. ఈ పథకంద్వారా దేశంలో 12కోట్ల మంది సన్న చిన్నకారు రైతులకు మేలుజరుగుతుందని ప్రకటించిన కేంద్రం ఎన్నికల నోటిఫికేషన్‌వెలువడే లోపుగానే పథకంప్రారంభిస్తే ఎన్నికల సంఘం ఆంక్షల పరిధిలోనికి రాదని భావిస్తోంది. సాలుసరి రైతుకు ఆరువేల రూపాయలు కేటాయించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఐదెకరాలలోపు ఉన్న రైతులకు ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నారు. డిసెంబరు ఒకటవ తేదీనుంచే ఈపథకం అమలుచేస్తే మొత్తం రూ.20వేల కోట్లను ఖర్చుచేసేందుకు కేంద్రంముందుకువచ్చింది. భూరికార్డుల గణాంకాలుసైతం ఇందుకు పూర్తిగా అందుబాటులోనికి వచ్చాయి. సన్న చిన్నకారురైతుల సమాచారం తమ వద్ద పూర్తిగా ఉందని ఆర్థికసేవల కార్యదర్శి సుభాష్‌చంద్రగార్గ్ వెల్లడించారు. వ్యవసాయ జనాభా 2015-16 నివేదికనుగత ఏడాదే విడుదలచేసామని, వ్యవసాయశాఖపరంగా ఇందుకు సంబంధించిన పూర్తి కసరత్తులుజరుగుతున్నట్లు వెల్లడించారు. రికార్డుల్లో ఉన్నరైతాంగం కుటుంబాలు కేంద్రసాయం అందుకుంటాయని వెల్లడించారు. ఫిబ్రవరినెలనుంచే ఈ మొత్తాలురైతులకు అందుతాయని గార్గ్ వెల్లడించారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే రైతాంగానికి రూ.20వేల కోట్లు పంపిణీచేసేందుకు సంబంధించిన వ్యయ అనుమతిని తీసుకుంటామని ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ఈనెల 13వ తేదీతోనేముగుస్తాయని ఈలోపే అనుమతులు తీసుకుంటామన్నారు. పిఎం కిసాన్ పథకాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. పరిపాలనాపరంగా అనుమతులు అవసరం అవుతాయి. వ్యవసాయ శాఖపరంగా ఇప్పటికే తన కార్యాచరణ వేగవంతం చేసిందన్నారు. వ్యవసాయ జనాభా గణాంకాల ఆధారంగా వీటిని అందచేస్తామన్నారు. జనాభాపరంగాచూస్తే 0.5 హెక్టార్లు, 0.5నుంచి ఒక హెక్టారు, ఒకటినుంచి రెండు హెక్టార్లు, 2-4 హెక్టార్లుగ్రూపులుగా విభజించినట్లు వెల్లడి అయింది. దేశంలో ఉన్న ప్రతి చిన్న మొత్తం భూమిని సైతం పరిగణనలోనికి తీసుకున్నామని, ప్రభుత్వం ఉన్న భూమి గణాంకాలుప్రస్తుతం సాగుకు యోగ్యంగా ఉన్నవేనన్నారు. తాత్కాలిక బడ్జెట్‌పరంగా చూస్తే రుణాలపై వడ్డీ రాయితీ కొనసాగిస్తామని, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖలరైతులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. బడ్జెట్‌కేటాయింపులు వ్యవసాయ అనుబంధ రంగాలకు 1,49,981 కోట్లు కేటాయించామని, సవరించిన అంచనాల్లో 86,602 కోట్లకంటే కేటాయింపులు పెంచినట్లు వెల్లడించారు. ఇక ఎ రువుల సబ్సిడీ కూడా రూ.74,986 కోట్లుగా ఉందని, వచ్చే ఆర్థికసంవత్సరంలో ఈమొత్తం అమలవుతుందని, ప్రస్తుత బడ్జెట్‌లో 70,075కోట్లు కేటాయించినట్లు ఎస్‌సి గార్గ్ వెల్లడించారు. మొత్తంమీద ఓటుబ్యాంకుకు గండిపడకుండా కేంద్రం ఫిబ్రవరినుంచే కిసాన్ సమ్మాన్‌నిధిని అమలుకు రంగంసిద్ధంచేసింది.



పదో తేదీ తర్వాత సీట్లపంపకంపై చర్చలు

కర్ణాటక కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వేణుగోపాల్

మంగుళూరు, ఫిబ్రవరి 3 : లోక్‌సభ ఎన్నికలకు జెడిఎస్, కాంగ్రెస్‌లమధ్య సీట్ల పంపకాలు ఈనెల పదవ తేదీ తర్వాత చర్చలు ప్రారంబం అవుతాయని ఎఐసిసి కార్యదర్శి కర్ణాటక ఇన్‌ఛార్జి కెసివేణుగోపాల్ వెల్లడించారు. మంగుళూరులో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి వర్గాలు కుమ్ములాటలులేవని అన్నారు. ఒకే కుటుంబంలా కొనసాగుతున్నామని, ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలోనే కొనసాగుతున్నట్లు స్పష్టంచేసారు. పార్టీలో కుమ్ములాటలు, వర్గాలున్నాయన్న వార్తలు నిరాధారమైనవన్నారు. ముఖ్యమంత్రికుమారస్వామిపట్ల తమకు ప్రగాఢ విశ్వాసం ఉందని, జెడిఎస్ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పనిచేస్తుందని, పూర్తికాలం కొనసాగుతుందని ధీమా వ్యక్తంచేసారు. ప్రభుత్వంలో సమన్వయం కొరవడిందన్న వార్తలు నిరాధారమన్నారు. సంకీర్ణప్రభుత్వం ప్రారంభం అయినరోజునుంచే ఈ విమర్శలు వెల్లువెత్తాయని వేణుగోపాల్ పేర్కొన్నారు. బిజెపి రాష్ట్రంలో ఆపరేషన్ లోటస్ కొనసాగిస్తోందని, సొమ్ములు, అధికారం ఇచ్చేందుకు ఎమ్మెల్యేలనుప్రలోభ పెడుతున్నారని అధికారంకోల్పోయి నిస్పృహతో ఉన్నారని ఎఐసిసి ఇన్‌ఛార్జి ఎద్దేవాచేసారు. ఢిల్లీలో కూర్చుని రాజకీయాల్లోనైతికతను వల్లెవేసుత్న్నఆ్నరని, మరోవైపు రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకునేందుకు చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్నారని వేణుగోపాల్ విమర్శించారు. కర్ణాటకలో మా ఎమ్మెల్యేలపై తమకు అచంచల విశ్వాసం ఉందన్నారు. కెపిసిసి అధ్యక్షుడు దినేస్ గూండూరావుమాట్లాడుతూ సోమవారం బెంగళూరులో జరిగే హిందూమహాసభ చర్యలకు నిరసనగా తాము నిరసనప్రదర్శన చేస్తామని వెల్లడించారు. గాంధీని హత్యచేసిన గాడ్సే సంఘటనను పురస్కరించుకుని యుపిలోని అలిఘర్‌లో హిందూమహాసభ మహిళానేత గాంధీ బొమ్మను షూట్‌చేయడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

కుంభమేళాలో పోటెత్తిన భక్తులు

- మౌని అమావాస్యరోజున పవిత్రస్నానాలు

ప్రయాగరాజ్, ఫిబ్రవరి 3 : మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగరాజ్ కుంభ్‌మేళాలో పవిత్రస్నానం ఆచరించేందుకు భక్తులు తండోపతండాలుగా వచ్చారు. లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో పోలీసులు సుమారు 40 వరకూ పోలీస్‌స్టేషన్లు ఏర్పాటుచేసి యాత్రికులను క్రమబద్ధీకరించారు. ఆదివారం మౌని అమావాస్య కావడంతో రోజంతా పూర్తి మౌనం పాటించి భక్తులు నిష్టగా కొనసాగుతారు. కుంభ్‌సమయంలో ఈ పవిత్ర సందర్భం రావడంతో సుమారు మూడుకోట్లమందికిపైగా ఒక్కరోజే పవిత్ర త్రివేణీ సంగమంలో స్నానాలు చేసినట్లు అధికారులు చెపుతున్నారు. ఆదివారం వచ్చిన ఈ పర్వదినంకోసం పోలీసులు పది జోన్లుగాను, 25 సెక్టార్లుగా విభజించారు. అదనపు సూపరింటెండెంట్ స్థాయి అధికారులే మొత్తం పర్యవేక్షణచేసారు. 40 పోలీసు స్టేషన్లు, 58 పోలీస్‌ఔట్‌పోస్టులు ఏర్పాటుచేసారు. కుంభ్‌మేళా ప్రారంభం అయిన తర్వాత మౌని అమావాస్య సందర్భంగా పవిత్రస్నానం ఆచరించే ముఖ్య దినాల్లో మైఊడోదిగా వచ్చింది. గతనెల 15వ తేదీనుంచి ప్రారంభం అయిన నాటినుంచి పుణ్యదినాల్లో పవిత్రస్నానాలకోసం భక్తులు లక్షలాదిగా వస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 43 అగ్నిమాపక స్టేషన్లు, 15 ఉప కేంద్రాలు, 40 ఫైర్‌వాచ్‌టవర్లు, 96 కంట్రోల్ వాచ్‌టవర్లు ఏర్పాటుచేసారు. మొత్తం 440 సిసిటివి కేమేరాల నిఘానీడలో కుంభమేళా నిర్వహణ సాగుతోంది. తక్షణ కార్యాచరణకోసం కమాండ్‌కంట్రోల్‌కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. 12 వైర్‌లెస్‌గ్రిడ్‌లను సైతం ఏర్పాటుచేసారు.



భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోం

పాక్ విదేశాంగ మంత్రి ఖురేషి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకునే ఉద్దేశ్యం పాకిస్తాన్‌కు లేదని పాక్ విదేశాంగమంత్రి షామువ్మాద్ ఖురేషీ పేర్కొన్నారు. అయితే ఇటీవల వేర్పాటువాదనేత హురియత్‌నేత మీర్వాయిజ్‌తో టెలిఫోన్‌సంభాషణలను పెద్దదిగా చేయవద్దని ఆయన భారత్‌కు సూచించారు. తన టెలిఫోన్‌సంభాషణలను శాంతిభద్రతలకు ముడిపెట్టవద్దని ఆయన అన్నారు. గతనెల 30వ తేదీ భారత్ పాకిస్తాన్ రాయబారి సొహైల్ మహమూద్‌ను పిలిపించి ఖురేషి టెలిఫోన్ సంభాషణలు చూస్తే భారత్ ఐక్యతకు భంగం కలిగించేవిగా ఉన్నాయని, భారత సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసేవిగా ఉన్నాయని వెల్లడించింది. విదేశాంగశాఖ కార్యదర్శి విజయ్‌గోఖలే ఈసందర్భంగా ఖురేషిని హెచ్చరించారు. ఇలాంటి వైఖరి భవిష్యత్తులో సమస్యలు తెచ్చిపెడుతుందని అన్నారు. దీనిపై పాక్ మంత్రి శనివారం మాట్లాడుతూ పాకిస్తాన్‌కు భారత్ అంతర్గతవ్యవహారాల్లో జోక్యంచేసుకోవాలరన్న ఆసక్తి లేదని అదేవిధంగా భారత్‌కూడా ఇస్లామాబాద్‌నే అన్ని సమస్యలకు నిందించడంమానుకోవాలని సూచించారు. మీర్వాయిజ్‌తో తాను మాట్లాడిన సందర్భాన్ని భూతద్దంలో చూడవచ్చని అన్నారు. భారత్‌తోచర్చల ద్వారానే కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించుకునే లక్ష్యంతోఉన్నామని, భారత్ మాత్రం సమస్యాత్మకం చేస్తోందని ఖురేషి పేర్కొన్నారు. సమస్యలు భారత్‌నుంచే వస్తున్నాయని, పాకిస్తాన్‌పాత్ర ఎంతమాత్రం లేదని అన్నారు. కాశ్మీర్‌సమస్యపై తాను ఇటీవలి లండన్‌పార్లమెంటులో ప్రత్యేకంగాప్రస్తావిస్తానని వెల్లడించారు. భారత్‌లోని ఎన్నికలు అంతర్గత వ్యవహారమని, ఇస్లామాబాద్ కొత్తప్రభుత్వంతో కూడా చర్చలుజరుపుతుందని, అదికూడా పాకిస్తాన్‌తో కలిసి పనిచేయాలని భావిస్తేనే ముందుకు వస్తామని పేర్కొన్నారు. చర్చలు, ఉగ్రవాదం ఒకేబాటలో నడవలేవని భారత్ గతంలోనే పాక్‌కు స్పష్టంచేసింది. కొత్తప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అనేక దేశాలతో దౌత్యసంబంధాలను పాకిస్తాన్ మెరుగుపరుచుకున్నది. సౌదీ రారాజు పాకిస్తాన్‌కు ఈనెలలోనే వస్తున్నారని, ఆయన పర్యటనతో కొత్త ఒప్పందాలు చేసుకుంటామని వెల్లడించారు. కాశ్మీర్‌స మస్యపై పాకిస్తాన్ చేపట్టిన కార్యాచరణను మీర్వాయిజ్‌కు టెలిఫోన్‌లో ఖురేషి వివరించడాన్ని భారత్ తీవ్రంగా అభ్యంతరం పెట్టింది. జమ్ముకాశ్మీర్ భారత్‌లోని అంతర్భాగమని, ఎలాంటి రాజీపడే ప్రశ్నేలేదని భారత్ విదేశాంగశాఖ స్పష్టంచేసింది. జమ్ముకాశ్మీర్‌సమస్యలపై పాకిస్తాన "జోక్యం విబేదిస్తామని పాకిస్తాన్ హైకమిషనర్‌కు భారత్‌స్పష్టంచేసింది. కాశ్మీర్ సమస్యను పరిష్కరించకుండా ఈ ఉపఖండంలో శాంతి నెలకొనడం కష్టమేనని పాకిస్తాన్‌లోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఒక సంయుక్త డిక్లరేసన్‌ను ప్రకటించాయి. పాకిస్తాన్‌ప్రభుత్వం ఇందుకు సంబంధించి స్పష్టమైన విదేశాంగ విధానాన్ని కొనసాగించాలని, కాశ్మీర్ దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి కృషిచేయాలని డిక్లరేషన్‌లోప్రకటించాయి.

ఔను..ఈ ఐఎఎస్‌లు ప్రేమలోపడ్డారు..!



గౌతమ్



అశ్వథి

బెంగళూరు, ఫిబ్రవరి 3: ఈ యువ ఐఎఎస్ అధికారులు ఇద్దరూ ప్రేమలో పడ్డారు. ఒకరినొకరు అర్ధంచేసుకున్నారు. విధినిర్వహణలో నిరంతరం ఎంతో బిజీగా కనిపించే వీరిద్దరిలోను ప్రేమ చిగురించింది. విశేషం ఏమిటంటే ప్రేమికులరోజుననే వీరిద్దరూ పెళ్లిచేసుకోవాలని భావించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసకు చెందిన గౌతమ్ కర్ణాటకలోని దావణగెరె జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. 2008లో సివిల్స్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 23వ ర్యాంక్ సాధించారు. 2009 కర్ణాటక బ్యాచ్ ఐఎఎస్ అధికారిగా కొనసాగుతున్నారు. దావణగేరేలోనే పనిచేస్తున్న మరో ఐఎఎస్ అధికారిణి అశ్వథితో ప్రేమలో పడ్డారు. జిల్లాపరిషత్ సిఇఒగా పనిచేస్తున్న అశ్వథి కేరళ రాష్ట్రానికి చెందిన యువతి. విధినిర్వహణలో భాగంగా వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో వీరిద్దరూ కలిసి పనిచేయాలిసి వచ్చింది. ఆసమయంలో వీరిద్దరిమధ్య ప్రేమచిగురించింది. అయితే ఇరువురి కుటుంబాలపెద్దలను ఒప్పించడంలో వీరిద్దరు సఫలీకృతులయ్యారు. అందుకు మరో ఐఎఎస్ అధికారి వీరి ప్రేమకు అండగానిలిచి కుటుంబసభ్యులతో పెళ్లికి ఒప్పించారు. ఈనెల 14వ తేదీ ప్రేమికుల రోజు సందర్భంగా వీరి పెళ్లి జరుగతున్నది. కేరళలోని కాలికట్‌లో వీరిద్దరు ఒక్కటి అవుతున్నారు. 17వ తేదీ గౌతమ్ తన స్వగ్రామంలో విందుకార్యక్రమం ఏర్పాటుచేసారు. ఎందరో యువ ప్రేమి కులకు వీరి ప్రేమ ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

నాకేం జరిగినా అందుకు బాధ్యత ప్రధాని మోడీదే

సామాజిక ఉద్యమకారుడు అన్నాహాజారే



రాలేగావ్(మహారాష్ట్ర) ఫిబ్రవరి 3 : లోకాయుక్త, లోక్‌పాల్‌వ్యవస్థలను ఏర్పాటుచేయాలని రైతులకు కనీస మద్దతుధరలు కల్పించాలని డిమాండ్‌చేస్తూ నిరాహారదీక్ష ప్రారంభించిన సామాజిక ఉద్యమకారుడు అన్నాహాజారే తనకు ఏదైనా జరిగితే అందుకు ప్రధాని నరేంద్రమోడీయే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామం రాలేగావ్‌సిద్దిలో నిరవధిక నిరాహారదీక్షచేస్తున్న సంగతి తెలిసిందే. అవినీతి వ్యతిరేకపోరాటంలో తనకు ఏంజరిగినా ప్రజలు ప్రధాని నరేంద్రమోడీనే నిలదీస్తారని హెచ్చరించారు. లోక్‌పాల్ లోకాయుక్తల నియామకాల్లో జాప్యాన్ని నిరసిస్తూ గత బుధవారంనుంచి తన స్వగ్రామంలోనే నిరవధిక దీక్షను ప్రారంభించినసంగతి తెలిసిందే. దేశంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులకు వ్యతిరేకంగాపోరాడిన వ్యక్తిగా ప్రజలు తనను గుర్తుంచుకుంటారని, కానీ అగ్నికి ఆజ్యంపోసిన నేతగా కాదని అన్నారు. తనకు ఏంజరిగినా మోడీనే నిలదీస్తారని అన్నారు. లోక్‌పాల్ లోకాయుక్తను నియమిస్తేప్రధాని, ముఖ్యమంత్రినిసైతం విచారించవచ్చునని అన్నారు. అందువల్లనే రాజకీయ పార్టీలు ఈవ్యవస్థను అమలులోనికి తీసుకురావడానికి వెనుకంజవేస్తున్నాయన్నారు. అన్నాహాజారే దీక్ష పట్ల ప్రధాన మంత్రి సరిగ్గా స్పందించడంలేదని ఆయన అనుచరులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. గ్రామానికి చెందిన పలువురు శనివారం గ్రామంలో నిరసనప్రదర్శనలు చేపట్టారు. కొందరు యువకులు, మహిళలు స్థానికంగా ఉన్న ఓ టవరు ఎక్కి తమనిరసనను వ్యక్తంచేసారు. నిరాహారదీక్ష నిర్వహిస్తానని అన్నాహాజారే గతనెల ఒకటవ తేదీనే ప్రధానికి లేఖరాసారని వారన్నారు. స్పందించిన ప్రధానమంత్రి కార్యాలయం కేవలం ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపిందని ఇది అన్నాహాజారే దీక్షను అవమానించడమేనని ఆయన పేర్కొన్నారు.



పౌరసత్వబిల్లుకు నిరసనగా పద్మశ్రీని వెనక్కిచ్చిన మ్యూజిక్ డైరెక్టర్...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 : మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వబిల్లు ఆమోదంపై బిల్లుకు వ్యతిరేకంగా పలువురు పలు విధాలుగా తమ నిరసనను తెలియజేస్తున్నారు. ఇప్పటికే పౌరసత్వ బిల్లు లోక్‌సభ ఆమోదానికి వ్యతిరేకంగా మణిపూర్‌లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలోనే ప్రముఖ మణిపురి డైరెక్టర్, మ్యూజిక్ కంపోజర్ అరిబమ్ శ్యామ్ శర్మ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన పౌరసత్వ బిల్లుకు నిరసనగా తనకు ప్రభుత్వం అందించిన అవార్డు పద్మశ్రీని వెనక్కి ఇచ్చేశారు. అరిబమ్ శ్యామ్ శర్మ సినీరంగానికి చేసిన సేవకు గాను ఆయన 2006లో పద్మశ్రీ అవార్డుని అందుకుఅన్నరు. ఇంఫాల్‌లో మీడియాతో మాట్లాడిన అరిభం శ్యాం ప్రస్తుత పరిస్థితుల్లో మణిపూర్ ప్రజలకు రక్షణ అవసరమని...కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర, ఈశాన్య రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని లేకపోతే కేంద్రంపై వ్యతిరేకత వ్యక్తమవుతుందిన ఆయన వెల్లడించారు.

ఈశాన్య రాష్ట్రాల్లో ఈబిల్లుపై వెల్లువెత్తుతున్న ఆందోళనలు...

పాకిస్తాన్, ఆఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి భారత్‌కు వచ్చే ముస్లిమేతరులకు పౌరసత్వం కల్పించేందుకు ఉద్ధేశించినది ఈ జాతీయ పౌరసత్వ బిల్లు. దీనిపై ఇప్పటికే లోక్‌సభ ఆమోదించింది. రాజ్యసభలో ఆమోదం కోసం వేచి ఉన్న ప్రతిపాదిత బిల్లుపై ఈ పౌరసత్వబిల్లుపై ఈశాన్య రాష్ట్రాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఫిబ్రవరి 4న జాతీయ పౌరసత్వ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త నిరసన చేపట్టనున్నట్లు సిపిఎం ప్రకటించింది. జాతి, మత, కుల, సాంస్కృతిక వైవిధ్యాలకు అతీతంగా ప్రజలందరికీ పౌరులందరికీ పౌరసత్వం కల్పించాలన్న రాజ్యాంగ మూలసూత్రాన్ని ఈ పౌరసత్వ బిల్లు ఉల్లంఘిస్తోందని చెబుతున్నారు. బిజెపి రాజకీయ లబ్ధి కోసం మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ విచ్ఛిన్న రాజకీయాలకు పాల్పడుతోందని కాం గ్రెస్ అధ్యక్షులు రాహుల్ గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ బిల్లుపై ఈశ్యాన య రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళనలను రేకెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో పద్మశ్రీని మ్యూజిక్ డైరెక్టర్ వెనక్కిచ్చి నిరసన తెలపడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

దుబాయ్ పర్యటనకు బయిల్దేరిన పోప్

దుబాయ్ : క్రైస్తవ మతగురువు పోప్ ఫ్రాన్సిస్ ఆదివారం చారిత్రక పర్యటనకు బయిల్దేరారు. దుబాయ్‌లో జరగనున్న ఇంటర్ ఫెయిత్ కాన్ఫరెన్స్‌కు ఆయన హాజరు కానున్నారు. ఈ సదస్సుకు హాజరు కావాలని అబుదాబీ యువరాజు షేక్ మహ్మద్ బిన్ జయేద్ ఆల్ నెహ్యాన్ ఆయన్ను ఆహ్వానించారు. ఆయన ఇప్పటికే వాటికన్ సిటీ నుంచి ప్రత్యేక విమానంలో బయిల్దేరారు. మంగళవారం జరగనున్న ఈ సదస్సుకు దాదాపు లక్షా 20వేల మంది హాజరవుతారని అంచనా. సోదరభావం, సహనశీలతలకు నిదర్శనంగా ఉండేందుకు ప్రయత్నిస్తోంది. వివిధ సంస్కృతులు కలిపే ప్రదేశం " అని పోప్ దుబాయ్‌కు కితాబిచ్చారు. తన పర్యటనలో భాగంగా కైరోకు చెందిన ఆల్-ఆజ్మర్ మసీదు ఇమామ్‌తో కూడా బేటీ కానున్నారు.

ఎందుకింత ప్రాధాన్యం : యెమన్‌లో జరుగుతున్న యుద్దాన్ని ఇప్పటికే చాలా ఖండించారు. ఈ యుద్ధంలో భాగంగా సౌదీతోపాటు యూఏఈ కూడా యెమన్‌పై దాడులు నిర్వహిస్తోంది. గత ఏడాది పోప్ మాట్లాడుతూ యెమన్‌లో మానవీయత దిగజారకుండా కాపాడుకోవాలని అంతర్జాతీయ సమాజాన్ని ఆయన కోరారు. ఈనేపథ్యంలో పోప్ ఇక్కడికి రానుండటం విశేషం. యూఏఈలో దాదాపు 10లక్షల మంది రోమన్ కేథలిక్‌లు ఉన్నారు. వీరిలో అత్యధిక మంది భారత్, ఫిలిప్పిన్స్ నుంచి వచ్చినవారే.

కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ప్రియాంక ?



బెంగుళూరు : కాంగ్రెస్ పార్టీ తరుపున ఉత్తరప్రదేశ్ తూర్పు విభాగ వ్యవహారాల బాధ్యతలు చేపట్టిన ప్రియాంక గాంధీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో కూడా ప్రచారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు కర్ణాటక రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్ హెచ్.కె.పాటిల్ తెలిపారు. త్వరలో ఇందుకు సంబంధించిన తేదీలను ప్రకటిస్తామన్న పాటిల్...మేనిఫెస్టోపై ఇప్పటికే కసరత్తు ప్రారంబమైనట్లు వెల్లడించింది. 1999లో లోక్‌సభ ఎన్నికల్లో సోనియాగాంధీ కర్ణాటకలోని బళ్లారి స్థానం నుంచి పోటీ చేశారు. ఈఎన్నికల్లోనే ప్రియాంక గాంధీ తొలిసారి ప్రచారం నిర్వహించారు. నాటి ఎన్నికల్లో సోనియా గాంధీ భాజపా నేత సుష్మాస్వరాజ్‌పై విజయం సాధించింది.

కుటుంబాన్నే నడపలేనివారు దేశాన్నేం బాగుచేస్తారు?

సోషల్‌మీడియాలో గడ్కరీ వ్యాఖ్యల హల్‌చల్

నాగ్‌పూర్, ఫిబ్రవరి 3: ప్రధానినరేంద్రమోడీ వ్యక్తిగత జీవనశైలిపై కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ చేసిన పరోక్ష వ్యాఖ్యలు ఇపుడు సోషల్ మీడియాలో హల్‌చల్‌చేస్తున్నాయి. నాజీవితాన్ని దేశానికి అంకితం చేద్దామనుకుంటున్నానని చెప్పే చాలామందితో మాట్లాడానని ఒక వ్యక్తితో మాట్లాడినపుడు నువ్వు ఏంచేస్తావని అడిగానని ఆతడి కుటుంబ వివరాలగురించి ఆరాతీసానని, దుకాణం నడవకపోవడంతో దాన్ని మూసేసానని అతడు చెప్పాడని కేంద్రమంత్రి వెల్లడించారు. భార్య పిల్లలు ఉన్నట్లు చెప్పాడని, నువ్వుముందు ఇంటిగురించి పట్టించుకోమని చెప్పానని ఎందుకంటే ఇంటిని సక్రమంగా నడపలేనివాడుదేశాన్నేంబాగుచేస్తాడని ప్రశ్నించానని కేంద్రమంత్రి పేర్కొనడం పరోక్షంగా నరేంద్రమోడీని ఉద్దేశించి అన్నట్లుగాప్రచారం జరుగుతోంది. మొదట మీగురించి మీ కుటుంబం పిల్లలగురించి ఆలోచించండి ఆ తర్వాత పార్టీ దేశం గురించి ఆలోచించండి అని నితిన్ గడ్కరీ అన్నట్లుగా విస్తృత ప్రచారంలోనికి వచ్చింది. నాగపూర్‌లోజరిగిన అఃలభారత విద్యార్థి పరిషత్ మాజీ నేతలసమావేశంలో మాట్లాడిన గడ్కరీ కొన్ని కీలక వ్యాఖ్యలుచేసారని ఈ వార్త కథనం సారాంశం. ఇవేకాకుండా గడచిన కొన్ని రోజులక్రితం కూడా గడ ్కరీ కొన్ని కీలక వ్యాఖ్యలుచేసారని ప్రజలను ఊహల్లో విహరింపచేసే నాయకులు తమ హామీలను నిలబెట్టుకోలేకపోతే ప్రజలు వారిని తరిమి కొడతారంటూ వ్యాఖ్యలుచేసారు. ఈ రెరండు వ్యాఖ్యలపైనా పార్టీపరంగా కూడా పెద్ద దుమారమే రేగింది. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రధాన హామీలను నెరవేర్చలేదంటూ ఎన్‌డిఎ మిత్రపక్షాలు, పలు హిందూసంఘాలే ఆరోపణలు గుప్పిస్తున్న నేపథ్యంలో గడ్కరీ ఈ వ్యాఖ్యలుప్రధాని నరేంద్రమోడీ, బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాలనుద్దేశించిచేసారన్న ప్రచారంసోషల్‌మీడియాలో హల్‌చల్‌చేస్తోంది. పార్టీ కేడర్‌నుసైతం విస్మయ పరుస్తోంది.





Career

విద్య-ఉపాధి-వికాసం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో అద్భుత అవకాశాలు



ఎవరికైనా భవిష్యత్తును తెలుసుకోవటం ఇష్టమే. దానిలో భాగంగా మీ ఇంట్లోని వస్తువుల బాగోగులు, అంతేకాకుండా మీకు భవిష్యత్తులో రాబోయే జబ్బులు మందే తెలిస్తే చాలా బాగుంటుంది కదా. అవన్నీ ఇప్పుడు నిజంగానే జరుగుతున్నాయి. ఆదంతా కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మహిమే ఈ ఆధునిక టెక్నాజీ కొత్త కొత్త కోర్సులకు, భారీ సంఖ్యలో ఉద్యోగాల సృష్టికి కారణమవు తోంది. కుట్టు మెషినన్, చేతి గడియారం, ఫ్యాక్టరీల్లో యంత్రాలు, స్మార్ట్‌ఫోన్.. ఇవన్నీ మెషిన్ల కిందకే వస్తాయి. గత 200-300 ఏళ్ల నుంచి ఇవి మనిషి శ్రమను తగ్గిస్తున్నాయి. ఇవన్నీ మనం ఏం చేయించాల నుకుంటు న్నామో అవి చేస్తున్నాయి. ఉదాహరణకు-మనం బ్రేక్ వేస్తే కారుఆగడం, ఆక్సిలరేటర్ నొక్కితే ముందుకు వెళ్లడం లాంటివి, ఫోన్ విషయానికొస్తే మనం కాల్ నొక్కితే అవతలి వ్యక్తికి ఫోన్ వెళుతుంది. లేదంటే లేదు. ఇవన్నీ మనం చెబితే చేస్తాయి. వాటంతట అవి చేయలేవు.ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్ ఉద్దేశం(ఎఐ) ఎమిటంటే ఫ్యాక్టరీలో ఉపయోగించే యంత్రాల నుంచి ఏ మెషిన్ అయినీ స్మార్ట్ చేయడం లేనిది ఇంటెలిజెంట్ చేయడం. ఒకరకంగా తెలివితేటలను వాటిలో పెట్టడం. అది కోడింగ్ ద్వారా సాధ్యమవుతుంది. దీనిలో కొంత మాథమెటిక్స్, కోడింగ్ ఉంటాయి. వీటిని ఉపయోగించి ఒక యంత్రానికి తెలివితేటలను ఇవ్వడమే ఏఐ ముఖ్యోద్ధేశం ఇది గత పదేళ్లలో వచ్చేసిన సబ్జెక్టేమీ కాదు. దీనిపై పరిశోధన 60 ఏళ్ల క్రితం నుంచేప్రారంభమైందా. మెషిన్ లర్నింగ్, డిప్ లర్నింగ్ ఎఐలో ఉపవి భాగాలు. డేటా సైన్స్ ఎఐలో ఉండే చాలా కాన్సెప్టులను వాడుకుంటుంది. కంప్యూటర్ సైన్స్‌లోని వివిధ సబ్జెక్టులను తెచ్చుకుంటుంది. ఆనందం నుంచి ఆరోగ్యం వరకు! ఈ మధ్య కాలంలో వచ్చిన ఆండ్రాయిడ్, స్మార్ట్‌ఫోన్లలో.. దానిలో ఫోటో తీసేటపుడు ముఖాలను గుర్తించి, అక్కడ లైటింగ్ ఎక్కువ పడేలా చేయడం గమనించే ఉంటారు. ఇది ఎఐ వల్లే సాధ్యం. అలాగే యూట్యూబ్‌లో ఒక పాటను చూస్తుంటే దానికి సంబంధమున్న మ్యూజిక్ డైరెక్టర్, యాక్టర్, డైరెక్టర్, మెలోడి, అదే సినిమాకు చెందిన వేరేపాట ఇలా ఏదో ఒకదానితో పోలివుండే పాటలన్నింటిని చూపిస్తుంది. ఆటోప్లే ఆప్షన్‌ను ఎంచుకుంటే ఒకదాని తరువాత ఒక పాట వస్తుంది కదా? ఇవన్నీ ఎఐ వల్లజరుగుతున్నవే!

ఫార్మస్యూటికల్ సంస్థల విషయంలో ముఖ్యంగా క్యాన్సర్ గుర్తింపు దాని డయాగ్నొసిస్‌కు ఎఐను ఇప్పటికే వాడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల జెనెటిక్, మాలిక్యులర్ డేటా ఇలా సమాచారాన్ని అంతటిని సేకరించి, వాటిలో ఎఐను ఉపయోగాంచి రోగనిర్ధారణ, నివారణ చర్యలు చేపడుతున్నారు. ఈ విధానం ద్వారా చాలా త్వరగా, కచ్చితంగా క్యాన్సర్ నార్ధారణ సాధ్యమవుతోంది. ఉదాహరణకు చర్మంపై ఉండే ఒక చిన్నదద్దుర్లు వంటి వాటిని ఫోటో తీసి, పరీక్షించుకుంటే అది చర్మ క్యాన్సర్ అవునో కాదో ఖచ్చితంగా ఎఐ ద్వారా నిర్ధారించగల సిస్టమ్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి.

ఈ మూడింట్లోనే గిరాకీ డేటా అనాలిసిస్, మెషిన్ లర్నింగ్.. ఇవి నేర్చుకోవాలి. ఈ మూడు ఏరియాల్లోనే ఉద్యోగాలకు గిరాకీ ఎక్కవ ఉంది. మెషిన్ లర్నింగ్ ఎఐలలో రియల్ వరల్డ్ అంధాలపై ప్రాజెక్టులు చేయటం చాలా అవసరం. ప్రాజెక్టులు చేయకపోతే అభ్యర్థి నేర్చు కున్నదేమిటో ఎవరికి తెలియదు. దాన్నిరిక్రూటర్‌కు చూపిం చుకోలేక పోతారు. క్లుప్తంగా చెప్పాలంటే.. కొంత బేసిక్ మాథ్స్, ప్రోగ్రామింగ్ ఫైథాన్‌లోని కొంత థియరీ ఎక్కువ ప్రాక్టికల్ పరిజ్ఞానం. డేటా ఎనాలిసిస్, మెషిన్ లర్నింగ్ , డిప్ లర్నింగ్ నేర్చుకోవాలి. ఈ టెక్నాలజీలు/ టెక్నిక్కులు వాడి ఐదు ప్రాజెక్టులు చేయడం మంచిది ఇలా చేస్తే ఈ రంగంలో విజయవంతంగా ప్రవేశించగలుగుతారు!

ప్రతి రంగంలోకి..! ఒక ఆకు మీద ఏదో చీడో పిడో ఉంది. ఒక్క ఫోటో తీసి ఇస్తే విశ్లేషించి ఏ మందు ఎంత మోతాదులో వాడాలో వంటి పరిష్కారాలను కూడా సూచిస్తుంది. ఏఐ మొంటాసో వంటి పెద్ద సంస్థలు ఇప్పుడు దీన్ని ఉపయోగిస్తున్నాయి. మనం ప్రయాణించే కారు హఠాత్తుగా ఆగిపోతే ఎంత హైరానా పడతామో దాదాపు అందరికి తెలిసే ఉంటుంది. కానీ మన కారుకి ఇంకొన్ని రోజుల్లో ఫలానా సమస్య రాబోతోందని ముందే తెలిస్తే ఆ బాధలన్నీ తప్పుతాయి. కదా ఆ పనిని ఎఐ చేస్తుంది. బిఎండబ్ల్యూ, వెర్సిడిస్ వంటి పెద్ద సంస్థల్లో ఈ విధానా న్ని ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. మనిషి లేకుండా కారు వెళ్లడాన్ని పదేళ్ల క్రితం ఎవరైనా ఊహిచారా.. ఆలోచించ డానికే భయపడి ఉంటారు. మరి ఇప్పుడు ఒక సాధారణ బిటెక్ విద్యార్థి తన ల్యాప్‌టాప్‌లో సెల్ఫ్ డ్రైవింగ్ కార్ బేసిక్ సిస్టమ్‌ను రూపొందిస్తున్నాడు. ఇది ఎఐ మహిమే, ఇప్పుడు సెల్ఫ్‌డ్రైవింగ్ కార్లు ఎన్ని కిలోమీటర్లు ప్రయాణించాయి కూడా ! ఇలా చెప్పుకుంటే ఎన్నో ఉదాహరణలు, పాత మ్యూజిక్ నుంచి కొత్త సంగీత సృష్టి బ్యాంకింగ్ రంగంలో జరిగే తప్పులను పసిగట్టడం, ఎవరెవరు ఎంత భీమా ఎప్పుడెప్పుడు కట్టాలో నిర్ణయించడం వంటి ఎన్నో పనులను ఇప్పుడు ఎఐ అవలీలలా చేస్తుంది. ముందస్తుగా నేరాన్ని పసిగట్టే విధానాన్ని కూడా ఎఐతో రూపొందించవచ్చు, ప్రతి పరిశ్రమలోకి పోగ్రామింగ / కంప్యూటర్/ సాఫ్ట్‌వేర్ ఎలా చొచ్చుకొని వచ్చిందో.. అలాగే వచ్చే 10-20 ఏళ్లలో ప్రతి పరిశ్రమ ఆప్లికేషన్లలోకి ఎఐ ప్రవేశిస్తుంది.

ఎంర్రైనా సరే, నేర్చుకోవచ్చు! అభ్యర్థికి ఎంత థియరీ వచ్చు, ఎంత మాథ్స్, ఎంత ప్రోగ్రామింగ్ వచ్చు అనేది ఎఐ కంపెనీలకు అక్కర్లేదు. నేర్చుకున్న థియరీ నుంచి కష్టమర్ల క్లయింట్ నిజజీవిత సమస్యలను పరిష్కరించగలిగితే చాలు. అంటే ప్రాబ్లమ్ సాల్వింగ్, రియల్‌వర్ల్డ్ స్కిల్స్ ఉన్న సిబ్బంది కావాలి. కొంత థియరీతో పాటు ప్రాక్టికల్ పరాజ్ఞానం ఉన్నవారు ఇక్కడ అవసరం,అలాంటివారు నిజానికి ఎక్కవమంది లేరు.ఎవరైనా మెషిన్ లర్నింగ్ తేలిగ్గానే నేర్చుకోవచ్చు, బిటెక్, ఎంటెక్,ఎంఎస్, చేస్తున్న విద్యార్థుల దగ్గర్నుంచి బేసిక్ సైన్స్ విద్యార్థుల వరకూ ఈ రంగంలో ప్రవేశించవచ్చు. మూడు నుంచి ఆర్నెల్లు కష్టపడితే చాలు చక్కగా సబ్జెక్టు నేర్చుకోవచ్చు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మాత్రమే కాదు సివిల్, మెకానికల్ ఇంజినీర్లయినా ఫార్మసీ మెడిసిన్, మాథ్స్ స్టాటి స్టిక్స్ ఫిజిక్స్, కెమిస్ట్రీ.. ఇలా ఎ సబ్జెక్టువారైనా ఎఐ, మెషిన్ లర్నింగ్‌లలో ప్రవేశించవచ్చు. తమ కోర్ ఎరియాలో వారికి ఎటూ డొమైన్ పరిజ్ఞానం ఉంటుంది ఉదాహరణకు ఫార్మసి విద్యార్థి గానీ, ఫార్మసి ఉద్యోగిగా కాని కొత్త ఫార్మసి ఇంజినీర్ ఆవ్వొచ్చు. ఆలాగే కెమిస్ట్రీ బ్యాంకింగ్, ఫార్మసి.. ప్రతిదానిలో ఎఐని కొత్తటూల్‌గా వాడుకుని దీనిలో కెరియర్లను మల్చుకోవచ్చు.

నిపుణులు

మనదేశంలో ఊఐ మెషిన్ లర్నింగ్ డేటా సైన్స్ రంగాల్లో వేల ఉద్యోగాలు ఫ్రెషర్లకూ, అనుభవజ్ఞులకు లభిస్తున్నాయి. ఇన్ఫోసిస్, టిసిఎస్ ఫ్లిప్ కార్ట్, ఆమోజాన్ గూగుల్ లంటి పెద్ద కంపెనీల నుంచి చిన్న స్టార్టప్‌ల వరకే వందల కంపెనీలు ఈ ఉద్యోగాలు కల్పిస్తున్నాయి.

ఇంటర్ స్థాయి గణితం చాలు

ఎఐ నేర్చుకోవటానిక ఇంటర్ స్థాయి మాథమేటిక్స్ తెలిస్తే చాలు కాల్‌క్యులేషన్ లీనియర్ ఆల్జీబ్రా ప్రాబబిలిటీ లలో అంతా కాకుండా కొన్ని భాగాలూ అవసరమవుతాయి. ఆదేకాకుండా ప్రోగ్రామింగ్‌కు వచ్చేసరికి ఫైథాన్ గానీ, ఆర్ గానీ అవసరం ఫైథాన్ చాలా బిటెక్,ఎంటెక్ కాలేజీల్లో కూడా దీన్ని నేర్పిస్తున్నారు. సిప్రోగ్రామింగ్ తెలిస్తే.. దానికంటే దీన్ని నేర్చుకోవటం తేలిక ఆర్ విభిన్నమైనది. ఇది కూడా నేర్చుకోవచ్చు. దీనిలో స్టాటిస్టిక్స్ ఉంటాయి.

ఇంటర్ స్థాయి మ్యాథ్స్ అయినా ఇప్పుడు మర్చి పోయుంటామని చాలామంది అనుకుంటుంటారు. ఓసారి రివిజన్ చేసుకుంటే సరిపోతుంది. కదా? అసలు అన్ని కాన్సెప్టులూ అక్కర్లేదు. డిఫరెన్షియేషన్, కో ఆర్డినేట్ జామెట్రీ ప్రాథమికాంశాలు సరిపోతాయి. వీటితో పాటు మెషిన్‌లర్నింగ్ థియరీ మాత్రమే కాకుండా ప్రాక్టికల్ పరిజ్ఞానం ఆవసరం. ఏ టెక్నిక్ నేర్చుకున్నా దాన్ని ఎక్కడ ఎలా ఎంత ఉపయోగించాలన్నది ప్రధానం కేవలం థియరీ తెలిసి ఇలాంటి ప్రాక్టికల్ నాలెడ్జ్ లేకపోతే మాత్రం ఉద్యోగం రావటం కష్టం. మెషిన్‌లర్నింగ్‌లో సబ్ ఏరియాన్ పై దృష్టిపెట్టాలి. బేసిక్ డేటా ఆనాలిసాస్ నేర్చుకోవటం ముఖ్యం దీనికి ఇంటర్లో నేర్చుకున్న ప్రాబబిలిటీ సరిపోతుం ది. కోర్ మెషిన్ లర్నింగ్ అని ఉంటుంది. అంటే పదేళ్ల క్రితం వరకూ అభివృద్ధి చెందిన టెక్నిక్స్ అన్నీ నేర్చుకుం టాం. దీన్నే డిప్‌లర్నింగ్ అంటాం.

ఏ జాబ్‌పోర్టల్‌కు వెళ్లినా ప్రతిరోజూ వందల పోస్టులను డేటాసైన్స్ ఎఐ మెషిన్‌లర్నింగ్‌లలో ఉద్యోగాలను ప్రకటిస్తున్నారు. కాని ఉద్యోగ మార్కెట్లో ఎఐ నిపుణులు అవసరాలకు తగినంతమంది దొరకటం లేదు. పెద్ద కంపెనీల్లో కూడా ఎఐ నిపుణులు తక్కువమందే ఉన్నారు. వేగంగా వృద్ధి చెందుతున్న ఎఐలో ఉద్యోగాలు చాలా ఆసక్తి కరంగా ఉంటాయి.

పాలిటెక్నిక్ డిప్లొమాతో అవకాశాలు

ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగావకాశలు ఎక్కువగా వేగంగా ఉండాలంటే దానకి మార్గం పాలిటెక్నిక్ డిప్లొమా. కొలువులో వేంగంగా స్థిరపడాలన్నా, ఇంజినీర్‌గా ఎదగాలన్నా, పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదు. ఒకవైపు నైపుణ్యాల లేమితో బిటెక్ విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే.. డిప్లొమా విద్యార్థులకు మాత్రం అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. దీంతో ఇటటీవల డిప్లొమా కోర్సులకు డిమాండ్ పెరిగింది. తెలంగాణలో ఏప్రిల్ 21న పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల ప్రవేశపరీక్ష(2018-19) నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి ప్రకటించింది. ఎపిలో ఈ పరీక్ష ఏప్రిల్27 జరగనుంది ఈనేపథ్యంలో ఔత్సాహికుల కోసం సమాచారం.

పదోతరగతి అర్హతతో ఇంజినీంగ్ దిశగా బాటలు వేసుకునే అవకాశం పాలిటెక్నిక్ కోర్సులతో లభాస్తుంది. పాలిటెక్నిక్ కోర్సుల కరిక్కులంలో ప్రాక్టికల్ లెర్నింగ్‌కు 50 శాతం వెయిటేజీ ఉంటుంది. దీంతో డిప్లొమా విద్యార్థుల్లో ప్రాక్టికల్ పరిజ్ఞానం ఎక్కువగా ఉంటోంది. ఇదే అంశం కెరీర్ పరంగా వారికి ఉపయోగపడుతోంది.

ప్రవేశం : ఆయా రాష్ట్రాల బోర్డులు (టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) నిర్వహించే పాలీసెట్‌లో పొందిన ర్యాంకు ఆధారంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

డిప్లొమా విద్యార్థులకు అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి

అర్హతలు: పదోతరగతి ఉత్తీర్ణత, మార్చిలో పరీక్షలు రాయనున్న విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రశ్నపత్రం మల్టిపుల్ చాయిస్ విధానంలో ఉంటుంది. పేపర్‌ను ఇంగ్లీష్,తెలుగు మాధ్యమాల్లో రూపొందిస్తారు.

డిప్లొమా కోర్సులు విభాగాలు: సివిల్ ఇంజినీరింగ్ , మెకానికల్ ఇజినీరింగ్ , ఎలక్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాల జీ,మైనింగ్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ ఇంజినీ రింగ్, మెటలర్జికల్ ఇంజినీరింగ్ కెమికల్ ఇంజినీరింగ్, సిరామిక్ టెక్నాలజీ లెదర్ టెక్నా లజీ లెదర్ టెక్నాలజీ, టెక్స్‌టైల్ టెక్నాలజీ, టెక్సటైల్ టెక్నాలజీ, ప్రింటింగ్ టెక్నాలజీ, ఫుట్‌వేర్ టెక్నాలజీ, ప్యాకేజింగ్ టెక్నాలజీ, బయోమెడికల్ ఇంజినీరింగ్ తదితర విభాల్లో డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు ఆసక్తి మేరకు కోర్సును ఎంపిక చేసుకోవచ్చు. కోర్సులు మూడు నుంచి మూడున్నర ఏళ్ల వ్యవధిలో ఉంటాయి.

ప్రయోజనాలు: కంపెనీల్లో పాలిటెక్నిక్ అర్హతతో నిర్వర్తించే సూపర్‌వైజర్, సైట్ ఇంజినీర్‌పోస్టుల సంఖ్య పెరుగుతోంది. కంపెనీలు ప్రాంగణ నియామకాలు చేపట్టి పాలిటెక్నిక్ ఉత్తీర్ణులకు ఉద్యోగాలు అందిస్తున్నాయి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పాలిటెక్నిక్ కోర్సుల్లో లెదర్ టెక్నాలజీ, ఫుట్‌వేర్ టెక్నాలజీ, హోటల్ మేనేజ్‌మెంట్, ఫార్మసి తదితర ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టారు. కోర్సులో భాగంగా నేర్చుకునే ల్యాబ్ పరిజ్ఞానం వల్ల బిటెక్ అభ్యర్థులతో పోల్చితే డిప్లొమా విద్యార్థులు ఉద్యోగ సాధనలో ముందుంటు న్నారు. డిప్లొమా పూర్తిచేస్తే ప్రారంభంలోనే నలకు రూ,15వేలకు అందుకోవచ్చు. ఈ కోర్సుల ద్వారి ఆర్థిక వెసులుబాటు లేని విద్యార్థులు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను పూర్తిచేయొచ్చు. ఇంటర్, ఇతర సంప్రదాయ డిగ్రీ కోర్సులు పూర్తిచేసిన వారితో పోల్చితే పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువ.

పరీక్ష విధానం

విభాగం	ప్రశ్నలసంఖ్య	సబ్జెకు
సెక్షన్‌ఎ	1-60	గణితం
సెక్షన్‌బి	61-90	ఫిజిక్స్
సెక్షన్‌సి	91-120	కెమిస్ట్రీ

ప్రవేశ పరీక్షలో 120 ప్రశ్నలుంటాయి. పరీక్ష ను రెండు గంటల వ్యవధిలో నిర్వహిస్తారు.





ఉన్నత విద్య: పాలిటెక్నిక్ విద్యార్థులు నేరుగా ఇంజినీరింగ్ సెకండియర్‌లో ప్రవేశం పొందొచ్చు. దీనికోసం ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఇసెట్) లో ఉత్తీర్ణత సాధించాలి. బిటెక్ తర్వాత సంబంధిత స్పెషలైజేషన్లలో ఎంటెక్, ఎంఇ కోర్సులు చేయొచ్చు. గేట్‌ద్వారా ఐఐటి ఎన్ఐటి ఐఐఎస్సి తదితర జాతీయ స్థాయి సంస్థల్లో, పిజిఇసెట్‌ల ద్వారా రాష్ట్రాల స్థాయిలోని యూనివర్సిటీల అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎంటెక్ పూర్తిచేయొచ్చు.ఈ కోర్సులను ఎంచుకోవడం వల్ల త్వరగా స్థిరపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీరికే ఉద్యోగావకాశాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఎందుకంటే ఈ కోర్సులో ప్రాక్టికల్స్ ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి నేర్చుకుంటారు కనుక వీరికి అవకాశాలు మెండుగా ఉంటాయి.

విజయానికి చేరువవ్వండి



విజయం సంపాదించాలంటే కేవలం మన ఆలోచనా విధానం, కష్టపడటం, పట్టుదల, ఓర్పు మాత్రమే కాకుండా మాటల చాతుర్యం కూడా ప్రదర్శించాలి. అదేమిటో చూద్దాం.

థాంక్స్: మన విజయయాత్ర పరంపరలో ప్రతి మాటకి వాడాల్సిన పదం థ్యాంక్స్' ఈ థ్యాంక్స్ పదం మనం వాడగానే అవతలివారి ముఖంలో కొద్దిగా మొహమాటం, విరిసిన ఆనందపు ఛాయలు కన్పిస్తాయి. ఆ చిన్ని పదాలె వారి మనసులో మనపట్ల సద్భావాన్ని పెంచుతాయి. మాటలు ఖర్చులేనివి. ఓ చక్కటి చిరునవ్వు, ఓ హృదయ పూర్వక పలకరింపు వల్ల మనం కోల్పోయేది ఏమీ లేదు. అవి అవతలవారి మదిని పులకరింపచేస్తాయి. కూడా!

పలకరింపు: హలో' అన్న పలకరింపు మీరు జీవితంలో సక్సెస్ మెట్లు ఎక్కాలంటే మీ అంతట మీరే అందరిని హలో అని పలకరించగలగాలి, చక్కటి పరిచయానికి హలో, అనేది నాందివాక్యం అలా మొదలైన పరిచయాలలో కొన్ని మీ జీవన గమనాన్నే మార్చవచ్చు.

పొగడ్త: ఈ ప్రపంచంలో పొగడ్తలకు లొంగని వారు ఎవరూ ఉండరు. ఎంత గంభీర హృదయిడికైనా పొగడ్తలా ఉండకూడదు. హృదయంలోంచి స్వచ్ఛంగా వచ్చినట్లు వుండాలి.

శుభాకాంక్షలు: కేవలం హలో, థాంక్స్‌లే కాకుండా ఇతరుల శ్రేయస్సు కోరి వారికి శుభాకాంక్షలు చెప్పగలగాలి. అందువల్ల మీరు వారికి పది కాలాలపాటు గుర్తుండిపోతారు.

అలా రకరకాల సందర్భల్లో మాటల చాతుర్యం, సుహృద్భావ హావభా వాలు ప్రధర్శిస్తే విజయానికి మీరు చేరువలో ఉంటారు.

పోటీ పరీక్షలకు జనరల్ సైన్స్ సన్నద్ధమవ్వండిలా..

జనరల్ సైన్స్‌లో ప్రధానంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ బోటనీ, జువాలజీ అంశాల నుంచి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటికితోడు స్పేస్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, రోబో సాంకేతిక పరిజ్ఞానం,డిఫెన్స్ పరికరాలు వంటి అంశాలపైనా దృష్టిసారించాలి.

అంతరిక్ష ప్రయోగాలు, నౌకలు, క్షిపణులు వాటి ఆవిష్కరణలు, ఆవిష్కకర్తలు, సంప్రదాయ,సంప్రదాయేతర ఇంధన వనరులు తదితర అంశాలను తెలుసుకోవాలి.

ఫిజిక్స్‌లో ధ్వని, ఉష్ణం, కాంతి, అయస్కాతత్వం, విద్యుత్, ఆధునికి



భౌతికశాస్త్రం, కెమిస్ట్రీలో ఆమ్లాలు-క్షారాలు, లోహాలు-మిశ్రమ లోహాలు, ముడిఖనిజాలు, వాయువులు- సంఘటనం, రూపాంతరత, నీరు, కాలుష్యం, గాజు-రకాలు, సిమెంటు ముడిపదార్థాలు, రసాయనికి ఎరువులు, తదితర అంశాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి.

బయాలజీలో ప్రధానంగా శరీరంలో కీలక అవయవాలు, వాటిపనితీరు, వ్యాధులు, కారణాలు, టీకాలు, విటమిన్లు, మొక్కలు, జంతువులు-ఉపయోగాలు, రక్త వర్గాలు, గ్రంథులు-హార్మోన్లు,శాస్త్రవేత్తలు-ఆవిష్కరణలు తదితర అంశాలను అధ్యయనం చేయాలి.

గత ప్రశ్నాపత్రాల ఆధారంగా దృష్టిసారించాల్సిన అంశాలను గుర్తించి వాటిని చదవాలి. ముఖ్య భావనలు, దైనందిన జీవితంలో వాటి అనువర్తనాలను అధ్యయనం చేయడం ముఖ్యం. ప్రిపరేషన్‌కు పాఠశాల స్థాయిపాత పుస్తకాలను ఉపయోగించుకోవాలి.

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా:

ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

సెక్యూరిటీ ప్రింటింగ్‌ప్రెస్‌లో..

హైదరాబాద్‌లోని సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న జూనియర్ టెక్నీషియన్ తదితర పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.



ఖాళీలసంఖ్య: 38, రిసోర్స్ మేనేజ్‌మెంట్ సూపర్‌వైజర్ -4, **అర్హత:** బికాం/ డిప్లొమా ఇన్ ట్యాక్సేషన్, బిబిఎ లేదా ఏదైనా ప్రథమశ్రేణి డిగ్రీతోపాటు హెచ్ఆర్‌లో డిప్లొమా ఉండాలి. జూనియర్ టెక్నీషియన్-30,**అర్హత:** పదోతరగతి తోపాటు సంబంధిత ట్రేడుల్లో ఐటిఐ ఉత్తీర్ణత. డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. **వయోపరిమితి:** 18నుంచి 25 ఏండ్ల మధ్య ఉండాలి. **పేస్కేల్:** రూ. 5200-20,200 తో పాటు గ్రేడ్‌పే రూ. 1800/-ఫైర్‌మెన్-3, **ఎంపికవిధానం:** ఆన్‌లైన్ రాతపరీక్ష, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి 11, **ఆన్‌లైన్ రాతపరీక్ష:** మార్చి/ ఏప్రిల్ **వెబ్‌సైట్:** https://spphyderabad.spmcil.com



పసుపు కుంకుమ కార్యక్రమంలో మహిళలకు ఆ రెండింటిని పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే గోపాలకృష్ణారెడ్డి

మూడు ఈద్గాలు

మూడు కమ్యూనిటీ హాల్స్ ఇచ్చాం

కోరుకోవటంలోనే లోపం: ఇళ్లు ఇస్తామన్నా స్పందన లేదు

ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి


శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మైనారిటీల సంక్షేమానికి కట్టుబడిఉన్నామని వారుకోరిన కోరికలన్నింటిని తీర్చాం. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా మూడు కమ్యూనిటీ హాల్స్ పట్టణంలో పది ఎకరాల రెండు ఈద్గాహాలకు ఇవ్వాం. మూడు కమ్యూనిటీ హాళ్లకు నిధులు ఇచ్చాం. ప్రభుత్వం మసీదుల్లోని పేష్‌ఇమాం,మౌజన్‌లకు వేతనాలు ఇస్తుంది. అంతేకాకపేదముస్లింల వివాహాలకు దుల్హన్ పథకంలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మైనారిటీ ముస్లింల నివాసముంటున్న 15నుంచి 28వ వార్డువరకు 'పసుపు కుంకుమ' వరంతో పాటు పెన్షన్ పంపిణీ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు పర్యవేక్షణలో నిర్వహించారు. వార్డుల్లో నిర్వహించిన సభలకు ఆయావార్డు కౌన్సిలర్లు అధ్యక్షత వహించగా పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు, మున్సిపల్‌చైర్మన్ ముత్యాల పార్థసారధి, వైస్‌చైర్మన్ మున్నీర్ రవి, మైనారిటీ కౌన్సిలర్ బషీర్, కో ఆప్షన్ సభ్యుడు షాకీర్ అలీ పాల్గొన్నారు.

తీర్చటంలో లోపం లేదు:
కోరటంలోనే వెనుకబాటు తనం
శ్రీకాళహస్తి మైనారిటీ ముస్లింల అభ్యున్నతికి తాను బాధ్యతలు చేపట్టి నప్పటి నుంచి కృషి చేస్తున్నానని బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అన్నారు. 1989లో తాను శాసనసభ్యుడుగా గెలిచానని అప్పటిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చెలాయించేదన్నారు.అయినా తాను తనకు ప్రభుత్వం కల్పించిన నియోజకవర్గ అభివృద్ధినిధుల నుంచి సంతమైదానంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించామన్నారు. తరువాత ఏడాదిలో రెండు రోజులకు ఒక చోట కలసి ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా ఈదుగాహాడు చెరువు, కళాశాల ఎదురుగా ఉన్న ఈదుల గుంటలో ఐదేసి ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. అంతేకాక అక్కడే షాదిమహల్‌ను నిర్మించుకొనుటకు నిధులు కేటాయించామన్నారు. పాపానాయుడు పేటలో ఈద్గాహ్‌కు స్థలం కేటాయించామన్నారు. మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు సాధించామన్నారు. తాను బాధ్యతలు చేపట్టేనాటికి పట్టణంలోని ముస్లింలు కేవలం బీడి పని తోపుడు బండ్లతో పరిమితమయ్యేవారు. వారి అభ్యున్నతికి బ్యాంకు రుణాలు ఇప్పించి ఆదుకున్నామన్నారు. అంతేకాక ప్రభుత్వం 4శాతం విద్య, ఉద్యోగ,ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లుకల్పించటంతో ఎందరో చదువుకొని నేడుఇంజనీర్లు, డాక్టర్లుగా ఉన్నారన్నారు. ఇక పట్టణంలోని అన్ని మసీదుల్లోని పేష్‌ఇమాంలకు ఈదుల గుంటలోని ఈద్గాహ్ వద్ద ఇళ్ల నిర్మాణానికి సూచిస్తున్నానని కానీ సద్వినియోగం చేసుకోవటం లేదన్నారు. అంతేకాక పట్టణంలోని మైనారిటీ ముస్లింలందరికి ఒకే చోట కాలనీ నిర్మించటానికి విషయ సేకరణ చేయాలని తాను గెలిచినప్పటి నుంచి మైనారిటీ నాయకులకు సూచిస్తున్నామని కానీ వారు చొరవ చూపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పథకాలు రూపొందిస్తుందని దానిని చేరవేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా తమపై ఉందన్నారు.తాను మైనారిటీ నాయకులకు కలసినపుడల్లా కోరుతున్నానని కానీ ఎందుకో వారు చొరవ చూపటం లేదన్నారు.

ఇంటర్ విద్యలో గ్రేడింగ్‌ల గందరగోళం!

- మొదటి సంవత్సరంలో ఓ గ్రేడింగ్, రెండో సంవత్సరంలో మరో రకం గ్రేడింగ్

- విద్యార్థుల జీవితాలతో అధికారుల చెలగాటం,ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు



అనంతపురం న్యూటౌన్,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఇంటర్మీడియట్‌లో గ్రేడింగ్ విధానం విద్యార్థులు, తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఇంటర్‌లో మార్కుల స్థానంలో గ్రేడింగ్ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చారు.అయితే గ్రేడింగ్‌పై ఇంటర్ బోర్డు అధికారులు గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ నేటికి స్పష్టత ఇవ్వలేదు.ప్రథమ సంవత్సరంలో ఒక రకమైన గ్రేడింగ్ ఇస్తే,ద్వితీయ సంవత్సరంలో మరో రకమైన గ్రేడింగ్ ఉంటుందని ప్రకటించారు. ప్రాక్టికల్స్ శనివారం నుంచి ప్రారంభం కావడంతో వాటికి మార్కులు ఉంటాయా లేక గ్రేడింగ్ ఉంటుందా అన్న దానిపై స్పష్టత లేదు. మరోవైపు ఈనెల 27వ తేదీ నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు కూడా ప్రారంభం కానున్నాయి. ఇంటర్ రెండు సంవత్సరాలతో పాటు ప్రాక్టికల్స్‌కు కలిపి గ్రేడింగ్ ప్రకటిస్తారా లేక ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వచ్చిన గ్రేడింగ్‌ను పరిగణలోకి తీసుకుని గ్రేడింగ్ ఇస్తారా అని ఇంటర్ విద్యార్థులు గందరగోళంలో ఉన్నారు.

జిల్లాలో మొత్తం 205 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వాటిలో 69,398 మంది విద్యార్థులు చదువుతున్నారు. ద్వితీయ సంవత్సరంలో 33,622 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇంటర్‌లో ఇంగ్లీషు, తెలుగు లేదా సంస్కృతానికి 100 మార్కులు, గణితం-1కు 75, గణితం-2కు 75 మార్కులు, ఫిజిక్స్‌కు 60 మార్కులు, కెమిస్ట్రీకి 60 మార్కులు ఉంటాయి. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఎంపీసీ అయితే 60 మార్కులు, బైపీసీ అయితే 120 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయి. అయితే ర్యాంకుల వల్ల విద్యార్థులపై ఆయా కళాశాలల యాజమాన్యాలు ఒత్తిడి పెంచుతున్నాయన్న ఉద్దేశ్యంతో 2017-18 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరానికి గ్రేడింగ్ విధానాన్ని ప్రకటించారు. ప్రతి సబ్జెక్టులో 91 నుంచి 100 మార్కులు వచ్చిన విద్యార్థులకు ఏ1 గ్రేడింగ్, 81-90 మధ్య వచ్చిన వారికి ఏ2, 71-80 మధ్య వచ్చిన వారికి బీ1,61-70 మధ్య వచ్చిన వారికి బీ2,51-60 మధ్య వచ్చిన వారికి సీ1, 41-50 మధ్య వచ్చిన వారికి సీ2 గ్రేడులు ప్రకటించారు. అంటే ప్రతి సబ్జెక్టులో 91 మార్కులు వస్తే 10 జీపీఏ వస్తుంది.

ద్వితీయ సంవత్సరం గ్రేడింగ్‌లో మార్పు: ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో గ్రేడింగ్ విధానాన్ని మార్పులు చేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ప్రిన్సిపాల్ సెక్రటరీ ఉదయలక్ష్మి టెలీకాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాలోని ఆర్ఐవోలకు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 96-100 మార్కులకు ఏ1, 91-95కు ఏ2, 86-90కు ఏ3,1-85కు బీ1, 76-80కు బీ2, 71-75కు బీ3, 66-70కు సీ1,61-65కు సీ2,56-60కు సీ3,51-55కు డీ1,46-50కు డీ2,41-45కు డీ3,36-40 మార్కులు వచ్చిన వారికి ఇ గ్రేడింగ్,35 మార్కులలోపు వచ్చిన విద్యార్థులకు ఎఫ్ గ్రేడ్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. వీటితో పాటు ప్రాక్టికల్స్ మార్కులకు ఎంత గ్రేడ్ ఇస్తారో ప్రకటించలేదు.

ఆందోళనలో విద్యార్థులు: ఇంటర్ ప్రాక్టికల్స్ ఈనెల 2 నుంచి జరుగుతున్నాయి. పబ్లిక్ పరీక్షలు ఈనెల 27 నుంచి మార్చి 13వ తేదీ వరకు జరుగనున్నాయి.అయితే ఇంటర్మీడియట్‌కు గ్రేడింగ్ ఏ విధంగా ప్రకటిస్తారోనన్న గందరగోళంలో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయి. ఇంటర్‌లో రెండు సంవత్సరాల్లో వచ్చిన మార్కులతో ప్రాక్టికల్స్ మార్కులను కలిపి జీపీఏ ప్రకటిస్తారా లేక ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం గ్రేడింగ్ పరిగణలోకి తీసుకుని వచ్చిన ప్రాక్టికల్స్ మార్కులను కలుపుతారా అనే దానిపై ఇంత వరకు ఇంటర్‌బోర్డు అధికారులు స్పష్టత ఇవ్వలేదు.ప్రాక్టికల్స్‌లో కూడా 10 జీపీఏ రావాలంటే 30 మార్కులకు ప్రతి సబ్జెక్టుకు 28 మార్కులు రావాల్సి ఉంటుంది. ఉదాహరణకు ప్రథమ సంవత్సరంలో కెమిస్ట్రీ సబ్జెక్టుకు సంబంధించి 60 మార్కులు, ద్వితీయ సంవత్సరానికి 60 మార్కులతో పాటు ప్రాక్టికల్స్‌కు సంబంధించి 30 మార్కులు కలిపి మొత్తం 150 మార్కులకు ఉంటుంది. అంటే ఈ మొత్తానికి 137 మార్కులు వస్తే 10 జీపీఏ వస్తుంది.ఈ లెక్కన పరిగణలోకి తీసుకుంటారా లేక ప్రథమ సంవత్సరంలో 10 జీపీఏ,ద్వితీయ సంవత్సరంలో 10 జీపీఏ,ప్రాక్టికల్స్‌లో 10 జీపీఏలను పరిగణలోకి తీసుకుని అప్పుడు ఒకే సారి ఇంటర్‌లో 10 జీపీఏ ప్రకటిస్తారా అన్న సందిగ్ధంలో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఉన్నాయి. ప్రథమ సంవత్సరంలో ఒక రకమైన గ్రేడింగ్, ద్వితీయ సంవత్సరంలో మరో రకమైన గ్రేడింగ్ విధానం ప్రకటించడం వల్ల ఏ విధంగా మార్కులను పరిగణలోకి తీసుకుని జీపీఏ ఇస్తారో అన్న గందరగోళంలో విద్యార్థులు.తల్లిదండ్రులు ఉన్నారు. ఇప్పటికే ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. కనీసం ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యే నాటికన్నా గ్రేడింగ్ విధానంపై స్పష్టత ఇవ్వాలని ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులను విద్యార్థులు కోరుతున్నారు.

గ్రేడింగ్‌పై త్వరలో స్పష్టత వస్తుంది: ఆర్ఐఓ సురేష్‌బాబు
ఇంటర్‌లో గ్రేడింగ్ విధానంపై త్వరలో స్పష్టత వస్తుంది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రతి 5 మార్కులకు ఒక గ్రేడ్ ఉంటుందని చెప్పారు.ప్రథమ సంవత్సరంలో గతేడాది ప్రతి పది మార్కులకు ఒక గ్రేడ్ ఇచ్చారు. ప్రాక్టికల్స్‌లో ఏవిధంగా గ్రేడింగ్ ఇస్తారో తెలియదు.

క్రమశిక్షణ,పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు!

- నిత్యం ధ్యానం చేయడంవల్ల ఆలోచన శక్తి పెరుగుతుంది

- ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సైకాలజిస్టు రఘు గురూజీ

- ఉరవకొండ, మోపిడి ఉన్నత పాఠశాల్లో యోగపై అవగాహన

ఉరవకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: క్రమశిక్షణ, పట్టుదల ఉండి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ముందుకుపోతే ఎవరైనా అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చునని శ్రీ సత్యసాయి ధ్యాన మండలి సీనియర్ ఆధ్యాత్మికవేత్త, సైకాలజిస్టు రఘు గురూజీ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె,మోపిడిలోని ఉన్నత పాఠశాలల్లో ఆయన 'ఆరోగ్యం-సంపూర్ణ ఆయుష్షు' అనే అంశంపై ఆయుర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించి మాట్లాడారు. పుట్టినపుడు ఎలా వస్తామో చనిపోయినపుడు కూడా అలాగే పోతామని ఉన్నన్నాళ్లు నిత్యం ధ్యానం, యోగ ఆచరిస్తే ప్రేమ, ఆప్యాయత, అనురాగం పెరుగుతాయన్నారు. జీవితం వచ్చి పోవడానికికాదు ఇచ్చిపోవడానికని ప్రతి ఒక్కరూ తెలుసుకొని సంతోషంగా, ఆత్మ సంతృప్తితో జీవించడానికి ప్రయత్నించాలన్నారు. అహంకారం పుట్టకతో ఎవరికీ రాదని చివరి వరకు ఎవరికీ ఉండదని మధ్యలో వచ్చి మధ్యలోనే పోతుందన్నారు. అన్ని అనర్థాలకు మూలం మనలోని అహంకారమేనని లేనిదాన్ని సృష్టించుకోవడంకోసం ఉన్న భవిశత్తును నాషణం చేసుకోవడం మానుకోవాలన్నారు. ప్రపంచ దేశాల్లోవున్న కుటుంబ వ్యవస్థకంటే భారతదేశ కుటుంబ వ్యవస్థ ఎంతో గొప్పది బలీయమైనదని విదేశాల్లో కాంట్రాక్టు కుటుంబ వ్యవస్థ ఉండగా భారతదేశంలో సర్దుకుపోయే మనస్థత్వం ఉంటుందన్నారు. శరీరానికి మురికిపడితే స్నానం ఎంత అవసరమో అదేవిధంగా మనసుకు మురికిపట్టినపుడు జ్ఞానం అంతే అవసరమన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరోగ్యం కోసం సమయం కేటాయించకపోతే అనారోగ్యం గురై ఆసుపత్రులకు పూర్తీ సమయం కేటాయించాల్సి వస్తుందన్నారు. జీవితమనేది సుఖ దుఖాఃల సమాహారమని సంతోషమొచ్చినపుడు పొంగిపోవడం దుఃఖః వచ్చినపుడు కుంగిపోవడం మానుకొని రెండింటినీ సమానంగా ఎదుర్కొంటే ప్రశాంత జీవనాన్ని గడపవచ్చని పలు అంశాలను కులంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగరాజు, ఆయుర్ ప్రతినిధి ఓబుళేష్ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన ఉన్నత పాఠశాల విద్యార్థులు



ప్రసంగిస్తున్న శ్రీ సత్యసాయి ధ్యాన మండలి సీనియర్ అధ్యాత్మికవేత్త రఘు గురూజీ

రేషన్ షాపుల ద్వారా అంగన్‌వాడీలకు బియ్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు రేషన్ షాపుల ద్వారా ఈనెల 1వ తేదీ నుండి సరఫరా చేస్తున్నట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వెల్లడించింది. దీనికిగాను రాష్ట్ర సంచాలకుల కార్యాలయం నుండి అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరం అయ్యే పరిమాణం కేంద్రాల వారీగా రేషన్ షాప్‌లకు పంపడం జరుగుతుంది. అంగన్‌వాడీ టీచర్లు తమ దగ్గరలో ఉన్న రేషన్ షాపు ద్వారా వారికి కేటాయించిన 12 సంఖ్యల రేషన్ షాప్ కార్డు ద్వారా అవసరమైన బియ్యాన్ని తీసుకోగలుగుతారు. ఈవిధానం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు కావాల్సిన బియ్యం నెల మొదటి వారంలో సకాలంలో అందించడం, బియ్యం లోటు లేకుండా చూడడం, గ్రామంలో వారికి సరుకులు అందుబాటు గురించి తెలపడమేకాకుండా అవి దుర్వినియోగం కాకుండా చూసే అవకాశం ఉంటుంని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన ఆరోగ్య లక్ష్మి కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని 149 ప్రాజెక్టుల్లోని 35,700 అంగన్‌వాడీ కేంద్రాల్లో 16.65 లక్షల మంది లబ్దిదారులకు ఆరోగ్య లక్ష్మి సేవలను అందించడం జరుగుతుందని ఆశాఖ అధికారులు వెల్లడించారు. 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు బాలా మృతం, 16 గుడ్లు, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు భోజనం, గుడ్లు, మురుకులు, గర్భిణిబాలింతలకు ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా ఒక పూట గుడ్డు, పాలతో కూడిన సంపూర్ణ భోజనాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్నారు. కాగా ప్రస్తుతం బియ్యం, పప్పులు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం, మురుకులు అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్దిదారులకు కావాల్సిన గుడ్లు, పాలు ప్రత్యేకమైన మొబైల్ ఆప్ ద్వారా అందించచడం జరుగుతోంది. ఈ మొబైల్ ఆప్ ద్వారా ఆ నెలకు అవసరమైన గుడ్లు, పాలు అంగన్ వాడీ టీచర్, హెల్పర్ బయోమెట్రిక్ విధానం ద్వారా సేకరించి సరుకులు అందిస్తున్నారు.

టింబర్ డిపోల నిర్వాహకులతో కొత్వాల్ భేటీ

అటవీ స్మగర్ల భరతం పట్టడంలో సహకరించాలని వినతి

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్ జంట నగరాలలోని అన్ని టింబర్ డిపోల నిర్వాహకులతోభేటీ అయ్యారు. రాష్ట్రంలో అడవుల సంరక్షణకుసర్కారు కఠిన చట్టాలు అమలు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో అటవీ స్మగర్లభరతం పట్టేందుకు పోలీసు శాఖ చేబట్టిన చర్యలకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన టింబర్ డిపోల నిర్వాహకులను కోరారు. అక్రమంగా కలపను స్మగ్లింగ్ చేసే వారికి సహకరిం చకూడదని, అక్రమంగా వచ్చే కలపను ఎవరూ కొనకూడదని, స్మగర్ల సమాచారంతెలిస్తే తమకు వెంటనే తెలపాలని ఆయన కోరారు. కలప స్మగ్లింగ్‌లో వ్యవస్థీకృత నేరగాళ్లు చాలామంది వున్నారని, వీరంతా అటవీ సంపదను అక్రమంగా తరలిస్తూ అడవులను నాశనం చేస్తున్నారని కమిషనర్ చెప్పారు. అటవీ సంపదను కాపాడేందుకుఇప్పటికే అటవీశాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిం చి ఒక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. నేరగాళ్ల భరతం పట్టేందుకు నగర పోలీసు విభాగం చేబట్టిన చర్యలకు టింబర్ డిపోల నిర్వాహకులు సహకరించాలని కమిషనర్ కోరగా అందుకువారు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో నగర అదనపు పోలీసు కమిషనర్లు దేవేంద్ర సింగ్ చౌహాన్ (శాంతి భద్రతలు), షిఖా గోయల్ (క్రైం అండ్ సిట్), తోట మురళీకృష్ణ (సాయుధ బలగం), శివప్రసాద్ (పరిపాలన)తో పాటు నగర పోలీసు విభాగంలోని అన్ని విభాగాల డిసిపిలు, అదనపు డిసిపిలు, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

పులివర్తి నాని, అతని అనుచరుల దౌర్జన్యాలను అరికట్టాలి

- చెవిరెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా...

- చెవిరెడ్డి భార్య లక్ష్మి, భూమన, వైఎస్సార్సీ నేతల ధర్నా

తిరుపతి (ఎస్వీవర్శిటీ), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని,అతని అనుచరుల ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నాయని వారిని వెంటనే కట్టడి చేయాలని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతి అర్బన్ జిల్లా కార్యాలయం ఎదుట చంద్రగిరి, తిరుపతి నియోజక వర్గాల వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువతతో పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. చంద్రగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వస్తున్న ప్రజా ఆదరణ చూచి నాని, తన అనుచరులు ఓర్వలేక ఇలాంటి దాడులకు దిగుతున్నారన్నారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన పసుపు-కుంకుమ, ఎన్టీఆర్ భరోసా కార్యక్రమాలకు ఆదివారం ఎమ్మెల్యే హోదాలో ప్రొటోకాల్ ప్రకారం వెళ్ళడం జరిగిందన్నారు. ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మాట్లాడితే ఒక్కసారిగా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే అని కూడా చూడకుండా నాని అనుచరులు దాడులకు పాల్పడడం దారుణమన్నారు. సీఎం అండతో నాని, తన అనుచరులు రెచ్చిపోతున్నారని వారిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దాడికి గురై రుయాలో చికిత్స పొందుతున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భార్య లక్ష్మి, జంగాలపల్లి శ్రీనివాసులు, వైకాపా నేతలు, కార్యకర్తలు కలిసి పరామర్శించారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు

శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబులు

భక్తుల భాగస్వామ్యానికి పెద్దపీట: ఇఒ



గోపురాలకు మరమ్మత్తులు చేపట్టిన దృశ్యం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఏటా బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీరామరామస్వామి ఆదివారం తెలిపారు. ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తుల భాగస్వామ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇఒ తెలిపారు.గత ఏడాది రూ.2.4కోట్లతో నిర్వహించారని ఈ ఏడాది రూ.3కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు వివరించారు. భక్తుల్ని కూడా ఉత్సవాల నిర్వహణలో భాగస్వామ్యం చేయటానికి దాతల్ని అన్వేషిస్తున్నామన్నారు.గత ఏడాది రికార్డు స్థాయిలో దాతలు ముందుకు వచ్చి బంగారు తాపటం వాహనాల్ని అందించినట్లు రికార్డులున్నాయని ఈ ఏడాది ఉత్సవాల్లో వారిని భాగస్వాముల్ని చేయటానికి ప్రయత్నిస్తున్నామన్నారు.అలాగే ప్రతి ఏడాది ప్రముఖ సినీ నృత్యదర్శకుడు, నిర్మాత, నటుడు ప్రభుదేవ రూ.1.2లక్షలు అందిస్తున్నారని ఈ ఏడాది ఇంకొంత పెంచమని కోరుతన్నట్లు వివరించారు. అంతేకాక అపోలో నిర్వాహకుల సహకారం అపారమన్నారు. వారిని కూడా కలసి భాగస్వాములు కావాలని కోరుతున్నట్లు వివరించారు. కొత్త దాతల్ని భాగస్వాములు చేయాలని కోరుతున్నట్లు వివరించారు.

ఏర్పాట్లలో తలమునకలు: ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నట్లు వివరించారు. ఆలయ ఇంజనీరింగ్ విభాగంతో పాటు టిటిడి సహకారాన్ని కూడా కోరినట్లు తెలిపారు. వారు సుముఖంగానే ఉన్నారన్నారు. ముఖ్యంగా లైటింగ్ లో టిటిడి భాగస్వామ్యం కావాలని కోరుతున్నట్లు ఇఒ శ్రీరామ రామస్వామి వివరించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా ఉంటుందని ఈ ఏడాది కనీసం 3లక్షల మంది భక్తులు శివరాత్రి రోజు దర్శనానికి రావచ్చునని అంచనా వేసినట్లు వివరించారు.ఈ నేపథ్యంలో ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఇప్పటికే ఆలయంలో ముస్తాబు ప్రారంభించామన్నారు. గోపురాలకు రంగులు అద్దుతున్నామన్నారు. పరిసరాల్ని తీర్చి దిద్దుతున్నామన్నారు. అనుబంధ ఆలయాల్లో కూడా శివరాత్రి పర్వదినాన చక్కటి దర్శనం కోసం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గతంలో చేపట్టిన ఏర్పాట్లును, జిల్లా కలెక్టర్ సూచనలతో తీసుకుంటున్నట్లు వివరించారు. ఎప్పటికప్పుడు ఆలయార్చకులు, సిబ్బందితో చర్చించుకుంటూ ఏర్పాట్లు చేపట్టామన్నారు. వచ్చే భక్తులకు ప్రసాదాల తయారి, సుదర్శనం కోసం ఇంజనీరింగ్ విభాగంతో సమన్వయంచేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.

జాతరకు ముస్తాబవుతున్న ఏడుపాయల

- మాఘస్నానాలకు మోటార్లతో నీరు డంపింగ్


- ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఆలయ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



ఆలయ కమిటీ చైర్మన్ విష్ణువర్దన్ రెడ్డి

మెదక్ ప్రభాతవార్త ప్రతినిధి: తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో మెదక్ జిల్లాలోని ఏడు పాయల వనదుర్గాదేవి ఆలయం ఒకటి. ఇక్కడనిర్వహించే జాతర ఎంతో ప్రాముఖ్యతనుకలిగి ఉంటుంది. కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌నుండే కాకుండ వివిధ రాష్ట్రల నుండి భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించు కుంటారు. మాఘ అమావాస్య మొదలుకుని శివరాత్రివరకు నెలరోజులపాటు ఇక్కడ జాతర నిర్వహిం చడం జరుగుతుంది. మంజీర నది ఏడుపాయలుగా ప్రవహించే చోటు కావడంతో ఇక్కడ మాఘస్నానాలు చేసేందుకు ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. 2004నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ జాతర ప్రభుత్వ పండుగగా గుర్తించిన తలెంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత ప్రాముఖ్యత పెరడంతోపాటు ఏటా జాతర నిర్వహణకు నిధులు మంజూరు చేస్తున్నారు. ఏడు పాయల జాతర ఏర్పాట్ల పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.. భక్తులు కోరికలు తీర్చే కొంగుబంగారంగా విలసిల్లుతున్న ఏడుపాయాల వనదుర్గాదేవి ఆలయం మెదక్ జిల్లాలోని పాపన్న పేట మండలంలో నాగ్సాన్ పల్లి గ్రామం శివారులో వెలసింది. మంజీర నది ఏడుపాయలుగా చీలి ప్రవహించడంతో పాటు వనంలో వెలిసిన దుర్గా దేవిగా సర్పయాగం జరిగిన చోటుగా ఇలా అనేక స్థలపురణం ఉండటంతో పాటు ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆదిశక్తి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తుంది. ప్రతీ ఆదివారం, శుక్రవారం వివిధప్రాంతాలనుండి తరలివచ్చే భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రతి ఏటా నెల రోజులపాటు నిర్వహించే జాతరలో లక్షలాదిభక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలిరానుండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తుంది.

మాఘస్నానాలకు మోటర్ల ద్వార నీరు డంపింగ్: నేడు మాఘఅమావాస్య పురస్కరించుకుని మంజీరనదిలో స్నానాలు చేసేందుకు భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలిరాన్నారు. అందకు అనుగుణంగా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తుంది. వర్షాభావ పరిస్థితులతో ఆలయ పరిసర ప్రాంతాల్లో నీరు లేక పూర్తిగా ఎండిపోయింది. కానీ ఆలయాన్ని ఆనుకనున్న ఘణపురం ప్రాజెక్టులో నీళ్ళు ఉండటంతో గతరెండు రోలుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు బోరు మోటర్లతో నీటిని డంపు చేస్తున్నారు. ఇప్పటికే నీళ్ళు ఆలయ మడుగుఓలంకి చేరాయి. నేటి సాయంత్రానికి పూరినత స్థాయిలో నీళ్ళు చేరుకుంటాయి. జాతరకు ఆలయ ప్రాంగణాన్ని సర్వగా సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.





ఏర్పాటు చేసిన షవర్లు, ఆలయ పరిసరాల్లోకి చేరుతున్న నీరు

మాఘస్నానాలకు ఎలాంటి ఇబ్బందులు లేవు: చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి
ఏడుపాయల్లో మాఘస్నానాలు చేసేందుకు భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండ ఏర్పాట్లు చేస్తున్నాం. ఘణపురం డ్యాం నుండి నీటిని డంప్ చేయడంతో పాటు షవర్లు ఏర్పాటు చేశాం.
స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ప్రభుత్వం సహకారంతో జాతర ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

దేశ విదేశాల్లో కీర్తి గడించిన సంగీత, నృత్యకళాశాల

● విజయనగరం కళాశాల శత జయంతి ప్రారంభ కార్యక్రమంలో మంత్రి గంటా



ఆదిభట్ల విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రులు గంటా, సుజయ్

ప్రభాతవార్త జిల్లాప్రతినిధి-విజయనగరం: మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల శతజయంతి ఉత్సవాల నిర్వహణ భారతదేశంలోనే ఒక అరుదైన సంఘటనగా భావిస్తున్నానని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కళాశాల శతజయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల పునరుద్ధరణ పనులు రికార్డ్‌టైమ్‌లో పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కళాశాలలో విద్యార్థులైన వారు ఎంతోమంది దేశ విదేశాలలో మంచి పేరు ప్రఖ్యాతులతో స్థిరపడి ఉన్నారని, ఈ కళాశాలను స్ఫూర్తిగా తీసుకుని అమరావతిలో కూడా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించారని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల శత జయంతి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లు రెండు నెలల ముందు నుంచి ప్రణాళిక బద్ధంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. విజయనగరం జిల్లాను సాంస్కృతిక రాజధానిగా చేయడానికి నావంతు కృషి చేస్తానని ఈ జిల్లాకు సాంస్కృతిక రాజధానిగా ప్రకటించటానికి అన్ని అర్హతలున్నాయని ఆయన తెలిపారు. ఉదయం నిర్వహించిన శోభాయాత్రలో దాదాపు ఆరు వేల మంది పాల్గొన్నారంటే జిల్లా ప్రజలకు సాంస్కృతిక పట్ల ఎంత ఆసక్తి ఉన్నదో అర్థమవుతుందని ఆయన అన్నారు. ప్రతి జిల్లాలో ఆ జిల్లా ప్రాముఖ్యతనుబట్టి ఆ జిల్లాలో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కూచిపూడి నృత్యాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి రూ.వంద కోట్లు నిధులిచ్చి దానిని అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. హరికథా పితామహులు ఆదిభట్ల నారాయణదాసు స్వగ్రామమైన బొబ్బిలి మండలం అజ్జాడ గ్రామంలోని పాఠశాలకు ఆయన పేరు పెట్టాలని నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలు నిర్వహణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.రెండు కోట్లు మంజూరు చేయటంతో పాటు భవన మరమ్మతులు చేసేందుకు రూ.90 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సంగీత నృత్య కళాకారులకు వసతి గృహం ఏర్పాటు చేసేందుకు, కళాశాలలో ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన సూచించారు. రాష్ట్ర గనుల భూగర్భశాఖ మంత్రి ఆర్.వి. సుజయ్‌కృష్ణ రంగారావు మాట్లాడుతూ మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల శతజయంతి ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. మరో వంద సంవత్సరాల పాటు కళాశాల ఉండే విధంగా కళాశాలను పునరి ్నర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. దీని ద్వారా జిల్లాలో మరో కళాక్షేత్రం ఏర్పాటైందని ఈ కళాశాలలో మూడు రోజుల ఉత్సవాలే కాకుండా ఎల్లప్పుడు ఉత్సవాలు నిర్వహించే విధంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కళాశాల ప్రాంతంలో మొదటి చూసినప్పుడు చాలా పాడైనట్లు అనిపించిందని, ఉత్సవాల నిర్వహణ సమయానికి పనులు చేయగలమా అనే సందేహం కలిగిందని కాని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పనులను సక్రమంగా పూర్తిచేయడంతోపాటు కళాశాల ప్రాంగణమంతా పచ్చని మొక్కలతో ఉండే విధంగా కలెక్టర్ కృషి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు విచ్చసే కళాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలలో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళ్ళాశాల ఉత్సవాల సమయంలో ఈ జిల్లాకు కలెక్టర్ పనిచేయడం నాపూర్వ సుకృతమని, వంద సంవత్సరాల పండగలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగిందస్తున్నారు. ఈ కళాశాల నుంచి ఎంతో మంది విద్యార్థులు గొప్ప వారయ్యారని తెలిపారు. ఈ కళాశాల శతజయంతి ఉత్సవాలు న్విహించాలని తలంచి ఇరువురు మంత్రులు ఈ ప్రాంతాన్ని సందర్శించి, నిధులు మంజూరుకు ఎంతగానో కృషి చేసి సహాయ సహకారాలు అందించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోత్సహంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాంతీయ వాసులకు తగినట్లుగా ఉత్సవ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థులు కలిసి ఈ కళాశాలకు మళ్ళీ జీవంపోశారని వారు చెబుతుంటే నాకు ఎంతో ఆనందం కలిగిందని ఆయన తెలిపారు. జిల్లాకు ఈ కళాశాల ఒక అద్భుతమైన సంపదని, ఈ కళాశాలకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా అందరం ప్రయత్నిద్దామని ఆయన సూచించారు. ఈ కళాశాలను సుందరీకరణ చేయడానికి గ్రీన్ కార్పొరేషన్ సహాయ సహకారాలు, సూచనలతో మొక్కలు నాటడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కళాశాల కచేరి మందిరం పునరుద్ధరణతోపాటు, తరగతి గదులను కూడా ఆధునీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ వంద సంవత్సరాల కార్యక్రమం పట్టణంలో ఒక అద్భుతమైన కార్యక్రమంగా చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ విజయనగరం జిల్లా అంటనే కళలకు పుట్టినిల్లుయని, ఈ శతజయంతి ఉత్సవాలు ఒక గొప్ప కార్యక్రమానికి ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించడానికి రాష్ట ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేసేందుకు ఆయనకు దన్యవాదాలని ఆమె అన్నారు. దక్షిణ భారతదేశంలోనే ఈ కళాశాల మొట్టమొదటిదని ఆమె కొనియాడారు. హరికథా చూడామణి కోట సచ్చితానంద శాస్త్రి భాగవత శతజయంతి పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. అంతకుముందు మంత్రి తెలుగుతల్లి విగ్రహానికి, ఆదిభట్ల నారాయణదాసు విగ్రహానికి పూలమాలర్పించారు. అనంతరం కచేరి మందిరాన్ని ప్రారంభించారు. కచేరి మందిరంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. ఉదయం కోట వద్ద నుంచి పార్లమెంటు సభ్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు శోభయాత్రకు జెండావూపి ప్రారంభించారు. ఈ శోభాయాత్ర వివిధ వాయిద్య పరికరాల ప్రాముఖ్యతతో ఏర్పాటు చేసిన శకటాల శోభాయాత్ర మూడులాంతర్లు జంక్షన్, గంటస్తంభం, బాలాజీ జంక్షన్ నుంచి నృత్య కళాశాల చేరుకుంది. సంగీత నృత్య కళాశాలలో ఏర్పాటు చేసిన కళాశాల వ్యవస్థాపకులు మహారాజా పూసపాటి విజయ రామగజపతి రాజు విగ్రహావిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి, శాసనమండలి సభ్యులు గాదె శ్రీనువాసుల నాయుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ కిమిడి మృణాళిని, గ్రంథా లయ సంస్థ అధ్యక్షులు బొద్దల నరసింగరావు, సంయుక్త కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, సంయుక్త కలెక్టర్ -2 జె.సీతారామారావు, కళాశాల ప్రిన్సిపాల్ బురిడి అనురాధ పరశురాం, పలువురు జిల్లా అధికారులు, కళాకారులు, అధ్యాపకులు, పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

న్యాయవ్యవస్థ క్రియాశీలకమైనది

◆ త్వరలో 5వేల పోస్టుల భర్తీకి చర్యలు

◆ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్



నూతన హైకోర్టు భవనాలను ప్రారంభిస్తున్న చీఫ్ జస్టిస్ రంజన్‌గొగొయ్

అమరావతి, ఫిబ్రవరి3, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: మారుతున్న కాలానికనుగుణంగా న్యాయవ్యవస్థ క్రీయాశీలకమైన పాత్ర పోషించాలని న్యాయవ్యవస్థలో మార్పులు తీసుకురావాలని ప్రతి ఒక్కరికి న్యాయం చేరువకావడానికి కృషిచేయాలని త్వరలో 5 వేల పోస్టులు భర్తీ చేస్తామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గోగోయ్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అమరావతి రాజధాని లోని నేలపాడులో శాశ్వతహైకోర్టు భవనాలకు శంకుస్థాపన చేశారు. అలాగే నూతనంగా నిర్మించిన తాత్కాలిక హైకోర్టు భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి నూతన రాజధానిలో పెద్దఎత్తున భవానలను సమకూర్చడం ఎంతో సంతోషకరమని ఆనందకరమైన క్షణమని అమరావతిలో సిటీ సివిల్ కోర్టు ఆధునిక శైలీలో నిర్మిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరికీ అందుబాటులోనికి న్యాయవవ్యవస్థను తీసుకురావడం ఎంతో సంతోషకరమని హైకోర్టు ప్రజల సంస్కృతికి రాజధానికి ఆనందానికి ప్రతీక అని గుర్తుచేశారు. కోర్టుల నిర్మాణాలు అన్నిరకాల సదుపాయా లు కల్పించడం ముఖ్యమంత్రి చంద్రబాబు రాజ్యాంగ పరమైన బాధ్యతలను నిర్వహించడం న్యాయవ్యవస్థలో రాజ్యాంగ విలువలకే తప్ప వ్యక్తిగత అభిప్రాయాలకు తావుండకూడదని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవ్యవస్థ ఏన్నో సవాళ్ళను ఎదుర్కొంటుందని వాటిలో భాగంగా కేసుల పెండింగ్ ముఖ్యమైందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో 3కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఈ ఏడాదిలోపు 81లక్షల కేసులు పరిష్కరిస్తామని మరో 50లక్షల పెండింగ్ కేసులుంటాయని ఇవన్ని చాలా చిన్నకేసులని వాటిని సత్వరంగా పరిస్కరిస్తామని 25లక్షల కేసులు పదేళ్ళుగా పెండింగ్‌లో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. సత్వర కేసులు పరిష్కరించక పోవడంతో జాప్యం జరగడం న్యాయ వ్యవస్థకే మచ్చలాంటిదని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా న్యాయ మూర్తులు సిబ్బంది 5వేలకు పైబడి ఖాళీలున్నాయని 5వేల మంది న్యాయాధికారులను భర్తీచేస్తే కేసులు వెనువెంటనే పరిష్కరిస్తారని 2019చివరి నాటికి 75 శాతం పోస్టులు భర్తీచేస్తామని 275జడ్జి పోస్టులకు హైకోర్టుల నుంచి ప్రతిపాదనలు రావాల్సి ఉందని మిగిలిన పోస్టులన్నీ నూరుపోస్టులు సుప్రీంకోర్టు కొలిజీయం పరిశీలనలో ఉన్నాయని వీటిని రెండు మూడు వారాల్లో భర్తి చేస్తామని న్యాయమూర్తుల ఖాళీలను భర్తీచేస్తే పెండింగ్ కేసులు తగ్గు ముఖం పడతాయని హైకోర్టును స్వల్పకాలంలో అత్యంత వేగవంతంగా భవనాలను పూర్తిచేయడం ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలేనని బాబును ఆయన కొనియాడారు.

'మృత్యు' తీగలు

❖ విద్యుత్ షాక్‌తో నలుగురు మృతి

❖ మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారే

❖ గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు

ప్రభాతవార్త - శ్రీకాకుళం: వ్యవసాయమే ఆకుటుంబ జీవనాధరం. అరటి పెంపకంతో వచ్చిన ఆదాయంతో కుటుంబ పోషణ చేసుకుంటుంది ఆ కుటుంబం. ఎప్పటిలాగే అమ్మకానికై అరటిగెల్లను కోసేందుకు వెల్లిన ఆనలుగురిని మృత్య తీగలు యమపాశం వలే చుట్టు ముట్టాయి. నలుగురు అక్కడికక్కడే మృత్యవాత పడ్డారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృత్యఘోషతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలోని తాంవాడ పంచాయతీ పరిధిలోగల కొత్త రౌతుపేట గ్రామానికి చెందిన కొమ్ము వెంకన్న (50), ఆబోతుల రాములు (55), ఆబోతుల పుణ్యవతి (45), రౌతు బంగారమ్మ (45) ఆదివారం అరటి గెల్లను కోసేందుకు వెళ్లగా అప్పటికే తెగిపడి ఉన్న విద్యుత్ తీగలను గుర్తించని కొమ్ము వెంకన్న విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. అతడిని కాపాడేందుకు ఆబోతుల రాములు, ఆబోతుల పుణ్యవతి, రౌతు బంగారమ్మ ప్రయత్నించగా వీరు కూడా విద్యుత్ షాక్‌కుగురై మృత్యవాతపడ్డారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు.

విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం: విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం సంబవించిందని గ్రామస్తులు విద్యుత్ శాఖాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలు తెగి పడిన విషయాన్ని పలుమార్లు విద్యుత్ శాఖాధికారులకు తెలియ జేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు చెబుతున్నారు.

డిమాండ్లు పరిష్కరించకుంటే నేటినుంచి బంద్

❑ ఐక్యతేబలమంటూ తిరుమలవాసుల మానవహారం



తిరుపతిలో కొనసాగుతున్న తిరుమలవాసుల దీక్షలో మానవహారం

తిరుమల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త ప్రతినిధి: దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా ఎదుర్కొంటున్న న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి, టిటిడి అధికారుల వేధింపుల నుంచి విముక్తికి తిరుమల నిర్వాసితులు చేపట్టిన దీక్షలకు అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు టిటిడి ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో తిరుమలవాసులు దీక్షలను కొనసాగిస్తున్నారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనం వద్ద తిరుమల స్థానిక సంక్షేమ సంఘం నాయకులు చేపట్టిన దీక్షలు ఆదివారం ఐదవ రోజుకు చేరాయి. పట్టువదలని విక్రమార్కుల్లా తిరుమల వ్యాపారులు దీక్షచేస్తుంటే టిటిడి అధికారులు అధేధోరణితో కఠినంగా వ్యవహరిస్తుండటంతో వీరి మధ్య చర్చలకు అవకాశం లేకపోతోంది. తిరుమల వ్యాపారుల దీక్షలపై స్వయంగా రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించుకుని ఓ కమిటీని ఏర్పాటు చేయాలని టిటిడి అధికారులను ఆదేశించారు. అయితే ఈ కమిటీ ఎందుకని, తమకు కనీస సౌకర్యాలు కల్పించడంలో, వున్న వాటిని వినియోగించుకోవడంలో హక్కులేకపోతోందనే వాదనను తిరుమలవాసులు వినిపిస్తున్నారు. ఆదివారం టిటిడి ఉన్నతాధికారులు తిరుమలవాసులను కలసి కూలంకుషంగా చర్చలు జరుపుతారని అందరూ ఊహించినా సాయంత్రం వరకు వీరివైపు కూడా కన్నెత్తి చూడక పోయారు. ఆదివారం అర్ధరాత్రి లోపు తమకు రాతపూర్వక హామీ ఇవ్వకుంటే నిరాహారదీక్షలకు కూర్చుంటామని, సోమవారం నుంచి తీవ్ర స్థాయిలో ఆందోళన చేపడతామని వెల్లడించారు. ఓ దశలో తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నరసింహయాదవ్ కల్పించుకుని దీక్షలు విరమింప జేయడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. శుక్రవారం రాత్రి తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ కూడా తిరుమల వాసులను కలసి వారికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీపై భరోసానిచ్చారు. అయినా ఏమాత్రం ఖాతరుచేయలేదు. తమకు టిటిడి ఉన్నతాధికారులనుంచి లిఃత పూర్వకంగా స్పష్టమైన హామీలభిస్తే పరిశీలిస్తామని తేల్చిచెప్పేశారు. దీంతో శనివారం కూడా యధావిధిగా తిరుపతిలో తిరుమలస్థానికులు దీక్షలు కొనసాగిసున్నారు. దశాబ్ధాల తరబడి తిరుమలలో ఎదుర్కొంటున్న సమస్యలు, పడుతున్న ఇబ్బం దులపై టిటిడిగానీ, ముఖ్యమంత్రిగానీ మాటలతో చెబితే వినేది లేదని, రాతపూర్వకంగా హామీ ఇస్తేనే దీక్షలు విరమింపజేస్తామని తిరుమల నిర్వాసితుల సంక్షేమసంఘం తేల్చి చెప్పింది. ఎన్నోఏళ్ళుగా నాయకులు ఇచ్చిన హామీలు పరిష్కరించడంలో విఫలమైపోయారని, తాజాగా ముఖ్యమంత్రి టిటిడి అధికారులకు చేసిన సూచనలు వల్ల ఏమాత్రం లాభంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుమల స్థానికులు తమవాదన వినిపించడంతో అటు టిటిడి ఇటు ప్రభుత్వంలో తీవ్రస్థాయిలో ఆలోచించాల్సిన అవసరం వచ్చింది. తమకు న్యాయం జరిగేవరకు ఆందోళన విరమించేదిలేదని, ప్రాణాలు పోయినా ఖాతరుచేయబోమని పలువురు తిరుమల నిర్వాసితులు, తిరుమల సంక్షేమసంఘం నాయకులు మునిరెడ్డి, జెకె, జెబి శ్రీనివాసులు, గిరి, సత్యనారాయణ, రామ్మూర్తి రాయల్, దామోదరం, వెంకటేశ్, పెంచలయ్య, ప్రవీణ్‌రాయల్ పేర్కొన్నారు. తిరుమలలో షాపుల ముందు ఆక్రమణల పేరుతో 25 వేల నుంచి ఒక లక్ష రూపాయల వరకు జరిమానాలు విధించడం దారుణమని వాపోయారు. టిటిడి గతంలో మంజూరు చేసిన డిఅండ్‌వో ట్రేడ్‌లైసెన్స్ కలిగిన వారికి యధావిధిగా వ్యాపారాలు కొనసాగించాలని, స్థానికేతరులుకు తిరుమలలో హాకరు లైసెన్స్‌లు ఇచ్చే ప్రయత్నాలకు స్వస్తిపలకాలని డిమాండ్ చేశారు. ఇదిలా వుండగా తిరుమల వాసుల దీక్షలపై టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ కూడా తిరుమల స్థానికులకు పూర్తి న్యాయం చేస్తామని, భక్తులకు సేవలందించేందుకు స్థానికులు అవసరమని, దుకాణాలు, బాలాజీనగర్‌లో సమస్యలపై టిటిడి ప్రత్యేక దృష్టిసారిస్తుందని తెలిపారు. స్థానికులకు పూర్తిన్యాయం చేస్తామని అన్నారు. అయినా తిరుమల వాసులకు లభించని హామీతో సోమవారం నుంచి బంద్‌కు సిద్దమవుతున్నారు.

నల్లమందు పంట సాగుపై ఎక్సైజ్ సిబ్బంది దాడి

❖ 11ఎకరాల్లో సాగుచేసిన వైనం, 8 మంది అరెస్టు



నల్లమందు పంటను పరిశీలిస్తున్న ఎక్సైజ్ కమిషనర్ అనసూయాదేవి

ముదిగుబ్బ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మండలపరిధిలోని ఎన్ఎస్‌పి కొట్టాల సమీపంలో ప్రభుత్వం అనుమతి లేకుండా నల్లమందు (ఓపిఎం) పంటను సుమారు 11 ఎకరాల్లో సాగుచేసినట్లు పక్కాసమాచారం తెలియడంతో ఎక్సైజ్ సిబ్బంది మెరుపు దాడిచేసి సాగు చేసిన వారు 8 మందిని అరెస్టు చేశారు. ఎక్సైజ్ కమిషనర్ అనసూయదేవి తెలిపిన వివరాలమేరకు, ఎం.కొట్టాలకు చెందిన వెంకట రాముడు, వెంకటనారాయణ, చంద్ర, ధనుంజయ్యరెడ్డి అనే రైతులకు చెందిన 11 ఎకరాల్లో చిత్తూరు జిల్లాకు చెందిన రెడ్డెప్ప, నాగార్జున, వీరనాగ, నరసింహులు, కిషోర్, మునికృష్ణ అనే వ్యక్తులు ఎం.కొట్టాల వద్ద రైతుల నుంచి భూములను కౌలుకు తీసుకుని నల్లమందు సాగు చేసినట్లు తెలిపారు. అయితే ఈ భూములలో సోపు పంటను పండించేందుకు భూములను తీసుకుంటున్నట్లు రైతులను నమ్మబలికారు. అసలే కరువుతో అల్లాడుతున్న రైతులు ఎకరాకు రూ.10 వేలు ఇస్తామనగానే వెంటనే వారికి కౌలుకు ఇచ్చేందుకు సిద్దపడ్డారు. అయితే పంట ఏమిటో తెలియక పోవడంతో చిత్తూరుకు చెందిన వ్యక్తులు 11 ఎకరాల్లో 42 వేల మొక్కలు పెంచారన్నారు. అయితే ఈపంట నల్లమందు తయారీకి, డ్రగ్స్‌కి ఉపయోగపడుతుందన్నారు. ఇంత పెద్ద ఎత్తున మండలంలో ఈ పంటను సాగుచేయడం కలకలం సృష్టించిందన్నారు. అయితే రైతులను మోసంచేసి పంట సాగు చేసిన కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ సిబ్బందితో కలిసి మండల తహాశీల్దారు మాదవరెడ్డి పంటను పంచనామాచేసి వాటిని ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అయితే రైతులు ఎవరైనా ఈ పంటను సాగు చేయాలంటే ప్రభుత్వం అనుమతి తప్పనిసరి అని, ప్రభుత్వ అనుమతి లేకుండా సాగుచేస్తే 10 నుంచి 20 సంవత్సరాల వరకు శిక్షా అర్హులన్నారు.

గోవిందరాజ స్వామి ఆలయంలో కిరీటాల దోపిడీ

ఇంటిదొంగల పనేనా?

❖ దర్యాప్తు ముమ్మరంగా చేస్తున్న అధికారులు

❖ సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలని బిజెపి డిమాండ్

తిరుపతి, ఫిబ్రవరి 3: ఏడుకొండలవాడు కొలువుదీరిన తిరుపతిలో మరోసారి దొంగలుపడ్డారు. గోవిందరాజస్వామి ఆలయంలో 3 స్వర్ణ కిరీటాలు మాయమైన ఘటన దుమారం రేపుతోంది. కోదండరాముడి ఆలయంలో జరిగిన ఆభరణాల గోల్‌మాల్ మరవకముందే, తాజాగా 50 లక్షల విలువుచేసే కిరీటాలు మాయం కావడం చర్చనీయాంశమైంది. పోలీస్, విజిలెన్స్ సిబ్బంది దర్యాప్తు ప్రారంభించారు.

స్వర్ణ కిరీటాలు మాయం: తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఉత్సవ మూర్తులకు సంబంధించిన 3 స్వర్ణ కిరీటాలు అదృశ్యం కావడం కలకలం రేపుతోంది. శనివారం సాయంత్రం వెలుగుచూసిన ఘటనపై టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీదేవి, భూదేవి, మలయప్ప స్వామికి చెందిన 3 స్వర్ణ కిరీటాల బరువు 1351 గ్రాములు ఉంటుందని పేర్కొన్నారు. దాదాపు 50లక్షల రూపాయల విలువజేసే కిరీటాలు ఎవరు దొంగిలించారనేది సస్పెన్స్‌గా మారింది. సెక్యూరిటీ సిబ్బంది కంటపడకుండా, సిసి కెమెరాల కళ్లుగప్పి ఎలా ఎత్తుకెళ్లారనేది ప్రశ్నార్థకంగా మారింది. అయితే కిరీటాలు దొంగిలించిన కళ్యాణ మండపంలో సిసి టివి కెమెరా లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇదివరకు అక్కడ సిసి కెమెరా ఉన్నా...అది పనిచేయకపోవడంతో దాన్ని తొలగించినట్లు తెలుస్తోంది. దాంతో నిందితులెవరనేది గుర్తించడం కష్టంగా మారింది. ఆలయ ప్రాంగణంలో 12సిసి కెమెరాలు ఉన్నప్పటికీ, ప్రధానంగా చోరీ జరిగిన ప్రాంతంలో సిసి కెమెరా లేకపోవడం పోలీసులకు సవాల్‌గా మారింది.

దర్యాప్తు ముమ్మరం: మూడు స్వర్ణ కిరీటీలు మాయమైన ఘటనపై పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది 6 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు వేగవంతం చేశారు. గోవిందరాజ స్వామి ఆలయంలో సిసి కెమెరాల ఫుటేజ్ పరిశీలిస్తున్నారు. ఆ మేరకు కొన్ని కీలక ఆధారాలు లభ్యమైనట్లు తెలుస్తోంది. ఇంటి దొంగలే కిరీటాలు మాయం చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : బిజెపి డిమాండ్: కిరీటాలు చోరీ జరిగిన సందర్భంలో బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వామి వారి నగలకు భద్రత లేకుండా పోయిందంటూ ఆలయం ఎదుట ఆందోళనకు దిగారు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

అమరావతిలో 'ఎన్‌టిఆర్' స్మారక ఘాట్

60 మీటర్ల 'అన్న' కాంస్య విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

రాజంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు స్మారక ఘాట్‌ను అమరావతిలో కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. అమరావతి సమీపంలోని నీరుకొండ వద్ద 64 మీటర్ల ఎత్తున కాంస్య విగ్రహాన్ని అందులో ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఎన్‌టిఆర్ ఘాట్ నిర్మాణం బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు ఈనెల 7 నాటికి టెండర్లు పూర్తి చేసి వీలైనంత త్వరలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈనికి సంబంధించి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి ఇప్పటికే టెండర్ల ప్రక్రియను చేపట్టారు. 60 మీటర్ల ఎత్తు ఉండే కాంస్య విగ్రహంతో పాటు ఆర్కిటెక్చర్ పనులను కూడా చేపట్టనున్నారు. యేడాదిలోగా పనులు పూర్తి చేసేలా టెండర్లలో షరతులు విధించారు. ఇప్పటికే ఎన్‌టిఆర్ ఘాట్‌కు సంబంధించిన నమూనాను సిఆర్‌డిఎ సిద్ధం చేసినట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది.

అంతరిక్ష ప్రయోగానికి సిద్ధమవుతున్న జిశాట్ 31



భారతీయ 40వ కమ్యూనికేషన్ ఉపగ్రహం జిశాట్ 31

శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : భారతీయ కమ్యూనికేషన్ ఉపగ్రహం జిశాట్ 31 అంతరిక్ష ప్రయోగానికి సిద్ధమవుతోంది. భారత శాస్త్రవేత్తలు సమాచార ఉపగ్రహాలలో ఇప్పటికి 39 ప్రయోగాలు చేపట్టి ఉన్నారు. ప్రస్తుతం ఫ్రెంచిగయానాలోని అంతరిక్ష కేంద్రం నుంచి జిశాట్ 31 ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. ఈ నెల 6న తెల్లవారు ఝామున ఈ ప్రయోగం జరగనుండగా, ఆదివారం ఇస్రో జిశాట్ 31 ఉపగ్రహానికి సంబంధించిన ఫొటోలు విడుదల చేసింది. కమ్యూనికేషన్ రంగంలో ఎన్నో ఉపయోగాల కోసం ఈ ఉపగ్రహాన్ని తయారు చేశారు. 2535 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం శక్తివంతమైన కెయు బాండ్ ట్రాన్స్‌పాండర్లతో నిర్మించారు. ఇస్రోకు సంబంధించి 1-2కె బస్ తరహా ఉపగ్రహ తయారీగా దీన్ని ఇస్రో పేర్కొంది. ఫ్రెంచిగయానాలోని కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి ఏరియన్ 5 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. విశాట్ నెట్‌వర్క్ టెలివిజన్ సమాచారంతో పాటు డిజిటల్ వార్తా సేకరణ, డిటిహెచ్ సౌకర్యాలు, సెల్యులార్ అనుసంధానం వంటి సాంకేతిక సౌలభ్యానికి దేశంలోని ఎంపిక చేసిన భూభాగాలు, ద్వీపకల్పాల చిత్రీకరణకు ఈ ఉపగ్రహ సేవలు ఉపయోగపడతాయని ఇస్రో తాజా ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే ఇస్రోకు చెందిన శాస్త్రవేత్తల బృందం ఫ్రెంచిగయానా చేరుకుని ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. ఇందులో వివిధ కేంద్రాల ఇస్రో డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు ఉన్నారు.

ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగివుండాలి : విద్యాసింధు మాధవతీర్థస్వామి

తిరుమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: దేశ ప్రజలు భక్తిభావంతో, స్వామివారిపై విశ్వాసాలతో ఆధ్యాత్మిక భావంతో గడపాలని కోలార్‌కు చెందిన శ్రీ విద్యాసింధు మాధవతీర్థస్వామి సూచించారు. దేవునిపై భక్తితో మంచిమార్గాన్ని నడుచుకోవాలని, కలియుగంలో భగవంతుని నామ సంకీర్తనమే ముక్తికి మార్గమని అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరుని కరుణాకటాక్షాలతో దేశ ప్రజలు సుభిక్షంగా వుండాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు అన్నివిధాలా సంతోషంగా గడపాలని విద్యాసింధుమాధవతీర్థస్వామి అకాంక్షించారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం ఆదివారం ఉదయం ఆలయంవద్దకు చేరుకున్న మాధవతీర్థ స్వామి, వారి శిష్యులకు తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఆలయ డిపూప్యటీ ఇవో పి.హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ రమేశ్ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. మూలవిరాట్టుకును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకలు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మేల్‌ఛాట్ వ్రస్తం, శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

ఫిబ్రవరి 12న తిరుమలలో మినీ బ్రహ్మోత్సవం

తిరుమల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 12వ తేదీ మంగళవారం సూర్యజయంతిని పురస్కరించుకుని ఒకే రోజు ఏడు వాహనాలపై మలయప్పస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఒకే రోజు ఏడు వాహనాలను అధిరోహించి భక్తులను కటాక్షించడాన్ని ఒకరోజు బ్రహ్మోత్సవం, ప్రత్యేక బ్రహ్మోత్సవంగా పిలుస్తారు. 12వ తేదీ తెల్లవారుజామున 5.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు వివిధ వాహనాలపై శ్రీవేంకటేశ్వరుడు భక్తులను కటాక్షించనున్నారు. ఈ సందర్భంగా రథసప్తమిన అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు.

రథసప్తమిన జరిగే వాహనసేవల వివరాలు: ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనం, 9 గంటలకు చిన్నశేష వాహనం, 11 గంటలకు గరడ వాహనం, మధ్యాహ్నం 1 గంటకు హనుమంత వాహనం, 2 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4 గంటలకు కల్పవృక్షవాహనం, 6 గంటలకు సర్వభూపాలవాహనం, రాత్రి 8 గంటలకు చంద్రప్రభవాహన సేవలు నిర్వహిస్తారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార, ప్రతిపక్షాలు విఫలం

❖ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య



విలేకర్లతో మట్లాడుతున్న ఈశ్వరయ్య

మదనపల్లె క్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ప్రజాసమస్యల పరిష్కరించటంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు పూర్తిగా విఫలమైయ్యాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య విమర్శించారు. ఆదివారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ నాలున్నర ఏళ్ల పాటు బిజెపితో జతకట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకహోదా సాధనకు కృషి చేయకుండా, ఆది ఏమైనా సంజీవనినా ప్రజలు మరిచిపోలేదన్నారు. కాని మరో రెండునెలలో ఎన్నికలు వుండటంతో ఇప్పుడు బిజెపిని వదిలీ, కాంగ్రెస్‌తో జతకట్టి రాష్ట్రానికి హోదా ఇవ్వాలని డిమాండ్ చేయటం సిగ్గు చేటన్నారు. ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కరించటంలో విఫలమైయ్యా రన్నారు. లక్షల వేతనాలు తీసుకుని అసెంబ్లీకి వెళ్లకపోవటం దారుణమన్నారు. చంద్రబాబునాయుడు, జగన్‌లు ఇద్దరు అవినీతిలో రారాజులని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు తాయిలాలు ప్రకటించటం, భూటకపు హామీలు ఇవ్వటం ప్రజలు గుర్తుంచుకోవా లన్నారు. ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు. వీరికి ప్రత్యామ్నాయంగా సిపిఐ, సిపిఎం, జనసేనలను ఆదరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామానాయుడు, నాయకులు క్రిష్ణప్ప, సాంబశివ, మురళి, రాంమూర్తి, రెడ్డెప్ప నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య

కమిషనర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే పేదలైన గిరిజన విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద 20 లక్షల రూపాయల వరకూ ఆర్థిక సహాయం చేస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు వెల్లడించారు. ఈమేరకు ఒక ప్రకటనలో అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత కొరియా దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో చదువుకొనాలనుకునే వారికి ఈ పథకం కింద 20 లక్షల రూపాయల వరకూ ఆర్థిక సహాయం మంజూరు చేయబడుతుందని చెప్పారు. అంతేకాకుండా వీసా ఫీ, ఒక వైపు విమాన ప్రయాణ చార్జీలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద గరిష్ట వయో పరిమితి జూలై 1వ తేదీ నాటికి 35 సంవత్సరాలకు మించకూడదని వెల్లడించారు. అదేవిధంగా విద్యార్ధి కుటుంబం యొక్క సంవత్సర ఆదాయం అన్ని విధాలుగాను 5 లక్షల రూపాయలకు మించకూడదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన విద్యార్థులు డాక్యుమెంట్లను అప్ లోడ్ చేయడంతోపాటు, టిఇఎల్ఎఎన్ జిఎఎన్ ఎఇపిఎఎస్ఎస్.సిజిజి.జిఒవి.ఐఎన్ నందు నిర్ణీత ఫార్మెట్‌లో దరఖాస్తు చేసుకో వాలని కమిషనర్ తెలిపారు.

పొగాకురహితంగా పర్యాటక ప్రాంతాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: పొగాకు ఉత్పత్తుల భారీ నుంచి ప్రజల ఆరోగ్యాన్ని కపాడుకోవాలని పర్యాటక శాఖ నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలు, ప్రదేశాలను పొగాకు రహితంగా తీర్చిదిద్దాలని తెలంగాణ పర్యాటక శాఖ కమిషనర్ సునిత ఎం.భగవత్ ఆదేశాలు జారీ చేశారు. తమ పరిధిలోకి వచ్చే అన్ని పర్యాటక ప్రదేశాలలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యాటక ప్రదేశాలన్ని పొగాకు రహితంగా మార్చాలంటూ వాలంటరీ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కృషి చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే ఆఫ్ ఇండియా 2016-17 ప్రకారం, తెలంగాణాలో 17.8శాతం మంది పెద్దలు(15 సంవత్సరాలు లేదా అంత కంటే ఎక్కువ) పొగాకు, మరో రూపంలో పొగాకు ఉత్పత్తులను వాడుతున్నారన్నారు. పొగాకు వాడకం వల్ల వ్యాధులు రావడం, వైకల్యం చెందడం, తీవ్ర అనారోగ్య సమస్యలతో పాటు చివరకు ప్రాణహానికి దారితీస్తుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పొగాకు నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సర్వే నివేదిక హెచ్చరించింది. సిగరెట్లు, ఇతర పొగాటు ఉత్పత్తుల చట్టం సెక్షన్ 4(పిఒటిపిఎ) ప్రకారం బహిరంగ ప్రదేశాలలో ధూమపానం నిషేదం, అసుపత్రులు, విద్యాసంస్థలు, సినిమాహాల్స్, ప్రజా రవాణా, విమానశ్రయాలు, బస్సు స్టాపు, స్టేషన్, రైల్వే స్టేషన్లు, హోటళ్లు, రెస్టారెంట్లు అన్ని రకాల కార్యాలయాలు, లైబ్రరీలు, షాపింగ్ మాల్స్, క్యాంటిన్లు/ రిఫ్రెష్మంట్ గదులు, పోస్టాఫీసులు, వినోద పార్కులు, న్యాయస్తానాలు, డిస్కోటెక్కులు, పబ్బులు, బార్లు, కాఫీ, గృహాలు, పర్యాటక ప్రాంతాలలో పొగతాగవద్దన్న నిబంధనలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం పొగాకు రహితంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ కమిషనర్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని, ఇందులో విహెచ్ఎఐ భాగమవ్వడం ఆనందంగా ఉందని, అందరు కలిసి తెలంగాణను పొగాకు రహిత రాంష్ట్ర తీర్చిదిద్దాలని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కార్యదర్శి డా.ఎ.శ్రీకాంత్ అన్నారు.

నిజామాబాద్ ఎంపి టికెట్ రాదేమోనని మధుయాష్కీ కుట్ర

షోకాజ్ నోటీస్ అందలేదు: కొమొరెడ్డి

మెట్‌పల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపి టికెట్ రాదేమోనని మాజీ ఎంపి మధుయాష్కీ కుట్ర పన్ని పార్టీ నుండి షోకాజ్ నోటీస్ పంపి సస్పెండ్ చేసినట్లు ప్రసార మాధ్యమాలలో దుష్ప్రాచారం చేస్తున్నారాని మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు మాజీ ఎంపి మధుయాష్కీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన నివాసంలో 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ నుండి పంపిన షోకాజ్ నోటీస్ అందలేదని ఆయన పేర్కొన్నారు. షోకాజ్ నోటీస్ అందనప్పుడు తాను వివరణ ఇవ్వనప్పుడు కాంగ్రెస్ పార్టీ బహిష్కరించిందని ప్రసార సాధన మాధ్యమాలలో రావడం...మాజీ ఎంపి మధుయాష్కీ కుట్రలో భాగమేనన్నారు. సిఎం కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ పార్టీ నుండి నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి మధుయాష్కీ పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కదన్నారు. ఇందుక నిదర్శనం 7 అసెంబ్లీ సెగ్మెంట్లలలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలైందని అలాంటి అసమర్థ పేపర్ టైగర్ మధుయాష్కీని నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేయిస్తే కాంగ్రెస్ పార్టీ చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ తనను సస్పెండ్ చేస్తే ముందుగా 7 అసెంబ్లీ స్థానాలలో ఘోర పరాజయానికి బాధ్యున్ని చేస్తూ మధుయాష్కీని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ అధిష్టానానికి విన్నవిస్తానన్నారు. నిజామాబాద్ ఎంపి కవితకు ధీటుగా నిలవాలంటే నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రియాంక గాంధీని పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు రాహుల్ గాంధీని కలిసి కోరుతానని ఆయన పేర్కొన్నారు.

నేటి నుంచి రహదారి భద్రతా వారోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ 30వ రోడ్డు భద్రతా వారోత్సవాలను ఫిబ్రవరి 4వ తేది నుంచి ఫిబ్రవరి నుంచి 10వ తేది వరకు అన్ని డిపోలలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆర్‌టిసి అదికారులు తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రతి డిపోలో డిపో మేనేజరు, డిపో పరిధిలోని ప్రయాణీకుల సంఘం ప్రతినిధులు, రవాణా, పోలీసు, న్యాయ, ఇతర ప్రముఖ వ్యక్తులను డిపోకు ఆహ్వానించి సూపర్‌వైజర్లు, డ్రైవర్లు, కండాక్టర్లు, గ్యారేజీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సురక్షిత డ్రైవింగ్‌పై సూచనలు, సలహాలు అందజేసేలే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా రహదారి భద్రతపై సంస్థ సిబ్బంది, ప్రయాణీలకు అవగాహన పెంచేందుకు బ్యానర్లు, పోస్టర్లు, స్కిక్కర్లు లాంటిని ముద్రించి వాటిని ప్రధా కూడళ్లు, బస్‌స్టేషన్‌లలో ప్రదర్శించనున్నారు. రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా సిబ్బందికి ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు, వారికి సురక్షిత డ్రైవింగ్‌పై శిక్షన తరగతులు ప్రతి జోనల్ ట్రైనింగ్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా బస్సు మెంటనెన్స్‌పై ప్రత్యేక శ్రద్ద వహించడం జరుగుతుందన్నారు. సురక్షిత డ్రైవింగ్‌పై సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యధిక కాలం ప్రమాద రహిత డ్రైవింగ్ చేసిన డ్రైవర్లను డిపో/ రీజియన్/జోనల్ స్థాయిలో మొదటి ముగ్గురికి, రాష్ట్రస్థాయిలో ముగ్గురిని ఎంపిక చేసిన నగదు ప్రోత్సాహాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఎండి చేతుల మీదుగా ఈ బహుమతులను అందిస్తున్నట్లు తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో వివిధ కేటగిరిలలో అతి తక్కువ ప్రమాదాల రేటు నమోదు చేసిన డిపోల మేనేజర్, సూపర్‌వైజర్‌లను ఎంపిక చేసి. వారికి నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలతో గౌరవించనున్నట్లు తెలిపారు. కేటగిరి-1లో 121 కంటే ఎక్కువగా షెడ్యూల్ కలిగిన డిపోలు మొదటి బహుమతి రూ.33,000, ద్వితీయ బహుమతి రూ.21,400, కేటగిరి-2లో 66 నుంచి 120 షెడ్యూల్‌లు కలిగిన డిపోలకు మొదటి బహుమతి రూ.26000, ద్వితీయ బహుమతి రూ.17200, కేటగిరి మూడులో 65 అంతకంటే తక్కువ కలిగిన డిపోలు రూ.18000 నుంచి రూ.12400 బహుమతులను అందిస్తున్నారు.

నగదు ప్రోత్సాహకాలు

స్థానం	రాష్ట్రస్థాయి	జోనల్ స్థాయి	రీజయన్ స్థాయి	డిపోస్థాయి
ప్రథమ	12000	4500	3250	2000
ద్వితీయ	10000	4250	3000	1750
తృతీయ	8000	4000	2750	1500

రోహింగ్యాల పిల్లలకు తప్పుడు జనన ధృవీకరణ పత్రాలు

నాలుగేళ్ల నాటి కేసులో కోఠి మెటర్నటీ ఆస్పత్రి అధికారి అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: నగర శివార్లలోని పహాడి షరీఫ్ ప్రాంతంలో తలదాచుకుంటున్న రోహింగ్యా శరణార్థుల పిల్లలకు తప్పుడు జనన ధృవీకరణ పత్రాలు ఇచ్చినందుకు కోఠిలోని ప్రభుత్వ మెటర్నటీ ఆసుపత్రికి చెందిన జూనియర్ అసిస్టెంట్‌ను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నాలుగేళ్ల నాడు జరిగిన ఈ ఘటనలో తప్పుడు జనన ధృవీకరణ పత్రాల ఆధారంగా రోహింగ్యా శరణార్థులు తమ పిల్లలకు భారత పౌరసత్వంతో పాటు పాస్‌పోర్టులు కూడా పొందేందుకు ప్రయత్నించగా దీనిపై విచారించిన సిసిఎస్ పోలీసులు ఈ గోల్‌మాల్‌ను అడ్డుకోవడంతోపాటు ఈ మొత్తం భాగోతంలో ప్రభుత్వ ఆసుపత్రి జూనియర్ అసిస్టెంట్ పాత్రను నిగ్గు తేల్చారు. వివరాలు ఇలావున్నాయి.
పహాడీ షరీఫ్ ప్రాంతంలో శరణార్థులుగా వుంటున్న రోహింగ్యాలు ఇక్కడే శాశ్వతంగా వుండేందుకు తాము భారత ప్రజలమని చెప్పుకునేందుకు చేస్తున్న యత్నా లను పోలీసులు మరోమారు నిలువరించారు.
ఇప్పటికే అనేక మంది శరణార్థులు తప్పుడు పద్ధతిలో రేషన్ కార్డులు, ఆధార్ కార్డులను పొందగా దీనిపై విచారిం చిన పోలీసులు శరణార్థులతో పాటు వారికి సహకరించిన స్థానికులతో పాటు పలువురు పోలీసులను కటకటాల్లో నెట్టారు. తాజాగా ఇటువంటిదే మరో ఘటన వెలుగు చూసింది. ఇక్కడి శరణార్థుల్లో కొందరు తమ పిల్లలు హైదరాబాద్‌లో జన్మించినట్లు తప్పుడు జనన ధృవీకరణ పత్రాలు పొందేందుకు యత్నించగా 2015లో ఇందుకు కోఠిలోని ప్రభుత్వ మెటర్నటీ ఆసుపత్రికి చెందిన జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ సుజాతుల్లా సహకరించాడు.
రోహింగ్యా శరణార్థుల పిల్లలు ఇద్దరు ఎక్కడో జన్మించగా వారు 2015 మార్చిలో కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించినట్లు సుజాతుల్లా తప్పుడు జనన ధృవీకరణ పత్రాలు జారీ చేశాడు. ఇందుకుగాను అతను లక్ష రూపాయలు లంచం తీసుకున్నాడు. కాగా సుజాతుల్లా జారీ చేసిన తప్పుడు జనన ధృవీకరణ పత్రాల ఆధారంగా రోహింగ్యా శరణార్థులు ఇద్దరు పసి బాలలకు భారత పౌరసత్వంతో పాటు పాస్‌పోర్టులకు దరఖాస్తు చేసుకున్నారు.
అయితే దీనిపై అనుమానం వచ్చిన పోలీసులు లోతుగా విచారించగా ఈ గోల్‌మాల్ వ్యవహారం రట్టయ్యింది. దీనిపై సిసిఎస్ పోలీసులు విచారణ చేబట్టి కేసు నమోదు చేశారు. అనంతరం తప్పుడు పనులకు పాల్పడిన రోహింగ్యా శరణార్థులను అరెస్టు చేయగా ఇందులో కోఠిలోని ప్రభుత్వ మెటర్నటీ ఆసుపత్రికి చెందిన జూనియర్ అసిస్టెంట్ సుజాతుల్లా పాత్రపై ఆలస్యంగా ఆధా రాలు లభించాయి. లంచం కోసం సుజాతుల్లా తప్పుడు పనులకు పాల్పడినట్లు నిర్ధారణ అవడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసులో ఇంకా ఎవరైనా వున్నారా...? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

టిఆర్ఎస్ పాలన అవినీతిమయం

అవినీతిరహిత పాలనను అందిస్తున్న మోడీ ప్రభుత్వం : ఎంపి బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: తెలంగాణాలో టిఆర్ఎస్ పాలన అవినీతి మయంగా సాగుతుందని బిజెపి ఎంపి బండారు దత్తాత్రేయ అన్నారు. కానీ దేశంలో మోడి ప్రభుత్వం అవినీతి రహిత పాలన అందిస్తుందన్నారు. టిఆర్ఎస్ ఎంపిలు రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడం లేదని అబద్దపు ప్రచారం చేస్తున్నారని, ఇది అబద్ద మన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాటాడారు. టిఆర్ఎస్ ఎంపిలు రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడం లేదని చెపుతున్నారు. కానీ ఇది అబద్దమని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎక్కువ నిదులను మంజూరీ చేసిందన్నారు. కేంద్రం, రాష్ట్రానికి కేటాయించిన నిధులపైన బహిరంగ చర్చకు సిద్దమన్నారు. మోడీ ప్రభుత్వం డిజిటల్ ఇండియాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రధానమంత్రి పసల్ భీమా, ఆయూష్మాన్ భారత్ పథకాలకు ఎందుకు కెసిఆర్ ప్రభుత్వం వాడుకోవడం లేదని ప్రశ్నించారు. మోడిని విమర్శిస్తే మైనార్టీ ఓట్లు దండుకోవచ్చునని కెసిఆర్, చంద్రబాబు చూస్తున్నారన్నారు. ఈ నెల 5న సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తామన్నారు. కాగా ఈ నెల 13న తెలంగాణాకు అమిత్ షా వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. జిఎస్‌టి ద్వారా తెలుగు రాష్ట్రాలకు అత్యధిక నిధులు వచ్చినా సిఎంలకు చాలడం లేదు.



ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి బండారు దత్తాత్రేయ

సామూహిక సహస్రగళ గీతాపారాయణ

- మనిషిలో మార్పు తీసుకొచ్చేదే భగవద్గీత
- ఈ గ్రంథాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి
- భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గంగాధరశాస్త్రి



కార్యక్రమంలో మాట్లాడుతున్న భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎల్.వి.గంగాధరశాస్త్రి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ప్రపంచానికి మార్గదర్శి భగవద్గీత అని, భగవద్గీత ఒక వ్యక్తి, జాతి, వర్గానికి వాదానికి, దేశానికి, కాలానికి సంప్రదానికి పరిమితమైంది కాదని సర్వ ప్రపంచానికి దిక్సూచి భగవద్గీత అని ప్రధాన వక్త సినీ నేపథ్యగాయకుడు, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎల్.వి.గంగాధర శాస్త్రి అన్నారు. ఆదివారం వికారాబాద్ సత్యభారతి ఫంక్షన్‌హాలులో గీతావాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన సహస్రగళ గీతా పారాయణ కార్యక్రమంలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిలో సత్ప్రవర్తనను, మార్పును తీసుకొచ్చే మహద్ గ్రంథం భగవద్గీత అని, ఇందులోని ఒక్కో శ్లోకం ఒక్కో మహత్తును కలిగిఉందని తెలిపారు. నేటి సమాజంలో నెలకొన్న విపరీత ధోరణులకు కళ్లెం వేయగల శక్తి భగవద్గీతలో ఉందన్నారు. సమస్త మాన వాళికి హిందూ ధర్మ ప్రాశస్త్యాని, విలువలను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఐదువేల ఒకవందనలభై ఎనిమిది సంవత్సరాలకు పూర్వమే శ్రీకృష్ణ భగవానుడు స్వయంగా అర్జునునికి ఉపదేశించాడని ఆయన గుర్తు చేశారు. ఇందుకు అనేక ఆధారాలు సహితం ఉన్నాయని తెలిపారు. భగవద్గీతలోని అంశాలను పాఠ్యాంశంగా చేర్చాలని ఆయన కోరారు. హిందూ అనేది మతం కాదు జీవనవిధానమని తెలిపారు. ఇతర మతాలు, ధర్మాలు తమ మతస్తులు గురించే బోధిస్తాయని, వాళ్ల మాత్రమే సంతో షంగా ఉండాలని కోరుకుంటాయని, కానీ హిందూ ధర్మం సర్వేజనా సుఖినో భవంతూ అంటూ ప్రపంచంలోని ప్రతి ప్రాణి సుఖంగా, సంతోషంగా జీవించాలని కోరుకుం టుందన్నారు. ఏదైనా విషయాన్ని ఇతరులకు చెప్పే ముందు మనం ఆచరించాలని, అప్పుడే ఇతరులు దానిని ఆచరిస్తారని తెలిపారు. వికారాబాద్‌లో ఇంత పెద్ద కార్యక్రమాన్ని గీతావాహిని కార్యకర్తలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హిందూ జనశక్తి అధ్య క్షుడు లలిత్‌కుమార్ మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాలు హిందూ ధర్మాన్ని నాశనం చేసేం దుకు కుయుక్తులు పన్నుతు న్నాయని ఆరోపించారు.

అలరించిన గీతాపఠనం

ఈ సందర్భంగా వివిధ పాఠశాలకు సంబంధించిన విద్యార్థినీవిద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని 700ల శ్లోకాలు పఠనం చేశారు. వీరంతా ముక్తకంఠంతో గానయుక్తంగా ఆలపించి అందరిని ఆకట్టుకున్నారు. కొసమెరుపే ఏంటంటే సమురు 3000లకు పైగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది మహిళలు పాల్గొనడం నభూతో నభవిష్యత్ అన్నచందంగా ఉంది.

ప్రయాణంలో భద్రత మన చేతుల్లోనే

- అజాగ్రత్తతోనే అనర్థాలు
- నిబంధనలు పాటిస్తే అందరికి మేలు
- నేడే 30వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు



మద్యం తాగి నడపవద్దని చూపుతున్న పోలీస్(ఫైల్)

మంచిర్యాలప్రతినిధి, ప్రభాతవార్త : నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను చూస్తూ వారి నిర్లక్ష్య వైఖరిని నిందించుకుంటూ ముందుకువెళ్లిపోవడం సాధారణ వ్యక్తికి అలవాటైపోయింది. అలా అని ఎవరూ ఏ పొరపాటు చేయకుండా ఉంటారా అంటే అదీ చేయలేరు. ఎవరికి వారు ఏదో ఒక తప్పు చేయడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాల బారినపడకుండా ఉండొచ్చు. సోమవారం (4వతేదీ) నుంచి రవాణా శాఖ అధికారులు 30వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక కథనం.

హెల్మెట్ తప్పనిసరి

వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి. ప్రమా దాల్లో చనిపోయిన వారిలో ఎక్కువ మంది తలకు హెల్మెట్ ధరించకపోవడంతోనే అనే విషయాన్ని చాలా మంది విస్మరిస్తున్నారన్నది వాస్తవం. శరీరంలోని ఏ అవయవానికి గాయమైన ప్రాణానికి ముప్పు ఉండదు. అదే తలకు గాయమైతే మృతి చెందే ప్రమాదం ఎక్కువ.

చిన్నారుల ప్రయాణం జాగ్రత్త

పిల్లలను దూరప్రాంతాల్లో ఉండే ప్రైవేట్ పాఠశాలలో వేలాది రూపాయల ఫీజులు చెల్లించి చదివిస్తుంటారు. అలాంటి సమయంలో వారు ప్రయాణిస్తున్న బస్సులు, ఆటోల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. బస్సులో పరిమితికి మించి విద్యార్థులను తీసు కెళ్లడం, ఆటోలకు ఇరువైపులా స్కూల్ బ్యాగ్‌లు తర లించడం, డ్రైవర్ పక్కన ముగ్గురు, నలుగురిని కూర్చోబెట్టడం ప్రమాదకరం.

అతివేగం అనర్థం

వాహనాలపై వేగంగా వెళ్లడం వల్ల ఎదురుగా ఎమైన వాహనాలు వస్తే త్వరగా తప్పించలేక ప్రమాదాల బారిన పడతారు. దీంతో పాటు కళ్లు కూడా త్వరగా అలసిపోతాయి. అకస్మాత్తుగా బ్రేక్‌లు వేస్తే ప్రమాదాలు జరుగుతాయి. మితిమీరిన వేగంతో వాహనం నడపడం వల్ల టైర్లు, క్లచ్‌లు, గేర్లకు సమస్యలు వస్తాయి.

మద్యంతో ముప్పు

ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం తాగి వాహనాలు నడపడం. ఇలా చేయడం వల్ల మనతో పాటు ఎదురుగా వస్తున్న వాహనదారులకు ఇబ్బందులు తప్పవనడంలో సందేహం లేదు. ఇలాంటి వారిని కట్టడి చేసేందుకు పోలీసులు బ్రీత్ ఎనలైజర్‌తో విస్తృత తనిఖీలు చేస్తున్నారు. వాహనదారులు తాగి వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే జరిమానాలతో తప్పించుకోవచ్చు అనుకుంటే పొరపాటే. మారిన నిబంధనలతో జైలుకు వెళ్లాల్సిందే.

సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ డేంజర్

చాలామంది వాహనం నడుపుతూనే సెల్‌ఫోన్ మాట్లా డుతుండడం పరిపాటిగా మారింది. ఇలా చేయడం సరికాదు. మాటల్లో పడి ప్రమాదాలను కొని తెచ్చుకున్నట్లవుతుంది. ఎదుటి వారు కూడా ప్రమాదాల పాలవుతారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడిపితే జరిమానా తప్పదు. ఫోన్‌కాల్ వచ్చినప్పుడు రోడ్ల పక్కన వాహనం నిలిపి మాట్లాడడమే ఉత్తమం. వెనుక నుంచి వచ్చే వాహనాలను గుర్తించేలా అద్దాలు కూడా అమర్చుకోవాలి. ద్విచక్ర వాహనాల పై సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేయడం వల్ల తొందరగా అలసట వస్తుంది. ప్రయాణికులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలంటే బస్సులే శ్రేయస్కరం. కారు ఉపయోగించే వారు అనుభవం ఉన్న డ్రైవర్‌ను తీసుకెళ్లడం మంచిది.

> **చర్యలు తప్పవు..**
>
> మంచిర్యాల జిల్లాలో వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు వాహనంతో పాటు ఉంచుకోవాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి పౌరునికి అవసరమని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా వాహనదారులు రవాణా శాఖ చట్టప్రకారం నడుచుకోవాలని దానిని విస్మరించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.
>
> **-కిష్టయ్య, జిల్లా రవాణా శాఖ అధికారి, మంచిర్యాల**

అధికారులు చేయాల్సిన పనులు

రవాణాశాఖ అధికారులకు పన్నుల వసూళ్ల లక్ష్యాల వైపు దృష్టి ఉంటుంది. అంతేగానీ రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించడానికి వీరు ప్రయత్నించడం లేదు. వాహనాలను తనిఖీ చేసేటప్పుడు లైసెన్స్, ఆర్సీ, పర్మిట్‌లు ఉన్నాయా అని అడుగుతారే తప్ప వాహనం కండీషన్‌గా ఉందా లేదో పరిశీలించరు. ఒక వేళ జరిమానాలు చెల్లించకపోతే వాహనం సీజ్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రమాదాలు జరగకుండా రహదారుల వెంట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

బీమా తప్పకుండా..

ప్రమాదబీమా చేసుకోవడం మరచిపోవద్దు. దీంతో ప్రమాదం జరిగినప్పుడు పరిహారం పొందేందుకు అవకాశం ఉంటుంది. ఫుల్ ఇన్సూరెన్స్, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ పేరిట రెండు రకాల బీమాలు చేసుకోవచ్చు. ఫుల్ ఇన్సూరెన్స్ చేయించడం వల్ల వాహనం దెబ్బతిన్నా, వ్యక్తి మృతి చెందినా, వాహనం చోరికి గురైనా పరిహారం వస్తుంది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ఎదుటి వారికి ఏదైనా జరిగితేనే పరిహారం వస్తుంది. లేకుంటే కోర్టుల చుట్టూ తిరగడం, జైలుకు వెళ్లడం తప్పదు.


బైక్ పై ఇద్దరే మేలు(ఫైల్)

నిత్య విద్యార్థిలా కొత్త విషయాలు తెలుసుకోవాలి

● యోగయ్యనాయుడు భవన్‌ను ప్రారంభించిన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నిజాంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రాజకీయాల్లో నుండి విరమణ తీసు కున్నా ప్రజా జీవితం నుండి విశ్రాం తి తీసుకోలేదని బఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు అన్నారు. ఆది వారం విఎన్ఆర్‌విజ్ఞానజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో యోగయ్య నాయుడు భవన్‌ను ఆయన తెలంగాణ హోంమంత్రి మహమూద్ అలీతో ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు.



విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి కళాశాలలో యోగనాయుడు భవన్‌ను ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చిత్రంలో హోంమంత్రి మహ్మద్ అలీ తదితరులు

ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి అయినప్పటి నుండి ఇప్పటి వరకు 68 యూని వర్సిటీలను సందర్శించానన్నారు. ప్రతిఒక్కరు నిత్య విద్యార్థిలాగా కొత్త విషయాలు తెలుసు కుంటూ ఉండాలన్నారు. రాజకీయాల గురించే కాకుండా అన్ని రంగాలకు చెందిన సమాచారాన్ని పత్రికలు అందిస్తున్నాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు సరైన రేటుతో పాటు మార్కెటింగ్ కల్పించాలన్నారు. వ్యవ సాయ అనుబంధ పరిశ్రమలను కూడా ప్రోత్స హించాలన్నారు.

పాల ఉత్పత్తులు, ఫిష్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందన్నారు. వాటి వైపు రైతులను మళ్లించాలని తెలిపారు. ఇన్స్టాంట్ ఫుడ్ వల్ల కాంప్లాంట్ జబ్బులు వస్తున్నాయని, మన సాంప్రదాయ వంటకాలు వదిలేసి విదేశీ ఆహారపు అలవాట్లకు మల్లుతున్నామని ఇది మార్చుకోవాల్సి న అవసరముం దన్నారు. దేశంలో 11శాతం మంది ఒబేసిటీతో బాధపడుతున్నారని, ఆహారపు అలవాట్లు జీవన పద్దతులు మారడం వల్ల అనేక జబ్బులు వస్తున్నాయని, దేశీయ కళలను కాపాడుకోవాలన్నారు. విదేశాల్లోని చాలా ఎమ్మెన్సీలకు ఇండియన్స్ సీఈవోలుగా ఉన్నారని వ్యవసాయ రంగంపై మరింత దృష్టి పెట్టాల్సి న అవసరముందన్నారు. రాజకీయ వారసత్వాన్ని నేను సపోర్టు చేయనని, కానీ మన పూర్వికులు చేసిన సేవా వారసత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. దేశంలో 60శాతం మంది వ్యవసాయం పైనే ఆధాపడి ఉన్నారని విదేశాలపై ఫుడ్ కోసం ఆదారపడకూడదన్నారు.

న్యూట్రిషన్ సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారని వ్యవసాయరంగం చాలా ఒడిదుడుకులు ఎదుర్కొంటుందని, వ్యవసాయాన్ని ఆదుకోవడానికి చాలా కార్యక్రమాలు చేస్తున్నారని వ్యవసాయ రంగంలో గుణాత్మక మార్పులు రావాలన్నారు. సకాలంలో రైతులకు రుణం దొరికేలా చూడాలన్నారు. ఈసారి 15మంది రైతులకు పద్మ అవార్డులు ఇచ్చామన్నారు. హోంమంత్రి మహ్మద్ అలీ మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు చేసే ప్రాజెక్టులు దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం 600 రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించామన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ డిఎన్ రావు, ప్రధానకార్యదర్శి కె హరిశ్చంద్రప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఒమన్‌లోని తన కూతురును కాపాడాలని విదేశాంగమంత్రికి వేడుకోలు'




హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ఉద్యోగం నిమిత్తం ఒమన్ వెళ్ళిన తన కుమార్తె ఉచ్చులో చిక్కుకుందని, తనను కాపాడాలని నగరానికి చెందిన ఓ మహిళ విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్‌ను వేడుకుంది. నగరానికి చెందిన షహీదా బేగం అనే మధ్యవర్తి ద్వారా తన కూతురు ఒమన్‌కు వెళ్ళిందని తెలిపింది. బాధితురాలి తల్లి రషీదా బేగం వివరాలను సుష్మా స్వరాజ్‌కు విన్నవించుకుంది. కనీసం నా కూతురుకు అక్కడ సరైన ఆహారం కూడా పెట్టడం లేదనా ఆవేదన వ్యక్తం చేసింది. వీలైనంత త్వరగా మధ్యవర్తుల చెర విడిపించాలంటూ రషీదా సుష్మా స్వరాజ్‌ను కోరారు.

మన రాష్ట్ర పథకాలే దేశానికి ఆదర్శం

● సుస్థిర వ్యవసాయానికి సమగ్ర ప్రణాళిక: పోచారం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్, ఫిబ్రవరి 3: సుస్థిర వ్యవసాయానికి సమగ్ర ప్రణాళిక, దూరదృష్టి, ఆర్థిక వనరులు, సాంకేతికత అవసరమని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్ రచించిన వ్యాసాల సంపుటితో కూడిన 'తెలంగాణలో సుస్థిర వ్యవసాయం' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన చెన్నమనేని రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయంతో రాష్ట్రంలో భూ ప్రక్షాళణ జరిగిందని, రాష్ట్రంలో 58 లక్షల మంది రైతులు కోటీ యాభై లక్షల ఎకరాలు వ్యవసాయ భూములు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో, దేశంలో కూడా అత్యధిక సంఖ్యలో చిన్న, సన్నకారు రైతులు ఉన్నారన్నారు. చిన్న, సన్నకారు రైతులు కష్టపడి చేస్తున్నారన్నారు. అలాంటి రైతుల బాధలను సంపూర్ణంగా విముక్తి చేసినప్పుడు రైతులకు నిజమైన స్వాతంత్ర్యమన్నారు. రైతులు కోరుకునేది అండదండలు మాత్రమే అన్నారు. మన రాష్ట్రం పథకాలు దేశానికి ఆదర్శం అయ్యాయని చెప్పారు. ఐక్యరాజ్యసమితి కూడా తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుభీమా పథకాలను ప్రపంచంలోనే వినూత్న పథకాలుగా గుర్తింపు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే మొత్తం 1.20 కోట్ల ఎకరాలలో పంటలు పండిస్తారని, దీని విలువ 1.25లక్షల కోట్ల రూపాయలుంటుందన్నారు. సుస్థిర వ్యవసాయంతో ఈ రంగం పండుగలా మారుతుందని, వ్యవసాయం ఇష్టంతో చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న తోడ్పాటుతో ఉన్నత విద్యావంతులు కూడా నేడు వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్నారన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ప్రోత్సాహంతో ఈ ఏడాది రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి, ఉత్పాదక పెరిగాయన్నారు. మొత్తం 68లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈ వానాకాలంలో పండిందన్నారు. క్రాప్ కాలనీలను ఏర్పాటు చేసి డిమాండ్‌కు అనుగుణంగా పంటలు పండించే విధంగా ప్రణాళిక ఏర్పాటు జరుగుతుందన్నారు. పండిన పంటల ప్రాసెసింగ్ కూడా తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్య క్రమంలో శాసనమండలి చైర్మన్ ఎం.స్వామిగౌడ్, శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ వినోద్‌కుమార్, మాజీ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లాం, పిజెటిఎస్ఎయు వైఎస్ చాన్స్‌లర్ డాక్టర్ ప్రవీణ్‌రావు, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్‌రావు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



వ్యవసాయంపై చెన్నమనేని రమేష్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ఆదర్శ స్టేషన్‌గా మౌలాలి అభివృద్ధి

❑ మెరుగైన అదనపు సదుపాయాలను కల్పిస్తున్న దక్షిణ మధ్యరైల్వే

సికింద్రాబాద్ (మెట్టుగూడ) ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : దక్షిణ మధ్యరైల్వే అధికారులు సికింద్రాబాద్‌కు అతిసమీపంలో ఉన్న మౌలాలి రైల్వే స్టేషన్‌ల్లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వివిధ రకాల సదుపాయాలను కల్పిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు నిత్యం పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్న యంగా ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఈ స్టేషన్‌ను అధికారులు దిన దిన అభివృద్ధి చేస్తున్నారు. మౌలాలి రైల్వే స్టేషన్ నాన్ సబర్బన్ గ్రేడ్- 5 కేటగిరీకి చెందిన ముఖ్యమైన స్టేషన్‌గా ఈ స్టేషన్ అదరణలో ఉంది. సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన ఈ స్టేషన్ రద్దీగా ఉండే సికింద్రాబాద్- కాజీపేట్ సెక్షన్‌లో నెలకొని ఉంది. ఇటీవలి కాలంలో ఈ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అధిక జనాభా గల కాలనీలు ఏర్పడి వేగంగా అభివృద్ధి చెందుతున్నది. ప్రతి రోజు సగటున పది ఎక్స్‌ప్రెస్ రైళ్లు, పలు పాసింజర్ రైళ్లు ఈ స్టేషన్ ద్వార రాకపోకలు సాగిస్తుంటారు. సుమారు 2500 మంది ఈ స్టేషన్ ద్వార ప్రయాణిస్తుంటారు. పెరుగుతున్న రైలు ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని రూ.35 కోట్లు ఖర్చుచేసి వారి కోసం వసతులు, సౌకర్యాలను ఏర్పాటు చేయడం వల్ల మౌలాలి స్టేషన్ అదర్శ స్టేషన్‌గా అభివృద్ధి చెందింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో అదర్శ స్టేషన్‌గా రూపొందించే పనులు మంజూరు చేయడం జరిగింది.

స్టేషన్‌ల్లో అభివృద్ధి చేసిన పనులు

1. స్టేషన్ భవన సుందరీకరణ
2. రైల్వే ప్రయాణికులు వేచిఉండు గది.
3. దివ్యాంగులు, ఇతర ప్రయాణికులకు ప్రత్యేకంగా పార్కింగ్ సదుపాయాం.
4. పార్కింగ్ స్థలం నుండి స్టేషన్ భవనం వరకు జారిపడే తావులేని రహదారి.
5. దివ్యాంగులు, వృద్దుల ప్రవేశం కోసం ర్యాంపులు.
6. అధునికమైన అందమైన సూచికలు బోర్డులు.
7. పే అండ్ యూజ్ టాయిలెట్లు,
8. ప్లాటు ఫాం ఉపరితల నేల అభివృద్ధి.
9. ప్లాటు ఫాం గోడలపై అందమైన ప్రకృతి దృశ్యాలు.
10. సరిపడిన తాగు నీటి ఏర్పాట్లు
11. బుకింగ్, విచారణ కార్యాలయాల అభివృద్ధి

వీటికి అదనంగా రూ. 1.6 కట్లతో నిర్మిస్తున్న పాదాచారుల వంతెలన త్వరలో పూర్తి చేయడానికి పనుల్లో వేగం పెంచారు అధికారులు. ఇది చాలా కాలంగా వాయిదాలో ఉన్న ఈ ప్రాంతం ప్రజల డిమాండ్. దీనితో దక్షిణ మధ్యరైల్వేలోని అభివృద్ధి చెందిన అదర్శ రైల్వే స్టేషన్ల సంఖయ 67కి చేరిందని దక్షిణమధ్యరైల్వే ప్రజా సంబంధాల అధికారి సిహెచ్. రాకేష్ పేర్కొన్నారు.



మౌలాలి రైల్వే స్టేషన్

శరవేగంగా గుంతకల్లు-కల్లూరు సెక్షన్ డబ్లింగ్ విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు

సికింద్రాబాద్ (మెట్టుగూడ) ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: కొత్తరైల్వేల దృక్పథం... రైల్వే మంత్రి పీయూష్ గోయెల్ పరివర్తనాత్మక విధానాలు.. వీటిని అమలు చేసే దిశలో దక్షిణ మధ్య రైల్వే మౌలికసదుపాయాలను బలోపేతం చేస్తూ రైళ్ల నిర్వాహణలో వేగానికి ప్రాధాన్యమిస్తుంది. ఇందులో భాగంగానే గుంతకల్లు-కల్లూరు సెక్షన్ డబ్లింగ్ మరియు విదు ్యదీకరణ ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగిస్తున్నారు. ప్రజల కలైన రైళ్ల అనుసంధానంతో అభివృద్ధి మరియు రైళ్ల సంఖ్య పెంపు వంటి వాటిని సాకారం చేసేందుకు ఈ అర్థిక సంవత్సరంలోనే ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలనేది లక్ష్యం. ఇటివలే రైల్వే సహాయ మంత్రి రాజెన్ గోహెన్ గుంతకల్లు-కల్లూరు సెక్షన్ విద్యుదీకరణ మరియు గూళ్ల పాళ్యము- మరియు ఖాదర్‌పేట్ సెక్షన్ రెండవ రైలు మార్గాన్ని జాతికి అంకితం చేయడం జరిగింది. గుంతకల్లు- గుళ్లపాళ్యము మరియు ఖాదర్‌పేట్- కల్లూరు మధ్య డబ్లింగ్ మరియు విద్యుదీకరణ ప్రాజెక్టులో మిగిలిన 17.36 కి.మీ దూరం విస్తరణ పనులు ఈ అర్థిక సంత్సరం 31 మార్చి 2019లోగా పూర్తి చేసే లక్ష్యంతో అత్యంత వేగంగా పనులు కొనసాగుతున్నాయి. 41 కి.మీ నడివిగల గుంతకల్లు-కల్లూరు సెక్షన డబ్లింగ్ మరియు విదు ్యదీకరణ ప్రాజెక్టు ఢిల్లీ, ముంబై మరియు హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్లే ప్రధాన రైలు మార్గంతో అనుసంధానమయ్యే ముఖ్యమైన బైపాస్ రైలు మార్గం. ఇప్పటి వరకు గూళ్ల పాళ్యము- ఖాదర్ పేట మధ్య 23కి,మి. నడ ఇడివిగల రైలు మార్గం డబ్లింగ్ మరియు విద్యుదీకరణ పనులు పూర్తి చేసి ప్రారంభించడం జరిగింది. ఈ ప్రాజెక్టు 2015-16లో రూ.357 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయడం జరిగింది. 2016-17 నుండి 2018-19లో నేటివరకు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పెట్టుబడిన ఖర్చు రూ.210 కోట్లు.

గుంతకలు- కల్లూరు సెక్షన బెంగుళూరు నుంచి గుంతకల్లుకు బైపాస్ మార్గంలా ఉంది. ప్రస్తుతమిది ఒకే రైలు మార్గంతో అత్యంత రద్దీగా ఉంటుంది. ఎందుకంటే దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లేందుకు అత్యంత దగ్గరి దారి ఇదే. ఇక్కడి నుంచి హైదరాబాద్, రాయచూర్, బళ్లారి, హుబ్లి, గోవా, మరియు దేశ రాజధాని ఢిల్లీకి కూడ వెళ్లేందుకు రైలు మార్గాలు ఉన్నాయి. బెంగుళూరుతో ఇతర నగరాలను అనుసంధానం చేసే రాజధాని ఎక్స్‌ప్రెస్ (ఢిల్లీ), బసవ ఎక్స్‌ప్రెస్ (బాగల్‌కోట్) హంపి ఎక్స్‌ప్రెస్ (హుబ్లి), గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ మరియు గరిబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌తో సహా ఇతర నాన్-డైలీ రైళ్లన్నీ ఈ మార్గంలోనే గుంతకల్లు ద్వార సాగుతూ బెంగుళూర్‌తో ఉత్తర, తూర్పు మరియు పశ్చిమ భారత ప్రాంతాలను కలుపుతున్నది. ఇనుప ఖనిజ, సిమెంట్, ఉక్కు మొదలైనవి సరుకు రవాణాలోని ముఖ్యమైన ఎగుమతులు, కడప, కర్నూల్, బళ్లారి మరియు గుల్బర్గా వంటి పొరుగు జిల్లాల్లో నెలకొన్న కర్మాగారాల నుంచి ఉత్పత్తి అవుతున్న సిమెంట్ రవాణా అవసరాలను ఈ మార్గమే తీర్చనుంది. బళ్లారి, అనంతపూర్ జిల్లాలు ఇనుప ఇనుప ఖనిజ నిక్షేపాలను సెలవులు, బళ్లారిలో జిందాల్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ఫ్యాక్టరీ ఉంది. ఇనుప కణిజంతో పాటు సిమెంట్ ఉక్కువంటి భారీ వస్తు ఉత్పత్తులు ఉత్తర, దక్షిణ దిశలకు రవాణా అయ్యే మార్గం కూడ ఇదే.



రైటప్: వేగంగా కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి పనులు

ఈ ప్రాజెక్టు వల్ల కలుగకున్న ప్రయోజనాలు

1. గుంతకల్లు- కల్లూరు సెక్షన్‌లో రెండవ రైలు మార్గం అంధ్రప్రదేశ్‌లో క్షామం ఎదుర్కొంటున్న అనంతపురం జిల్లా ద్వార సాగిపోతుంది. గుత్తి రైల్వే స్టేషన్‌ను తాకకుండా గుంతకల్లు, ధర్మవరం మరియు బెంగుళూరులను కలుపుతూ సాగే ఈ రెండవ రైలు మార్గం వల్ల ప్రయాణికుల సేవలు మరియు ఈ ప్రాంతంత ప్రజలకు రవాణా సదుపాయాలు అభివృద్ధి చెందడంతో పాటు అర్థిక సమాజిక ప్రగతిలో అనూహ్యామైన మార్పుకు దోహదపడుతుంది.
2. ప్రస్తుతం ఈ సెక్షన్‌లో 15 జతల పాసింజర్ రైళ్లు (నాన్‌డైలీతో సహా) నడుస్తున్నాయి. రెండవ రైలు మార్గం నిర్మాణం మరియు విద్యుదీకరణ పూర్తి అయితే రైళ్ల సర్వీసుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.
3. సరుకు రవాణా రైళ్లను కూడ నిరంతరాయంగా నడుపడానికి రైలు మార్గం డబ్లింగ్ కలీకం కాబోతుందని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజాసంబంధాల అధికారి సిహెచ్. రాకేష్ పేర్కొన్నారు.

కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్‌చౌహాన్



విలేకరులతో మాట్లాడుతున్న మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్‌చౌహాన్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్‌చౌహాన్ జోష్యం చెప్పారు. ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ మక్తల్ సమీపంలోని పస్పుల దత్త పీఠాన్ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. ఉద్యోగులు, రైతులు, సామాన ్య ప్రజలు నరేంద్రోడిపై వ్యతిరేకతతో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ఆయనకు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉందన్నారన్నారు. దేశ ప్రజలను శాంతింపజేసేందుకు బడ్జెట్‌లో తాయిలాలను ప్రకటించారని ఎద్దేవా చేశారు. రైతులకు ఏడాదికి రూ.6 వేలు ప్రకటించడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ కేవలం రోజుకు రూ.17 లను ఇచ్చి రైతులను అవమాన పరుస్తోందని ఆయన విమర్శించారు. దేశ వ్యాప ్తంగా బీజేపీపై తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని, ఆదే సమయంలో సామాన్యులు దగ్గరవుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తాము కేంద్రంలో అధికారంలోకి వచ్చాక రైతులను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒబేదుల్లాకొత్వాల్, ముత్యాలప్రకాష్, సంజీవ్‌ముదిరాజ్, ఎన్‌పీ. వెంకటేష్, సీజే. బెనహార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైల్లో పుట్టిన పాప

రైలును నిలిపివేసి తల్లీబిడ్డను ఆసుపత్రికి పంపించిన రైల్వే అధికారులు

సికింద్రాబాద్ (మెట్టుగూడ) ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : రైల్లో ప్రయాణిస్తున్న ఓ మహిళ పురిటి నొప్పితో బాదపడుతుండటాన్ని చూసిన ఓ రైల్వే టి.టి. స్పందించాడు. తన ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి స్టేషన్‌లో స్టాప్ లేకున్నప్పటికి వారి అదేశాను సారం రైలును అపివేయించి అసుపత్రికి పంపించాడు. అతని సమయసూర్తికి రైల్వే ఉన్నతాధికారులు అభినం దించారు. వివరాలిలా ఉన్నాయి. స్వప్నదేవి (24) గర్భవతి. తన ఇద్దరి చిన్నపిల్లలతో కలిసి అదివారం సాయంత్రం యస్వంత్‌పూర్ నుంచి బగల్‌పూర్‌కు వెళ్లేందుకు అంగల్‌ఎక్స్‌ప్రెస్ రైలును తునిస్టేషన్‌ల్లో ఎక్కారు. అయితే అమెకు ఇద్దరు చిన్న పిల్లలు తప్ప తోడుగా పెద్ద వారు ఎవరు లేరు. రైలు కదిలింది. కొద్ది దూరం రైలు వెళ్లగానే అమెకు పురిటినొప్పులు ప్రారంభం అయ్యాయి. విదుల్లో ఉన్న టి.టి ఐ సనత్‌కుమార్ ఈ సమాచారం తెలుసుకున్నాడు. అమెను నెక్స్‌స్టేషన్‌లో రైలుని నిలిపివేసి పంపించాలనుకున్నాడు. కాని రైలు సదరు స్టేషన్‌లో అగదు. అందుకోసం టి.టి తన ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాడు. వారు కూడ స్పందించి అనుమతిని ఇచ్చారు. అయితే అమె నొప్పులు అప్పటికే ఎక్కువ అవడంతో వచ్చే స్టేషన్ వద్ద అంబులెన్స్, డాక్టర్‌ను సిద్దంగా ఉంచారు. చివరికి అమె రైల్లోనే కుమారుడికి జన్మనిచ్చింది. రైలు అపి తల్లి, పసిబాలుడిని ఎలమంచలి స్టేషన్‌లో నిలిపి అంబులెన్స్ ద్వార అసుపత్రికి పంపించారు. ఈ ఘటనకు స్పందించిన టి.టి.సనత్‌కుమార్‌ను డివిజనల్ రైల్వే మనేజర్ దనంజయులు, సీనియర్ కమర్షియల్ మేనేజర్ భాస్కర్‌రెడ్డిలు అయనను అభినందించారు.



పసిబాలుడు



రైలులో ప్రసవించిన మహిళ

మల్లు రవి నివాసంలో కాంగ్రెస్ నేతల సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: సిఎల్‌పి నేతగా భట్టి విక్రమార్క ఎన్నికైన నేపథ్యంలో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి నివాసంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. సిఎల్‌పిగా ఎన్నికైనా నేపథ్యంలో ఎంపిలు, ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు, అసెంబ్లీ అభ్యర్థులు, అనుబంధ సంఘాల చైర్మన్‌లు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి నివాసంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు సిఎల్‌పి నేతగా భట్టి ఎన్నికైన సందర్భంగా ఆయనను అభినందిస్తున్న ఉత్తమ్ తదితరులు



చివరి వన్డేలో టీమిండియా ఘన విజయం

- కివీస్ గడ్డపై టీమిండియా నయా చరిత్ర
- 4-1తో వన్డే సిరీస్ కైవసం

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి : న్యూజిలాండ్ సిరీస్‌ను 4-1తో ముగించింది. ఆదివారం జరిగిన చివరి వన్డేలో భారత్ 35 పరుగుల తేడాతో విజయం సాదించింది. ఈ గెలుపుతో 4-1తో సిరీస్ నెగ్గిన భారత్ 52ఏళ్లుగా సాధ్యం కాని ఘనతను సొంతం చేసుకుంది. 1967నుంచి కివీస్ పర్యటనకు వెళుతున్న టీమిండియా ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే 3-1తేడాతో సిరీస్ విజయాన్ని (2008-09 పర్యటనలో) అందుకుంది. తాజా సిరీస్ విజయంతో టీమిండియా నయా చరిత్రను సృష్టించింది. చివరి మ్యాచ్‌లో బౌలింగ్, బ్యాటింగ్ విభాగంలో సమిష్టిగా రాణించి విజయాన్నందుకున్న రోహిత్ షేన నాలుగో వన్డే పరాజయాన్ని తీర్చుకుంది. వరుసగా మూడు వన్డేలు గెలిచిన భారత్ నాలుగో వన్డేలో ఘోర పరాజయం పాలైంది. ఇక చివరి పోరులోనూ దాదాపు అదే పరిస్థితి. తొలుత బ్యాటింగ్ చేసి 18/4తో నిలిచింది. చూస్తుంటే 50పరుగుల్లోనే కథ ముగిసేలా కనిపించింది. ఈ క్రమంలో హైదరాబాదీ బ్యాట్స్‌మన్ అంబటి రాయుడు (113బంతుల్లో 8ఫోర్లు, 4సిక్సర్లతో 90), ఆల్‌రౌండర్ విజు శంకర్ (64బంతుల్లో 4ఫోర్లతో 45)లు అద్భుత భాగస్వామ్యంతో ఆదుకునానరు. చివరోల కేదార్ జాదవ్ (45బంతుల్లో 3ఫోర్లతో 34), పాండ్యా (22బంతుల్లో 2ఫోర్లు, 5సిక్సులతో 45)లు రాణించారు. చివర్లో హార్థిక్ పాండ్యా సిక్సర్ల వర్షంతో టీమిండియా కాపాడుకోగల 253 పరుగుల లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచింది. ఛేదనలో వికెట్లు పడుతున్నా కివీస్ గెలిచేలా కనిపించింది. ఆఖర్లో బ్యాట్స్‌మెన్ మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ రేగింది. చాహల్ (3), షమి (3), పాండ్య (2) మెరవడంతో కివీస్ 217 పరుగులకు కుప ్పకూలింది. దీంతో రోహిత్ సేన 35బంతులు మిగిలి ఉండగానే 35పరుగులతో విజయం సాధించింది. టీమిండియా సిరీస్‌ను ఘనంగా ముగించింది.

గట్టెక్కించిన రాయుడు-శంకర్ : తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభం దక్కలేదు. మ్యాట్ హె న్రీ, ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్ దాటికి రోహిత్(2), ధావన్ (6), శుభ్‌మన్ గిల్ (7), ధోని (1) 10ఓవర్లలోపే 18పరుగులకు నలుగురు పెవిలియన్ చేరారు. మ్యాచ్‌పై దాదాపు ఆశలు పోయాయి. అలాంటి సమయంలో అంబటి రాయుడు (113బంతుల్లో 8ఫోర్లు, 4సిక్సర్లతో 90పరుగులు), విజయ్ శంకర్ (64బంతుల్లో 5ఫోర్లతో 45)స్థిరంగా ఆడారు. చక్కని బంతుల్ని గౌరవించారు. ఒకటి రెండు పరుగులు తీస్తూ క్రీజులో నిలదొక్కుకున్నారు. మరో వికెట్ పడకుండా అడ్డుకున్నారు. విజయ్ శంకర్ సీనియర్ తరహాలో దృడచిత్తం చూపించాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. అర్థశతకానికి చేరువైన శంకర్, రాయుడి సమన్వయ లోపంతో జట్టు స్కోరు 116వద్ద రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన కేదార్ జాదవ్ (45బంతుల్లో 3ఫోర్లతో 34)తో కలిసి అంబటిరాయుడు ఆరో వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈదశలో రాయుడు 86బంతుల్లో 4ఫోర్లు, రెండు సిక్సర్లతో కెరీర్‌లో 10వ అర్థశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. శతకానికి చేరువైన అతడిని హెన్రీ ఔట్ చేశాడు.అనవసర షాట్‌కు ప్రయత్నించి రాయుడు క్యాచ్ ఔట్‌గా పెవిలియన్‌కు చేరాడు. దీంతో ఆరోవికెట్‌కు నమోదైన 74పరుగు భాగస్వామ్యానికి తెరపడింది. 13 పరుగుల వ్యవధిలో జాదవ్ వెనుదిరిగాడు. అప్పటికి స్కోరు 203. ఈ క్రమంలో యువ ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా (22బంతుల్లో 2ఫోర్లు, 5సిక్సర్లతో 45)జూలు విదిల్చిన సింహంలా రెచ్చిపోయారు. హాట్రిక్ సిక్సులు బాదేశాడు. 250స్కోరుకు బాటలు వేశారు. రెచ్చిపోయి ఆడుతున్న అతడిని నీషమ్ ఔట్ చేశాడు. రోహిత్ సేన 252తో నిలిచింది.

భారత బౌలర్ల సమిష్టి కృషి : ఛేదనలో కివీస్ ఎప్పటిలాగే తడబడింది. 18పరుగుల వద్దే ఓపెనర్ హెన్రీ నికోల్స్ (8)షమీ బౌలింగ్‌లో ఔటయ్యాడు. మరో ఓపెనర్ కొలిన్ మన్రో (19బంతుల్లో 2ఫోర్లు, ఒక సిక్సర్‌తో 24పరుగులు)ను షమీ ఔట్ చేశాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే రాస్ టేలర్(1)ను పాండ్యా ఎల్‌బిడబ్ల్యుగా వెనక్కి పంపాడు. ఈ క్రమంలో లాథమ్, విలియమ్సన్‌లు భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించారు., టామ్ లేథమ్ (73బంతుల్లో 3ఫోర్లతో 37)నాలుగో వికెట్‌కు 67 పరుగులు జోడించారు. క్రీజులో పాతుకుపోతున్న విలియమ్సన్‌ను జాదవ్ కీలక సమయంలో ఔట్ చేశాడు. కెప్టెన్ విలియమ్సన్ (39)ను క్యాచ్ ఔట్ ద్వారా జాదవ్ పెవిలియన్ చేర్చాడు. దీంతో ఐదో వికెట్‌కు నమోదైన 67పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. మరికొద్దిసేటికే లాథమ్ (37), గ్రాండ్ మోమ్ (11)లను చాహల్ ఎల్‌బిడబ్ల్యుగా పెవిలియన్‌క చేర్చాడు. ఈ క్రమం లో జేమ్స్ నీషమ్ (32బంతుల్లో 4ఫోర్లు, 2సిక్సర్లతో 44)రాణించాడు. తన బ్యాటింగ్‌తో భయ పెట్టాడు. క్రీజు బయిట నిలబడిన అతడిని ధోని సమయోచితంగా రనౌట్ చేయడంతో కివీస్ పని ముగిసింది. చివర్లో మిచెల్ శాంటర్న్ (37బంతుల్లో 22),మ్యాట్ హెన్రీ (9బంతుల్లో ఒక ఫోర్, రెండు సిక్సర్లతో 17)కాస్త మెరిసినా చాహల్ వారిని అడ్డుకున్నాడు. దీంతో కివీస్ కథ 217 వద్దే ముగిసింది. టీమిండియా 35పరుగుల తేడాతో విజయం సాధించింది.

పాక్ అభిమానికి స్టెయిన్ దిమ్మతిరిగే కౌంటర్




పెర్త్ : దక్షిణాఫ్రికా బౌలింగ్ దిగ్గజం డేల్ స్టెయిన్ మైదానంలోనే కాదు....సోషల్ మీడియాలో సైతం పదునైన బౌన్సర్లు సంధిస్తున్నాడు. ఎటకారం ఎక్కు వై కామెంట్ చేసిన ఓ పాకిస్తాన్ అభిమానికి దిమ్మ తిరిగే కౌంటర్ ఇచ్చాడు. పాకిస్తాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌క స్టెయిన్ విశ్రాంతినిచ్చాడు. ఈనేప థ్యంలో స్టెయిన్ ఇప్పటివరకు జరిగింది చాలు. ఈటెస్టు హాయిగా నా సోఫాలో కూర్చొని ఆస్వా దిస్తా. నేనిప్పుడు కుర్చి విమర్శకుడినయ్యాను అంటూ ట్వీట్ చేశాడు. దీనికి ఓ పాక్ అభిమా ని అత్యుత్సాహంతో ఎఅవును, ఈటెస్టు సిరీ స్‌లో బాబార్ అజమ్ నీ బౌలింగ్‌లో చితక్కొట్టినప్పుడు...నీకు కచ్చితంగా విరామం కావా ల్సిందే"అంటూ ఎటకారంతో రిప్లై ఇచ్చాడు. దీనికి స్టెయిన్ దిమ్మతిరిగే సమాదానం ఇ చ్చాడు. అవును టెస్టు సిరీస్ 3-0తేడాతో గెలవడమే నిజంగా చితక్కొట్టించకోవడమే" అంటూ చురకలంటిం చాడు. ఈ సమాధా నంతో సదరు అభిమాని నేను నా దేశం పరువు తీసినందుకు క్షమించండి. కానీ నాకు ఆ దిగ్గజం నుంచి రిప్లై కోసం అలా ట్వీట్ చేశాను" అని పేర్కొన్నా డు. కాగా స్లెయిన్ రిప్లై నెటిజన్లను ఆకట్టుకుంది. మైదానంలో తన బౌలింగ్‌తో బ్యాట్స్‌మెన్లను ముప్పుతిప్పలు పెట్టే స్టెయిన్...సోషల్ మీడియా ట్వీట్లతో అదరగొట్టాడు అంటూ నెటిజన్లు ట్వీట్ చేస్తున్నారు. బాబర్ అజమ్ క్రికెట్‌లోకి వచ్చిన బచ్చాగాడని, స్టెయిన్ దిగ్గజ బౌలరని సదరు అభిమానికి హితవు పలుకుతున్నారు. కామెంట్ చేసేముందు ఒళ్లు దగ్గర పెట్టుకొని చేయాలని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్లు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది.

క్రీడాస్ఫూర్తి లేనివారు చేసే వ్యాఖ్యలివీ..



న్యూఢిల్లీ : న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో వన్డేలో టీమిండియా చెత్త ప్రదర్శనపై వస్తోన్న విమర్శలపై బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ స్పందించాడు. కోహ్లీ, ధోని లేకపోవడం వల్లే టీమిండియా మ్యాచ్ ఓడిపోయిందని వస్తోన విమర్శలపై సంజయ్ బంగర్ మీడియాతో మాట్లాడాడు. ' హామిల్టన్ వన్డే టీమిండియాకు ఎంతో మేలు చేసింది. ఇక్కడ ఈ పరిస్థితి తలెత్తింది కాబట్టి నేర్చుకునే అవకాశం కలిగింది. ఇదే పరిస్థితి ప్రపంచకప్‌లో ఎదురైతే టీమిండియా ఆశలు గల్లంతయ్యేవి. ప్రపంచకప్‌లో తొమ్మిది మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఇందులో కొంద రు గాయం వల్ల దూరం కావచ్చు. మరికొందరు టోర్నీలోనే ఆడకపోవచ్చని అన్నారు. ఈ ప్రభావం అంతా జట్టుపై పడుతుంది. ఇవన్నీ టీమిండియాకు పాఠాలే. ఒక్క వైఫల్యాన్ని ఆధారంగా తీసుకుని విమర్శించడం సరికాదు. గాయం కారణంగా హామిల్టన్ వన్డేలో ఇద్దరు ఆటగాళ్లను కోల్పోవాల్సి వచ్చింది. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న వాళ్లందరూ నాణ్యమైన ఆటగాళ్లే. మిడిలార్డర్ విఫలమైందని నిందించే ముందు ఒక్కసారి గతం మ్యాచ్‌లను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పుకొచ్చాడు. మిడిలార్డర్‌లో ఉన్న ఆటగాళ్లే ఎన్నోసార్లు ఆటను ముగించిన సందర్భాలు ఉన్నాయి. అన్ని ఫార్మట్‌లలోనూ ఆడే ఆటగాళ్లకి అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఆడటం పెద్దకష్టమేం కాదు. మిగిలిన వారిని కూడా ఆస్థాయిలో ఆడేలా మేం ట్రైనింగ్ ఇస్తున్నాం. టీమిండియా విఫలమైందని విమర్శించే వారి మాటలు కొత్తగా జట్టులోఇ వచ్చిన వారిని బాధపెడతాయి. క్రీడాస్ఫూర్తిలేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారన్నారు.



బ్యాట్స్‌మెన్ వైఫల్యానికి అదే కారణం..

- మాజీ పేసర్, స్వింగ్ స్పెషలిస్ట్ ప్రవీణ్ కుమార్

వెల్లింగ్టన్ : వరుసగా మూడు వన్డేల్లో ఘన విజయం సాధించి న్యూజిలాండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన టీమిండియా అనూహ్యంగా నాలుగో వన్డేలో ఘోర పరాభవాన్ని చవిచూసింది. బ్యా ట్స్‌మెన్ ఘోర వైఫల్యంతో 92 పరుగులకు కుప్పకూలి దారుణ పరాభవాన్ని మూటగట్టుకున్న విషయం తెలిసిందే. ఇక చివరి వన్డేలో సైతం టాప్-2బ్యాట్స్‌మెన్ దారుణంగా విఫలమ య్యాడు. ఈ దశ లో భా రత్‌కు మరో ఓటమి తప్పదా...? అని అందరూ భావించారు. కానీ, అంబటి రాయుడు, విజయ్ శంకర్‌ల అద్భుత భాగస్వామ్యం, చివర్లోపాండ్యా మెరుపులు...జదవ్ బాధ్యతాయత ఇన్నింగ్స్‌తో ఆతిథ్య జట్టుకు గౌరవప్రదమైన లక్ష్యాన్ని నిర్ధేశించింది. అయితే బ్యాట్స్‌మెన్ దారుణ వైఫల్యానికి కారణం స్వింగ్‌ను ఎదుర్కోకపోవడమేనని భారత మాజీ పేసర్, స్వింగ్ స్పెషలిస్ట్ ప్రవీణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఉపఖండ ప్లాట్ పిచ్‌లపై ఆడిన భారత ఆటగాళ్లకు స్వింగ్ పిచ్‌లపై ఆడటం కష్టంగా మారిందని చెపువ్పకొచ్చాడు. ఇండియా టుడే చానెల్‌తో మాట్లాడుతూ.... బ్యాట్స్‌మెన్ వైఫల్యానికి ప్రధాన కారణం....మన ఆటగాళ్లు ఎక్కువగా రెగ్యులర్ ప్లాట్ పిచ్‌లపై ఆడటం. దీంతో బ్యాట్స్‌మె న్ బంతి స్వింగ్ అయి నప్పు డు అంతేవే గంతో వారి ఫు ట్ వర్క్‌ను మార్చు కోలే కపో తు న్నారు. ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌ల్లో మన బ్యాట్స్‌మెన్ స్వింగ్ ఎదు ర్కోకపోవడానికి ఇదే ప్రధాన కారణమని నేను ఫీ లవుతున్నాను. స్వింగ్ తో బ్యాట్స్ మెన్ భయాందోళనకు గురవుతున్నారని చెప్పు కొచ్చాడు. న్యూజిలాండ్ పేస్ ట్రెంట్ బౌల్ట్, హెన్రీలు భారత బ్యా ట్స్‌మెన్‌ను స్వింగ్‌తో ఇబ్బంది పెట్టిన సంగతి తెలిసిందే. నాలుగో వన్డేలో ట్రెంట్ బౌల్ట్ ఏకంగా 5వికెట్లతో చెలరేగగా...చివరి వన్డేలో హెన్రీ 4 వికెట్లతో ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. వీరి స్వింగ్ దాటికి పటిష్టమైన భారత బ్యాటింగ్ ఆర్డర్ కుదేలైంది. ప్రపం చకప్ ముందు బ్యాటింగ్‌లోని లొసుగులు తేటతెల్లమయ్యాయి. స్వింగ్ పిచ్‌లపై కసరత్తు చేయాలన్న విషయం తెలిసొచ్చింది.

ఐదోసారి హార్దిక్ పాండ్యా హ్యాట్రిక్ సిక్సులు...

వెల్లింగ్టన్ : భారత్ ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా మళ్లీ హాట్రిక్ సిక్సర్లతో మెరిశాడు. ఇంగ్లాండ్ వేదికగా 2017లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్ స్పిన్నర్లపై రెండుసార్లు హాట్రిక్ సిక్సర్లతో దాడికి దిగిన హార్థిక్ పాండ్యా...మళ్లీ ఇన్నాళ్లకి వన్డేల్లో హాట్రిక్ సిక్సర్లతో సత్తాచాటాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్ వేదికగా ఆదివారం జరిగిన ఐదో వన్డేలో కేవలం 22బంతుల్లోనే 2ఫోర్లు, 5సిక్సర్లతో హార్థిక్ ఏకంగా 45 పరుగులు చేశాడు. దీంతో...టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 49.5ఓవర్లలో 252పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ స్పిన్నర్ ఆస్లే వేసిన ఇన్నింగ్స్ 47వ ఓవర్‌లో తొలి బంతికి పరుగు చేయని హార్థిక్ పాండ్యా ఆ తర్వాత వరుసగా మూడు బంతుల్ని స్టాండ్స్‌లోకి తరలించేశాడు. దీంతో...ఆ ఓవర్‌లో భారత్ 18 పరుగులు పిండుకుంది. కెరీర్‌లో హార్థిక్ పాండ్యా అన్ని ఫార్మట్లలో కలిపి హాట్రిక్ సిక్సర్లు బాదడం ఇది ఐదోసారి కాగా...2017లోనే నాలుగు సార్లు ఈఘనత సాధించాడు. 2017, జూన్ 4న ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇమాద్ వసీమ్ బౌలింగ్‌లో 6,6,6తో అలరించిన హార్థిక్ పాండ్యా...ఆ టోర్నీ ఫైనల్‌లో మళ్లీ పాకిస్తాన్ స్పిన్నర్ షదాబ్ ఖాన్ బౌలింగ్‌లో హాట్రిక్ సిక్సర్లు బాదేశాడు. ఆ తర్వాత అదే ఏడాది ఆగస్టు 13న శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో స్పిన్నర్ పుష్పకుమార బౌలింగ్‌లో హార్థిక్ పాండ్యా 6,6,6 సాధించాడు. నెల వ్యవధిలోనే సెప్టెంబర్‌లో చెన్నై వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన చివరి వన్డే మ్యాచ్‌లో స్పిన్నర్ ఆడమ్ జంపా బౌలింగ్‌లో హార్థిక్ హాట్రిక్ సిక్సర్లు బాదాడు.

పాండ్యా...బంతిని కరణ్ అనుకున్నావా...?

న్యూజిలాండ్‌తో జరిగిన చివరివన్డేలో కివీస్ బౌలర్ టాడ్ అస్లే వేసిన 47ఓవర్‌లో హాట్రిక్ సిక్స్‌లతో రెచ్చిపోయాడు. క్రీజులో ఉన్నంతసేపు వచ్చిన బంతిని వచ్చినట్లు బౌండరీకి తరలిస్తూ రన్‌రేట్‌ను పరుగెత్తించాడు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలతో ఆటకు దూరమైన ఈ ఆల్‌రౌండర్...ఆడుతున్నంతసేపు ఆకసిని బంతిమీద చూపించినట్లు కనిపించింది. తన సత్తా ఏంటో నిరూపించి జట్టుకు తన అసరం ఏంటో గర్తు చేశాడు. కేవలం 22బంతుల్లో 2ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో 45పరుగులు చేసి భారత్ స్కోరు 250పరుగులు దాటడంలో ముఖ్యభూమిక పోషించాడు. అయితే ఈ ఇన్నింగ్స్ పై క్రికెట్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. పాండ్య తన పవరేంటో చూపించాడని, తన కసిని బంతిపై చూపించాడని కామెంట్ చేస్తున్నారు. మరికొందరైతే...హే పాండ్యా..ఆ బంతిని కరణ్ జోహార్ అనుకున్నావా...ఏందీ...? అంత కసిగా బాదావ్ బ్రో అంటూ సెటైర్లు వేస్తున్నారు. బాలీవుడ్ దర్శకుడైన కరణ్ జోహార్ ' కాఫీ విత్ కరణ్‌షో'లో పాండ్యా, రాహుల్‌లు ఒళ్లు మరిచి మాట్లాడి నిషేధానికి గురైన విషయం తెలిసిందే. అయితే ఈ వివాదానికి కారణం కరణ్ జోహారేనని ఈ యువ క్రికెటర్ల అభిమానులు దుమ్మెత్తిపోస్తున్నారు. తన పిచ్చి ప్రశ్నల వల్లనే పాండ్యా, రాహుల్‌లు నోరుజారారని వారికి మద్దతు తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.